# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, అక్టోబరు 5, 2005

12 వ శా. స. IV స. వాల్యూం -- VII నంబరు --4

శక సంవత్సరము - 1927, అశ్వీయుజం - 13

## WEDNESDAY, THE 5th OCTOBER, 2005

**12 L.A. IV S. VOL-- VII No. - 4**

**13 - Asvin , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. జీవన్ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీమతి కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. అశోక్‌రావు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ పి. సుదర్శన్ రెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( నాల్గవ సమావేశము : నాల్గవరోజు )
## బుధవారము, అక్టోబరు 5, 2005
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**5.10.05**


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ

7. సంతాప ప్రతిపాదనలు

**1.** ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.ఎ.దేవషా గారి మృతి పట్ల

**2.** ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బొజ్జా అప్పల స్వామి గారి మృతి పట్ల

**3.** ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వెచలపు పాలవెల్లి గారి మృతి పట్ల

8. సభా సమక్షములో ఉంచిన పత్రములు

9. ప్రకటన

వన్యమృగ, పర్యావరణ పరిరక్షణపై నియమించబడిన సమితి

10. ప్రభుత్వ బిల్లులు

1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు
2. 2005, ఆంధ్రప్రదేశ్ జీవన ఎరువులు (మానిటరింగు, నాణ్యత నియంత్రణ ) బిల్లు
3. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( సవరణ) బిల్లు
4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు ( సవరణ) బిల్లు
5. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( సవరణ) బిల్లు
6. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (రెండవ సవరణ) బిల్లు
7. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (మూడవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

11. లఘుచర్చ

పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

12. సభా కార్యక్రమము

13. ప్రభుత్వ బిల్లులు

1. 2005, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల బిల్లు (2005,ఎల్.ఎ.బిల్.నెం.14 )
2. 2005, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను (సవరణ) బిల్లు (2005,ఎల్.ఎ.బిల్.నెం.20)
3. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యాసంస్థలలో సీట్లు, రాష్ట్రపరిధిలోని పబ్లిక్ సర్వీసులలో నియామకాలు లేదా పదవులలో ముస్లిం కమ్యూనిటీకి రిజర్వేషన్లు సమకూర్చు బిల్లు

(2005,ఎల్.ఎ.బిల్.నెం.20)(ఆమోదించబడినవి)

14. ప్రకటన

15. ప్రభుత్వ బిల్లులు

4. 2005, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు, జీవధన) మార్కెట్లు (సవరణ) బిల్లు

(2005,ఎల్.ఎ.బిల్.నెం.20)

5. 2005, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (2005,ఎల్.ఎ.బిల్.నెం.20)

(ఆమోదించబడినవి)

------------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానము గురించి

MR. SPEAKER: The adjournment motion notice given by Dr. N. Janardhan Reddy and others regarding thousands of deaths of tribals due to Malaria and Viral Fevers in the tribal areas owing to ineffective medical management of the Government has been disallowed.

The other adjournment motion notice given by Dr. G. Vijayarama Rao and others regarding need to suply uninterrupted twelve hours power to protect the interest of ryots of Telangana, who are cultivating more lands due to increse in ground water level has been disallowed.

The other adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding sudden transfer of the Judge, who is enquiring into the attacks on Dalits in Chundoor Village of Guntur District has been disallowed.

The other adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding sudden transfer of the Judge, who is enquiring into the attack on Dalits in Chundoor Village of Guntur District has been disallowed.

The adjournment motion notice given by Sri Akbaruddin Owaisi and others regarding certain provocative incidents like throwing pamphlets and animal carcases in the Mosque at Quadri Chaman in the city has been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding death of people due to widespread Malaria not only in agency areas but also in Hyderabad and other places has been disallowed.

The adjournment motion notice given by Sri L. Raja Rao regarding death of ten tribals due to Diarrhea in Nimmalapadu Village and thousands of tribals due to Viral Fever in the agency areas of Visakhapatnam due to non availability of minimum medical facilities has also been disallowed.

There are other options available for the Hon'ble Members. వైరల్ ఫీవర్ ఇస్యూ ఈరోజు షార్ట్ డిస్కషన్‌లో డిస్కస్ చేయవచ్చు.

(Interruptions)

శ్రీ నోముల నర్సింహయ్య: చుండూరు సంఘటనపై విచారణ జరుపుతున్న జడ్జి బదిలీని వెంటనే ఆపాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, చుండూరు ఇన్సిడెంట్ .....................(అంతరాయం)

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, తెలంగాణా రైతుల వ్యవసాయం అంతా బావులపైనే ఉంది.

శ్రీ కె. కళా వెంకట్రావు: అధ్యక్షా, .....................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నిన్నటి షార్ట్ డిస్కషన్ ఇంకా కంప్లీట్ అవ్వలేదు. మీరందరూ సహకరిస్తే మీరడిగినవి అన్నీ వస్తాయి. Regarding the Chundur incident, I would request Nomula Narasimhaiah and Ch.Venkat Reddy to come under different rule so that I will examine it.

(Interruptions)

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రభుత్వానికి చీము, నెత్తురు లేదా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ప్రభుత్వంపై దళితులకు ఎట్లా విశ్వాసం కలుగుతుంది?

శ్రీ చాడా వెంకటరెడ్డి: దశాబ్దాలుగా అన్యాయం జరుగుతోంది. కనీసం దీనిపై ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Let us not waste too much of time. I am sorry, now I am going into the question hour.

(Interruptions)

Narasimhaiah garu and Venkat Reddy garu, you come under different rule and I will examine it.

శ్రీ నోముల నర్సింహయ్య: దశాబ్దాల కాలంగా ఇది నలుగుతోంది. పెద్దవారికి తప్ప పేదవారికి న్యాయం జరగదా? ఇది న్యాయమా, తమరు చెప్పండి?

MR. SPEAKER: You come under a different rule. Let us not waste further time.

శ్రీ ఎల్. రాజారావు: వైరల్ ఫీవర్‌తో ఏజన్సీ ఏరియాలు అల్లాడుతున్నాయి.

MR. SPEAKER: The subject matter of "Viral Fever in agency areas" is already listed in today's agenda under short discussion. We are taking it up.

SRI AKBARUDDIN OWISI: Speaker sir, atleast you allow us to raise the matter in today's zero hour.

MR. SPEAKER: If you want to raise it in zero hour, you can do it but unless we complete the question hour I cannot take up zero hour.

{At this stage Sri Akbaruddin Owaisi and other M.I.M. Legislature Party Members resumed their seats}

(అంతరాయం)

డా. జి. విజయరామారావు: విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరిగింది. ఇరిగేషన్ వసతులు లేని ప్రాంతాల్లో తప్పనిసరిగా 7 నుండి 12 గంటలపాటు విద్యుచ్ఛక్తి ఇవ్వాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,.........................(అంతరాయం)

MR. SPEAKER: You come under different rule.

శ్రీ నోముల నర్సింహయ్య: డిఫరెంట్ రూల్ క్రింద వస్తే వీలవుతుందా? ప్రభుత్వానికి చీము, నెత్తురు ఉంటే చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: అది అంత ఇంపార్టెంట్ అయితే kindly use your options. Otherwise, you please come to my chambers, I will find a way out. Now Question Hour, Question No.2968, Minister for Roads and Buildings.

(అంతరాయం)

(ఈ సందర్భంగా సి.పి.ఐ. మరియు సి.పి.ఐ (ఎం) పార్టీలకు చెందిన గౌరవసభ్యులు శ్రీ ఎమ్.ఎ. గఫూర్, ఎమ్. నరసింహ, శ్రీ ఎస్. రాజయ్య, శ్రీ కె. లక్ష్మణ మూర్తి, శ్రీ పి. వెంకటరెడ్డి, శ్రీ పి. రవీంద్ర కుమార్, శ్రీ జి. దేముడు, శ్రీ పి. వెంకటేశ్వర్లు వెల్‌లోకి వచ్చి "దశాబ్దాలు గడచినా చుండూరు దళితుల న్యాయం జరగదా?", " చుండూరు జడ్జి బదిలీలను వెంటనే ఆపాలి", "దమనకాండకు గురైన దళితులకు న్యాయంచేయాలి", "చుండూరు దుర్ఘటనపై వెంటనే విచారణ జరపాలి" అని వ్రాసి ఉన్న ప్లే కార్డ్‌లను ప్రదర్శించారు.)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: స్పెషల్ కోర్టులను కూడా ఇట్లా చేస్తే ఎట్లా? గవర్నమెంట్‌కు ఉన్న కమిట్‌మెంట్‌ను చెప్పమనండి.

MR. SPEAKER: You meet me in my chambers. It is not proper.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రభుత్వానికి చీము, నెత్తురు ఉందా? 10 సంవత్సరాలు దాటిపోయింది.

మిస్టర్ స్పీకర్: మీకు మార్గం దొరకకపోతే మీరు ప్రొటెస్ట్ చేయవచ్చు. మార్గం చూపిస్తానన్న తరువాత ఇదేమిటండీ?

SRI NOMULA NARASIMHAIAH: Why the government is silent?

మిస్టర్ స్పీకర్: మీరు దేనిని లేవనెత్తారో దానికి నేను సమాధానం చెప్పాను. దానిని ఏవిధంగా చర్చించాలో ఆలోచిద్దాం. You should have some descipline, other wise we cannot function here.

(Interruptions)

ఉ.8.40

(వెల్ వద్దకు చేరుకున్న సి పి ఐ (ఎం) లెజిస్లేచర్ పార్టీ సభ్యులు చుండూరు జడ్జి బదిలీ విషయంలో ప్రభుత్వం చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పించాలని స్పీకర్ గారిని కోరసాగారు. )

శ్రీ ఎం ఎ గఫూర్ః దళితులకు సామాజిక న్యాయం కొరవడింది సార్, వాళ్లను ఊచకోత కోస్తే ఎలా?

శ్రీ చాడా వెంకట రెడ్డిః సార్, అక్కడ న్యాయమూర్తిని బదిలీ చేశారు. గవర్నమెంట్ ఆలోచన ఏమిటో చెప్పమనండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Deviating from the agenda is not good. We will find a way out to the issue.

(INTERRUPTIONS)

Shall we keep separate hour for mentioning the adjournment motions? This cannot be allowed. The Chair has reacted sympathetically on your adjournment motions. During the tea break I will find a way out on the issue raised through adjournment motions.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్ః గవర్నమెంటును మాట్లాడమనండి. మేము ఏమీ మాట్లాడకుండా వుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్యః దళితులకు అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వానికి చీము, నెత్తురు లేవా సార్?

MR. SPEAKER: I am not disputing it. You meet me in my chambers, we will find a way out.

(INTERRUPTIONS)

This is question hour. You cannot mention it now. You meet me in my chambers, I will ask the Government to attend the meeting so that we can find a way out. In case you are not satisfied, you are left with other options. మీరు లేవనెత్తిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై ప్రతి ఒకరూ మాట్లాడితే ఎలా? What is the use of B.A.C. and Floor Leaders' Meeting?

(Interruptions from the Hon'ble Members belonging to T.D.P)

Viral Fever subject is listed in today's agenda under short discussion. You go through the agenda. అది ఈ రోజు అజెండాలో ఆల్‌రెడీ లిస్ట్ అయి వుంది. We have to go one by one. I will try to take up maximum agenda. I request every body to cooperate.

(Interruptions from Sri L. Raja Rao)

Raja Rao garu, it is already there in today's agenda. When the issue is taken up for discussion, you will definitely be given opportunity to speak on the issue.

శ్రీ జి. దేముడుః సార్, ఇది విశాఖ ఏజెన్సీలోని గిరిజనులకు సంబంధించిన సమస్య. గిరిజనులు వ్యాధుల బారినపడి చనిపోతున్నారు. వారిని పట్టించుకునే దిక్కే లేకుండా పోయింది.

MR. SPEAKER: The issue is very important, there is no second opinion on it. It is already listed in the agenda and I will take it up for discussion. మీరందరూ సహకరిస్తే అజెండాలో లిస్ట్ అయిన వాటిని వన్ బై వన్ టేకప్ చేయవచ్చు. I will try to take up all the issues but you have to cooperate. We have already lost twenty minutes.

శ్రీ ఇ.దయాకర్ రావుః. సార్, నిన్న మినిస్టర్ లక్ష్మయ్య గారు రెండు గంటలు వేస్ట్ చేశారు. అందువల్ల ఇది ఈ రోజు అజెండాలో లిస్ట్ అయినప్పటికీ వాళ్లు రాకుండా చేస్తారు సార్. దీన్ని ఈ రోజు టేకప్ చేస్తామని మీరు హామీ ఇస్తారా ? ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

MR. SPEAKER: I am not disputing it. We should have more discussions and less disrruptions. మీరందరూ సహకరిస్తే అది ఈ రోజే చర్చకు వస్తుంది.

(Interruptions)

I told you that it is already listed in the agenda and it will be taken up for discussion.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో రోడ్ల మరమ్మతు పనులు

ప్రశ్న నెం. 21(2968)

శ్రీ దేవినేని రాజశేఖర్ – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం రోడ్లు, భవనాల శాఖ చేపడుతున్న రోడ్డు మరమ్మత్తు పనులలో పలు అవకతవకలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. శ్రీకాకుళం జిల్లాలోని సరిహద్దు గ్రామాలలోను, విజయనగరం జిల్లాలోని కురుపాం, గునుపురం గ్రామాలలో రోడ్డు మరమ్మత్తు పనులు సక్రమంగా చేపట్టలేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి(శ్రీ జక్కంపూడి రామమోహన రావు)ః**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 8.50

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఈ రోజు ఎజెండాలో అల్‌రెడీ లిస్ట్ అయి ఉంది. అది ఎలా లిస్ట్ అయి ఉందంటే, మనందరం కూర్చొని డిస్కస్ చేసి నిర్ణయం తీసుకున్న ప్రకారమే ప్రయారిటీస్ ఫిక్స్ అప్ చేసాము. ఈ ప్రయారిటీస్ మార్చుకుందామంటే ఆ విధంగా కూడా మార్చుకొని మళ్లీ రీ ప్రయారటైజ్ చేసాము. ఫర్ధర్‌గా కూడా if you want any further changes we will all sit and sort it out. But, let the House continue with the listed business.

(INTERRUPTIONS)

శ్రీ ఇ. దయాకర్ రావు: 304 వెయ్యండి సార్.

You meet me in my office I will work it out.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నదేమిటంటే, ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తుల కోసం ప్రతి సంవత్సరం ఎంత అలాట్ చేస్తున్నారు? ఎంత ఖర్చు పెడుతున్నారు? ఈ మధ్య ఈనాడు పేపర్‌లో ఒక న్యూస్ వచ్చింది. మంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో అక్కడ ఉన్నటువంటి ఎస్.ఇలను రోడ్లు మరమ్మత్తులు ఏ విధంగా చేస్తున్నారు, వంద శాతం న్యాయం చేస్తున్నారా అని అడిగినప్పుడు, మేము వంద శాతం చేయడం లేదని స్టేట్‌మెంట్ వచ్చింది. అది ఎంతవరకు నిజం? జాతీయ రహదారులే కాకుండా ఊళ్లోలో ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్లలో మరమ్మత్తులు నిజంగా చేస్తున్నారా లేక తూ తూ మంత్రంగా చేసి అవన్నీ గోల్‌మాల్ అవుతున్నాయా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, రోడ్ల మరమ్మత్తులకు ఈ సంవత్సరం వర్షాలు, వరదలు వచ్చిన కారణంగా ప్రత్యేకంగా జిల్లాకు పది కోట్ల రూపాయల చొప్పున 12th ఫైనాన్స్ కమీషన్ నుండి అలాట్‌మెంట్ జరిగింది. ఇప్పుడు అన్నీ టేకప్ చేస్తున్నాము. అంతకు ముందు కూడా అన్ని రోడ్ల మరమ్మత్తులు జరిగాయి. నెహ్రూ గారు తప్పుగా అర్థం చేసుకున్నారు. వాళ్లు నలభై శాతం, యాభై శాతం వరకే చేసామంటే, 100 శాతం చెయ్యమని చెప్పడం జరిగింది. నడుస్తున్నటువంటి వర్క్స్ గురించి అడిగారు. కంప్లీట్‌గా పూర్తి చేస్తామని చెప్పారు, ఇప్పుడన్నీ పూర్తి అయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలో సరిహద్దు గ్రామాలలో వాహనాల రాకపోకలు సక్రమంగా జరగడానికి సాధారణ నిర్వహణ గ్రాంట్ క్రింద అవసరమైనప్పుడు ముమ్మరంగా ప్యాచ్‌వర్క్ కూడా చేపట్టడం జరుగుతుంది. అదే విధంగా విజయనగరం జిల్లాకు సంబంధించి గుణుపూరు గ్రామం ఒరిస్సా రాష్ట్రం దగ్గర ఉంది. ఒరిస్సా రాష్ట్రంతో మనకు సంబంధం లేదు. విజయనగరం జిల్లాలో గురుపం ప్రాంతంలో మరమ్మత్తులు జరుగుతున్నాయి. ఇంకా బాగా జరిగేలా చర్యలు తీసుకుంటాము.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ప్రతి సంవత్సరం ఎంత అలాట్ చేస్తున్నారు, మరమ్మత్తుల విషయంలో ఈనాడులో ఒక ఆర్టికల్ వచ్చింది, మీకు పంపిస్తున్నాను. వాళ్లు ఏమన్నారంటే గుండె మీద చెయ్యి వేసుకొని వర్క్స్ కంప్లీట్ అయ్యాయా అన్నప్పుడు, లేదండి ఎక్కడ జరిగినా కాని ఈ రాష్ట్రంలో 40, 50 శాతం కంటే ఎక్కువ జరగవని చెప్పి అన్నారు, న్యూస్‌లో వచ్చింది. లింక్ రోడ్లు ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయి. వారు మరమ్మత్తులు చేసేటప్పుడు పై పై మట్టి పోసేసి గోల్‌మాల్ చేస్తున్నారు. వాటి మీద ఒక విజిలెన్స్ కమిటీ వేయమనండి. ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆర్ అండ్ బిలో లింక్‌రోడ్స్ ఏవైతే ఉన్నాయో, గ్రామీణ ప్రాంతాలలో జాతీయ రహదారులకు కలిపే రోడ్లలో జరిగేటువంటి అవినీతిని బయటకు తియ్యాలంటే విజిలెన్స్ కమిటీ వేస్తే కాని బయటకు రావు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, గవర్నమెంట్‌లో క్వాలిటీ కంట్రోల్ అడ్వైజర్‌గా పీటర్ గారిని నియామకం చేయడం జరిగింది. ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తూ ఎక్కడెక్కడ తప్పులుంటే అక్కడ కేసులు రిజిస్టర్ చేస్తూ యాక్టివిటీస్ చేస్తున్నారు. తద్వారా చాలా మందిని పనిష్ చేయడం జరిగింది. ఎక్కడెక్కడైతే తప్పులు జరుగుతాయో అక్కడ ఎంక్వయిరీ జరిపిస్తాము. ప్రస్తుతానికి అన్ని చోట్ల కూడా కరెక్ట్‌గా జరుగుతున్నాయి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నదేమిటంటే, దయ చేసి ఈ సెషన్ అయిన తరువాత మంత్రి గారిని ఒకసారి మా జిల్లాలో పర్యటించాలని కోరుతున్నాను. ఎందుకంటే మా జిల్లాలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఉందా లేదా అనే అనుమానం ప్రతి ఒక్కరికి కలుగుతుంది. అసెంబ్లీలో అడిగితే తెలియదు కాబట్టి ఒకసారి నాలుగైదు రోడ్లు చూస్తే అక్కడున్నటువంటి పరిస్థితి తెలుస్తుంది. నేను ఎగ్జాంపుల్‌కి నాలుగైదు రోడ్లు మా జిల్లాలో చెబుతాను. మేజర్ రోడ్స్ అవి. నేషనల్ హైవేకి ప్యారలెల్‌గా ఉన్నటువంటి రోడ్స్. డి.పి.యన్ రోడ్ డోలా పోలాకి నౌపాడ రోడ్. మిత్రులు కృష్ణం రాజు గారి కాన్స్‌టిట్యుయెన్సీ, నా కాన్స్‌టిట్యుయెన్సీకి సుమారు 38 కి.మీఉంది. ఆ రోడ్డు పరిస్థితి చూస్తే అక్కడ డిపార్ట్‌మెంట్ యొక్క పనితీరు మనకు అర్థం అవుతుంది. రెండవది, టెక్కలి టు పాతపట్నం అక్కడ గిరిజన మండలాలు ఉన్నాయి. టెక్కలి నుండి పాతపట్నం వెళ్లాలంటే నరకం. నడిచి కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. అదే విధంగా జడ్డింగి టు పింద్రువాడ. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఒక సారి మంత్రి గారు విజిట్ చేసినా లేక సి.ఇ లెవల్ అధికారులను పంపించినా జిల్లాలో పరిస్థితి అర్థం అవుతుంది. దీని మీద స్పందించాలి. ఇంకొటి, ప్రతి సంవత్సరం ఆర్ అండ్ బి మెయిన్‌టనెన్స్ ఏప్రిల్, మే నెలల్లో చెయ్యాలి, అప్పుడు ఎండలు ఉంటాయి కాబట్టి అప్పుడు చెయ్యాలి. ఇంతవరకు రాష్ట్రం మొత్తం మీద మెయింటనెన్స్ జరిగిందో లేదో కాని మా జిల్లాలో ఒక్క రోడ్డుకు కూడా జరగలేదు. దీనిపై దృష్టి పెట్టాలి.

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్: శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి పూర్తిగా రోడ్లు బాగున్నాయని చెప్పారు. ఇచ్ఛాపురం కాన్స్‌టిట్యుయెన్సీకి సంబంధించి ఇరవై సంవత్సరాలుగా ఉన్నటువంటి రోడ్డు సోంపేట - కవిటికి గాని హంపరం కాశీముఖం రోడ్‌కు గాని అదే విధంగా ఇచ్ఛాపురం కొరిగాం రోడ్డుకు గాని ఎటువంటి మెయింటనెన్స్ లేదు, 2 వీలర్స్ వెళ్లే పరిస్థితి లేదు. నిజంగా యాభై శాతం చేసారా? నాకైతే పూర్తిగా అనుమానం వస్తుంది. దీనిని మంత్రి గారు స్వీకరించి ఆ విషయాన్ని పరిశీలించాలి. ఇచ్ఛాపురం నియోజక వర్గం , సోంపేట ఎం.ఎల్.ఎ శివాజి గారున్నారు, ఆయనకు తెలుసు. ఆర్ అండ్ బికి సంబంధించిన రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. మంత్రి గారు పరిశీలించి అచ్చంనాయుడు గారు చెప్పినట్లుగా జిల్లాలలో పర్యటించాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: ఈ సంవత్సరం అన్ని నిధులు కలిపి అరవై కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మిత్రుడు అచ్చంనాయుడు గారు చాలా ఆవేదనతో చెప్పారు. రోడ్లు కనీసం 5 నుండి 10 సంవత్సరాల వరకు ఉంటాయి. గత ప్రభుత్వ పరిపాలన వల్ల అశ్రద్ధ వల్ల చేతకానితనం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. నిన్నటి వరకు ప్రభుత్వాన్ని నడిపి, ఈ ప్రశ్న వేయడం వారికి ఎంతవరకు సమంజసం? హయ్యస్ట్ అమౌంట్ అలకేట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం అరు వందల కోట్ల రూపాయలు నాబార్డ్ నుండి, నిన్న సెంట్రల్ గవర్నమెంట్ నుండి 160 కోట్లు శాంక్షన్ చేసారు. అన్ని చేసుకుంటూ వెళ్తున్నాము. ఎక్కడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోక రోడ్లన్ని సర్వనాశనం అయిన మాట వాస్తవం వాటిని రెక్టిఫై చేస్తున్నాము.

శ్రీ కె. కళావెంకట్రావు: అధ్యక్షా, 5 సంవత్సరాలు ఉంటుందని అంటున్నారు. అది నిజం కాదు. సత్యదూరం. మంత్రి గారు వచ్చి పదహారు మాసాలు అయ్యింది. ఉత్తర ఆంధ్రాలో ఖర్చు పెట్టి, టేకప్ చేసినటువంటి రోడ్లెన్ని? మెయింటనెన్స్ గాని టేకప్ చేసిన రోడ్లు కాని ఎన్ని? పీటర్‌ని ప్రత్యేకంగా అపాయింట్ చేసామంటున్నారు, ఇంతవరకు ఆయన ఎన్ని రోడ్లు చూసారు? ఎంత రికవరీ చేసారు? నాకు తెలిసినంతవరకు స్పెసిఫికేషన్స్ గాని, తారు కలపడం గాని చాలా అన్యాయంగా ఎప్పుడూ

లేనటువంటి విధంగా  గత పదహారు మాసాల నుండి జరగుతుంది.  పీటర్ గారు ఎన్ని కేసులు పట్టుకున్నారు, వాటి మీద తీసుకున్న రికవరీ ఏమిటి? ఎన్ని రోడ్లు పదహారు మాసాలలో టేకప్ చేసారు? అవి నార్మ్స్ ప్రకారం  చేసారా లేదా అని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు:  గౌరవ మిత్రులకి విజ్ఞప్తి ఏమిటంటే,  పీటర్ గారి  honesty, పీటర్ గారి పనితనం చూసి రెండు సార్లు ఎక్స్‌టెంట్ చేసి సి.ఇ గా, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా  కొనసాగించినటువంటిది గత ప్రభుత్వం.

ఉ.9.00

రోడ్సు అనేవి ఇప్పటికిప్పుడు పాడయ్యాయా? లేక చాలా కాలం క్రితం పాడయ్యాయా?  పీటర్‌గారు రాష్ట్రం అంతా తిరిగి 54 మందిని బుక్ చేసి యాక్షన్‌లోకి వెళుతున్నారు.  పీటర్‌గారి మీద నమ్మకం లేదా?  సుబ్బిరామిరెడ్డి గౌరవించేవాడు .  ఆయన వద్ద పనితనం లేదా?  ఆయనను ఎందుకు అనుమానిస్తున్నారు?  ఆయన రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ ఎప్పటికప్పుడు రిపోర్టు సబ్‌మిట్ చేస్తున్నారు.  రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షణ జరుగుతుంది.  సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.  పది సంవత్సరాల నుండి చేయని పనులను ఈ రెండు సంవత్సరాలలోనే రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం చేసింది.  ఒక నియోజక వర్గంలో  రు.3 కోట్లు తక్కువ కాకుండా  ఇచ్చి బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసింది.  మరల ఈ సంవత్సరం రు.160 కోట్లు సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నాబార్డ్ నుండి శాంక్షన్ వస్తుంది.  ఈ సంవత్సరం వర్షాలు, వరదల నుండి టెంపరరీగా రెస్టోర్ చేయడం జరిగింది.  పర్మినెంట్‌గా చేయడం కోసం జిల్లాకు రు.10 కోట్లు ఇవ్వడానికి  నిన్ననే సమీక్ష చేసి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు.

## సికిందరాబాద్ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్ల శిధిలావస్థ

ప్రశ్న నెం .22(3241)

శ్రీ టి. పద్మారావు – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. జంట నగరాలలో ప్రత్యేకించి సికింద్రాబాద్ నియోజక వర్గం ప్రాంతంలోని కమ్యూనిటీ హాల్సు శిథిలవస్థలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే  శిథిలావస్థలో ఉన్న ఆయా కమ్యూనిటీ హాల్సు స్థానంలో క్రొత్త కమ్యూనిటీ హాల్సును నిర్మించేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా?

ఇ. కమ్యూనిటీ హాల్సులో అందుబాటులో ఉన్న ఖాళీ భూమిలో దుకాణాలను నిర్మించి వాటిని నిరుద్యోగ యువతకు అప్పగించేందుకు ఏదేని ప్రతిపాదన వుందా?

**మున్సిపల్ పరిపాలనా శాఖమాత్యులు (శ్రీ కోనేరు రంగరావు)ః**

అ. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో 377 కమ్యూనిటి హాల్సున్నాయి.  వాటిలో సికింద్రాబాద్ ప్రాంతంలోని అడ్డగుట్ట బి సెక్షన్, బీదల బస్తీలో గల రెండు హాల్సు శిథిలావస్థలో ఉన్నాయి.

ఆ. అవునండీ.

ఇ. లేదండి.

శ్రీ టి . పద్మారావుః జంట నగరాలలో 377 కమ్యూనిటీ హాల్స్ ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. నా నియోజక వర్గంలో 50 కమ్యూనిటీ హాల్సున్నాయి. దానిలో పది కమ్యూనిటీ హాల్సు తలుపులు, కిటికీలు లేకుండా టోటల్‌గా శిథిలావస్థలో, కూలిపోయే స్థితిలో ఉన్నాయి. మంత్రిగారు సమధానంలో 3 కమ్యూనిటి హాల్సు మాత్రమే శిధిలావస్థలో ఉన్నాయని అన్నారు. వీటిని ఎమ్‌పి, ఎమ్ఎల్ఎ, కార్పోరేటర్ నిధుల నుండి డబ్బులు కేటాయించి నిర్మించడం జరుగుతుంది. మధ్యం సేవించి, పేకాట గృహాలుగా, వ్యభిచార గృహాలుగా అవి మారిపోతున్నాయి. వాటిని వెంటనే కొత్తగా నిర్మించి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో 30 నుండి 40 వరకు స్వంత భవనాలు లేకుండా అద్దె భవనాలలో ఒకే చోట మూడు, నాలుగు స్కూల్సు నడుపుతున్నారు. ఈ మధ్య జిల్లా విద్యాశాఖాధికారులు కమ్యూనిటి హాల్సును బాగు చేసి అక్కడ నడిచే స్కూల్సును నడిపితే బాగుంటుంది. వాటిని మంత్రిగారు విద్యాశాఖాధికారులకు కేటాయించే ఆస్కారం ఉందా? తెలపాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః శిథిలావస్థలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్సు అన్ని రిపెయిర్ చేయడం గురించి గౌరవ సభ్యులు అడిగారు. వారి నియోజక వర్గంలో కొత్తగా 6 కమ్యూనిటీ హాల్సు నిర్మించడానికి నిర్ణయం తీసుకున్నారు. దానికి రు. 1.4 కోట్లు కేటాయించడం జరిగింది. శిథిలావస్థలో ఉన్న వాటిని రిపెయిర్ చేస్తాము. దానికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్కూల్సు విషయం చెప్పారు. వాటి గురించి తప్పకుండా చర్య తీసుకుంటాము. రెండు , మూడు స్కూల్సున్నచోట వాటిని వేరు చేసి ఆ స్కూల్సుకు కావలసిన ఏర్పాట్లు చేయడానికి ఆలోచన చేస్తాము. ఆ విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తాము.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న. నెం .23(3310) పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.

## బాసరలో ఐ.ఐ.టి

ప్రశ్న నెం .24(3756)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం .ఎ.గపూర్, సున్నం రాజయ్య, టి. వీరభద్రం, పి. రామయ్య, జె. జగ్గారెడ్డి, ఎం .నర్సింహో, కె. వెంకట నర్సయ్య, కె. లక్ష్మణ మూర్తి – గౌరవనీయులైన ఉన్నత విద్య, సాంకేతిక విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని విద్యా పరంగా అభివృద్ధి పరచేందుకు బాసరలో ఐఐటిని స్థాపించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నలు చేసిందా?

ఆ. అయితే వాటి వివరాలు ఏమిటి?

**ఉన్నత విద్య , సాంకేతిక విద్యాశాఖామాత్యులు ( శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)ః**

అ. అవునండీ.

ఆ. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంలో చర్చించడమయింది. కొత్త ఐఐటిలను ప్రారంభించేందుకు అధిక పెట్టుబడులు అవసరం ఉన్నదని, ప్రస్తుతం దేశంలో కొత్తగా ఐఐటిని ప్రారంభించే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని వారు తెలియచేశారు. ఐఐటిల హోదాకు స్థాయిని పెంచడానికి వీలున్నట్టి కొన్ని మంచి పేరున్నట్టి విద్యా సంస్థలను గుర్తించడానికి కేంద్రప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల/కాలేజ్ ఆఫ్ టెక్నలజితో కలుపబడింది. వాటిని కమిటీ గుర్తించింది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు జవాబు చాలా సర్‌క్యాస్టింగ్ ఉంది. ఇదే అంశం మీద గత శాసనసభలో చర్చించి వెనుకబాటుతనానికి కారణం విద్యా ప్రధానమైందని, ఈ తెలంగాణా ప్రాంతంలో బాసరలో ఐఐటి ఏర్పాటు చేయడానికి వీలుందని చర్చించడం జరిగింది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. దీనిలో జరిగిందేమిటి? మేము వెళ్లి మాట్లాడాము. గత ప్రభుత్వం కూడా అలాగే అయింది. ఇప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంది. ఇప్పుడు కుడా రాబట్టలేమా? విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని , నాగార్జున సాగర్‌ను పోరాటాలతో సాధించుకున్నాము. అనేక రకాలుగా వెనుకబాటు తనం ఉన్న తెలంగాణాలో బాసరలో ఐఐటి ఏర్పాటు చేయమంటే, ఉన్న దానిని అప్‌గ్రెడేషన్ అని అంటున్నారు. వరంగల్ ఆర్‌ఇసిలో ఉన్న దానిని అప్‌గ్రెడేషన్ చేసి దాని సుందరమైనదిగా చేస్తామన్నారు. బిసిలకు, వుమెన్‌కు, మైనారిటీలకు పూర్తిగా రిజర్వేషన్ లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వచ్చిన తరువాత వాటికి రిజర్వేషన్ లేదు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా ఉంది. మీరు ఉన్న దానిని తీసివేయడానికి అవసరం లేదు. మీరు ఏ రకమైన ఒత్తిడులు తెస్తున్నారు? బాలన్‌గారు మద్రాసు తీసుకు వెళ్లినా, నేషనల్ హైవేకు సంబంధించి ప్రాజెక్టులను చూడండి. మన రాష్ట్రానికి సంబంధించిన మంత్రులతో ఏమి చేపిస్తారు? కనీసం బాసరలో ఒక ఐఐటి తేలేరా? మా అఖిల పక్షం మీ వెంట ఉంటుంది. దీని విషయంలో డిసై చేసే కార్యక్రమం జరుగుతుంది. ఇది నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లుగా ఉంది. ఐఐటికి మన రాష్ట్రం నుండి సెలక్ట్ అయిన వారిలో మన రాష్ట్రం నుండి, తెలంగాణా ప్రాంతం నుండి ఎక్కువగా ఉన్నారు. రామయ్యగారు వాలంటరీ రిటైర్‌మెంట్ పెట్టి ఐఐటికి సంబంధించి బాగా అధ్యయనం చేశారు. చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాగా ప్రయత్నం చేశారు. ఇంకా ఎక్కువగా ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది. ఎక్కువ ప్రయత్నం చేయకపోవడం వల్ల నష్టం జరిగింది. అలాగే గతంలోలాగ గాలికిపోయే పేలపిండి కృష్ణార్పణం లాగ చేస్తున్నారు. కేటగారికల్‌గా మనం ఏమి ఎఫర్ట్సు పెట్టాము? ప్రభుత్వం ఏమి అన్నది? గతంలో ఇచ్చిన నార్మ్స్ దీనికి వ్యతిరేకంగా ఉన్నాయా? వివరాలు చెప్పమని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఇది మొట్టమొదట వెనుకబడిన ప్రాంతముగా వున్న ఆదిలాబాద్ జిల్లాలో ఐఐటి., స్థాపించాలని చెప్పి గత ప్రభుత్వం వున్నప్పుడు నిర్ణయం తీసుకున్నాము. దీనికి ఆ రోజున శాసనసభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేయడం జరిగింది. బాసరలో ఐఐటి.,ని వెంటనే మంజూరు చేయవలసిందిగా మరియు బాసరలో తగిన వసతులు అనగా భూమి, రహదారులు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన అంగీకారమును తెలియజేస్తుందని చెప్పి క్రిందటి శాసన సభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానమును చేయడం జరిగింది. దీని తరువాత ఈ సంవత్సరము 18.11.2004 నాడు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రధాన మంత్రి గారికి ఒక లేఖ వ్రాస్తూ బాసరలో ఐఐటి., స్థాపన కొరకు తగు చర్యలు సత్వరం తీసుకోవాలని అభ్యర్థించడం జరిగింది. దీనికి ప్రధాన మంత్రి గారి దగ్గర నుండి 28.12.2004న ముఖ్యమంత్రి గారికి సమాధానం వచ్చింది. ఈ లేఖలో కేంద్ర ప్రభుత్వం కొత్త ఐఐటి.,ల ఏర్పాటుకు సుముఖంగా లేదని, దేశంలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన కొన్ని సాంకేతిక విద్యా సంస్థలను ఐఐటి.,ల ప్రమాణాల మేరకు అప్‌గ్రేడ్ చేసే విషయాన్ని

పరిశీలిస్తుందని, దీని కొరకు నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పి ప్రధాన మంత్రి గారు తన లేఖలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ నిపుణుల కమిటీకి బాసరలో ఐఐటి., నెలకొల్పదలచిన రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమును కూడా పరిశీలించవలసిందిగా సూచించడం జరిగింది. దీనికి తిరిగి ముఖ్యమంత్రి గారు 24.3.05న ప్రధాన మంత్రి గారికి లేఖ వ్రాస్తూ నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించినదని, దానిలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన సాంకేతిక విద్యాసంస్థలను ఐఐటి., ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేయవచ్చని సూచించడం జరిగిందని వ్రాశారు. మన రాష్ట్రములో వున్న ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మరియు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు రెండూ కూడా అప్‌గ్రేడ్ చేసే వాటిలో వున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ రెండు విద్యా సంస్థలను ఐఐటి., స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తూ బాసరలో కూడా ఐఐటి.,ని మంజూరు చేయవలసిందిగా తిరిగి ముఖ్యమంత్రి గారు మార్చి నెలలో ప్రధాన మంత్రి గారికి వ్రాసిన లేఖలో తెలియజేయడం జరిగింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని సుదీప్ బెనర్జీ గారి నేతృత్వంలో 27.7.05 నాడు ఏడు విద్యా సంస్థలు ఒక సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ విద్యా సంస్థలను ఐఐటి., స్థాయికి అప్‌గ్రేడ్ చేయుట గురించిన విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. దీనికి నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లుగా కేంద్ర ప్రభుత్వంతో, యూనియన్ గవర్నమెంట్‌తో చర్చించవలసినన్ని సార్లు చర్చించాము. ప్రధాన మంత్రి గారికి వ్రాయవలసినన్ని సార్లు లేఖలు వ్రాయడం జరిగింది. దీనికి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుంటుంది. ఒక్కొక్క కాలేజీకి దాదాపు 150 కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసిన పరిస్థితి వుంటుంది. ఇటువంటి పరిస్థితులలో కొత్త ఐఐటి.,లను ఏర్పాటు చేయడం ప్రస్తుతం ఆలోచనలో లేదని, రానున్న కాలంలో కొత్త ఐఐటి.,లను నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తే తప్పకుండా ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన అభ్యర్థనను స్వీకరిస్తామని చెప్పి ఫైనల్‌గా తెలియజేయడం జరిగిందని చెప్పి ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : అధ్యక్షా, ఒక్కసారి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : సప్లిమెంటరీస్ అడిగేటప్పుడు రిపిటీషన్ లేకుండా అడగాలి.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : అధ్యక్షా, బాసరలో ఐఐటి.,ని ఏర్పాటు చేయడం అనేది ఇది ఒక ప్రాంతమని కాకుండా ఆంధ్ర ప్రాంతములో వున్న ప్రజలందరూ కూడా కోరుకున్నది. అసెంబ్లీ కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఖరగ్‌పూర్‌లో ఐఐటి.,ని పెట్టక ముందే ఆంధ్ర రాష్ట్రములో అటువంటి అవకాశం వచ్చింది. ఆనాటి పాలకుల పాలనలోనే ఈ నిర్ణయం జరిగింది. మన పిల్లలందరు కూడా ఐఐటి.,ని చదువుకోడానికి మద్రాసు, ఖరగ్‌పూర్, బొంబాయికి వెళుతున్నారు. మన రాష్ట్రము నుండి చాలా ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల ఐఐటి.,కి ఎంపిక అవుతున్నారు. కాబట్టి మన రాష్ట్రములో ఐఐటి., కావాలని శాసన సభ ఏకగ్రీవముగా తీర్మానం చేసినటువంటి పూర్వ రంగములో ఇంత నిర్లక్ష్యముగా ప్రభుత్వం వుంటే ఎలా అధ్యక్షా? వారు ఏమంటున్నారు సర్. వారొక ఉత్తరం వ్రాశారు, మేమొక ఉత్తరం వ్రాశాము అని చెప్పారు. ఉత్తరాలతో సందేశాలను పంపుకుంటున్నారా సర్. ఇది ఒక సీరియస్ ఇష్యూ. ఐఐటి., ఏర్పాటుకు నూట యాభై కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంటున్నారు. నూట యాభై కోట్ల రూపాయలు అనేది కేంద్ర ప్రభుత్వం ఎక్కువ అని చెప్పవచ్చు. ఎందుకంటే బాసర ప్రాముఖ్యత వారికి తెలియకపోవచ్చు. ఆంధ్ర రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా చేసినటువంటి తీర్మానాన్ని ఇంప్లిమెంట్ చేయించడం కోసం నూట యాభై కోట్ల రూపాయలు పెద్ద ఖర్చు కాదు. అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వం షేర్ చేసుకోవాలి. ఐఐటి., అనేటటువంటిది దానికి కాంపెన్సేట్ చేయలేము. ఇప్పుడు విశాఖలో గాని లేదా ఉస్మానియా రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీని అప్‌గ్రేడ్ చేయడం అనేది ఐఐటి.,ని కాంపెన్‌సేట్ చేయడం కాదు. ఇది డిఫరెంట్ ఇష్యూ. ఆ రకంగా చేయడం వల్ల మీరు ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. మీరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎందుకంటే ఐఐటి.,కి సంబంధించినంత వరకూ మీరు ఖచ్చితంగా ఒక హామీని ఇవ్వండి. కేంద్ర ప్రభుత్వంలో మీ ప్రభుత్వం వుంది, కాదంటారా? అందరమూ వెళదాము. అఖిల పక్షం వెళ్లి ప్రధాన మంత్రి గారిని కలుద్దాము. బాసరకు ఐఐటి.,ని ఖచ్చితంగా తీసుకొని రావడం కోసం మీరు ఏమి చర్యలు తీసుకున్నారో స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఎందుకంటే ఇక్కడ కాకతీయ

ఇంజనీరింగ్ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి సెంటర్ పూల్‌లో కలపడం వలన రాష్ట్రంలోని బిసి.,లకు, మైనారిటీలకు, మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా, లేదా? మీరు ఇప్పుడు ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీని గాని, విశాఖ ఇంజనీరింగ్ కాలేజీని గాని అప్‌గ్రేడ్ చేస్తే ఉత్తరాంధ్రలో మరియు తెలంగాణాలోని వెనుకబడ్డ ప్రాంతాలకు, బిసి.,లకు, మైనారిటీలకు అన్యాయం చేసినవారవుతారు. దయచేసి అప్‌గ్రేడ్ చేయడం కాదు, ఐఐటి., కావాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, తమరికి తెలుసు. మీది కూడా పక్క జిల్లా. బాసర ఎంతో హిస్టారికల్ ప్లేస్. ఆ రోజున వ్యాసుడు సరస్వతీ దేవిని ప్రతిష్ట చేసినటువంటి హిస్టారికల్ ప్లేస్. బాసర ప్రదేశం అంతా కూడా విద్యా సంస్థలకు సెంటర్‌గా పెట్టాలనే ఉద్దేశ్యముతో గతంలో మేము ముందుకు వెళ్లాము. ఐఐటి., కావాలనే దాని పైన కావలసిన సమాచారం అంతా కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. పంపించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంను ఒప్పించే ఆలోచనలు కూడా బాగా జరిగాయి. ఇంతలో ప్రభుత్వం మారింది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఇది చాలా సీరియస్‌గా తీసుకుంటే తప్ప పూర్తి కాదు. కరస్పాండెన్స్ చేసి కాగితాలు రాసుకుంటూ కూర్చుంటే కాదు. అది సరిపోదు. ఖచ్చితంగా మీరు సీరియస్‌గా తీసుకోవాలి. అధ్యక్షా, మన ప్రక్కనే వున్న తమిళ నాడు రాష్ట్రంలోని మంత్రులు వారి రాష్ట్ర ప్రయోజనముల కొరకు చేసే ప్రయత్నం కూడా మీరు చేయడం లేదు. నిజామాబాద్ రోడ్డుకు సంబంధించి నేను మాట్లాడబోతే వీళ్లు మాట్లాడనీయలేదు. నేషనల్ హైవే పరిస్థితి ఏవిధంగా వుందో మీరు కూడా చూస్తున్నారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన ఏ నిధులు కూడా వీళ్లు తీసుకు రాలేక పోతున్నారు. ఐఐటి కోసం మీరు కరస్పాండెన్స్ చేశామని కూర్చుంటే సాధ్యమయ్యే పని కాదు. ఇది ఒక ప్రిస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్. గతంలో చొక్కా రామయ్య లాంటి పెద్దలు ఈ విషయం గురించి బాగా వర్కవుట్ చేసిన తరువాత ప్రభుత్వం నుండి ప్రయత్నాలు మొదలుపెట్టాము. దయచేసి నేను మిమ్ములను రిక్వెస్ట్ చేసేదేమిటంటే ప్రభుత్వ పరంగా మీరు ఒత్తిడి తీసుకువస్తే తప్ప ఇది సాధ్యం కాదు. కరస్పాండెన్స్‌తో చేస్తామంటే బాగుండదు.

శ్రీ నారాయణరావు పాటిల్ : అధ్యక్షా, బాసర నా నియోజక వర్గము పరిధిలోకి వస్తుంది. మన భారత దేశంలో సరస్వతీ మాతకు చాలా ప్రాధాన్యత వున్నది. మీరు వచ్చినప్పుడు కూడా మాకు హామీ ఇవ్వడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు బాసరకు వచ్చినప్పుడు ఈ విషయమై హామీ ఇవ్వడం జరిగింది. గతంలో ప్రధాన మంత్రి గారు, మురళీ మనోహర్ జోషి గారు ఐదు ఐఐటి.,లను బాసరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఒకవేళ డబ్బుల కొరత వుంటే రు.150,200 కోట్ల రూపాయలు ఒక సమస్య కాదు. ప్రయివేటు పరంగా రిలయన్స్ కాని, నారాయణ మూర్తి గారు కాని అనుకోండి. నారాయణ మూర్తి గారు అక్కడ ఒక చక్కని లైబ్రరీని పది, పదిహేను లక్షల రూపాయలతో కట్టించడం జరిగింది. గతంలోనే కాకుండా ఇంకొకసారి కూడా మీ పరంగా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత కూడా ఒకసారి అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది. ప్రయివేటు భాగస్వామ్యం కల్పిస్తే తప్పకుండా డబ్బులు సమకూర్చుకోవచ్చు. మా వంతు మరియు మీరందరూ కలిసి ప్రయత్నం చేసి ఐఐటి.,ని సాధించుదామని మీకు మనవి చేయడం జరుగుతుంది.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, రాష్ట్రంలో ఐఐటి.,ని తీసుకువస్తే వద్దని చెప్పే ప్రయత్నం లేదని, తప్పకుండా కావాలని చెప్పి మేము కూడా అభ్యర్థించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అప్‌గ్రేడ్ చేస్తామనే దానికి ఇప్పటికే నూట యాభై కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది. కొత్తగా ఒక ఐఐటి.,ని ఏర్పాటుచేయాలంటే దాదాపు 800,1000 కోట్ల రూపాయల వరకూ అవసరమవుతుంది. కాబట్టి ప్రస్తుతం పరిశీలనలో లేదని, కొత్త ఐఐటి.,లను గురించి పరిశీలించే స్టేజ్‌లో లేమని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది.

ఉ 9.20

దేవేందర్‌గౌడ్‌గారు చెప్పినట్లు ఇంతకు ముందున్న ప్రభుత్వం వాళ్లు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరిగింది. అప్పుడు కేంద్రంలో మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రిగార్కి లెటర్ వ్రాస్తూ, బాసరలో ఐఐటి ను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాయడం, దానికి సమాధానంగా 3.11.2002 నాడు– దేశంలో కొత్త ఐఐటి లను నెలకొల్పదలచినచో ఆంధ్రప్రదేశ్‌లో ఐఐటి ను నెలకొల్పాలనే రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని కేంద్రప్రభుత్వం వాళ్లు చెప్పడం జరిగింది. ఆవిధంగా రెండు సార్లు చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా ఈ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ముందు రెండు కాలేజీలను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. వాటిని అప్‌గ్రేడ్ చేసుకుంటూ వాటికి సంబంధించిన ఎమౌంట్ అంతా శాంక్షన్ చేయడానికి ప్రభుత్వాలు రెడీగా ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ, అలాగే ఆంధ్ర యూనివర్శిటీలో గల పాలక మండలులు ఈ విషయంపై నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ప్రభుత్వం దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోవలసి వుంది . ఏదేమైనా రానున్న కాలంలో బాసరలో తప్పకుండా ఐఐటి ను తీసుకరావడానికి ఈ ప్రభుత్వం మళ్లీ కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వం దేశంలో కొత్త ఐఐటి లను ఏర్పాటు చేయాలని విధాన నిర్ణయం తీసుకుంటుందో అప్పుడు తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లోని బాసరలో కూడా ఐఐటి ను ఏర్పాటు చేయించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంతకు ముందు ప్రధాన మంత్రిగా ఉన్న వాజ్‌పేయి గారు ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. దానిపై ఒక ఫైలు కూడా మూవ్ అయింది. ఆయన ఇక్కడకు వచ్చినపుడు ఎనౌన్స్‌మెంటు కూడా అయింది. బాసర చాలా ముఖ్యమైన ప్లేస్, అక్కడ ఐఐటి ను ఏర్పాటు చేయడానికి తప్పకుండా ఒప్పుకుంటామని ఆయన ఇన్ ప్రిన్స్‌పుల్ యాక్సెప్ట్ చేశారు. మన రెండు ఇంజినీరింగ్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేస్తున్నారు. దానికి దీనికి సంబంధం లేదు. దేశమంతటా చేస్తున్నారు, ఇక్కడ కూడా చేస్తున్నారు. ఇది వేరే ప్రోగ్రాం . బాసర చాలా డిజర్వింగ్ ప్లేస్, అది ఒక నాలెడ్జ్ సెంటర్ అయ్యే అవకాశం ఉంది. పి.వి. నరసింహారావుగారు కూడా అక్కడే విద్యాభ్యాసం చేశారు. వేల మంది పిల్లలు విద్యాభ్యాసం కోసం బాసరకు వెళుతున్నారు. అది బ్యాక్‌వర్డ్ ఏరియా, అక్కడ ఐఐటి ఏర్పాటు చేస్తే దానికి విశిష్టత వస్తుంది, మంచి పేరు వస్తుంది. ఊరకే మాటలు చెప్పకుండా అవసరమైతే ఆల్ పార్టీ డెలిగేషన్ ఢిల్లీకి వెళ్లడం, మరొకసారి శాసనసభలో తీర్మానం పాస్ చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తే తప్ప ఇది కాదు. రూ. 150 కోట్లతో ఇది కాదని మీరు ఒప్పుకున్నారు, దీనికిరూ 700 కోట్ల నుండి రూ. 800 కోట్లు అవుతుంది. మన రాష్ట్రంలో గల బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఐఐటి ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఇంతవరకు మన రాష్ట్రానికి ఐఐటి రాలేదు. దానిపై అందరం కలిసి ప్రయత్నం చేయాలి. దయచేసి మనం మరొకసారి తీర్మానం చేసి, అసరమైతే ఆల్ పార్టీ డెలిగేషన్‌తో ఢిల్లీకి వెళదాం . గట్టిగా ప్రయత్నం చేసి ఐఐటి ను సాధించుకోవలసిన అవసరం వుంది, దానికి ముందుకు రావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన దాంతో నేను ఏకీభవిస్తున్నాను. ఇంతకు ముందు కూడా నేను అదే మాట చెప్పాను. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లవుతుందని ఇంతకు ముందే చెప్పాను. ఎందుకింత సీరియస్‌గా చెబుతున్నానో మీకందరికీ తెలుసు . ఇక్కడ రెండు విషయాలు క్లార్లిఫై కావాలి . ఒకటి – కాకతీయ రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీ, అదే విధంగా ఉస్మానియా, ఆంధ్ర ఇంజినీరింగ్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడం వల్ల అవి దేశం మొత్తానికి వరిస్తాయా? లేక ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని వర్గాల పిల్లలకు మాత్రమే వర్తిస్తాయా? రెండోది – వీటిని అప్‌గ్రేడ్ చేసిన తర్వాత రాష్ట్రప్రభుత్వం ఏవిధంగా నైతే మహిళలు, మైనారిటీలు, బిసి లకు రిజర్వేషన్ కల్పిస్తోందో, అదే రిజర్వేషన్ ఇక్కడ కూడా అప్లై అవుతుందా? దయచేసి ఈ రెండు విషయాల మీద డీటెయిల్డ్‌గా చెప్పమనండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, దీంట్లో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా క్రింద వెళతాయి. మిగిలిన 50 శాతం సీట్లు స్టేట్ కోటా క్రిందకు వస్తాయి. రిజర్వేషన్ విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వం ఎఐఇఇఇ విషయంలో ఏవిధంగానైతే

రిజర్వేషన్ పాటిస్తున్నారో అదే పద్ధతి ఇక్కడ పాటిస్తారు. స్టేట్ కోటా క్రింద ఎలాట్ అయ్యే సీట్స్ విషయంలో ఎంసెట్ లో పాటిస్తున్న రిజర్వేషన్ పాటిస్తారు. అప్‌గ్రెడేషన్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పర్మిషన్ ఇస్తేనే ఇది జరుగుతుంది, అయితే దీనిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవలసి వుందని మనవి చేస్తున్నాను.

గౌరవ ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్లుగా, ఈ దేశంలో ఎక్కడైన ఐఐటి లను ఏర్పాటు చేసే విషయాన్ని కేంద్రం పరిశీలించే స్టేజీకి వచ్చినపుడు తప్పకుండా బాసరలో కూడా ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. మరొక తీర్మానం చేయనక్కర్లేదు, ఆల్‌రెడీ శాసనసభలో ఇంతకు ముందు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు, ఆరోజు మేము కూడా ఉన్నాం .

మిష్టర్ స్పీకర్ : మినిష్టర్‌గారూ, ఆల్ పార్టీ డెలిగేషన్ ఏదైనా లీడ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా అని సభ్యులు అడుగుతున్నారు, అది అవసరమని మీరు భావిస్తున్నారా?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : దేశంలో ఎక్కడైనా ఇచ్చి ఇక్కడ ఇవ్వకపోతే మనం బాధ్యులం అవుతాం . దేశంలో ఎక్కడైనా ఐఐటి లను ఏర్పాటు చేసే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తే అప్పుడు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం మీద మేము ఒత్తిడి తీసుకొచ్చి బాసరలో ఐఐటి ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Question No.25 (3741) is postponed at the request of the Member.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, బాసరలో ఐఐటి ఏర్పాటు చేసే విషయంపై ఢిల్లీకి ఆల్ పార్టీ డెలిగేషన్‌ను లీడ్ చేయమని చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, మేము ప్రొటెస్ట్ చేస్తాం .

మిష్టర్ స్పీకర్ : ఆల్ పార్టీ డెలిగేషన్ ను మీరు డిమాండ్ చేసినపుడు మినిష్టర్‌గారు చెప్పిందేమంటే, కేంద్ర ప్రభుత్వం కొత్తగా దేశంలో ఎక్కడైనా ఐఐటి లను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తే తప్పకుండా మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తామంటున్నారు. ఆల్‌రెడీ ఇంతకు ముందు శాసనసభలో ఒక తీర్మానం కూడా అయింది, మరొక తీర్మానం అవసరం లేదని అంటున్నారు. దీనిపై మీ ప్రొటెస్ట్ ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మీరు దయచేసి మా రెస్క్యూకు రావాలి. మీరు మమ్ములను ఒకసారి అర్థం చేసుకోవాలి. నాయనా, ఇళ్లు పడగొట్టి పందిరి వేయకండి, ఇక్కడ ఉన్న రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం చేయకండి ఈ రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీను, అదే విధంగా ఉస్మానియా, ఆంధ్ర ఇంజినీరింగ్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేసి. బాసర అన్నది త్రివేణీ సంగంలాంటిది. మన రాష్ట్రం, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ లు కలిసే ప్రాంతం . మీకు కూడా బాగా తెలుసు . కాబట్టి ఈ విషయంపై ఢిల్లీకి ఆల్ పార్టీ డెలిగేషన్ లీడ్ చేస్తే బాగుంటుంది. దీనికి ఎంత ప్రాధాన్యత ఉంటే మనం గతంలో ఈ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్న విషయం మీకు బాగా తెలుసు . అప్పుడు తమరు కూడా ఇక్కడే ఉన్నారు. నేను చెప్పేదేమంటే, మనం ఆల్ పార్టీ డెలిగేషన్ లీడ్ చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొద్దాం .

శ్రీ జి. కిషన్ రెడ్డి ః  సార్, ఈరోజు ఉస్మానియా, ఆంధ్ర ఇంజినీరింగ్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేస్తామంటున్నారు.  ఇప్పటికే రీజినల్ ఇంబ్యాలెన్సెస్ పెరిగాయి.  తెలంగాణాకు సంబంధించిన ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీని అప్‌గ్రేడ్ చేస్తూ 50 శాతం సీట్లను  ఆల్ ఇండియా ఓపెన్ కోటా క్రింద పెడితే  తెలంగాణా జిల్లాలకు అన్యాయం జరగదా?  ఈ విషయంపై ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తోందా?  ఎస్‌సి, ఎస్‌టి లకు రిజర్వేషన్స్ కల్పిస్తామంటున్నారు, ఒప్పుకుంటాం .  50 శాతం ఆల్ ఇండియా పూల్‌లో పెడితే  ఈ తెలంగాణా జిల్లాలకు అన్యాయం జరగదా?  ఈ విషయంపై ప్రభుత్వం ఏ రకంగా ఒప్పుకుంటోంది?
ఉ.9.30

శ్రీ  చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, బాసరలో ఐఐటికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లుగా శాంక్షన్ అయిపోయిందనే వాతావరణం ఆనాడు కన్పించింది.  ఎందుకంటే అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయిగారు సూత్రప్రాయంగా అంగీకరించారని తెలియడంతో అయిపోయినట్లుగానే మేమంతా సంతోష పడ్డాము.  బాసర చాల ప్రాముఖ్యత గల ప్రాంతం.  అది సరస్వతి నిలయం.  అలాంటి పరిస్థితుల్లో ఐఐటికి సంబంధించి ఇప్పుడు మంత్రిగారి సమాధానం ఎట్లా ఉందంటే ప్రయత్నం చేద్దాం, భారతదేశంలో ఎక్కడైనా కొత్తగా ఐఐటిలు శాంక్షన్ చేసేటప్పుడు ప్రయత్నం చేద్దామంటున్నారు. ఆల్ ఇండియాలో రాకపోవచ్చు.  వచ్చే అవకాశం లేకపోవచ్చు.  కాని మన బాసర హిస్టారికల్ ప్రాంతం.  అక్కడ ఏర్పాటు చేయడానికి మనం ఎందుకు ప్రయత్నం చేయకూడదు?  ప్రయత్నం చేసినా రాదు అనే నిరాశ మీకెందుకు?  కాబట్టి ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకుని వెళ్లితే బాగుంటుందనేది నా అభిప్రాయం.

శ్రీ  పిన్నమనేని  వెంకటేశ్వరరావు : నేను ఇంతకు ముందే గౌరవ సభ్యులకు చెప్పాను.  ఇంజనీరింగ్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేసే సమయంలో 50 శాతం సీట్లు సెంట్రల్ పూల్‌లోకి వెళ్లతాయని. దాని గురించి ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.  ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నుండి రికమెండేషన్స్ వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటాము.  తొందరలోనే దాని మీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.  అయితే బాసరలో ఐఐటి తీసుకుని రావడానికి తప్పనిసరిగా మా ప్రయత్నం మేము చేస్తాము.  కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, బాసరలో ఐఐటి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నం చేస్తామని మరల, మరల నేను చెపుతున్నాను.  చాడా వెంకటరెడ్డిగారు చెప్పినట్లుగా ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వచ్చేసినట్లుగా అనుకున్నామని అన్నారు.  కాని వాస్తవంగా ఆనాడు ప్రస్తుతం తమ పరిశీలనలో లేదు, చూస్తాము అనే మాట చెప్పడం జరిగింది.  ఈరోజున కూడా కేంద్ర ప్రభుత్వం అదే మాట చెపుతున్నది. దానిని యథాతథంగా చెపుతున్నాను.  ఆనాడు చూస్తామని చెప్పిన దానిని వచ్చేసిందని వాళ్లు చెప్పుకున్నట్లుగా మేము చెప్పే పరిస్థితికి వెళ్లము.  ఉన్న వాస్తవాల్ని చెపుతున్నాను. అయితే బాసరలో తప్పకుండా ఐఐటి ఏర్పాటు కావడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం  కృషి  చేస్తోంది.  రానున్న కాలంలో తీసుకుని వచ్చేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎస్ ...క్వశ్చన్ నంబరు 3505 మినిస్టర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ..........

(సిపిఎం,సిపిఐ పార్టీల నుండి అంతరాయం )

MR. SPEAKER : That is enough. I have given enough time.

శ్రీ నోముల నర్సింహయ్య : ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకుని వెళ్లమని చెప్పండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : డెలిగేషన్ తీసుకుని వెళ్లమనండి సార్.

(అంతరాయం )

కావాలంటే ఛార్జీలు మేమే పెట్టుకుంటాము.....

(అంతరాయం )

MR. SPEAKER : Yes, Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బాసరలో ఐఐటి తీసుకుని రావాలనే ఆలోచనలో భిన్నమైన అభిప్రాయం ఇటు సభలోనూ, అటు బయట కూడా లేదు. అందరి కోరిక కూడా రావాలనే. చాలా సమస్యలపై భిన్నమైన అభిప్రాయాలుంటాయి, కాని అదృష్టవశాత్తు బాసరలాంటి పవిత్ర పుణ్య క్షేత్రంలో ఐఐటి రావాలనే మాటలో 7 కోట్ల 68 లక్షల మంది ప్రజానీకం ఒకే అభిప్రాయంతో ఉన్నారు. గతంలో ప్రభుత్వం చాలా ప్రయత్నం చేసిందని ఇప్పుడే ప్రతిపక్ష నాయకులు కూడా చెప్పారు. ఆనాటి ప్రధానమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారనే మాట వారు చెప్పారు. దానిని కూడా చూద్దాం. అలాంటి అంగీకారానికి మనకు ఎక్కడైనా ఆధారం దొరికితే, ఇవ్వాళ ఉన్న ప్రైమ్ మినిస్టర్‌గారి దగ్గరకు వెళ్లి, స్వామీ, మీ కంటే ముందు ప్రైమ్ మినిస్టర్‌గా పనిచేసిన వారు ఒక మాట అన్నారు, ఆ మాటను గౌరవించడం మీకు న్యాయం, దానిని అమలు చేయండని చెప్పి గట్టిగా అడుగుతాము. ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకుని వెళ్లడంలో గాని, తీర్మానం చేయడంలో గాని ఎటువంటి అభ్యంతరం లేదు. కాని అవసరమైనప్పుడు చూద్దాము. ఇదివరలో తీర్మానం చేశారు. ఆ తీర్మానాన్ని మార్చవలసిన అవసరం ఉంటే, ఇంకొక తీర్మానం చేయాలి. అయితే ఇప్పటికే చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నాము. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రోజుల్లో తీర్మానం పాస్ చేసినా, ఈ ప్రభుత్వం దానిని గౌరవిస్తుందే తప్ప దానిని మార్చవలసిన అవసరం లేదు. ఆ రోజున ప్రధాన ప్రతిపక్షంగా ఉండి సపోర్టు చేశాము, ఈవేళ ప్రభుత్వ పక్షంగా ఉండి కూడా ఆ తీర్మానాన్ని గౌరవిస్తున్నాము. అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంపైన ఎంత సాధ్యమయితే అంత మేరకు ఒత్తిడి తీసుకుని వచ్చి, వారిని నచ్చచెప్పే ప్రయత్నం చేస్తామని మంత్రిగారు చెప్పారు. దేశంలో ఎక్కడైనా ఐఐటిలు స్థాపించే సందర్భం వచ్చినపుడు తప్పకుండా అడుగుదాం అని కూడా అన్నారు. అంతేకాకుండా ఇంకొక అడుగు కూడా ముందుకు వేసి, దేశంలో ఐఐటిలు ఏర్పాటు చేస్తున్నప్పుడు గట్టిగా కోరుతామన్నారు. ఎప్పుడైనా అవసరమైతే, మా శక్తి చాలదు అనుకుంటే, తప్పకుండా ఆల్ పార్టీ డెలిగేషన్ తీసుకుని వెళ్లడానికి మాకేలాంటి అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం ప్రధానం. ఆ ప్రయోజనాలు కాపాడేటప్పుడు మేము చేసే సకల ప్రయత్నాలు చేసి, అప్పటికీ ఇంకా మీ తోడ్పాటు కావలసి వచ్చినపుడు, మాకు చేత కాకపోతే తప్పకుండా మీ సహాయం తీసుకుంటాము. అందరూ ఒకే అభిప్రాయంతో ఉన్నప్పుడు, వేరే అభిప్రాయంతో లేనప్పుడు ఇంత చర్చ అనవసరం. దయచేసి అర్థం చేసుకోండి. మీరు ఎంత anxietyతో ఉన్నారో, అంతకు మించి anxietyతో ప్రభుత్వం కూడా ఉంది. ఐఐటి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. పెద్దలు చుక్కా రామయ్యగారి కృషి కూడా ఉంది. వారిని అందరూ గౌరవిస్తాము. వారే కాదు, అందరి అభిప్రాయం కూడా మనకు ఒక ఐఐటి రావాలని, మన రాష్ట్రం కూడా ప్రసిద్ధికెక్కాలని, పైగా బాసర వంటి పవిత్ర స్థలం విద్యా కేంద్రంగా విలసిల్లాలనే కోరిక తప్ప, దీంట్లో రెండు అభిప్రాయాలు లేవు. దయచేసి మీరు అర్థం చేసుకోండి. ప్రభుత్వ కృషిలో లోపం లేకుండా గట్టిగా ప్రయత్నం చేస్తాము.

ఉ.9.40

(ప్రతిపక్షాల నుండి తిరిగి అంతరాయం)

MR. SPEAKER : Yes, now we will take up Question No.3505.

## బి.సి. సంక్షేమ శాఖలో అక్రమ నియామకాలు

ఉప్రశ్న నెం. 26 (3505)

Sri Komireddi Ramulu - Will the Minister for Rural Development and Backward Classes Welfare be pleased to state:

a) Whether it is a fact that irregular appointments have been made in Backward Classes Welfare Department in Karimnagar District; and
b) If so, the action taken in this regard?

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D. RINIVAS)** :

a) Yes Sir.
b) The District Backward Classes Welfare Officer, Karimnagar and Office Assistant concerned found responsible were suspended from the service on 22.12.2001. Further disciplinary action is in progress.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇద్దరు మంత్రులు చెప్పిన దాంట్లో తేడా ఉంది.

MR.SPEAKER : If need comes, they will take All Party Delegation. This is a Question Hour. It is not a good practice.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క నిమిషం సార్ ..

మిస్టర్ స్పీకర్ : దీంట్లో సెకండ్ ఒపీనియన్ కాని, difference of opinion గాని లేదు. That is enough. Yes, Komireddi Ramulu Garu.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఈ అంశాన్ని మీరు చూడాలి.

మిస్టర్ స్పీకర్ : అపునండీ ఇప్పుడు not only the Minister, the Minister for Legislative Affairs has also reacted. There is no difference of opinion. That is enough. I have allowed enough time for this. You have to cooperate now. Keshav Garu, this is not fair. The Minister for Legislative Affairs has been very categorical. There is no second opinion on this. When you pointed out that All Party Delegation has to go, he said, when the need comes, definitely they will consider. In the meanwhile, the Government will put in their effort. నేషనల్ పాలసీ కింద ఇప్పుడు లేకపోయినా, we will continue our request. This is what they have said. We are satisfied with this. If you want Discussion, you come under a different Rule. This is a Question Hour.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక చిన్న సజేషన్ సార్ ..

MR. SPEAKER : Narasimhaiah Garu, you are a senior Member. Ample supplementaries have been given. The Chair is satisfied. You please take your seats.

SRI KOMIREDDI RAMULU : Are you satisfied? Are you convinced with that answer? Please come to our rescue on IIT, Basra.

MR. SPEAKER : I am on Question No.3505.

శ్రీ కొమిరెడ్డి రాములు : సార్, ఈ క్వశ్చన్‌తోపాటు, with your permission .......

MR. SPEAKER : You have been given the opportunity to question the Government relating to Question No. 3505. From now on, single supplementaries.

శ్రీ కొమిరెడ్డి రాములు : సార్, బి.సి. వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఇల్లీగల్ అపాయింట్‌మెంట్స్ గురించి మంత్రిగారు చెప్పారు. యాక్షన్ తీసుకొంటామన్నారు. దానికే కొంత రిలెవెంట్‌గా చెపుతాను. బి.సి. వెల్ఫేర్ మినిస్టర్‌తోపాటు, మున్సిపల్ మినిస్టర్‌గారు కూడా స్పందించాలి. మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచార సందర్భంగా మేము తిరుగుతున్నప్పుడు కొంత మంది ముస్లింలు మమ్మల్ని అడిగారు--మీరు ముస్లింలకు విద్యా సంస్థల్లో రిజర్వేషన్ కల్పించారు. పొలిటికల్ రిజర్వేషన్ మాత్రం ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డిగారు కూడా పొలిటికల్ రిజర్వేషన్ ఇస్తామని అస్యూరెన్స్ ఇచ్చారు అని చెప్పారు. కాబట్టి బి.సి. వెల్ఫేర్ మినిస్టర్‌గారు ఈ విషయాన్ని మున్సిపల్ మినిస్టర్‌గారికి పాస్ ఆన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే రేపొద్దున కోఆప్టెడ్ మెంబర్లు ఎన్నుకోవలసి ఉంది. ఆ టైమ్‌లో ఇద్దరు ముగ్గురు మైనార్టీలని కాకుండా, దాని కంటే ఎక్కువగా ఇచ్చే విధంగా పొలిటికల్ రిజర్వేషన్ కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రశ్నకు రిలెవెంట్ కాకపోయినప్పటికీ కూడా గౌ.సభ్యులు వేసిన ప్రశ్న సమంజసమైనదే కాబట్టి చెపుతున్నాను. ఈ విషయాన్ని మా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లతాము. అఫీషియల్‌గా రిజర్వేషన్ లేకపోయినప్పటికీ మా ప్రభుత్వం, మా పార్టీ తరపున సాధ్యమైనంత మేరకు మైనార్టీలను అకామడేట్ చేయడం జరిగింది. ఫర్దర్‌గా పెంచాలనే ఆలోచన తప్పకుండా ఉంది. మా సి.ఎం. దృష్టికి, పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకుని వెళ్లతాము.

## మెరైన్ టైమ్ బోర్డు ఏర్పాటు

ప్రశ్న నెం. 27 ( 3560)

శ్రీ ఎస్. ఉదయభాను – రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. రాష్ట్రంలో ఓడరేవుల కోసం మెరైన్ టైం బోర్డును ఏర్పాటు చేసేందుకు ఏదైన ప్రతిపాదన ఉందా?

ఆ. అయితే, దానికి సంబంధించిన వివరాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు):**

అ. అవునండీ. ఇది. ఎ.పి. మెరిటైం బోర్డు. మెరైన్ టైం బోర్డు కాదు.

ఆ. ఎ.పి. మెరీటైం బోర్డును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వివరాలను తయారుచేయడమవుతున్నది.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, మన రాష్ట్రంలోని సముద్రపు వనరులను జాలర్లు, గంగపుత్రులు సరిగా వినియోగించుకోలేకపోతున్నారు. కారణం ఏమిటంటే, దీనికి ప్రభుత్వం నుండి సరైన సహకారం లభించడం లేదు. తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్రల్లో మెరీటైమ్ బోర్డు ఒకటి ఏర్పాటు చేశారు. దాని ద్వారా సముద్రంలో చేపలు పట్టే జాలర్లకు, గంగపుత్రులకు అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. తద్వారా జాలర్లకు ఆదాయం లభించడమే కాకుండా, మన రాష్ట్రానికి కూడా విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా లభిస్తోంది. అయితే ఇక్కడ కూడా పోర్టు డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ఉంది. మన రాష్ట్రంలో కూడా విరివిగా సముద్రపు వనరులు ఉన్నప్పటికీ, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే వాటిని ఎక్కువగా వెలికితీయలేకపోతున్నది ఈ శాఖ. కాబట్టి ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే ఇక్కడ కూడా మెరీటైమ్ బోర్డును ఏర్పాటు చేస్తే జాలర్లకు ఎక్కువగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. మన రాష్ట్రానికి కూడా ఆదాయం మెరుగు అవడానికి అవకాశం

ఉంటుంది. కాబట్టి మన రాష్ట్రంలో మెరీటైమ్ బోర్డును ఏర్పాటు చేసి, అది రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు : అధ్యక్షా, ఇక్కడ కూడా మెరీటైమ్ బోర్డు స్థాపించాలనే ఆలోచనలో ఉన్నాము. 1981 లో గుజరాత్‌లోనూ, 1995లో మహరాష్ట్రలోనూ, 1996లో తమిళనాడులోనూ ఇటువంటి బోర్డులు ఏర్పాటు చేయడమయింది. ఈ బోర్డులు ఉండటం వల్ల పరిపాలన సౌలభ్యం కావడమే కాకుండా, స్వయం పాలక సంస్థగా అది కొనసాగుతుంది. ఆ విధంగా సంస్థకు అధికారాలు అప్పుజెప్పడమవుతుంది. జాలర్లకు సత్వరమే రుణాలు ఇవ్వడానికి, వనరులు సమీకరించడానికి వీలుపడుతుంది. అందుకనే మన రాష్ట్రంలో ఉన్న ఓడరేవులన్నింటిని కూడా తొందరలోనే మెరీటైమ్ బోర్డు పరిధిలోకి తీసుకొని రావడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

## వశిష్ఠ వాహన కంపెనీలో పెట్టుబడులు

ప్రశ్న నెం. 28 (3710)

Sri P.Keshav, Sri Yanamala Ramakrishnudu, Sri G.S.S.Sivaji, Sri E. Dayakar Rao, Smt. Padala Aruna, Sri Ch.Ayyannapatrudu, Sri Komireddi Ramulu, Sri Chada Venkat Reddy, Sri P. Venkat Reddy, Sri G. Demudu, Sri Shaik Nasar Vali, Sri R. Ravindra Kumar and Sri P. Venkateswarlu - Will the minister for Tourism and Major Industries be pleased to state:

a) whether the Vasishta Vahana Company which received an amount of Rs.11 crores as share capital from the State Government even before completing six months of its registration, has obtained the certificate of commencement;
b) if not, whether the transactions made with the said company are legal;
c) whether the said company has been registered as a private limited company or a public limited company;
d) the regulations under which the State Government had made investment in the shares of the said company; when the rules of the Companies Act prohibits the private limited company to raise funds; and
e) the action taken by the Government against the persons responsible, if the investment made by the Government is illegal?

MINISTER FOR INDUSTRIES AND COMMERCE (DR. (MRS.) J. GEETA REDDY):

a) As per the Sec.149 of Companies Act, 1956, certificate of commencement is not required to be obtained by a Private Company.
b) Transactions made with the said Company are legal, as a Private Limited Company, it can commence its operations from the date of incorporation and accept investments in equity from that date.
c) Vasishta Wahan Pvt., Limited has been registered as a Private Limited Company.
d) The Companies Act 1956 does not prohibit investments in a Private Company by the Government.
e) Does not arise.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, తమరికి కూడా తెలుసు ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ అని. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడటమే శాసనసభ్యులుగా మన కర్తవ్యం. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. దయచేసి తమరు అందరికీ అవకాశం ఇవ్వాలి, especially, మాకు ఒక్క సప్లిమెంటరీ కాదు, నాకు ఒక్కడికే దాదాపు 20 సప్లిమెంటరీల దాకా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : 20 సప్లిమెంటరీలను ఏ రూల్ కింద కూడా క్వశ్చన్ అవర్‌లో పర్మిట్ చేయడం కుదరదు. If you want, I will give you opportunity. తొమ్మిదన్నర తరువాత ఎక్కువ మంది మాట్లాడటానికి కుదరదు. కావున, one option I can give you, I will postpone the question or you can take it up under different rule.

శ్రీ పి. కేశవ్ : డిఫరెంట్ రూల్ అంటే, క్వశ్చన్ పోస్టుపోన్ చేసి, రేపే వచ్చేటట్లు చేయండి.

MR.SPEAKER : Posting will be done as per the procedure. For postponed questions to be listed, there is a set procedure and the same will be followed. I will not allow. I will give you the option. If you want......

శ్రీ పి. కేశవ్ : సార్, ఇప్పటి వరకు ఒకే ఒక్క పోస్టుపోన్డ్ క్వశ్చన్ ఉంది. దీనిని కూడా రేపు టేకప్ చేయవచ్చు. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ .

MR. SPEAKER : I will allow only one Member.

శ్రీ పి. కేశవ్ : సార్, దయచేసి మమ్మల్ని అర్థం చేసుకోండి. భారతదేశ చరిత్రలో జరిగిన అతి పెద్ద కుంభకోణాల్లో ఇదొకటి. డబ్బు తక్కువ అయి ఉండొచ్చు కాని ........

MR.SPEAKER : Keshav Garu, before going into the subject, let me make it clear, it is only single supplementaries. You have to choose between the options. Do you want it to be postponed? మీకు చాలా సప్లిమెంటర్సీ ఉన్నాయి. చాలా మంది సభ్యులు అడగాలనుకుంటే మీకు ఆప్షన్స్ కూడా ఇచ్చాను.

You have to choose between the options. Do you want it to be postponed?

శ్రీ పి. కేశవ్ : సార్, దయచేసి పోస్ట్‌పోన్ చేసి, ఈ సెషన్‌లోనే వచ్చేటట్లు చూడండి.

MR. SPEAKER : I will postpone the question. Question No. 28(3710) is postponed at the request of the Member. Question No.29(3686), Minister for School Education.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : సార్, ఏ ప్రశ్నకు సమాధానం లేదండీ.....

(శ్రీ పి.కేశవ్, శ్రీ ఇ.దయాకర్‌రావుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : సార్, ఎప్పుడు వస్తుందో చెప్పకపోతే ఎట్లా?

MR. SPEAKER :The question has been postponed. There is nothing more than that.

శ్రీ పి. కేశవ్ : సార్, మైక్ ఇవ్వండి.

MR. SPEAKER : You have requested for postponement and the question has been postponed. Yes, when the postponed questions will be listed, it will be taken up.

శ్రీ పి. కేశవ్ : సార్, మమ్మల్ని ఇక్కడ మాట్లాడవద్దంటే, వెళ్లిపోతాము. I have a request to the Chair.

MR. SPEAKER : Your request has been considered. You cannot dictate to the Chair like this. సింగిల్ సప్లిమెంటరీ కాదు అని మీరు చెప్పారు, పోస్టుపోన్ చేయమని మీరే చెప్పారు. I have agreed for postponement. We have postponed the question. Yes, please take your seat now.

శ్రీ పి. కేశవ్ : సార్, ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ .మైక్ ఇవ్వండి.

MR. SPEAKER : Yes, you can ask now.

(శ్రీ పి.కేశవ్, శ్రీ ఇ.దయాకరరావుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : మీరు పోస్టుపోన్ చేసి, ఈ సెషన్‌లోనే వచ్చేటట్లు చూడండి. లేదా, ఇప్పుడు సింగిల్ సప్లిమెంటర్సీ అని నిబంధన కాకుండా పర్మిట్ చేయండి. దయచేసి, you allow the Debate now.

MR.SPEAKER : How can I allow? If you want a Debate, you come under a different Rule. How can you convert the question hour into a debate.

శ్రీ పి. కేశవ్ : సార్, దయచేసి మా బాధ అర్థం చేసుకోండి. మా బాధ మీతో చెప్పుకోవడానికి మైక్ ఇవ్వండి. మేము ఎంత అరిచినా మీరు మైక్ ఇవ్వరు. నేను సబ్జెక్టులోకి పోవడం లేదు. మాకూ కొంత రెస్పాన్సిబిలిటీ ఉంది.

MR. SPEAKER : You are on record. Please speak.

శ్రీ పి. కేశవ్ : ఇప్పుడు పోస్టుపోన్ చేసి, ఈ సెషన్‌లోనే పోస్టు చేయండి. లేదా, ఇప్పుడు అలా చేసి, సింగిల్ సప్లిమెంటర్సీ అని కాకుండా ఏడెనిమిది సప్లిమెంటరీలకు అవకాశం ఇవ్వండి. సార్, ఈరోజున మంత్రిగారిని అడుగుతున్నాను, వశిష్ట వాహానకు సంబంధించి ........

MR. SPEAKER : You have put forward your request. We have to decide on that. You want postponement or you want it now? I will allow you now. I will allow single supplementaries from now.

SRI P.KESHAV : Post in this Session Sir. Or else, you allow us to speak.

శ్రీ సిహెచ్.వెంకటరెడ్డి : సార్, ఇందులో మా పేరు కూడా ఉంది. ఇది జాయింట్ క్వశ్చన్ .

మిస్టర్ స్పీకర్ : అవునండీ ! మిగతాపార్టీ వాళ్లు కూడా అడగాలి కాబట్టే పోస్టుపోన్‌మెంట్‌కు ఆప్షన్ ఇచ్చాను. కేశవ్‌గారూ you go ahead.

శ్రీ పి. కేశవ్ : ఏ పరిస్థితుల్లో వశిష్ట వాహన్‌లో మంత్రిగారు పెట్టుబడులు పెట్టారు అనేది స్పష్టంగా తెలియచెప్పవలసిన అవసరం ఉంది....

(అంతరాయం)

MR. SPEAKER : It is a single supplementary. The question is being taken up.

శ్రీ పి. కేశవ్ : సింగిల్ సప్లిమెంటరీ క్వశ్చన్స్ అయితే మేము ఎందుకు ఇక్కడ ఉన్నాము?

MR. SPEAKER : You have to be advised. As a Whip, you know the Rules.

శ్రీ పి. కేశవ్ : సింగిల్ పర్సన్ సప్లిమెంటరీ సార్. సింగిల్ సప్లిమెంటరీ కాదు .

ఉ.9.50

అధ్యక్షా, సింగిల్ పర్సన్ సప్లిమెంటరీస్ సార్. సింగిల్ సప్లిమెంటరీస్ కాదు, దయచేసి మమ్మల్ని అడగనివ్వండి. ఏ రకమైన అనుమతులు లేకుండా, వశిష్ట వాహన్‌లో ప్రభుత్వం పదకొండు కోట్ల రూపాయలను ఏ రకంగా పెట్టుబడి పెట్టింది? దీనికి బాధ్యులైనటువంటి అధికారుల మీద, మంత్రుల మీద ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు? ఈ ఫైలు మీద ముఖ్యమంత్రి గారు సంతకం చేసారా, లేదా? బోగస్ కంపెనీ అనేటువంటిది ఏ పరిస్థితులలో అయినా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, లేదా? వచ్చిన తరువాత నిధులను ఏ రకంగా ముఖ్యమంత్రి గారి అనుమతి చేత పెట్టుబడి పెట్టించారు? రెండవది, కేంద్ర ప్రభుత్వం, ఆర్.బి.ఐ అనుమతి లేకుండా విదేశీ మారక ద్రవ్యంలో యూరోలలో రిలీజ్ చెయ్యడానికి ప్రభుత్వం ఏ పరిస్థితులలో నిర్ణయం తీసుకుంది? ఇది చట్టబద్ధమైనదా, చట్ట విరుద్ధమైనదా? వోక్స్ వేగన్ కంపెనితో ఏ రకమైన MOU లేకుండా పెట్టుబడి ఎలా పెడతారు? ప్రైవేట్ లిమిటెడ్ కంపెనిలో పెట్టుబడి పెట్టడాన్ని మంత్రి గారు ఇక్కడ సమర్థించుకున్నారు. కంపెనీస్ యాక్ట్ ప్రకారం నేను అడగలేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవెట్ కంపెనీలలో పెట్టుబడి పెట్టవచ్చా, లేదా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇది మామూలుగా లిస్టెట్ క్వశ్చన్. దానికి ఆన్సర్ చెప్పిన తరువాత ఉప ప్రశ్నలు వేయడం సాంప్రదాయం. వారు ఉప ప్రశ్నలే ముందు వేయడం మొదలు పెట్టారు. ఆన్సర్ వారి దగ్గర ఉండొచ్చు. ఆవిడ గారు (శ్రీమతి జె. గీతారెడ్డి) చెప్పిన తరువాత వారు ఉప ప్రశ్నలు వెయ్యవచ్చు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, చాడా వెంకట రెడ్డి గారు లేచి, మేము కూడా ప్రశ్నలు వేయవలసిన అవసరం ఉందన్నారు. ఇవతల కిరణ్‌కుమార్ రెడ్డి గారు లేచి మేము కూడా వేస్తామన్నారు. ఇది అనేక మందికి ఆసక్తి ఉన్నటువంటి సమస్య కాబట్టి ఇప్పుడున్నటువంటి కొద్ది టైంలో వారు ఒకటో, రెండో సప్లిమెంటరీస్ వేస్తే ....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, వాళ్లు ఎక్కడ నేర్చుకున్నారు ఈ సాంప్రదాయం? రామకృష్ణుడు గారు! కొంచెం మీ వాళ్లకు చెప్పండి. వారు అడక్కపోయినా సరే గవర్నమెంట్ వైపు నుండి ఆఫర్ చేస్తున్నాము. Let us have a short discussion. తమరు టైం ఫిక్స్ చేయండి. షార్ట్ డిస్కషన్ పెట్టండి. మొత్తం చర్చించుకుందాము. ఎవరికి ఆసక్తి ఉంటే వాళ్లు మాట్లాడుతారు, అన్ని వివరాలు వస్తాయి, ప్రజలకు కూడా తెలుస్తుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మంత్రి గారు ఆల్‌రెడీ ఆన్సర్ చెప్పిన తరువాతే మీరు పర్మిట్ చేసారు. దాని మీద డిస్కషన్‌లో సప్లిమెంటరీస్ వేయండంలో మెంబర్ లేవడం జరిగింది. రెండవది, ప్రభుత్వం తరుపున కూడా విప్ గారు క్వశ్చన్స్ వేయలంటున్నారు. చాడా వెంకట్ రెడ్డి గారు కూడా వెయ్యాలంటున్నారు. అందరూ అడుగుతున్నారు కాబట్టి మంత్రి గారు సలహా ఇచ్చారు, షార్ట్ డిస్కషన్ పెడదామని. రేపు షార్ట్ డిస్కషన్‌కి పోస్ట్ చెయ్యండి. ప్రయారిటీ మీద రేపే పెట్టండి. సమయం కూడా చూసుకోవాలి. దీన్ని కూడా పర్మినెంట్‌గా పోస్ట్‌పోన్ చెయ్యడం మంచిది కాదు. మనకున్నటువంటి డేస్ తక్కువ. 8వ తేదీ వరకు కూడా సరిపోనటువంటి పరిస్థితి మనకు ఉంది. అలాంటప్పుడు షార్ట్ డిస్కషన్‌కి మనం ప్రపోజ్ చేస్తే అది ఎప్పుడు వస్తుందో అనే అనుమానం ఉంది. కాబట్టి రేపే పోస్ట్ చెయ్యండి. We will all participate.

శ్రీ కె. రోశయ్య : సార్, తమరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు డిస్కషన్‌కి మేము తయారుగా ఉన్నాము. రోజు పొద్దున్నే అడ్జర్న్‌మెంట్ మోషన్ అనో మరొకటనో, మరొకటనో అరగంట సమయాన్ని ఏ రకంగా ఖర్చు పెడుతున్నామో ఆలోచించమనండి. అలా ఖర్చు పెట్టి, సమయం లేదు అనే దానికంటే సమయాన్ని సద్వినియోగం చేసుకోడానికి తయారుగా ఉంటే షార్ట్ డిస్కషన్‌కి మిత్రులతో మాట్లాడి ఎప్పుడు కావాలంటే అప్పుడు పెట్టండి. గవర్నమెంట్ వైపు నుండి కూడా ఫలానా రోజు కావాలని కాని, వాయిదా వెయ్యాలని కాని, సాయంత్రం పెట్టాలని లేదు. నిర్ణీత సమయంలో ఎప్పుడు పెట్టినా సరే ప్రభుత్వం రెడీగా ఉంది.

SRI Y. RAMAKRISHUNUDU: Sir, unless you specify the time and date, it is not possible to post it. అందుచేత క్లియర్ కట్‌గా ఎప్పుడు పోస్ట్ చేస్తారు అనేటువంటిది తమరు చెప్పాలి, తమరి మీద వేసారు. మంత్రి గారు ట్యాక్ట్‌ఫుల్‌గా, మీకు ఇచ్చాం ఛాన్స్ అంటే ఎలా? ప్రతిపక్షం నుండి మేము అడుగుతున్నాము. ప్రభుత్వం వైపు నుండి వాళ్లు అడుగుతున్నారు. So, it should be treated as a priority. ప్రయారిటీగా ట్రీట్ చేసి రేపు ఫస్ట్ షార్ట్ డిస్కషన్ పెట్టండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను ట్యాక్ట్‌ఫుల్‌గా కాదు, సభలో సభాపతి మీద ఉండవలసిన గౌరవభావంతో చెబుతున్నాను. వారు కూడా సభాపతిగా పనిచేసారు. ఎప్పుడైనా ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు రేపొద్దున ఇన్ని గంటలకు పెడుతున్నామని వారు చెప్పారా? సభలో నిర్ణయించారా? బి.ఎ.సిలో కాని ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్‌లో కాని పిలిచి సమయం నిర్ణయించకుండా సభలోనే ఒక సభ్యుడు లేచి మీరు సమయం చెప్పండి అని నిర్దేశిస్తే ఎట్లా? వారు ఏ సందర్భంలో అలా అంగీకరించారో చెప్పమనండి, మేము కూడా అంగీకరిస్తాము.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మా అందరి కంటే రోశయ్య గారు పెద్దవారు, చాలా ఉదార స్వభావం కలిగినటువంటి వారు, చాలా చక్కగా మాట్లాడగలిగే వారు. మాట్లాడేటప్పుడు రేపే పోస్ట్ చెయ్యండని చెప్పి ఉంటే బాగుండేది, దానిని ఇంకా వక్రీకరించి చెప్పవలసిన అవసరం లేదు. I am requesting the Chair to get it posted tomorrow. రేపటికి పోస్ట్ చెయ్యండి. ఆల్ పార్టీస్ ముందుకు వచ్చారు కాబట్టి రేపు పోస్ట్ చేస్తే బాగుంటుంది. మేము ఎందుకు ఇన్‌సిస్ట్ చేస్తున్నామంటే మనకు 8వ తేదీ లోపల ఇవన్నీ అవ్వాలి. మనకున్న సమయం తక్కువ కాబట్టి దీనిని డ్రాగాన్ చేసేకంటే, స్కిప్‌ఫ్ చేసేకంటే ప్రయారిటీ బేసిస్ మీద తీసుకోమని మేము అడుగుతున్నాము. వారు కూడా ఒప్పుకున్నారు కాబట్టి యునానిమస్ అభిప్రాయం ఉంది కాబట్టి రేపు డిస్కషన్‌కి పెట్టండి.

MR. SPEAKER: During tea break I will call Floor Leaders and I will decide.

## ఎడ్యుశాట్ ద్వారా పాఠశాల విద్యలో మార్పులు

ప్రశ్న నెం. 29(3686)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి, శ్రీమతి మాగుంట పార్వతమ్మ, ఆనం రామనారాయణ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో ఎడ్యుశాట్ ద్వారా పాఠశాల విద్యా విధానంలో కొన్ని మార్పులు తీసుకువస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

ఇ. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలో లభ్యంగా ఉన్న కంప్యూటర్ల సంఖ్య ఎంత?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ. లేదండీ, రాష్ట్రంలో ఎడ్యుశాట్ ఉపయోగించడం ద్వారా పాఠశాల విద్యా విధానాన్ని మార్చలేదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ప్రభుత్వ పాఠశాలల్లో 13,631 కంప్యూటర్లు లభ్యంగా ఉన్నాయి. శాఖ ఎయిడెడ్ పాఠశాలలకు కంప్యూటర్లను సరఫరా చేయలేదు.

MR. SPEAKER: Single supplementary means single Member supplementary. సభ్యులందరూ సీనియర్ సభ్యుల్లు you all know. As a tradition it is continuing. సప్లిమెంటరీస్‌లో 123 అని మాక్సిమమ్ ఉంటాయి. ఈ రోజు టీచర్స్ ఫెస్టివల్. you can take the opportunity of wishing the teachers also.

(Interruptions)

MR. SPEAKER: On behalf of the House we wish all the Teachers today.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మంచిరోజు మంచి ప్రశ్న వచ్చింది. ఎడ్యుసెట్ ద్వారా ఈ సంవత్సరం మనం ఎడ్యుకేషన్ అందిస్తామనేటువంటి మాట గతంలో జరిగింది. కాని, ఈరోజు వరకు కూడా అటువంటి సంధర్భం లేదన్నారు మంత్రిగారు. ప్రభుత్వం ఏదైనా ఎయిడెడ్ పాఠశాలలు కానివ్వండి, గవర్నమెంట్ పాఠశాలలు కానివ్వండి ఎడ్‌సెట్ ద్వారా లేటెస్ట్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజి ఇచ్చినటువంటి అవకాశం చాలా బాగుంది. జూన్‌లో ప్రారంభం కావలసిన ఈ కార్యక్రమం ప్రారంభం కాలేదనేది ఒకటి.

ఉ.10.00

అదే విధంగా ఈ మార్పులు తేవడం లేదని అన్నారు. చాలా మార్పులు వస్తున్నాయి. ప్రపంచం మారుతోంది. వ్యక్తులు మారుతున్నారు. సమాజం మారుతోంది. ఈ సమాజంతో బాటు ఎడ్యుకేషను విషయంలో కూడా నూతన పోకడలు పోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఎడ్యుశాట్ వాడకానికి మీరు ఎందుకు శ్రీకారం చుట్టలేకపోతున్నారో మనం ఇక్కడ చర్చించవలసిన అవసరం ఉంది. కనీసం వీటి మీద ఎడ్యుకేషను ఇచ్చి దాని మీద ఈ ఎడ్యుశాట్ ద్వారా ఉపయోగపడే దానికి సరైన ఎడ్యుకేషను గాని, దాని మీద ట్రైనింగు గాని ఉపాధ్యాయులకు ఇంతవరకూ ఇవ్వడం జరిగిందా? లేదా? లేకపోతే ఎడ్యుశాట్‌తో ఈ విలీన ఆకాశంలో తిరగడమే వృధా అవుతుంది. ఈ ఆకాశంలో ఉన్న ఎడ్యుశాట్ వల్ల భూమి మీద విద్యార్థులకు ఆ యొక్క ఫలితాలు అందడం లేదు. ఎందుకు అందడం లేదు? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకనా? 13,631 కంప్యూటర్సు ఇచ్చాం మనం. వీటిలో ఎన్ని స్కూల్సుకి మీరు పవర్ కనెక్షన్సు ఇచ్చారు మీరు? ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది. అదే విధంగా ఈ ఎడ్యుశాట్ ద్వారా 11 ట్రాన్స్‌పాండర్స్

ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులకు ఎడ్యుకేషను అందించగలిగిన పరిస్థితి ఉంది. కనీసం మన ఉపాధ్యాయులకు దాదాపు 12 సంవత్సరాల నుంచి పునశ్చరణ తరగతులు జరగలేదు. కనీసం పునశ్చరణ తరగతులు జరగని పరిస్థితి మన వద్ద ఉంది. అదే విధంగా రాష్ట్ర విద్యా పరిశోధన విధానం కనీసం ఒక్కసారైనా మీట్ కావడం జరిగిందా? నూతన విద్యా పోకడలను మనం ఏ మాత్రమైనా విద్యార్థులకు అందజేయడం జరిగిందా?

అదే విధంగా ఈ రోజు ఉపాధ్యాయుల దినోత్సవం అన్నారు మీరు. అందుకే అడుగుతున్నాను. ఉపాధ్యాయులు ఉన్నతమైన విద్యను అందించడానికి వస్తున్నారు. దాదాపు ఒక్క ఎయిడెడ్ స్కూల్సులోనే 8 వేల వరకూ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాని వల్ల కూడా ఈ ఎడ్యుశాట్‌తో ఉపయోగపడే అవకాశం ఉండి, ఈ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయలేని పరిస్థితి ఉంది. అదే విధంగా కనీసం ప్రమోషన్సు ఇవ్వలేని పరిస్థితి ఉంది. డిఎస్‌సి ద్వారా టీచర్సు పోస్టులను భర్తీ చేయలేని పరిస్థితి. కౌన్సిలింగ్ లేదు. అందువల్ల ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్సు మూసివేసే పరిస్థితి ఈ రోజు వచ్చింది. ఎందుకంటే రిజల్ట్సు పడిపోయాయి. 10వ తరగతి రిజల్ట్సు ఎందుకు పడిపోయాయో ఒకసారి ఆలోచించుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు క్వశ్చన్సు 1,2,3 అని అడగాలి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఓకేసార్. మన రిజల్ట్సు పడిపోయాయి. కారణం మనం స్ట్రిక్ట్‌గా ఉండటం వల్ల అంటే అది సరి కాదు. మ్యాథ్స్ పుస్తకాలు వచ్చినా మాథ్స్ టీచర్ ఉండడు. ఇంగ్లీషు టీచరు వచ్చినా ఇంగ్లీషు బుక్స్ ఉండటం లేదు.

మిస్టర్ స్పీకర్ : అన్ని డీటెయిల్సు కావాలంటే ఎట్లా? మళ్లీ అవకాశం ఇస్తాను, కూర్చోండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ ఎడ్యుశాట్ శాటిలైట్‌ని సెప్టెంబరు, 20, 2004లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. అంతకంటే ముందు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మన టీవీ ఎడ్యుకేషన్ ఛానల్ పని చేస్తోంది. అంటే శాటిలైట్ కంటే కూడా మనం ముందు గానే మన టీవీ ద్వారా ఎడ్యుకేషన్ అందిస్తూ, ఎడ్వాన్సుగా ప్రోగ్రెస్‌లో ఉన్నాము. సొసైటీ ఫర్ ఆంధ్రప్రదేశ్ నెట్‌వర్క్, దీనిని నిర్వహించడం జరుగుతోంది. ఇస్రో, బెంగళూరు వారి ఆమోదంతో మన టీవీ ఎడ్యుశాట్ కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. ఇన్సాట్ 2బి ద్వారా సాంకేతిక విద్యా ప్రసార కార్యక్రమాలతో బాటు వివిధ విభాగాలకు చెందిన విద్యా కార్యక్రమాలను ఈ ఛానల్ అందిస్తోంది. రాష్ట్రంలో ఈ ఎడ్యుశాట్ కార్యక్రమాలను 15-8-2005న వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. కెయు బ్యాండ్ ద్వారా ప్రసారం అవుతున్న ఈ కార్యక్రమాలను రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన 13 విద్యా సంస్థలు వినియోగించుకుంటున్నాయి నేటి వరకూ. ఈ ఎడ్యుశాట్ కార్యక్రమాల వినియోగం వల్ల 6 నుంచి 10వ తరగతి వరకూ విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. పాఠశాల విద్యలో వివిధ విషయాలలో ఉపాధ్యాయులు శిక్షణ టివి ద్వారా నేరుగా పొందడం జరుగుతోంది. ఈ బోధన అంశాల ఎంపిక పద్ధతులలో నవ్యత ప్రదర్శించడం వల్ల పాఠశాల విద్యార్థులకు ఇది ఎంతో లాభదాయకంగా ఉంది. అదే విధంగా ఈ ఛానల్ ద్వారా ప్రసారం అయ్యే వృత్తి పూర్వ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉంటోంది. ఈ రోజు రాష్ట్రంలో ప్రస్తుతం ప్రసారం అవుతున్న ఎడ్యుశాట్ కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బోధనాంశాలు, బోధనా పద్ధతుల విషయ అవగాహన, సార్వత్రిక విద్యావ్యాప్తికి సహకారం అందిస్తున్నాయి.

ఎడ్యుశాట్ వినియోగం కారణంగా ప్రస్తుతం పాఠశాల విద్యావిధానంలో మార్పులు మన టీవీ ద్వారా తీసుకుంటున్నాము కాబట్టి దీనిని వాడుకోవడం జరగలేదు. అయితే దేశం మొత్తం మీద వినియోగంలోకి తేవడానికి ముందే మన రాష్ట్రం మొట్టమొదటగా అమలు చేసిందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఈ ఎడ్యుశాట్ విద్యావిధానంలో సమూలమైన

మార్పులు తీసుకురావడం సాధ్యమయ్యే విషయం కాదు. అభివృద్ధి పథంలో కొంతవరకూ దీనిని వాడుకోవచ్చు. అలాగే మన టీవీ ద్వారా ఈనాడు 6 నుంచి 10వ తరగతి వరకూ విద్యార్థులకు సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఒక గంట రికార్డు కార్యక్రమాలను, 45 నిముషాలు ప్రత్యక్ష ప్రసారాలను అందించడం జరుగుతోంది. శనివారం నాడు ఉపాధ్యాయులకు ఒక గంట పాటు వివిధ బోధనా అంశాలను బోధనా పద్ధతులను, ఆధునిక సమస్యలకు సంబంధించిన రికార్డెడ్ కార్యక్రమాలను ప్రసారం చేయడం జరుగుతోంది. వృత్యంతర, వృత్తిపూర్వక ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను త్వరలోనే ప్రసారం చేయాలని ప్రతిపాదన కూడా ఉంది.

అధ్యక్షా, ఎన్ని సప్లిమెంటరీ ప్రశ్నలు వేసినా సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. ఎస్ఎస్సిలో పర్సంటేజి తగ్గిన మాట కొంత వాస్తవం అయినప్పటికీ గతంలో కంటే ఈసారి నాణ్యత పెరిగింది. ఈ సారి రాసి కంటే వాసి పెరిగింది ప్రభుత్వానికి రాసి కంటే వాసి మీద నమ్మకం ఎక్కువ ఉంది కాబట్టి మేము ఫెయిల్ అయ్యామని అనుకోవడం లేదు. మంచి ఫలితాలు సాధించామనుకుంటున్నాం. ఇంకా ఎక్కువ ఫలితాలు రాబట్టడానికి గుణాత్మక విద్య మీద దృష్టి పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. అలాగే ఈ ఎడ్యుశాట్ ద్వారా వృత్తి విద్యకు సంబంధించిన ప్రణాళిక కూడా మా వద్ద రెడీగా ఉంది. మన టీవీ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ శిక్షణకు, వృత్తికి ఉపయోగించుకోవాలనే ప్రతిపాదన ఉంది. అలాగే బిఇడి, డిఇడి శిక్షణా కార్యక్రమాలలో ఈ ప్రసారాలు వినియోగించుకోవాలని ఆలోచన ఉంది. అదే విధంగా రాష్ట్రంలో టివిలు ఉన్న 8 వేల పాఠశాలల్లో డిష్ యాంటెన్నాను అమర్చి అన్ని పాఠశాలలకు ఈ ప్రసారాలను అందించాలనే ప్రతిపాదన ఉంది. అయితే బడ్జెటు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలో మన టీవీ కార్యక్రమాల ప్రసారం కోసం 2005-06 నుంచి 2008-09 వరకూ రూ.43 కోట్లను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో టీవీలున్న 8 వేల పాఠశాలలకు మన టీవీ డిష్ యాంటెన్నాలను అందజేయడానికి డిష్ ఒక్కింటికి రూ.12 వేలు చొప్పున రా.9.60 కోట్లను 2 శాతం విద్యాసెస్సు నుంచి చెల్లించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.
ఉ 10 .10

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్, మంత్రిగారు మంచి ఉపాధ్యాయిని లాగా చెప్పారు సార్ . నాకు కావలసిన విద్యావిధానం కాగితాల మీద కాదు సార్ . వాస్తవరీతిలో కావాలి . కాగితాల మీద ఉన్నది మాట్లాడుకోవడం కాదు . వారు చెప్పిన సమాధానంలోనే ఈ విద్యావిధానం లేదని వారు అన్నారు . మళ్లీ దానిని 13 మంది వర్కవుట్ చేస్తున్నారు అన్నారు . మర్రి చెన్నారెడ్డిగారి సెంటర్‌లో ఉపయోగిస్తున్నారు అన్నారు . వీధిబడిలో ఇస్తామని చెప్పి ఎడ్యుశాట్‌ను పైకి పంపించి, అది పైన తిరుగుతున్నది . విద్యార్థులకు సూర్య కిరణాలు వస్తున్నాయి కానీ దీని కిరణాలు అందడంలేదు . దాని గురించి అడుగుతున్నాను కానీ ఇంకొకటి కాదు .

మిస్టర్ స్పీకర్ : వన్ సప్లిమెంటరీ. That is the last one. ఒక ప్రశ్న అడగండి .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అలాగేసార్, నేను గాలి విద్య అడగడంలేదు . గాడిలో ఉండే విద్య నాకు కావాలి . ఆ విద్యను అడుగుతున్నాను . అదేవిధంగా ఉపాధ్యాయులు లేకపోతే వాసి గల విద్య ఏ విధంగా వస్తుందో కొంచెం మంత్రిగారిని అడిగి చెప్పండి సార్ . ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను . ... తమరు ఇన్నిసార్లు ఆపితే నేను ఎట్లా తట్టుకుని బ్రతకగలను సార్,.. ఇన్నిసార్లు ఆపుతున్నారు .

మిస్టర్ స్పీకర్ : నేను కూడా హౌస్‌ను రెగ్యులేట్ చేయాలి కదా .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : మన ప్రభుత్వం వచ్చిన తరువాత , మేడంగారు మంత్రిగారు అయిన తరువాత రెండు చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు సార్ . ఒకటి, పురపాలక సంఘ పాఠశాలలోను, ప్రభుత్వ పాఠశాలల్లోను ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను రన్ చేస్తామని అనడం . రెండవది ఎడ్‌శాట్ ద్వారా బాగా విద్యను ఇస్తామని అనడం ఈ రెండు చరిత్రాత్మకమైన నిర్ణయాలు . వీటిని ఫుల్‌ఫిల్ చేస్తే నిజంగా వారు ఈ చరిత్రలో ఉండిపోతారు . ఈ రెండు ఫెయిల్ అయినాయి . ఎప్పటిలోగా ఇంప్లిమెంట్ చేస్తారో చెప్పమని చెప్పండి . మళ్లీ వారు కాగితాలు తీసున్నారు సార్ .

శ్రీమని ఎన్ రాజ్యలక్ష్మి : సార్, నేను పేపర్ పట్టుకున్నా, ఖాళీగా నిల్చున్నా ఇన్ఫర్మేషన్ ఇవ్వడానికే నిలుచున్నాను . టీచర్స్ గురించి అడిగారు . అడిగిన ప్రశ్న ఎడ్యుశాట్ ద్వారా పాఠశాల విద్యా విధానంలో ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు , ఎటువంటి మార్పులు తెస్తున్నారు అని అడిగారు . ఎడ్యుశాట్ గురించి చెప్పాను .

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారూ, ఈ ప్రశ్నకు సంబంధం ఉన్న అనుబంధ ప్రశ్నలు ఉంటే దానికి రిప్లయి చెప్పండి .

శ్రీమతి ఎన్ రాజ్యలక్ష్మి : అధ్యక్షా, అన్నింటికీ చెప్పాను . ఎడ్యుశాట్ గురించి మన టివి అనే ఎడ్యుకేషనల్ ఛానెల్ మన రాష్ట్రంలో పనిచేస్తుంది . ఇది ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందరికీ కూడా ఉపయోగపడుతుంది . దీనిద్వారా వచ్చే లాభాలు పాఠాల రూపంలో పిల్లలకు అందిస్తున్నాము . చాలా ఉపయోగంగా ఉంది . ఇది ముందుగానే ప్రవేశపెట్టాము కాబట్టి ఎడ్యుశాట్ అవసరం లేదని మిగతావారు చెప్పడం జరిగింది . అయినా దానికంటే మెరుగైన కార్యక్రమాలు ఎడ్యుసెట్ ద్వారా అవసరమౌతాయని భావిస్తే రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటే, అది వాడుకునే దానికి ప్రయత్నం చేస్తాము . ఇప్పటికే ఇస్రోవారితో సంప్రదింపులు జరపడం మొదలయింది .

## కడప జిల్లాలో ఆదర్శ గ్రామాలకు ప్రత్యేక నిధులు

ప్రశ్న నెం . 30( 3904 )

సర్వశ్రీ ఎన్ జనార్ధన రెడ్డి, ఇ దయాకర రావు, కె . కళా వెంకట రావు, కె . బలరామ కృష్ణ మూర్తి, సిహెచ్ . రాజేశ్వర రావు, ఎ . ఉమా మాధవ రెడ్డి – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలోని కడప, మరికొన్ని జిల్లాల్లో ఆదర్శగ్రామాల పేరుతో అనేక గ్రామాలకు ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించిన విషయం వాస్తవమేనా ?

ఆ . నామినేషన్‌పై పనులను మంజూరు చేయడంతో సహా, మంజూరు చేసిన నిధులను ఖర్చు చేయడంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఇ. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన స్థానికసంస్థలను ఉపేక్షించి, నామినేషను పద్ధతిపై రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలను చేపట్టకూడదని ప్రభుత్వం ఏదేని ప్రత్యేక చర్యలను ప్రతిపాదించిందా ?

ఈ. అయితే, ఆ వివరాలేమిటి ?

**ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి(శ్రీ కె . రోశయ్య) :**

అ.	కడప జిల్లాలోని వివిధ గుర్తింపు పొందిన గ్రామాలలో కీలక మౌలిక సదుపాయాలను అభివృద్ధిపర్చడం కోసం పైలెట్ ప్రాతిపదికన ఆదర్శ గ్రామ పథకం క్రింద 2005-06 బడ్జెటు అంచనాలతో రు . 2020 .00 లక్షల మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం కేటాయించింది .

ఆ.	ఎటువంటి అక్రమాలు జరగలేదు .

ఇ.	లేదండీ .

ఈ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా ఎన్ జనార్థన రెడ్డి ః అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు బడ్జెట్ కేటాయింపు గురించి చెప్పారు . బడ్జెట్ కేటాయింపులు మేము అడగలేదు . మేము అడిగిన ప్రశ్న రాష్ట్రంలో కడప మరికొన్ని జిల్లాల్లో ఆదర్శగ్రామాల పేరుతో అనేక గ్రామాలకు ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించిన విషయం వాసవ్తమేనా అంటే దానికి జివో ఎంఎస్ నెం . 13 ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ తేదీః 16 . 8 . 2004 దీంట్లో "Government hereby accord administrative sanction for an amount of Rs.13,64,87,000/- for the infrastructure development for about twelve villages." అంటున్నారు . వారు రు . 20 కోట్లు అంటున్నారు . ఏది వాస్తవం ? అది కూడా ఫైనాన్స్ మినిస్టరుగారు ఇచ్చిన జీవోనే . ఈ రెండింటిలో ఏది వాస్తవమో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను . రెండవ ప్రశ్న నామినేషన్ పైన పనులు మంజూరు చేయడంలేదు . జిల్లాలో అధికారులు ఎంక్వయిరీ చేసి, ఎన్ని అవకతవకలు జరిగాయనేది పత్రికలలో ప్రముఖంగా ప్రచురించడం జరిగింది . ఇది ఏదీ జరగలేదని అంటే, మంత్రిగారి దగ్గర ఏమన్నా ఎంక్వయిరీ చేసిన సమాచారం ఉంటే ఆ సమాచారాన్ని మాకు పంపండి లేకపోతే సభముందుంచాలని నేను కోరుతున్నాను . స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది . మొట్టమొదట గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని చెప్పారు . తరువాత విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీలు అన్నారు . చివరకు నేరుగా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారు . ఎన్ని అవకతవకలు, పనుల పేరుమీద శాంక్షన్లు ఉన్నాయిగానీ , మొత్తం స్వాహా చేసిన సంఘటనలు కోకొల్లలు . కడప జిల్లాలో ఇది ఏమి ఆదర్శమో గానీ , ఇది రాష్ట్రం మొత్తం ఆదర్శంగా మాత్రం పెట్టకండి రోశయ్యగారూ . మీరు మూడవదానికి సమాధానం చెబుతున్నారు . లేదండి అన్నారు . మీకు గ్రామ పంచాయతీల మీద నమ్మకం ఉందా లేదా ? ఎన్ని కయిన ప్రజా ప్రతినిధులకు గౌరవ ఇస్తారా లేదా ?

( అధికార పక్షం నుండి బియ్యం, బియ్యం అని అనసాగారు )

నేరుగా కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ఆదర్శ గ్రామాలు అని పెడితే ఏ విధంగా ఉంటుంది చెప్పండి . అవును, బియ్యం ఈ రోజు వందల లారీలు పట్టుబడుతున్నాయి . ★★ ** రోజా పేపర్ చదవండి . నిన్న మీ ముఖ్యమంత్రి చాలా మాట్లాడారు . మర్యాద లేకుండా చాలా మాట్లాడుతున్నారు . మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు . దీనిమీద ........

మిస్టర్ స్పీకర్ ః మీరు సప్లిమెంటరీ అడిగారు, మినిస్టరుగారు జవాబు చెబుతున్నారు .

డా ఎన్ జనార్థన రెడ్డి ః నన్ను పూర్తి చేయనివ్వండి సార్ . ఆదర్శగ్రామాల పేరుమీద అవినీతి పెచ్చరిల్లిపోయింది . కాంగ్రెస్ కార్యకర్తల జేబులోకి ఈ డబ్బు అంతా పోయింది . దీనిపై జుడీషియరీ ఎంక్వయిరీ చేస్తారా లేకపోతే సభాసంఘం నియమిస్తారా ? మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, ....

---

** Expunged as ordered by the Chair

MR.SPEAKER: Anything unparliamentary will be expunged. All the members are requested to be restrained in using their language. It would be better if the language used would enhance the dignity of the House.

డా ఎన్. జనార్ధన రెడ్డి : నిన్న కూడా ముఖ్యమంత్రిగారు మాట్లాడారు . ముఖ్యమంత్రిగారికి ఒక రూల్, మాకు ఒక రూలా ? ముఖ్యమంత్రిగారు మాట్లాడితే మీరు ఏమీ మాట్లాడలేదు .

MR.SPEAKER: I mentioned it for all the members. Even yesterday I said it. Even today I said that anything unparliamentary is used, it will be expunged. The expressions used should be on the subject and try to enhance the image of the House.
ఉ.10.20

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన నాగం జనార్ధన రెడ్డి గారు నేను డబ్బు గురించి అడగలేదు, మంత్రి గారు డబ్బు గురించి చెబుతున్నారని అన్నారు. తమరు అడ్మిట్ చేసిన క్వశ్చన్‌ను ఒకసారి రిపీట్ చేస్తాను. "Whether it is a fact that the Government has allocated special funds to several villages in the name of model villages in Kadapa district and some other districts in the State." అధ్యక్షా, ఫండ్స్ ఎలాట్ చేసారా అంటే ఇంత చేసామని చెప్పడం బాధ్యతతో చెప్పిందా లేక అవసరం లేని సమాచారాన్ని చెప్పానా ? బహుశా ప్రశ్న వేసిన వారు మరచిపోయి వుంటారేమో, ఒకసారి చదువుకోమనండి.

ఇక రెండో విషయం ఏమిటంటే, 2005-06 సంవత్సరంలో రు.20.20 కోట్ల మొత్తాన్ని, 2004-05 సంవత్సరంలో రు.11.05 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసాము - ఈ రెండూ కలిపితే వారు చదివిన జి.ఒ.లో వున్న మొత్తమైంది. వారు చాలా చెప్పారు, ఇందులో అక్రమాలు జరిగాయని అవనీ, ఇవనీ చెప్పారు. దీనిపైన వారికి స్నేహితులైన వారు హైకోర్టులో ఒక రిట్ వేసారు. రిట్ పిటిషన్ నెం.4093 ఆఫ్ 2005. జస్టిస్ వై. సోమయాజులు గారు. రిట్ ఫైలింగ్ డేట్ 24-7-2005. ఆ రిట్‌లో వారు చెప్పిన మాటలన్నీ - మరి వీరితో మాట్లాడారో లేకపోతే వారు చెప్పిన సలహాలో నాకు తెలియదు కాని, ఇవన్ని వున్నాయి, అక్రమాలు జరిగాయి, నామినేషన్లు జరిగాయి, దుర్మార్గం జరిగింది, దోపిడీ అయింది అని చెప్పారు. తమరు అనుమతిస్తే, రిట్ పిటిషన్‌లో వున్న వారి కన్‌టెన్షన్స్ చదివి చెబుతాను. రిట్‌ను నిన్నటి రోజున డిస్మిస్ చేస్తూ, హైకోర్టు వారు చెప్పిన మాట - మొత్తం పేరాగ్రాఫ్ చదివితే సమయం పడుతుంది, కొందరు మిత్రులకు ఇబ్బందికరంగా కూడా వుంటుంది కనుక రెండు లైన్‌లు చదివి చెబుతాను.

"I am unable to understand as to how the decision can be of any help to the petitioners....."

డా. ఎన్ జనార్ధన రెడ్డి : నేను హైకోర్టు జడ్జిమెంట్ చదవమన్నానా ? అది మాకెందుకండీ ?

MR.SPEAKER: You are asking for a judicial enquiry.

శ్రీ కె.రోశయ్య : హైకోర్టు సంగతి మీరెందుకు అడుగుతారు? హైకోర్టు మిమ్మల్ని అటూ, ఇటూ వాయిస్తే ఎందుకు అడుగుతారు? మీరు చాలా తెలివి గలవారు. హైకోర్టులో రెయిజ్ చేసిన పాయింట్లను అడిగారు కాని వారి జడ్జిమెంట్ మీకు అక్కర లేదు. "I am unable to understand as to how the decision can be of any help to the petitioners. Had the Government entrusted the works to be undertaken by it to the contractors of its choice without knowledge and involvement of the concerned panchayats, the petitioners, i.e., the Sarpanches may have the grievance. When the Government intended to execute the work by itself through a special officer appointed by it by engaging labour and without involvement of any contractors, petitioners

cannot have any grievance."  అధ్యక్షా, వారు చెప్పారు, కాంట్రాక్టర్లను పెట్టామని.  కాని అక్కడ ఏమీ లేదు, డిపార్ట్‌మెంటల్‌గా ఎగ్జిక్యూట్ చేస్తున్నారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : ఆహాహా ....

శ్రీ కె.రోశయ్య :  ఆహాహా అంటే ఏమిటి ?  ఏమైనా అలుపొచ్చిందా ?  దీనిని ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా పెట్టుకుని, మొట్టమొదట్లో 12 గ్రామాలను పెట్టాలని అనుకున్నారు.  కలెక్టరు గారు 12 గ్రామాలకు ఇంత డబ్బు ఖర్చు పెట్టి చేయడం కష్టము, మంచిది కూడా కాదని, మరొక 32 గ్రామాలను చేర్చారు, మొత్తం 54 గ్రామాలలో పనులు పూర్తయ్యాయి, వాటికి సంబంధించి గవర్నమెంట్ రిలీజ్ చేసిన డబ్బు రు.9,42,92,000.  కలెక్టరు గారు ఆమె వద్ద కొంత మొత్తాన్ని వుంచుకుని పనుల నిమిత్తం ఇప్పటి వరకూ రెలీజ్ చేసింది రు.6,92,18,000.  అంటే 54 శాతం పనులు పూర్తయ్యాయి, ఇంకా కొన్ని వున్నాయి. ఇటీవల ఈ సమస్యపైన ముఖ్యమంత్రి గారి దగ్గర మరొక రెవ్యూ జరిగింది.  ఆ రెవ్యూ సమావేశంలో వచ్చిన సూచన ఏమిటంటే, పనులు బాగున్నాయి, ఇంకొక 100 గ్రామాల వరకూ పెంచితే బాగుంటుంది ఇదే డబ్బుతో అని.  12 గ్రామాలకు మొట్టమొదట్లో రు.30 కోట్లు అనుకుంటే ఒక్కొక్క గ్రామానికి సుమారు రు.2.50 కోట్లు వస్తుంది.  అట్లా కాదని ఆ 12 గ్రామాలనూ 54 గ్రామాలు చేసారు.  ఇప్పుడు దానిని మొత్తం 100 గ్రామాలకు పెంచారు.

అంత డబ్బు ఖర్చు పెట్టి ఆ గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్ది, సిమెంట్ రోడ్లు, సిమెంట్ కల్వర్టులు, సిమెంట్ డ్రెయిన్లు చేస్తే బాగుంటుంది, గ్రామాలు సౌభాగ్యవంతమవుతాయనే ఆలోచన వచ్చింది.  అంతే తప్ప మరొకటి కాదు.  నో కాంట్రాక్టర్, అక్రమాలు లేవు, అన్యాయాలూ లేవు, పార్టీవారూ లేరు  గతంలోలాగ.  వున్న పద్ధతల్లా డిపార్ట్‌మెంట్ ద్వారానే ఎగ్జిక్యూట్ అవుతున్నది.  దానికి ఒక అధికారి వున్నారు, వారి ద్వారానే ఎగ్జిక్యూట్ చేయిస్తున్నాము.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :  సర్, ఇప్పుడు మంత్రి గారు బడ్జెట్‌లో కేటాయింపు చెప్పారు.  కాని జి.ఒ.లో వున్న రు.30.64 కోట్ల మొత్తం గురించి చెబితే అదేదో నేను తప్పు చెప్పినట్లుగా మాట్లాడుతున్నారు, నన్ను తప్పు పడుతున్నారు.  కొంతమంది సర్పంచ్‌లు కోర్టుకు పోయారని చెబుతున్నారు.  మీకు పంచాయతీరాజ్ వ్యవస్థ మీద నమ్మకం లేదు, గౌరవం లేదు, మీరెప్పుడూ పంచాయతీలకు ఎన్నికలు జరుపలేదు, అది వాస్తవం.  అసలు ఆ వ్యవస్థనే తీసివేయండి.

సర్, ఈ మొత్తం పనులు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాత్రమే.  దానిని వారు కాదంటే మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము.  సర్, మొత్తం 294 నియోజక వర్గాలలో కేవలం ఒక నియోజక వర్గంలోనే రు.30  కోట్లు ఖర్చు పెడితే మొత్తం అన్ని నియోజక వర్గాలకూ రు.10,000 కోట్లవుతుంది.  మరి మిగిలిన అన్ని నియోజక వర్గాలలోనూ పనులు ఎప్పుడు మొదలు పెడతారు?  సీనరేజ్‌ను ఎస్టిమేషన్‌లోంచి తీసివేయమని జిల్లా కలెక్టరు ఆదేశాలు ఇస్తే, కాంగ్రెస్ వారి జేబులు మరింత బరువు పెంచుకోడానికి వీలుగా నిర్ణయాలు తీసుకుంటూ వుంటే ఇంత కంటే ఘోరమైన పరిపాలన ఎక్కడైనా వుంటుందా ?

శ్రీ కె.రోశయ్య :  అధ్యక్షా, గౌరవనీయులైన నాగం జనార్ధన రెడ్డిగారు చాలా వైల్డ్ ఎలిగేషన్స్ చేస్తున్నారు.  చేసి, చేసి, మొన్న చూసారు రిజల్ట్స్‌ను.  ఇన్ని ఎలిగేషన్స్ చేసిన తరువాత ఏమి ఫలితం వచ్చిందో వారు మనసులో పెట్టుకోకపోతే ఎట్లా ? వారికి తెలుసు, నాచురల్‌గా ముఖ్యమంత్రిగా వున్న వారి నియోజక వర్గం కొంత ఇతోధికంగా అభివృద్ధి చెందుతుంది.  చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు కుప్పం నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి, అక్కడ ఇజ్రాయిల్

టెక్నాలజీతో వ్యవసాయం చేసే కార్యక్రమంలో ఎంత ఖర్చు పెట్టారు ? అట్లా అని, వారు ఖర్చు పెట్టారు కాబట్టి ఇప్పుడు ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఖర్చు పెట్టాలని కాదు.

మొన్న చంద్రబాబు నాయుడు గారు చీరాల వచ్చారు. ఆయన ఉపన్యాసంలో చెప్పారు. ఇక్కడ నుంచి ఆర్థిక శాఖా మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, మొత్తం తాళాలన్నీ ఆయన దగ్గరే వుంటాయి, ఆయన ఖర్చు పెట్టాల్సినంతగా ఖర్చు పెట్టడం లేదు కాబట్టి మీరు ఆయన క్యాండిడేట్‌ను ఓడించండని చెప్పారు. అంటే ఒక మంత్రి గా వుంటేనే కొంత ఇతోధికమైన డెవలప్‌మెంట్ ఆశిస్తారు. ఇంతెందుకు, జనార్దన రెడ్డిగారు మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూలు నుంచి ప్రాతినిధ్యం వహించారు. నోరు గలవాడు, వారి ముఖ్యమంత్రి దగ్గర మిగతా మంత్రుల కంటే ఎక్కువగా మాట్లాడతాడు, ఎక్కువ తెస్తాడని ప్రజలు అనుకుంటారా అనుకోరా ? అట్లాగే ముఖ్యమంత్రి వున్న చోట్ల ఎక్కువ ఖర్చు చేస్తారని అనుకుంటారు.

వారు కేవలం అపోహ పడుతున్నారు. వారు అనుకుంటున్నది ఏమిటంటే, ' మేము వుండగా నామినేషన్స్ వుండేవి, జన్మభూమని, అదనీ ఇదనీ మొత్తానికి మొత్తం మనమే చేసేసాము, వీరు కూడా అట్లానే చేస్తారేమోననే ' అపోహలో పడుతున్నారు. లేకపోతే ఆయన అట్లా అనుకునే మనిషి కాడు, ఆయన చాలా మంచి మనిషి. వారిని ఆలోచించమని కోరుతున్నాను. కాంట్రాక్టర్లను పెట్టి, రోడ్లు వేయకుండానే బియ్యం తీసుకున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఆ రోజులలో ఒక రోడ్డు ఫార్మ్ చేస్తుంటే, నేను వెళ్లి ఈ రోడ్డు దేని క్రిందకు వస్తుందని అడిగితే, మా ఎం.ఎల్.ఎ. గారు ఇంకా డిసైడ్ చేయలేదండీ అన్నారు. అందువల్ల అట్లాసే జరుగుతోందేమోనని వారు అనుకుంటున్నారు, దయచేసి అట్లా అపోహ మాత్రం పడవద్దని చెబుతున్నాను. ఆదర్శవంతమైన రీతిలో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి, తరువాత మిగిలిన నియోజక వర్గాలను అభివృద్ధి చేసేందుకు ఆలోచిస్తున్నాము. అవకాశాన్ని బట్టి డబ్బులను విడుదల చేసి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటాము. అంతే తప్ప, ఇందులో మరొకటి లేదు.

**ఉ.10.30**

మిస్టర్ స్పీకర్‌ః ప్రతిసారి కాంట్రావర్సీ ఎందుకు? మీ అభిప్రాయం చెప్పారు. అయిపోయింది. ఇక ఆర్గ్యుమెంట్స్ అవసరం లేదు. ప్రతిసారి కాంట్రావర్సీ అవసరం లేదు. ఇలా అయితే ఎలా? సబ్జెక్ట్ మీద అయితేనే అవకాశం ఇస్తాను. వేరే దాని గురించి మాట్లాడితే మైక్ కట్ అవుతుంది. రిలెవెంట్ క్వశ్చన్‌కి సంబంధించి మాట్లాడండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః గతంలో పనులు జరిగాయి. వాటిమీద జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. దాని గురించి రోశయ్యగారు తరువాత మాట్లాడితే బాగుంటుంది. నా వద్ద చాలా సమాచారం ఉంది. గతంలో పంచాయితీరాజ్ శాఖా మంత్రిగా పని చేశాను. ఎక్కడెక్కడ ఎంత అవినీతి జరిగింది, కాంగ్రెస్‌వారి నియోజకవర్గాల్లో అవినీతి ఏమి జరిగిందనేది నా వద్ద పూర్తి సమాచారం ఉంది. నేను గతంలోనూ, ఇప్పుడు, ఎప్పుడూ కూడా అవినీతికి పాల్పడలేదు. నాకు ఆ అవసరం కూడా లేదు. టెండర్ పెడితే వచ్చే నష్టం ఏమిటని అడుగుతున్నాను. దాదాపు 20 నుండి 30 శాతం వరకూ తగ్గుతుంది. రు.10 కోట్ల వరకూ సేవింగ్ వస్తుంది. టెండర్ ఎందుకు పెట్టరని రోశయ్యగారిని తమ ద్వారా అడుగుతున్నా ను.

శ్రీ కె. రోశయ్యః ప్రభుత్వ యంత్రాంగం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో రాజకీయవాదులకు ప్రమేయం లేకుండా, మధ్యవర్తులు లేకుండా డిపార్ట్మెంటల్ వర్క్, అక్కడక్కడ ఉండే వారికే పని కల్పించే విధంగా , వారికి ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో డిపార్ట్మెంటల్ వర్క్ చేస్తున్నాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## హంద్రీ – నీవా ప్రాజెక్టు అమలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 30-బి(3931-వి)

SRI A.S. MANOHAR : Sir, will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) The total estimation for execution of Handri-Niva Scheme together with number of reaches to execute the work ;
b) The details of mobilization advances paid to the contractors and time stipulated to commence the work ;
c) Whether the alignment is approved for the canal and the lands were acquired before entrusting works to the contractors; if not, he reasons therefor ; and
d) Whether it is a fact that there is a variation in estimates and calling tenders in respect of discharge, if so, the reasons therefor ?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI P. LAXMAIAH)** :

a) Sir, the total estimation is Rs.1720.79 crores. Number of reaches are 14.
b) The atotal mobilization advances paid to the contractors as on 30-9-2005 is Rs. 37.931 crores. The time stipulated as per agreement condition is six months for completion of investigation and then the execution of works are to be commenced from that period.
c) No Sir.
d) No Sir.

శ్రీ ఏ.ఎస్. మనోహర్ః హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం రాయలసీమ జిల్లాల్లోని ముఖ్యంగా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో సాగునీరు, త్రాగునీటికి కేటాయించామనీ, ఏప్రిల్లో ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేశారనీ, దీనిని రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని 2007 కల్లా ఖరీఫ్కి నీరు ఇస్తామని మంత్రిగారు చెప్పడం జరిగింది. కాంట్రాక్టర్లకి మొబిలైజేషన్ అమౌంట్ ఎంత ఇచ్చారన్నప్పుడు రు.37 కోట్లు ఇచ్చామని అన్నారు. రు.37 కోట్లలో ఇది భూసేకరణకి ఏమైనా కేటయించారా లేక ఈ మొబిలైజేషన్ అమౌంట్ వేరే దానికి కేటాయించారా? ఈ కాంట్రాక్టర్స్ ఇప్పటివరకూ ఏమైనా ప్రారంభం చేశారా, లేదా? ప్రశ్నలో అలైన్మెంట్ కోసం భూ సేకరణతోబాటు 3,750 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ త్రవ్వాలంటే కాంట్రాక్టర్స్ 1,800 క్యూసెక్స్కి కాలువ త్రవ్వడానికి ఎస్టిమేషన్ వేశారని, పాత ఎస్టిమేట్ ప్రకారంగా చేసారనీ, కొత్త దాని ప్రకారంగా చేయలేదనీ, ఇంత వరకూ ప్రారంభం చేయలేదని తెలిసిందనీ, దీని మీద మంత్రిగారు తెలుపవలసిందిగా తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః గౌరవసభ్యులు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఎంత అని అడిగారు. దీనిలో ల్యాండ్ అక్విజిషన్కి కేటాయించారాఅని అడిగారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ సాధారణంగా కాంట్రాక్టర్స్కి మొబిలైజ్ చేసుకోవడానికి బ్యాంక్ గ్యారెంటీతో 8 శాతం వడ్డీ క్యాలుకులేట్ చేస్తూ ఇచ్చే అడ్వాన్స్. ల్యాండ్ అక్విజిషన్కి ప్రభుత్వం సెపరేట్గా డబ్బు కేటాయిస్తుంది. ఈ ప్రాజెక్ట్లో టోటల్ ల్యాండ్ రిక్వైర్డ్ 9,630 ఎకరాలు. ఇప్పటివరకూ ల్యాండ్ అక్విజిషన్ అథారిటి రిక్విజిషన్ ఇచ్చింది 7,233 ఎకరాలు. సబ్ డివిజన్ రికార్డ్స్ పూర్తి చేసింది 4,790 ఎకరాలు. డి అండ్ డి.డి., పబ్లిష్డ్ 1600 ఎకరాలు. ఇప్పటి వరకూ డ్రింకింగ్ వాటర్

స్కీమ్ క్రింద రైతులను ఒప్పించి 76.84 ఎకరాలు సేకరించడం జరిగింది. ఇప్పటివరకూ 14 ప్యాకేజ్‌లలో 13 ప్యాకేజ్‌లలో మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. ఆ మూడింటికి ఆరు మాసాల కాలపరిమితి ఉంది. ఇన్వెస్టిగేషన్ అండ్ అవాల్యూయేషన్‌కి ఈ మధ్యనే అలైన్‌మెంట్ ప్రపోజల్స్ సి.డి.ఓ.,కి పంపించారు. ఈ 13 ప్యాకేజీలకుగాను ఇప్పుడు సేకరించిన భూముల్లో కేవలం 6 ప్యాకేజీలలో పనులు ఈ మధ్యనే మొదలయ్యాయి. కాలువల కెపాసిటి అడిగారు. ఆ డిజైన్స్ ఇంకా సి.డి.ఓ., వద్ద ఉన్నాయి. అవి సబ్మిట్ చేసిన తరువాత ఇది ఫైనలైజ్ అవుతుంది. కొత్త ఎస్టిమేట్స్ మీద ఊహాజనితమైన ప్రశ్నలకు ప్రభుత్వం జవాబు చెప్పలేదు. కెపాసిటిని బట్టి సిడిఓ., దగ్గర అప్రూవ్ అయిన తరువాతనే అవి అవుతాయని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఏ.ఎస్. మనోహర్: కాంట్రాక్టర్లకు రు.37 కోట్లు ఇచ్చామన్నారు. వారికి ఇచ్చి ఐదారు మాసాలయింది. వీరంతా కూడా బెంగుళూరులో ఫిట్‌ఫండ్ వ్యాపారాలు పెట్టారని తెలుస్తోంది. ఇది ఎంత కాలంలో పూర్తి చేస్తారు. ఈ కాంట్రాక్టర్స్ కనీసం ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదు. అది ఎంత వరకూ నిజమో తెలియచేయాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: దురదృష్టవశాత్తు, I can not keep track of the money that flows to the contractors. వారు ఎక్కడికి పంపిస్తున్నారనేది ప్రభుత్వం మానిటరి చేసే అవకాశం లేదు. కానీ ...

( అంతరాయం )

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి: అవసరం లేదంటే ఇది ఏమిటి? Sir, there is a provision in the agreement. It says that the said money be utilized for purchasing the machinery.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ జలయజ్ఞం మొదలు పెట్టిన తరువాత ప్రజల్లో ఏమీ చెప్పలేక ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారు. ఒకసారి అగ్రిమెంట్ చేస్తే మొదటి ఆరు నెలల కాలపరిమితి ఉంది. ఇన్వెస్టిగేషన్ అలైన్‌మెంట్ ప్రపోజల్స్ ఇవ్వడం , ఇచ్చిన తరువాత డిజైన్ అప్రూవ్ చేసిన తరువాత పని మొదలు పెడతారు. ప్రచార సాధనాలు ఇక్కడ ఉన్నాయి. ఈ చట్ట సభలో ఉండి, ఊరికే దానధర్మాలు చేసినట్లు, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చినట్లు వారేదో చెబుతున్నారు. ఆ విధంగా ప్రజలకు చేసే ప్రచారాన్ని మానుకోవాలి. ఇక్కడ అగ్రిమెంట్లు అన్నీ కూడా ఉన్నాయి. 8 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాము. దిస్ ఈజ్ అగైనెస్ట్ బ్యాంక్ గ్యారెంటి. ఏమైనా ఒప్పందాలకు వ్యతిరేకంగా జరిగితే కాంట్రాక్టర్స్ ఒప్పందాల ప్రకారంగా నిలబడకపోతే ముక్కు పిండి వసూలు చేసే పద్ధతి ఉంది. అడ్వాన్సెస్ గురించి చాలా పెద్దగా లేచి మాట్లాడుతున్నారు. ఈ అడ్వాన్సులు ఈ రోజు కొత్తగా తెచ్చింది కాదు. ఆరు మాసాల కాలవ్యవధి ఉంది. డిజైన్ సబ్మిట్ చేశారు. ఒప్పందం ప్రకారంగా డిజైన్ సబ్మిట్ చేశారు. అప్రూవల్‌లో ఉంది. తీసుకున్న ప్రదేశంలో ల్యాండ్ అక్విజిషన్ చేసిన ప్రదేశంలో ఆరు సంస్థలు పనులు మొదలు పెట్టాయి. దీనిని చిలవలు పలువలు చేసి చెప్పవద్దని కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానాన్ని చాలా ఆవేశంగా చెప్పారు. పనులు ప్రారంభించబడ్డాయని, డిజైన్స్ సి.డి.పి.ఓ. దగ్గర ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. ఇది ఉరవకొండ నుండి వెళుతోంది కాబట్టి, డిజైన్స్ అప్రూవ్ కాకుండా పనులను ఎలా ప్రారంభించారని నేను అడుగుతున్నాను. 3,4 ప్యాకేజీలని చెపుతున్నారు. ఒకటేమో డీప్ కట్‌కి వెళుతున్నారు. మరొకరేమో సైడ్ కెనాల్‌తో తీసుకు వెళుతున్నారు. carrying capacity fix చేశారు. 96 క్యూబిక్స్ of water to be carried అందుకని ఆ సి.డి.పి.ఒ. డిజైన్స్ అప్రూవ్ చేయాలి. అప్రూవ్ చేయకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు పనులు ప్రారంభించి, మేమేదో చేస్తున్నామని, డబ్బు సద్వినియోగమౌతోందని అంటున్నారు. అది సరికాదు. ఇంతవరకు ల్యాండ్ అక్విజేషన్ ప్రపోజల్ గవర్నమెంట్ నుండి రాలేదు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద ల్యాండ్ అక్విజేషన్ ప్రపోజల్స్ లేవు. అక్కడ ఇన్‌వెస్టిగేషన్ కాలేదు.

ఇప్పుడిప్పుడే అందాయని మంత్రిగారు అంటున్నారు. ఇంత వరకు గవర్నమెంట్ ఇచ్చిన కాల పరిమితి కూడా దాటిపోయింది. కాంట్రాక్టర్లు ఆరు నెలల కాలాన్ని దాటి వేశారు. అక్కడ సర్వే జరగలేదు. డిజైన్స్ ఇప్పుడు వచ్చాయని అంటున్నారు. రెవెన్యూ శాఖకి అవి వెళ్లాలి. ఆ తరువాత రెవెన్యూ శాఖ ల్యాండ్ అక్విజేషన్ నోటీసులు ఇవ్వాలి. తరువాత రైతులకు కాంపెన్సేషన్ఇవ్వాలి. గత ప్రభుత్వంలో ప్రారంభించిన వర్క్స్ కొంత స్టార్ట్ చేసిన మాట వాస్తవం. మీరు డిజైన్స్ని ఎప్పటిలోపు అప్రూవ్ చేయిస్తారు. స్థానికంగా ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి అక్కడ ఉంది. ఇది లిఫ్ట్ ఇరిగేషన్ కాంటూరు కెనాల్ కాదు. వారు ఎట్లాగైనా మార్పుచేసుకోవచ్చు. కాబట్టి, ఎక్కడైతే వారికి ఇష్టం లేదో అక్కడ డీప్ కెనాల్ తీసుకొంటూపోతే రైతులకు నష్టం కలిగే పరిస్థితి ఉంది. అనంతపూర్కి వెళ్లే కెనాల్ గుంతకల్లు, ఉరవకొండ దగ్గర నుండి వెళుతున్న కెనాల్ని సాధ్యమైనంత వరకు షైడ్ కెనాల్గా తీసుకెళ్లాలని కోరుతున్నాను. డీప్ కట్ పెడితే, అసలే అంతంత మాత్రంగా ఉన్న గ్రౌండ్ వాటర్ కెనాల్ లోకి వెళుతుంది. కెనాల్ వాటర్ మాకు రాదు. మంత్రి గారు ఈ విషయంలో సమాధానం చెప్పాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ల్యాండ్ అక్విజేషన్ గురించి అడిగారు. Total land acquired is 9638 acres. Requisition to Land acquisition ఇచ్చింది 7323 ఎకరాలు. Sub division record కంప్లీట్ చేసింది 4790 ఎకరాలు. DN and DD Published that is about 1600 acres. It is a very advanced stage. ఇప్పటి వరకు 76.84 ఎకరాల భూ సేకరణ జరిగింది. ఒప్పందం మేరకు అనుమతి మేరకు మాత్రమే పనులు మొదలు పెట్టాము. డిజైన్స్చాలా ఉంటాయి. Alignment is approved now. That is in various stages. I can definitely verify such things. గౌరవ సభ్యులు కేశవ్ గారు అంతపూర్ జిల్లాలో డీప్ కట్ కాకుండా వెడల్పుగా ఉంటే బాగుంటుందని అంటున్నారు. ల్యాండ్ అక్విజేషన్ విషయంలో రైతులతో మాట్లాడితే బాగుంటుందని చెప్పారు. తప్పకుండా ఈవిషయాలను పరిశీలిస్తాము. రైతులతో కూడా సంప్రతిస్తాము. డీప్ కట్ కాకుండా ఏ మేరకు లాభం ఉంటుందో సి.డి.ఓ. అధికారులతో సంప్రదిస్తాము. If necessary I will get back to him. No problem. I do not have any problem.

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, డిజైన్స్ అప్రూవ్కాలేదని మంత్రి గారు చెప్పారు. పనులు మాత్రం ప్రారంభమయ్యాయని కూడా చెప్పారు. డిజైన్స్ అప్రూవ్ కాకుండా పనులు ఎట్లా చేశారు. దీనికి సమాధానం రాలేదు. మంత్రిగారు చెప్పాలి.

శ్రీపొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, Designs are many. భూ సేకరణ విషయంలో మాత్రం స్థానికంగా అనుమతులు ఇచ్చారు. అది గుర్తు పెట్టుకోవాలి. Electro magnetic designs ఉన్నాయి. ఇతర రీచెస్లో డిజైన్స్ అవి పరిశీలనలో ఉన్నాయి.

## బంజారా హిల్స్ రోడ్ నెంబరు ఒకటిలో అత్యంత విలువ కలిగిన పార్కు స్థలాన్ని అసాంఘిక శక్తులు కబ్జా చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న 30-ఎ (3931 - జి )

శ్రీ పి.జనార్ధనరెడ్డి - గౌరవనీయులైన మునిసిపలు పరిపాలనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) షేక్పేట గ్రామం, వార్డు నెం. 89, బ్లాకు-ఎల్, టి.ఎస్.నెం. 1-2, సర్వే నెం. 402లో బంజారాహిల్స్ రోడ్డు నెం.1-5 మధ్య నెలకొన్న కోట్ల రూపాయల విలువగల ప్రధాన పార్కు భూమిని కొంతమంది అసాంఘీక శక్తులు ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

మునిసిపలు పరిపాలనశాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః

అ) అవునండి. షేక్‌పేటగ్రామం,వార్డు నెం. 89, బ్లాకు-ఎల్, టి.ఎస్.నెం. 1-2, సర్వే నెం.402లోని బంజారాహిల్స్ రోడ్ నెం.1-5 మధ్యన వుండి 6-12-1999 తేదీ నాటి నెం. 7 /51 లే అవుట్‌లో గల 1417చదరపు గజాల స్థలాన్ని పార్కుగా కేటాయించడమయింది. దీనిలో 13 చదరపు గజాల (120 చదరపు అడుగుల ) స్థలంలో ఒక గదిని నిర్మించడం ద్వారా జహీర్ అహమద్ మీర్ జియా అహమద్ కుమార్తె శ్రీమతి నఫీసా ఆక్రమించుకున్నది.

ఆ) హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను చర్య ప్రారంభించి, గదిని కూల్చివేసింది. ఇపుడు పార్కు ప్రాంతం యధాతథంగా వుంది. సంబంధిత క్షేత్ర సిబ్బంది స్థలాన్ని రెగ్యులర్‌గా పహారా కాస్తూ స్థలాన్ని పరిరక్షిస్తున్నారు. శ్రీమతి విఖారున్నిసా బేగం హైదరాబాదులో, సిటీ సివిలు కోర్టులోని 4వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.ఎస్.నెం. 1549/2000 ద్వారా ఒక కోర్టు కేసును ధాఖలు చేశారు. దానిని హెదరాబాదు మునిసిపలు కార్పోరేషను 2000 సంవత్సరంలో డిస్మిస్ చేయించింది మరలా, కక్షిదారు సి.ఎమ్.ఏ. (సివిలు మిస్‌లేనియస్ అపీలు)ను దాఖలు చేశారు. ఈ అపీలులో 22-3-2005 తేదీన పిటీషనరుకు అకూలంగా డిక్రీ జారీ అయింది హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను హైదరాబాదులో, సిటిసివిలు కోర్టులోని 4వ జూనియరు సివిలు జడ్జీ కోర్టు సమక్షంలో ఎస్.అర్.నెం. 16210/2005 ద్వారా 10.8.2005 తేదీన పై దావాలో అపీలును దాఖలు చేసింది. సదరు అపీలు పెండిండులో వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, అవునండి అన్నారు. దీంట్లో క్లియర్‌గా లే అవుట్ ఉంది. 6.12..1999న నెం.7/51 లే అవుట్‌లో గల 1417 చదరపు గజాల స్థలాన్ని పార్కుగా కేటాయించడం జరిగింది. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ప్రకారం లే అవుట్‌లో ఉన్న పార్కు ల్యాండ్ లేక ఇతర ఏ స్థలంలో ఏటువంటి నిర్మాణాలు జరుపరాదని తీర్పు ఇచ్చింది. అక్కడ 1417 చదరపు గజాలస్థలం ఉంది అది పూర్తిగా వారి స్వాధీనంలో ఉంది. దీని విషయమై సిటీ సివిల్ కోర్టుకి వెళితే ఒక సారి మునిసిపల్ కార్పోరేషన్ గెలిచింది. డిక్రీ తీసుకు వచ్చారు. అంటే వారి పొసెషన్‌లోకి వచ్చినట్లే అవుతుంది. డిక్రీ ఎట్లా వచ్చింది. అడ్వకేట్ మునుసిపల్ కార్పోరేషన్‌తరఫున వెళ్లలేదా. ఏందుకు ఈ విధంగా జరిగిందో చెప్పాలి. మునిసిపల్ కార్పోరేషన్ లో కొన్ని కోట్ల రూపాయల విలువచేసే భూములకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మునిసిపల్ వారు వారికి ఇష్టం ఉన్న వారికి, అనాథరైజ్డ్ పర్మిషన్ ఎక్కడైనా ఇవ్వాలంటే మేము నోటిసులు ఇస్తాము, మీరు కోర్టుకి వెళ్లి తెచ్చుకోండి అంటున్నారు. ఇది సీరియస్ ఇస్యూ. కోర్టులో ఒక పర్యాయం గెలిచిన తరువాత, అదే కోర్టులో ఓడిపోవడం ఎట్లా జరిగింది.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఉంది. ఈ స్థలాలు మనిసిపలు కార్పోరేషన్‌లో, మునిసిపాలిటీల్లో ఏ పర్పస్ కోసం స్థలాన్ని ఇయర్ మార్క్ చేశారో వాటి కోసం మాత్రమే ఉపయోగించాలి తప్ప వేరే అవసరాలకు వాటిని కేటాయించరాదని చెప్పారు. అందుచేత నే ఎవరో ఒక 120 చదరపు అడుగుల స్థలాన్ని నసీఫా గారు ఆక్రమించుకొన్నారు.

ఉ.10.50

విఖారున్నీసా బేగం ఆక్రమించిన భూమిలో ఉన్న కట్టడాన్ని మునిసిపల్ డిపార్టుమెంటు సిబ్బంది వెళ్లి కూలగొట్టారు. తర్వాత ఆమె కోర్టులో దావా వేయడం జరిగింది. మొట్టమొదటి దావా ఆమె వేసినప్పుడు తిరిగి సివిల్ కోర్టులో మా డిపార్టుమెంటుకు సంబంధించిన వారు కౌంటర్ అఫెడివిట్ దాఖలు చేసిన దానిపై , ఆ దావాను కోర్టు డిస్మిస్ చేసింది. ఆ తర్వాత మళ్లీ ఆమె కోర్టుకు వెళ్లింది. అప్పుడు మా డిపార్టుమెంట్ సిబ్బంది మా గవర్నమెంటు లాయరు సుప్రీం కోర్టు ఇచ్చిన ఆర్డరును చూపించారు. అయినా కానీ ఆమె ఏమి చేశారంటే మళ్లీ సివిల్ కోర్టుకు పోవడం జరిగింది. సివిల్ కోర్టులో ఆమెకు

అనుకూలంగా డిక్రీ ఇచ్చారు.   అయినా  మూడవ సారి  మా సిబ్బంది కోర్టుకు వెళ్లి ప్లీడరు ద్వారా మళ్లీ కౌంటర్ ఫైల్ చేయడం జరిగింది.  అది పెండింగులో ఉంది.  భూమి ఆక్రమణ దారుల వద్ద లేదు.   ఆ స్థలాన్ని  ఆక్రమణ దారుల నుంచి సంపూర్ణంగా రక్షించడానికి గాను మా సిబ్బంది అక్కడ ప్రహరీ పెట్టారు.   స్థలం మా డిపార్టుమెంట్ అధీనంలోనే ఉంది.   కేసు పెండింగులో ఉంది.   కాబట్టి  అక్కడ మనం ఏ విధమైన కార్యక్రమాలు చేయడానికి, మా డిపార్టుమెంట్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేయడానికి అవకాశం లేదు.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి : సార్, అది మా  నియోజక వర్గమండీ.   అక్కడ పార్కు కావలని అక్కడి వారు మా వద్దకు వచ్చారు. నేను అక్కడికి వెళ్లి చూశాను.   అక్కడ మునిసిపల్ వారు అసలు లేరు.  స్థలం ఆక్రమణ దారుల హ్యాండోవర్‌లోనే ఉంది. కావాలంటే మంత్రి గారిని రమ్మనండి, నేను  వారిని అక్కడకు తీసుకుని వెళ్లి చూపుతాను.  మున్సిపాలిటీ వారు సిటీ సివిల్ కోర్టులో కేసు గెలిచిన తర్వాత మళ్లీ ఓడిపోయిన వారు . వారు  ఎలా జాగ్రత్తలు తీసుకుంటారు?  ఇది చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అంశం .  ఇలాంటివి చాలా పార్కులు ఉన్నాయి.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, భూమి మా స్వాధీనంలోనే ఉంది.   దానికి ప్రహరీ కూడా పెట్టాము.   కోర్టులో కేసు పెండింగులో ఉంది.  తర్వాత , కోర్టువారు ఇచ్చిన నిర్ణయం ప్రకారం, తీర్పు ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు  ఏమి చర్యలు తీసుకుంటారని  అంటున్నారు .   భూమిని రక్షించడానికి  మేము అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. భూమి మా డిపార్టుమెంటు స్వాధీనంలోనే ఉంది.  ఆక్రమణదారుల స్వాధీనంలో లేదు.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, నేను భూమి ఆక్రమణ దారుల  స్వాధీనంలో  ఉంది అంటున్నాను.  మంత్రి గారు కాదు, భూమి  మా వాళ్ల స్వాధీనంలో ఉంది అంటున్నారు.    ఇది ఎలా తేలుతుంది సార్ చెప్పండి?

మిస్టర్ స్పీకర్ :  గవర్నమెంట్ సేస్ దట్ ఈజ్  అండర్ దేర్ కంట్రోల్ .

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :  సార్, వారు ప్రహరీ  గురించి చెప్పారు.    ఈ రోజు ఉదయం నేను అక్కడికి పోయి చూసి వచ్చాను.

మిస్టర్ స్పీకర్ :  మినిస్టరు గారూ,  మీరు మళ్లీ  వెరిఫై చేసి  చెప్పండి .

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా,   రేపు ఉదయం మా సిబ్బందితో వెళ్లి  చూస్తాము.   నాకు ఇచ్చిన సమాచారంలో పొరపాటు ఏమైనా ఉంటే దానిని తెలుసుకుని  తమకు తెలియజేస్తాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :  అధ్యక్షా,   .....

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయం మంత్రి గారు  అక్కడికి వెళతాము, చూస్తామన్నారు.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :  అధ్యక్షా, రేపు మంత్రి గారు వస్తున్నట్లు అయితే అక్కడ ఒక వాచ్‌మెన్‌ను నిలబెడతారు.

## జీరో అవర్

శ్రీ కె. మోహన్ రావు : అధ్యక్షా, నేను ప్రసంగించే అంశం మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించింది. శ్రీకాకుళం జిల్లాలో గొట్టా బ్యారేజ్ పరీవాహక ప్రాంతంలో గత 20 సంవత్సరాలుగా ఫ్లడ్ బ్యాంక్సు లేని కారణంగా రివర్ బెడ్స్ రెయిజ్ అయ్యి, బహుశా ఒక కిలోమీటరు అటు, ఒక కిలోమీటరు ఇటు పూర్తిగా ముంపుకు గురి అవుతున్నవి. పొలాలు ఈ సంవత్సరం కూడా లేటుగా ఊడ్పులు అయ్యాయి. సెప్టెంబరు 17వ తేదీన వరద వచ్చింది. దాని వల్ల పూర్తి స్థాయిలో కొన్ని వేల ఎకరాలు ముంపుకు గురయ్యాయి. నేను తమ ద్వారా మంత్రి గారిని కోరేది, గొట్టా బ్యారేజీ మీద ఉన్నటువంటి ముంపుకు గురయ్యే గ్రామాలకు వాటిని తడ నుంచి గొట్టా బ్యారేజి వరకూ, అదే విధంగా కుంతి భద్ర ప్రాంతం నుంచి ఉల్మూరు గ్రామం వరకూ ఇక్కడ పోలవరం ఫ్లడ్ బ్యాంకు నిర్మాణం చేసి, ఆ గ్రామాల లోని పొలాలను రక్షించాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగు యాక్షను తీసుకుంటాము.

శ్రీ నారాయణ రావు పాటిల్ : అధ్యక్షా, మీ ద్వారా మేజరు ఇరిగేషను మంత్రి గారిని అడుగుతున్నాను. శ్రీరాం సాగరు రిజర్వాయరు ప్రాజెక్టులోకి ఇసుక రాకుండా నివారించడానికి 152 చెరువులు, 28 చెక్‌డ్యామ్సు 1985లో మంజూరు చేయడం జరిగింది. వాటిలో 25 చెరువులు, ఒక చెక్ డ్యాం నిర్మాణం 1996 నాటికి పూర్తి చేయడం జరిగింది. మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. జీవో 64 , తేది. 28-4-05 ద్వారా ల్యాండు ఎక్విజేషన్ కోసం ఇచ్చారు. నిర్మాణం కొరకు రూ.26 కోట్ల 25 లక్షలు మంజూరు ఇచ్చిన ప్రభుత్వం దీనిలో రూ.15 కోట్ల 99 లక్షలు నష్టపరిహారం ఇవ్వవలసి ఉండగా, ఆ డబ్బు నేటికీ విడుదల చేయడం లేదు. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ డబ్బు చెల్లించాలని, రైతులను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ విషయాలు ప్రభుత్వం నోట్ చేసుకుంది. తదుపరి చర్యలు తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య : ఈ అంశం ముఖ్యమంత్రి గారు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి గారికి సంబంధించింది. వారు స్పందించాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు వలన 2 లక్షల మంది గిరిజన ప్రజలు నిరాశ్రయు లవుతున్నారు. 276 గ్రామాలు మొత్తం నీట మునిగిపోతున్నాయి. అందులో 100 గ్రామాల పైన గిరిజనుల ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. అది షెడ్యూలు ఏరియా. గిరిజన ప్రాంతం అని ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసం అవలంభిస్తు న్న వైఖరి వల్ల గిరిజనులు మొత్తం సర్వనాశనం అయ్యే పరిస్థితి ఉంది. ఎందుకంటే ఈ రోజు 9 మండలాలు, 3 జిల్లాలు అంటే ఖమ్మం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు 9 మండలాలలో 276 గ్రామాలలో అంటే, 5 మండలాలు పూర్తి గా మునిగి పోయాయి. గిరిజనుల సంస్కృతి, ఆచార సాంప్రదాయాలు మొత్తం కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. 30 గిరిజన పాఠశాలలు నీట మునిగిపోతున్నాయి. ప్రభుత్వం షెడ్యూలు ఏరియాలనే దూరదృష్టి లేకుండా ఇప్పటికే సివిల్ పనులు మొదలు పెట్టారు. పనులు చేయవద్దని ఆదేశాలు ఇచ్చినా దానిని ఖాతరు చేయకుండా పని చేయడం వల్ల గిరిజన ప్రాంతం అంతా మునిగి పోతున్నది. నేను 21 రోజులు ఏజెన్సీ ప్రాంతంలో 276 గ్రామాలను తిరిగాను. లక్షా 50 వేల మందిని కలిసాను. ప్రతి గ్రామంలోని గిరిజనులూ కూడా నాతో మన పరిస్థితి ఏమిటి, భవిష్యత్తు ఏమిటని అడుగుతున్నారు. ఈ ప్రాంతాలు మునిగే వీలు లేదు అంటున్నారు. అందరూ ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతం ఎప్పుడు ఏమవుతుందోనన్నది తెలియక నిద్రపోయే పరిస్థితి లేని స్థితిలో వారున్నారు. చాలా ఆందోళనతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ ప్రాజెక్టు నిర్మాణం పనులను ప్రభుత్వం నిలుపుదల చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను. గిరిజనులు వారి బాధలను గుర్తించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళన, ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. సమస్యను నేను నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఇప్పుడు నేను చెప్పేది మెడికల్ అండ్ హెల్తుకు సంబంధించింది. మళ్లీ మన్యానికి జ్వరం వచ్చింది.

ఉ.11.00

మొన్న భారీవర్షాల కారణంగా పెద్దపెద్ద వాగులు పొంగిపొర్లటంవలన ఇప్పటికి కూడా లోపలి గ్రామాలకు కమ్యూనికేషన్ కట్ అయినది. అక్కడికి సిబ్బందికి వెళ్లటానికి కూడా చాలా ఇబ్బంది అయినది. వెళ్లటానికే అవకాశం లేదు. దీని కారణంగా విశాఖ ఏజన్సీలో మరలా జ్వరాలు మొదలైనాయి. నిమ్మలపాడు గ్రామంలో నాలుగు రోజుల వ్యవధిలో 10 మంది చనిపోయారు. నా కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించి దట్టమైన అడవి, ఎత్తైన పర్వతాలు ఉన్నాయి. లోపలి గ్రామాల్లో ఉన్న ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. అక్కడకు మామూలుగా వెళ్లటానికి అవకాశం లేదు. మెడికల్ సిబ్బందిని హెలికాప్టర్స్‌ద్వారా అక్కడకు పంపాలి. అదేవిధంగా బియ్యం కూడా మొన్నటిదాకా ఉచితంగా ఇచ్చారు. దానిని మరో రెండు నెలలపాటు పొడిగించాలి. మెడికల్ సిబ్బందిని తక్షణమే పంపించకపోతే ఇంకా చాలామంది జ్వరాల బారినపడి చనిపోతారు. అక్కడ కలుషితమైన నీరు, బురదనీరు, వరదనీరు త్రాగటంవలన ఇంకా ఎక్కువ జ్వరాలు వస్తాయి. ఇళ్లు అన్నింటిలో ఊట చేరింది. కనుక ప్రభుత్వాన్ని కోరేదేమంటే తక్షణమే హెలికాప్టర్‌ద్వారా వైద్య బృందాలను పంపి ప్రజలను కాపాడాలని కోరుతున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నార్మల్ ప్రాక్టీస్ అయితే నోట్ చేసుకున్నానని చెబితే సరిపోతుంది. In view of the importance of the subject, తమరు పర్మిషన్ ఇస్తే ఒక్క మాట చెబుతాను. నిన్నటి రోజున 9 మంది కె.జి.హెచ్. డాక్టర్స్‌ను పంపాము. ఈరోజు మార్నింగ్ ఫ్లైట్‌లో ప్రిన్సిపల్ సెక్రటరి, మెడికల్ అండ్ హెల్త్ మరియు అడిషనల్ డైరెక్టర్స్ కూడా వెళ్లారు. Collector is camping there. పి.ఓ., ఐ.టి.డి.ఎ. కూడా ఉన్నారు. వారు చూస్తున్నారు. మొట్టమొదట నేను కూడా అలార్మింగ్‌గా ఉన్నదని విన్నాను. అయితే పది మంది చనిపోయారనటం కరెక్ట్ కాదు. జూన్ నుండి మరణించినవారు పదిమంది. మూడవ తేది ఒకరు, నాల్గవ తేది ఒకరు చనిపోయారు. ఏది ఏమైనప్పటికీ ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్‌కు ప్రాముఖ్యత ఉంటుంది. మీరు చెప్పిన ప్రకారం ప్రివెంటివ్ మెజర్స్ అన్నీ తీసుకుంటున్నాము.

جناب سید احمد پاشاہ قادری - اسپیکر صاحب مدتوں بعد آج زیرو آور میں مجھے بات کرنے کا موقع ملا - پہلے رمضان آرہا ہے - اس مہینہ کے دوران دسہرہ اور دیوالی بھی آرہی ہے - میری حکومت سے گذارش ہے کہ اس مہینہ میں ساری ریاست اور خاص کر شہر حیدرآباد میں نظم وضبط کو برقرار رکھیں - پولیس کا موثر بند وبست کریں - آندھرا پردیش میں چند فرقہ پرست عناصر نظم وضبط کے ساتھ شہر حیدرآباد کی فضاء کو خراب کرنا چاہتے ہیں - میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ مسجد علی، قادری چمن روڈ کے اندر چند شرپسند لوگ تلگو میں پمفلٹ چھپا کر مسجد میں ڈال دیئے تھے انمیں یہ لکھا ہوا تھا کہ اس مسجد کو بم سے اڑادیا جائیگا اور جے شری رام کا نعرہ بھی لکھا ہوا تھا - اس پر مسٹر اکبر الدین اویسی صاحب نے پولیس اسٹیشن چھتری ناکہ میں ایک مقدمہ درج رجسٹرڈ کروایا ہے - دوسرا واقعہ مدینہ گوڑہ میں مسجد کو تالا لگادیا گیا تھا میں نمائیدگی کرتے ہوئے پولیس کی نگرانی میں اس کا تالا کھلوادیا ہوں - تیسرا واقعہ ونپرتی ضلع محبوب نگر کے ایک مسجد میں سور کو کاٹ کر مسجد کے اندر ڈال دیا گیا - چوتھا واقعہ درگاہ حضرت خاکی شاہ بابا کے اندر ایک مسجد ہے اس کی تعمیر کیلئے وقف بورڈ نے گرانٹ بھی جاری کردیا تھا - چند شرپسند لوگ مسجد کی تعمیر کرنے نہیں دے رہے تھے ہماری نمائیندگی پر عنبر پیٹھ پولیس اسٹیشن اور متعلقہ ایم آر او کی مدد سے مسجد کی تعمیر شروع کی گئی - حکومت کی جانب سے شرپسند لوگوں کے خلاف مقدمہ درج کرنے کی ہدایت بھی دی گئی - اب ایوان میں ہوم منسٹر صاحب موجود نہیں ہے - شہر حیدرآباد کے انچارج منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ فوری ایک میٹنگ طلب کی جائے تاکہ تمام تفصیلات سے منسٹر صاحب کو آگاہ کرواسکیں - اس مہینہ میں تین تہوار آرہے ہیں جسمیں دسہرہ، دیپاولی اور رمضان - یہ تہواریں سکوں سے گذر سکیں -

جناب محمد شبیر علی - معزز رکن مسٹر سید احمد پاشاہ قادری نے جو مسجد علی کے واقعہ، مدینہ گوڑہ درگاہ حضرت خاکی شاہ بابا کی مسجد، ونپرتی کی مسجد میں سور کاٹ کر ڈالا جانے کے تعلق سے میں نے نوٹ کرلیا ہوں - ان تمام چیزوں کو متعلقہ منسٹر صاحب کے علم میں لاؤنگا اور معزز اراکین کے ساتھ ایک میٹنگ طلب کی جائیگی -

---

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, తుఫాను మూలంగా లోతట్టు ప్రాంతాలలోని భూములన్నింటిలో ఇసుక మేట వేయబడ్డాయి. పెద్దపెద్ద బండరాళ్లు పైనపడ్డాయి. గిరిజనులు సామాన్యమైన ప్రజలు. భూముల మరమ్మత్తు కోసం వారివద్ద డబ్బులు లేవు. వారికి ఆ భూములుతప్ప వేరే భూములు లేవు. అందువలన ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తే తప్ప ఆ భూములు సాగులోకి రావు. ప్రభుత్వం ఆర్థిక సహకారం అందచేసి ఇసుక మేటతో కప్పబడి పూర్తిగా పాడైపోయిన ఆ భూములను బాగుచేసి రబీ సీజన్‌లో వాటిని సాగులోకి తీసుకురావటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఆర్థిక సహాయం అందచేసి ప్రజలను ఆదుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని, రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: స్పీకర్ సర్, పాయింట్ నోట్ చేసుకున్నాననే జవాబుకాకుండా కొంచెం స్పష్టమైన జవాబు వచ్చేవిధంగా చూడాలి. ప్రధానంగా 7, 8 సంవత్సరాల తరవాత రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన కారణంగా జలాశయాలన్నీ నీటితో

నిండిపోయాయి. రైతు సంక్షేమాన్ని కాంక్షించే ఈ ప్రభుత్వం రైతులందరికీ ఫ్రీగా 7 గంటలపాటు కరెంట్ ఇవ్వటం జరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో ఉన్నందున ఆ సమయాన్ని 7 గంటలనుండి 12 గంటలకు పెంచే ఆలోచన ఏదైనా ఉన్నదా? అదేవిధంగా రైతులు పండించిన వరిధాన్యానికి కనీసం రూ.700, షుగర్‌కేన్‌కు టన్నుకు రూ.1300 కనీస మద్దతుధరగా ప్రభుత్వం ప్రకటించాలని మీద్వారా కోరుతున్నాను. స్పష్టమైన జవాబు వచ్చేవిధంగా ప్రభుత్వాన్ని మీరు ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. చేయగలిగింది చేస్తాను.

శ్రీ జలగం వెంకట్రావు: స్పీకర్ సర్, మీద్వారా ఆర్ అండ్ బి మినిష్టర్‌గారి దృష్టికి స్టేట్ హైవే వరంగల్ తల్లాడ–దేవులపల్లి విషయం తీసుకురాదలచాను. ఇది వర్షాల కారణంగా పూర్తిగా పాడైపోయింది. ఈ స్టేట్ హైవేకు మరమ్మత్తులు చేయాలి. దీనిని క్రొత్తగా వేయవలసిన అవసరమైనా రావచ్చు. గతంలోనుండి ఈ స్టేట్ హైవే మరమ్మత్తులకు నోచుకోనందున డ్యామేజ్ అయినది. వర్షాలవలన ఇంకా ఎక్కువగా డ్యామేజ్ అయినది. గతంలో వైరా బ్రిడ్జ్ గురించి కూడా అసెంబ్లీలో అడిగాము. ఏ టీమ్స్ రాలేదు. దానివల్ల కూడా యాక్సిడెంట్స్ అవుతున్నాయి. సేఫ్టీ క్రింద ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు ఇస్తున్నారు. ఈ డబ్బుతో జిల్లాలో ఉండే హైవేస్ మెయింటెనెన్స్, ఆర్ అండ్ బి రోడ్స్ మెయింటెనెన్స్ చేస్తారా అనే విషయాన్ని ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు చెప్పాలి. మెయింటెనెన్స్ లేకపోవటంవలన గుమ్మడివరం, రుద్రమకోట రోడ్డు బాగా డ్యామేజ్ అయినది. తప్పనిసరిగా మరియు తొందరగా వీటికి రిపెయిర్స్ చేసేవిధంగా మినిష్టర్‌గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: జిల్లాకు ఇచ్చే రూ.2 కోట్లు రోడ్ల సేఫ్టీ కొరకుగాని రోడ్లు నిర్మించటానికి కాదు. ఎక్కడెక్కడ అయితే యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయో ఆ సెంటర్స్‌ను గుర్తించి వాటిని రెక్టిఫైచేయటానికి మాత్రమే ఆ డబ్బు వాడతారు. మిగిలిన రోడ్ల విషయం ప్రస్తావించారు. అవి తప్పనిసరిగా చూసి చేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య: భద్రాచలం దేవస్థానంలో పనిచేస్తున్న 54 మంది కార్మికులను తొలగించారు. వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవసభ్యులు ఈ సందర్భంగా పిటిషన్‌ను అందచేశారు)

## సంతాప ప్రతిపాదనలు
## ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.ఎ.దేవషా గారి మృతి పట్ల

MR.SPEAKER: " That this House places on record its deep sense of sorrow at the demise of Sri S.A. Devsha, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family. "

Sri S.A. Devsharepresented Bodh Assembly Constituency of Adilabad District from 1967-72 and 1972-78. He also served as President of Utnoor Panchayat Samithi. He worked hard for the development of his constituency and for the welfare of the downtrodden. He passed away on 16th July, 2005, at the age of 75 years.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బొజ్జా అప్పల స్వామి గారి మృతి పట్ల

" That this House places on record its deep sense of sorrow at the demise of Sri Bojja Appala Swamy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family. "

ఉ.11.10

Sri Bojja Appala Swamy first served as a Member of the Composite Madras State Assembly in 1952 and again represented the Amalapuram Constituency in East Godavari District from 1955 to 1962. He rendered great service for the development of his Constituency. He passed away on 19th August, 2005 at the age of 93.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వెచలవపు పాలవెల్లి గారి మృతి పట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Vachelapu Paalavelli, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Vechelapu Paalavelli represented the Chodavaram Assembly Constituency of Visakhapatnam District from 1967 to 1972 and from 1972 to 1978. He served as a Chairman, Agriculture Market Committee and as a Chairman, Central Bank from 1987 to 1990. He was popularly known as 'Ryothu Bandhu' as he has rendered great service for the betterment of farmers.

He was ailing quite for some time and at the age of 71 he passed away on 12th September, 2005.

We shall observe two minutes silence as a mark of respect to the departed souls.

(Then silence for two minutes observed)

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the table of the House.

### సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited for theyear 2003-2004, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the 29th Annual Report of Sponge Iron India Limited for the year 2003-2004, in compliance with Section 619 of the Companies Act, 1956.

3. A copy of the 21st Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 1999-2000, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

4. A copy of the Audit Report on the Vijayawada-Guntur-Tenali-Mangalagiri Urban Development Authority for the years 1998-1999, 1999-2000 and 2000-2001, as required under Section 24(4) of Andhra Pradesh Urban areas (Development) Act, 1975.

## ప్రకటన

## వన్యమృగ, పర్యావరణ పరిరక్షణపై నియమించబడిన సమితి

MR. SPEAKER: I am to inform you that the Business Advisory Committee in its meeting held on 20-09-2005 agreed to constitute a new Legislature Committee viz., Committee on Wild Life and Environment Protection. The rule 247 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly has to be suspended in pursuance of rule 317 of the said rules.

Therefore, now I request the Minister for Finance and Legislative Affairs to move the motion for suspension of the rule 317 for the time being.

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): I beg to move:

"That under rule 317 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the rule 247 be suspended for the time being for the purpose of constituting a Committee on Wildlife and Environment Protection."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That under rule 317 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the rule 247 be suspended for the time being for the purpose of constituting a Committee on Wildlife and Environment Protection."

(PAUSE)

The motion was adopted and the rule 247 was suspended.

MR. SPEAKER: Now, I request the Minister for Finance and Legislative Affairs to move the motion for constitution of the Committee.

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): I beg to move:

"That the following be incorporated in the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

"Constitution of the Committee - 258-N. The Committee on Wild Life and Environment Protection shall consist of 12 Members who shall be nominated by the Speaker from amongst the Members of the Assembly provided that a Minister shall not be nominated as a Member of the Committee and that if a Member after his nomination to the Committee is appointed as a Minister, he shall cease to be a Member of the Committee from the date of such appointment."

'258-O. The functions of the Committee shall be to examine the measures taken by the Government in protection of wild life and environment and to review the progress from time to time and to give suggestions wherever necessary."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That the following be incorporated in the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

"Constitution of the Committee - 258-N. The Committee on Wild Life and Environment Protection shall consist of 12 Members who shall be nominated by the Speaker from amongst the Members of the Assembly provided that a Minister shall not be nominated as a Member of the Committee and that if a Member after his nomination to the Committee is appointed as a Minister, he shall cease to be a Member of the Committee from the date of such appointment."

'258-O. The functions of the Committee shall be to examine the measures taken by the Government in protection of wild life and environment and to review the progress from time to time and to give suggestions wherever necessary."

(PAUSE)

The motion was adopted and the rules '258-N' and '258-O' do stand part of the Rules and the Committee on Wild Life and Environment Protection was constituted.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించిబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, with your permission, on behalf of Minister for Co-operation and Transport, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2005."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ జీవన ఎరువులు (మానిటరింగు, నాణ్యత నియంత్రణ) బిల్లు

(ప్రతిపాదించిబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Bio-fertilizers (Monitoring and Quality Control) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Bio-fertilizers (Monitoring and Quality Control) Bill, 2005."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ ) బిల్లు (ప్రతిపాదించిబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission on behalf of Minister for Commercial Taxes, Prohibition and Excise, Courts and Law, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005."

The motion was adopted and the Bill was introduced.

## 4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు ( సవరణ ) బిల్లు (ప్రతిపాదించిబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission on behalf of Minister for Commercial Taxes, Prohibition and Excise, Courts and Law, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005."

The motion was adopted and the Bill was introduced.

### 5. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( సవరణ) బిల్లు
(ప్రతిపాదించిబడినది)

### THE ANDHRA PRADESH ENTERTAINMENTS TAX (AMENDMENT) BILL, 2005.

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission on behalf of Minister for Commercial Taxes, Prohibition and Excise, Courts and Law, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 2005."

The motion was adopted and the Bill was introduced.

### 6. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (రెండవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించిబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission on behalf of Minister for Commercial Taxes, Prohibition and Excise, Courts and Law, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 2005."

The motion was adopted and the Bill was introduced.

### 7. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (మూడవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించిబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission on behalf of Minister for Commercial Taxes, Prohibition and Excise, Courts and Law, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Third Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Third Amendment) Bill, 2005."

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, the House is adjourned for Tea for ten minutes.

(The House then adjourned at 11.20 AM)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11.40 గంటలకు సమావేశమైనది. )
(అధ్యక్ష స్థానంలో శ్రీ బి. వేదవ్యాస్ ఉన్నారు.)

★★ ★

Chairman: Q.No.28 (3710 is postponed)

## లఘు చర్చ

## పోతి రెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరు, సిద్ధేశ్వరంల గురించి

(కొనసాగింపు)

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి : మిష్టర్ ప్యానల్ స్పీకర్ సార్, నిన్నటి రోజున తెలంగాణా రాష్ట్ర సమితి వాళ్లు మాట్లాడుతూ,

శ్రీబాగ్ ఒప్పందానికి విలువ లేదు, శ్రీబాగ్ ఒప్పందమన్నది కాంపోజిట్ మద్రాస్ స్టేట్‌లో రాయలసీమ, కోస్తా నాయకులే చేసుకున్న ఒప్పందమని చెప్పడం జరిగింది. ఒకసారి చరిత్ర చూస్తే – శ్రీబాగ్ ఒప్పందం తర్వాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు అంటే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా 1950 లో ఒకటి, 1956లో ఒకటి అంటే రాజ్యాంగం ఆచరణలోకి వచ్చిన తర్వాత ..... 1950 లోనైతే Krishna basin shall divide territories of States of Bombay, Mysore, Hyderabad and Madras ..... అంటే దాని ప్రకారం మద్రాసు స్టేటులో రాయలసీమ, కోస్తా వస్తాయి. కాబట్టి 1950లో గాని, 1956లో గాని ఆంధ్రరాష్ట్రంలో గాని, ఆంధ్రప్రదేశ్‌లో గాని శ్రీబాగ్ ఒప్పందానికి ఎప్పుడైనా విలువ వుందని రికార్డులు చెబుతున్నాయి.

అలాగే నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ ఉపనాయకులు మాట్లాడుతూ, మీరు కృష్ణా నది ఫ్లోనే మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒక నది ప్రవాహాన్ని, భౌగోళిక పరిస్థితుల వల్ల వచ్చిన ఆ ఫ్లోను మార్చే శక్తి ఎవ్వరికీ లేదు. ఈ రెండు పార్టీల వారికి కృష్ణా నది జలాల మీద, కృష్ణా పరివాహక ప్రాంతాల పట్ల, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత జరిగిన పరిణామాలు తదితరవన్నీ తెలియక ఆవిధంగా మాట్లాడారేమోనని నేను అనుకుంటున్నాను. రెండు పార్టీలు కలిసి తెలంగాణా ప్రజల్లో ఏదో ఒక అపోహ కలుగజేయాలనే ప్రయత్నం చేశారు, అది తప్పని రికార్డులు చెబుతున్నాయి.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ పెంచడం వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితి అంటే శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ లో 841 అడుగుల్లో, స్పిల్ లెవెల్లో ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 885 అడుగుల వరకు ఎక్కడెక్కడ ఏఏ లెవెల్స్‌లో నీరు విడుదలయ్యేది నేను సమగ్రంగా చెప్పదలుచుకున్నాను. 841 అడుగుల్లో శ్రీశైలంలో నీరుంటే ఎస్ఆర్ఎంసి లో జీరో ఉంటాయి. 842 అడుగుల్లో 17 క్యూసెక్కులు, 843 అడుగుల్లో 64 క్యూసెక్కులు, 844 అడుగుల్లో 105 క్యూసెక్కులు, 846 అడుగుల్లో 158 క్యూసెక్కులు, అదే విధంగా 854 అడుగుల్లో 1142 క్యూసెక్కుల డిస్చార్జ్ మాత్రమే ఉంటుంది పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి . ఈ హెడ్ రెగ్యులేటర్‌ను వైడెన్ చేసిన తర్వాత 854 అడుగుల్లో 2214 క్యూసెక్కులు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. అలాగే 860 అడుగుల్లో శ్రీశైలంలో నీరుంటే రెండు వేల క్యూసెక్కులు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. ఈ రెగ్యులేటర్‌ను వైడెన్ చేసిన తర్వాత 4617 క్యూసెక్కులు మాత్రమే వచ్చే అవకశం ఉంది. అలాగే ప్రతి అడుగుకు ప్రస్తుతం ఉన్న హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ, ప్రపోజ్డ్ హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ చూస్తే , ఈ హెడ్ రెగ్యులేటర్ ద్వారా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ ప్రాంతానికి, నెల్లూరు ప్రాంతానికి, పార్ట్స్ ఆఫ్ ప్రకాశం జిల్లాకు నీరు రావలంటే 885 అడుగుల వద్ద నీళ్లుండాలని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీకి అసలు కృష్ణా నదీ జలాల మీద, కృష్ణా జలాల యుటిలైజేషన్ మీద, కృష్ణా డెల్టా మీద ఒక స్పష్టమైన విధానం లేదు. పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి ఎప్పుడైనా కృష్ణా డెల్టా మీద ఏదైనా స్పష్టమైన హామీ ఇచ్చారా అని అడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నపుడు, 2003 లో విజయవాడకు వెళ్లారు, అప్పుడు తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. కృష్ణా నది ప్రవాహం కూడా బాగా తగ్గింది. సముద్రంలోకి పోయే నీరు కూడా ఆ సంవత్సరంలోనే చాలా తక్కువ పోయింది. కృష్ణా డెల్టా మీద తెలుగుదేశం పార్టీ తమ అభిప్రాయం స్పష్టంగా చెప్పడం లేదు, మీ అభిప్రాయమేమిటో చెప్పండని విజయవాడలో రాజశేఖర్ రెడ్డి గారిని మీట్ ది ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అడిగారు. ఉన్న నీటిని ఏవిధంగా షేర్ చేసుకోవాలనే విషయంపై ఆనాడు వివిధ ప్రాంతాలలో వివిధ రకాల ఆందోళనలున్నాయి. అయినా ఆయన చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కృష్ణా డెల్టాకు తప్పకుండా నీరు ఇస్తాం, వారికి కూడా రైపేరియన్ రైట్స్ ఉన్నాయని స్పష్టంగా చెప్పారు. అధికారంలోకి రాకముందు, ఎన్నికల సమయం సమీపిస్తున్నా వారు ఆవిధంగా స్పష్టంగా చెప్పారు. మేమున్నది, రాజకీయ పార్టీలున్నది ఎన్నికల కోసం కాదు, మాకు ఒక స్పష్టమైన విధానం ఉందని ఆనాడు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పటికీ వారి స్పష్టమైన విధానమేమిటో చెప్పమని తెలుగుదేశం పార్టీని కోరుతున్నాను. వారికి అవగాహన లేదని ఎందుకంటున్నానంటే, గత శాసనసభ లో అనుకుంటా, If I remember correctly, టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రావు గారు, ఎవరి సలహానో నాకు తెలియదు గాని ఆలమట్టి డ్యాము ఎత్తు ఇంకా ఎక్కువ పెంచితే మంచిదని చెప్పినట్లు నాకు గుర్తు. తెలుగుదేశం పార్టీ 1994 నుంచి 2000 సంవ

త్సరం వరకు కుంభకర్ణుని నిద్రబోయి, ఆలమట్టి డ్యాము కడుతున్నారు దాని వల్ల రాష్ట్రంలోని మూడు ప్రాంతాల వారికి ఇబ్బందులు వస్తాయనే ఆలోచన లేకుండా, మేము 94-99 లో ప్రతిపక్షంలో ఉండి మిమ్ములను నిద్ర లేపితే, అప్పుడు మీకు సంబంధించిన పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నా కూడా ఏమాత్రం శ్రద్ధ తీసుకోకుండా అన్ని ప్రాంతాలలో సమస్యలు ఉత్పన్నం అయ్యేటట్లు చేశారు. తెలుగుదేశం పార్టీకి గాని, టిఆర్ఎస్ కు గాని స్పష్టమైన విధానం, అవగాహన అనేది లేకుండా ఈరోజు ఈసమస్యను లేవనెత్తడం దురదృష్టకరం . తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ఎక్కువ శాతం ప్రవహిస్తోంది కాబట్టి రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జిల్లాలోని భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల క్రింద ఆయకట్టును డెవలప్ చేయాలనే దిశలో ప్రయత్నం చేస్తున్నారు.
ఉ.11.50

కల్వకుర్తి 40 టిఎమ్‌సి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 3,40,000 ఎకరాలు పారే విధంగా ఉంది. కోయిల్‌సాగర్ .5 టిఎమ్‌సి కెపాసిటీతో.........

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, రవీంద్రా రెడ్డిగారు టిఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్ర శేఖర్ రావు గారి గురించి చెప్పారు. ఆల్‌మట్టి డామ్ ఎత్తు పెంచాలని మేము ఆనాడు చెప్పాము. ఈ రోజు కూడా దానికి మేము కట్టుబడి ఉన్నాము. మహబూబ్ నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా నీళ్లు రావడానికి ఆల్‌మట్టి డామ్ అన్ని విధాల ఉపయోగపడుతుంది. మాకు గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని వదిలిపెట్టి , ఎత్తిపోతల ద్వారా మా కొంప ముంచడం ఎందుకు? మన ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చే వాటా నీరు మహబూబ్‌నగర్‌కు సుమారు 130 టిఎమ్‌సిల నీరు ఇస్తారు. ఆ నీటిని ఆల్‌మట్టి ద్వారా తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా కాలువ వచ్చినా అలా తేకుండా ఎత్తు పెంచడం అంటే కోస్తా ప్రయోజనాలు దెబ్బతింటాయని అంటున్నారు. కోస్తా ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలు కాని మహబూబ్ నగర్ జిల్లా ప్రయోజనాలు రాష్ట్ర ప్రయోజనాలు కాదా? మహబూబ్ నగర్ జిల్లా కరువుకాటకాలతో అల్లల్లాడిపోతుంది. బంగ్లాదేశ్‌తో మనం పరక్కా బ్యారేజి నుండి నీరు పంచుకున్నట్టు, సింధు నది నీరు పాకిస్థాన్‌తో పంచుకున్నపుడు, ఆల్‌మట్టితో నీరు పంచుకుంటే కొంపలు మునిగేది ఏమి ఉంది? అది రాష్ట్ర ప్రయోజనాలకు భంగం అని ఎందుకు అంటున్నారు? మా అభిప్రాయం మాకుంది. వారు చెప్పాలనుకుంటె చెప్పమనండి. ఎదుటి వారిని అవహేళన చేయడం, అవగాహన లేదనడం మంచిది కాదు.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డిః నాకు సత్యనారాయణగారంటే గౌరవము సర్. మన రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టకూడదని నా అభిప్రాయం . మనందరం సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో బాగుండాలి. వీలైనంత వరకు ఇరిగేషన్ ప్రాజెక్ట్సు తీసుకొని సాగునీటికి వసతి కల్పించాలని అన్నాను తప్ప నేనెవరిని చిన్నబుచ్చదలచుకోలేదు. భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 20 టిఎమ్‌సి ద్వారా 2లక్షల ఎకరాలు, కోయిల్ సాగర్ .5 టిఎమ్‌సి ద్వారా 50 వేల ఎకరాలు, నెట్టెంపాడు 20 టిఎమ్‌సి ద్వారా 2లక్షల ఎకరాలు మొత్తం కలిపి 80.5 టిఎమ్‌సితో దాదాపు 7.9 లక్షల ఎకరాలను ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత సాగులోకి తేవడమనేది నగ్నసత్యం . జూరాలలో......

/అంతరాయం/

రికార్డులలో ఉన్నాయి. వాస్తవాలు చెబుతుంటే నమ్మరెందుకు?

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః తెలుగుదేశం పార్టీ 1983లో వచ్చింది. కాంగ్రెసు పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర ఉంది. అప్పటి నుండి కృష్ణా నది కొత్తగా పుట్టలేదు. తెలుగుదేశం వచ్చిన తరువాత జూరాల కంప్లీట్ చేయడం జరిగింది. కల్వకుర్తికి టెండర్సు పిలిచి దానికి ప్లాన్ తయారు చేసుకొని ఎమ్ఆర్ ప్రాజెక్టు తెచ్చి 100 మీటర్ల ఎత్తు పెంచగలిగింది చంద్రబాబు

నాయుడుగారి హయాంలోనే జరిగింది. అప్పటి వరకు మీరు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడలేదు. ఈ రోజు భీమా ప్రాజెక్ట్సు అంతర్భాగం సంగంబండ చేసింది కూడా తెలుగుదేశం పార్టీనే. కోయిల్‌సాగర్, నెట్టెంపాడు మొదలైన వాటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు ఇచ్చినా ఇప్పటి వరకు మీరు ఏమి చేయలేదు. కల్వకుర్తి మేము చేసిన పనులు తరువాత మీరు ఒక ఇంచ్ పనులు కూడా చేయలేదు. ప్రజలను ఎందుకు మభ్యపెట్టడం?

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డిః నేను ఒప్పుకుంటాను. వారు పునాది రాళ్లు వేశారు. వాళ్లు జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్, కెసికెనాల్ మోడ్రనైజేషన్‌కు, మహబూబ్‌నగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు పునాది రాళ్లు వేశారు. కాని మీరు ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు. పనులు మొదలు పెట్టలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మొదలు పెట్టి త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 7.9 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు చేపడుతున్నారు. గతంలో కాంగ్రెసు పార్టీ హయాంలో మొదలు పెట్టినా, తెలుగుదేశం ప్రభుత్వం జూరాల ప్రాజెక్టును నిధుల లేమితో ఇబ్బంది పడడం వల్ల ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వంలో పూర్తి చేసుకోబడుతుంది.

/అంతరాయం/

తెలంగాణాలో దేవాదుల స్టేజ్ –2లో 2.85 ఎకరాలు, ఎల్లంపల్లి 4లక్షల ఎకరాలు, దుమ్ముగూడెం 4 లక్షల ఎకరాలు మొదలైనవి తెలంగాణాలో తీసుకురావడం జరుగుతుంది. ఎస్ఆర్ఎస్‌పి , ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఇవన్నీ ఉన్నాయి తెలుగుదేశం పార్టీ ఇప్పుడు మాట్లాడుతూ ఒక పెద్ద మాట మాట్లాడారు. గోదావరి నుండి ఎటువంటి పరిస్థితిలో కృష్ణ బేసిన్‌కు తరలించే ప్రశ్నే లేదని వారు అన్నారు. ఈ రాష్ట్రం సమైఖ్యంగా, సమగ్రంగా అభివృద్ధి చెందితే మీకు, మీ పార్టీకి ఇష్టం లేదా? గోదావరిలో గత వంద సంవత్సరాల చరిత్ర తీసుకుంటే ఎప్పుడూ 400 టిఎమ్‌సిల నీరు సముద్రంలో కలిసిపోతుంది. వరద నీటిని ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి మళ్లించే ఆలోచన భావం మీకు విరుద్ధమా, మీకు ఇష్టం లేదా, అని అడుగుతున్నాను.

/అంతరాయం/

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, వాళ్లు మొత్తం డిబేటును చాలా స్పష్టంగా ఎంత డైవర్ట్ చేస్తున్నారో చూడండి. నిన్న నేను చెప్పారు గోదావరి పరీవాహక ప్రాంతంలో అక్కడున్న అవసరాలను తీర్చిన తరువాత ఖచ్చితంగా ఫ్లడ్ వాటర్ ఉంటే తీసుకుపోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఫ్లడ్ వాటర్ ఉంది కాని మీరు అక్కడ ప్రాజెక్ట్సు మీద శ్రద్ధ పెట్టండి. ప్రాజెక్ట్సు టేకప్ చేయకుంటే మేము లిఫ్ట్సు పెడతాము. తరువాత ప్రాజెక్టుల సంగతి పట్టించుకోరు. కాబట్టి ఆ ప్రాంతాలకు కావలసిన మొత్తం ప్రాజెక్టులు టేకప్ చేయండి. ఈ రోజు డిబేటులో గౌరవ ముఖ్యమంత్రిగారున్నారు. మీరు వచ్చిన 16 నెలల కాలంలో ఏ ఏ ప్రాజెక్ట్సు మీద ఎంతెంత ఖర్చు పెట్టారు, అవి ఏ స్టేజ్‌లో ఉన్నాయని అడిగాము కాని మీరు చెప్పలేదు. మీరు పక్షపాత ధోరణిలో ఉన్నారని చెప్పాము. ఆ ప్రాంతాలలో ప్రాజెక్టులు చేపట్టాలి. తరువాత డైవర్సిఫికేషన్ జరగాలి. ఈ రోజు కూడా దానికి కట్టుబడి ఉన్నాము. ఈ ప్రాంతంలో ప్రాజెక్ట్సు చేపట్టాలి. తరువాత డైవర్సిఫికేషన్ జరగాలని అన్నాము. ఆల్‌మట్టి ఎత్తు పెంచాలని కెసిఆర్ మాట్లాడారని అన్నారు. కొత్త అసెంబ్లీలో కూడా వారు దానికి కట్టుబడి ఉన్నారు. అయినా మీరు వారితో పొత్తు పెట్టుకున్నారు. అనేక రకాల హామీలు ఇస్తారు. వాళ్లతో పొత్తు పెట్టుకొని, అవకాశ వాదంతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఈ రోజు వాళ్లు పొరపాటు చేసినట్టుగా మాట్లాడుతున్నారంటే దీని అర్థం ఏమిటి?

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డిః అవకాశ వాద రాజకీయ పార్టీ అంటే తెలుగుదేశం పార్టీయే అని భారతదేశ ప్రజలందరికి తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడుతారు. మీరు అధికారంలో పది సంవత్సరాలున్నప్పుడు కృష్ణా డెల్టా గురించి మీరు ఇవ్వలేని హామీని మా ముఖ్యమంత్రిగారు ఇచ్చారు.
మ.12.00

మీరు ఎప్పుడూ కూడా పది సంవత్సరములలో కృష్ణా డెల్టాకు హక్కు వుందని గాని, ప్రొటెక్షన్ చేస్తామని గాని చెప్పలేదు. ఎన్నికల ముందు, ఎన్నికలు వస్తున్నాయని తెలిసి కూడా మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడం అవివేకం. అభివృద్ధి గురించి తెలుగుదేశం పార్టీ ఆలోచన ఎలా వుంటుంది? రాష్ట్రములోని అన్ని ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టులను తీసుకుంటున్నాము. వివిధ ప్రాంతాల హక్కులను రక్షించుతూ, ఆ హక్కులను పరిరక్షించుతూ కృష్ణా, గోదావరి, పెన్నా బేసిన్స్ అన్నిటినీ కలిపి వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని ఉపయోగించుకోవాలంటే తెలుగుదేశం పార్టీకి అసలు ఇష్టం లేదు. ప్రతి రోజూ ప్రాజెక్టులు వద్దు, వద్దు అని చెప్పి మాట్లాడుతున్నారు. అది ఎంత మాత్రం క్షమార్హం కాదని చెప్పి మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం ఈ ప్రపోజ్డ్ వైడెనింగ్ అయినటువంటిది పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్. హెడ్ రెగ్యులేటర్ గురించి, యస్ఆర్యస్పి., బనకచెర్ల క్రాస్ రెగ్యులేటరీ ఏమిటి అనే వాటి గురించి నేను వివరంగా చెప్పడం జరిగింది. నేను ఒక్కటి మాత్రం క్లియర్కట్గా చెప్పదలచుకున్నాను. వివిధ ప్రాంతాల మధ్య అపోహలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దు. వివిధ ప్రాంతాల మధ్య అపోహలు అవసరం లేదని మా ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. కృష్ణా డెల్టా ఇంటరెస్ట్ను ప్రొటెక్ట్ చేస్తూ, నాగార్జున సాగర్ డెల్టా ఇంటరెస్ట్ ప్రొటెక్ట్ చేస్తూ, క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు, మరీ ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు నీరు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఇందులో హెడ్ రెగ్యులేటరీ కెపాసిటీ నలభై వేల క్యూసెక్స్కు పెంచితే మొత్తం కృష్ణా నదినే కడప జిల్లాకు తీసుకుపోతున్నామని తెలుగుదేశం పార్టీ ఉప నాయకులు చెప్పారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని నలభై వేల ప్రపోజ్డ్ కెపాసిటీకి పెంచిన తరువాత, బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వన్ నుండి తెలుగు గంగకు నీళ్లు వెళతాయి. విబిఆర్ అంటే వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో నీళ్లు ఫుల్ అయిన తరువాత బ్యాక్ వాటర్ అక్కడకు వస్తుంది. కాబట్టి ఆ బెల్ట్ నుండి నీళ్లు తీసుకొనే అవసరం వుండదు. అలాగే ఈ ప్రపోజ్డ్ వైడెనింగ్ అయిన తరువాత, గోరకల్లు రిజర్వాయర్ పూర్తి అయిన తరువాత, గోరకల్లు రిజర్వాయర్లోని నీళ్లు ఫుల్ రిజర్వాయర్ లెవల్లో (యఫ్.ఆర్.యల్) వుంటే నీళ్లు డ్రా చేసుకొనే అవకాశం వుండదు. అందుకని ఈ ప్రపోజ్డ్ హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని పెంచవలసిన అవసరం వుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఇచ్చిన వివిధ ఆర్డర్స్లో కూడా మొట్టమొదటగా ఈ రెగ్యులేటర్ నుండి చెన్నైకి 13 టియంసి.,లు డ్రింకింగ్ వాటర్, హైదరాబాద్కి 3 టియంసి.,ల డ్రింకింగ్ వాటర్ ప్రయారిటీ బేసిక్ క్రింద యస్ఆర్బిసి.,కి 19 టియంసిలు, టిజిపి.,కి 29 టియంసి.,లు ఏయంఆర్పి.,కి 30 టియంసి.,లు కేటాయించబడ్డాయి. నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు మాట్లాడుతూ లెఫ్ట్ కెనాల్కు 30 టియంసిల నుండి తగ్గించి 10 టియంసిలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒక టన్నెల్ ద్వారా 30 టియంసిలు లెఫ్ట్ కెనాల్లో పంపించాలని నిర్ణయం తీసుకొని, ఆ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాము. అది గతంలో ఎప్పుడూ కూడా తెలుగుదేశం పార్టీ చేయలేదు. లిఫ్ట్ ద్వారా 10 టియంసిలు అయితే లిఫ్ట్ చేయాలని నిర్ణయం అయితే తీసుకున్నారు గాని ఇప్పటికీ కూడా పూర్తిగా యుటిలైజేషన్ జరగలేదు. దాని తరువాత జియన్యస్యస్.,కు, వెలుగొండకు నీళ్లు ఇవ్వాలనే ప్రయారిటీని కూడా ప్రభుత్వం పెట్టుకుంది. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా అన్ని ప్రాంతాలను సమ దృష్టితో చూసి, గతంలో వున్న ఒప్పందాలను గౌరవిస్తూ, ఆ ఒప్పందాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాల ప్రజలకు సమానంగా నీళ్లు ఇవ్వాలనే ఆలోచన మా ప్రభుత్వానిది.

కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఆర్గ్యుమెంట్స్ జరిగినప్పుడు రాయలసీమలోని పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. గతంలో ఎప్పుడో రాయలసీమలో కరువు వచ్చింది. పదమూడవ శతాబ్దము నుండి మొన్నటి వరకూ కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డ్ ఇచ్చినంత వరకూ వున్న పరిస్థితులన్నింటినీ కూడా ఎక్స్ప్లెయిన్ చేశాము. దీని వలన రాయలసీమ ప్రాంతానికి చాలా నష్టం జరుగుతుంది, రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వవలసిన అవసరం వుందని చెప్పి ఆర్గ్యూ చేసి ఆ

రాయలసీమ పేరు మీద 800 టియంసిలను మనం సాధించుకున్న విషయం వాస్తవం కాదా అని చెప్పి మిమ్ములను అడుగుతున్నాను. ఒకసారి మనం కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఆర్గుమెంట్స్‌ను పరిశీలిస్తే ఖచ్చితంగా ఈ నిజం బయట పడుతుందని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, వున్న పరిస్థితులన్నీ కూడా సభ ముందు వుంచాను. ఏది ఏమైనా కనీసం వరద ద్వారా సముద్రంలోకి పోతున్న నీటిని కూడా రాయలసీమ ప్రాంతానికి గాని, క్షామంతో అల్లాడుతున్న నెల్లూరు ప్రాంతానికి గాని, ప్రకాశం జిల్లాకు గాని ఇవ్వం అని మాట్లాడిన ఇద్దరు గౌరవ శాసన సభ్యులు కూడా అనడం ఎంత వరకూ సబబు అని ప్రశ్నిస్తున్నాను. ప్రాంతీయ విద్వేషాలు తలయెత్తకుండా అన్ని ప్రాంతాలకూ సమానంగా నీరు ఇచ్చినప్పుడే న్యాయం జరుగుతుందనే ఆలోచనతో ప్రయత్నం చేస్తూ వుంటే, సముద్రంలోకి వరద నీరు వేస్ట్ అవుతుంటే ఎందుకు మీరు అడ్డం పడుతున్నారని అడుగుతున్నాను. కృష్ణా నదిలో ఎప్పుడూ కూడా వరదలు రాలేదని నిన్న మాట్లాడిన వ్యక్తులు అన్నారు. దయచేసి ఒకసారి ప్రభుత్వం ఇచ్చిన వివరణ చదివితే అర్థమవుతుంది. ప్రభుత్వ వివరణ చాలా వివరంగా వుంది.

1989వ సంవత్సరములో టోటల్‌గా 728 టియంసిల నీరు సముద్రంలోకి పోయింది. 1990వ సంవత్సరంలో 989 టియంసిలు, 1991వ సంవత్సరములో 1236 టియంసిలు, 1992వ సంవత్సరములో 355 టియంసిలు, 1993వ సంవత్సరములో 697 టియంసిలు, 1994వ సంవత్సరములో 1392 టియంసిలు, 1995వ సంవత్సరములో 311 టియంసిలు, 1996వ సంవత్సరములో 773 టియంసిలు, 1997వ సంవత్సరములో 679 టియంసిలు, 1989వ సంవత్సరములో 1156 టియంసిలు, 1999వ సంవత్సరములో 317 టియంసిలు, 2000వ సంవత్సరములో 69 టియంసిల నీరు సముద్రంలోకి పోయింది.

( టిఆర్‌యస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

డా. డి.యల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, కృష్ణా నదికి సంబంధించిన మంత్-వైజ్ వివరాలను చదువుతున్నాను. దయచేసి వినండి.

డా. జి. విజయ రామారావు : అధ్యక్షా, నిన్న మేము చెప్పిన దానికి కౌంటర్ చేస్తున్నారు. మాకు మైక్ ఇవ్వాలి. నిన్న మేము ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు కౌంటర్ చెబుతున్నారు. అధ్యక్షా, మాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. గౌరవ సభ్యులు చదివే స్టేట్‌మెంట్ ప్రకాశం బ్యారేజీకి శ్రీశైలం డ్యాం ద్వారా వరద నీరు ప్రవహించిన డేటా కాదు.

( టిఆర్‌యస్ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఛైర్మన్ : దయచేసి కూర్చోండి.

డా.జి. విజయ రామారావు : గౌరవ సభ్యులు చదివేటటువంటి స్టేట్‌మెంట్ ఇది. శ్రీశైలం డ్యాం ద్వారా వరద నీరు ప్రవహించిన డేటా కాదు ఇది. ఇక్కడ ఇచ్చిన డేటా పూర్తిగా ప్రకాశం బ్యారేజీ పైన అది కూడా ఆల్మట్టి నిర్మాణం కాకముందు అని ఇందులో స్పష్టంగా కనబడుతుంది. ఆల్మట్టి నిర్మాణం చేపట్టిన తరువాత వరద నీరు ఎంత పోయింది అనేది ఇందులో స్పష్టంగా వుంది.

ము.12.10

ఎప్పుడూ 10, 5, 2 టియంసిలు వుండేది సర్. ఆల్మట్టి డ్యామ్ వచ్చిన తరువాత ఈ సంవత్సరం తప్ప ఎప్పుడూ వరద నీరు రాలేదు. ఇక్కడ యిచ్చిన డాటా పూర్తిగా ప్రకాశం బ్యారేజ్ నుండి నాగార్జునసాగర్ క్రింద వున్నటువంటి ఉపనదుల ద్వారా వచ్చిన నీటి ప్రవాహం కూడా యిందులో వుంది. ఇది శ్రీశైలం ప్రవాహం కాదు.

ఛైర్మన్: దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్ ( నెహ్రూ): అధ్యక్షా, శ్రీశైలం వరద నీరు కాదు, ఉపనదులైన పాలేరు, మున్నేరు నుండి వచ్చే వరద నీరు పోతుంది తప్ప శ్రీశైలం నుండి రాదని అన్నారు. పాలేరు, మున్నేరు నుండి వచ్చే వరద నీరు 10 నుండి 20 టియంసిల వరకు వస్తుంది తప్ప, అంతకంటే ఎక్కువ రాదు. శ్రీశైలం పై నుండి వచ్చే వరద నీరు 100 నుండి 120 టియంసి వరకు వుంటుంది. 2002, 2003, 2004 సంవత్సరాల్లో, కరువు రోజుల్లో కూడా శ్రీశైలం నుండి వచ్చే వరద నీరు 60 నుండి 70 టియంసిల వరకు పోతోంది. ఏది ఏమయినప్పటికీ ఈనాడు టిఆర్‌యస్‌కు కానీయండి , తెలుగుదేశం పార్టీకి కానీయండి కృష్ణా డెల్టా మీద ప్రేమ కలిగింది. గౌరవ చంద్రబాబు నాయుడు గారు యిక్కడే వున్నారు. వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారు. ఈనాడైనా వారిని ఒక స్టేట్‌మెంట్ యివ్వమనండి. ' మేము కృష్ణా డెల్టాను రక్షిస్తాము. లేదా పులి చింతల కట్టాలి. పోలవరం కట్టాలి' అని ఇప్పుడైనా చెప్పమనండి. రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది. వారు రాయలసీమ, తెలంగాణా, కృష్ణా డెల్టాలకు వచ్చినప్పుడు కృష్ణా డెల్టాను రక్షించడమే తన ప్రధమ కర్తవ్యం అని ఘంటాపథంగా చెప్పారు. ఆ విధంగా చెప్పిన సియం ఆయన ఒక్కరే.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్ష ధ్వానాలు )

ఈనాడయినా వారి పాలసీని చెప్పమనండి. దేవేందర్ గౌడ్ గారు, కడియం శ్రీహరి గారు 9 సంవత్సరాలు కేబినెట్ మంత్రులుగా వున్నారు. ఈనాటికి వారికి గుర్తు వచ్చిందా తెలంగాణా ఏరియా? సమైక్య ఆంధ్ర మంత్రులుగా పని చేసినప్పుడు ఒక్క నాడు కూడా నోరు మెదపలేదు. వారి పదవులు వూడిపోయిన తరువాత తెలంగాణాకు అన్యాయం జరుగుతోందని ఈనాడు ఎత్తి చూపుతున్నారు. ఉన్న పరిస్థితులను చెప్పమనండి. ఎందుకు ప్రాంతీయ విబేధాలను రెచ్చగొడతారు? ఎక్కడ కరువు ప్రాంతం వుందో, ఎక్కడ నీటికి యిబ్బందిపడుతున్నారో, అటువంటి ఏరియాస్‌ను ఏవిధంగా డెవలప్ చేయాలో సజెషన్స్ యివ్వమనండి. ఉన్న నీటిని పంచుకుందాము. అందరం సమానంగా అభివృద్ధి చెందుదాము. వారి పాలసీ ఏమిటో చెప్పకుండా ఏవయితే ప్రాజెక్టులు కడుతున్నారో వాటికి అడ్డు పడడం సమంజసం కాదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి ' షేమ్, షేమ్' అంటూ కేకలు )

ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతూ వుంటే నీరు ఎక్కడిది, డబ్బు ఎక్కడిది అంటారు. కోర్టుల్లో ఛాలెంజ్ చేస్తారు.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మంత్రిపదవి యిస్తున్నాను పోవోయ్.

శ్రీ దేవినేని రాజశేఖర్ ( నెహ్రూ ): అయ్యా జనార్ధనరెడ్డీ, నాకు మొత్తం హిస్టరీ నీకన్నా ఎక్కువ తెలుసు.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి: ( పేపర్ కటింగ్ ఎత్తి చూపుతూ ) శ్రీశైలం నీరంతా సీమకే అని ముఖ్యమంత్రి ఆయన నోటితో ఆయన అన్నారు.

శ్రీ కె. రోశయ్య: జనార్దనరెడ్డీ, డైరెక్టుగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మామూలుగా మనం మాట్లాడే మాట, కూర్చొని మాట్లాడినా గౌరవప్రదంగా మాట్లాడడం అలవాటు చేసుకోండి. మీరు మాట్లాడిన మాట ఏమాత్రం మీ గౌరవం, సభ గౌరవం పెంచదు. అటువంటి మాటలు మాట్లాడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, వారు నా పేరు తెచ్చారు, నాకు అవకాశం యివ్వండి.

( శ్రీ దేవినేని రాజశేఖర్ నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: నెహ్రూ గారు కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మా పేరు తెచ్చినప్పుడు మాకు సమయం యివ్వకపోతే ఎలా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నేను ఏదో అన్నానని రోశయ్యగారు అన్నారు. నేను ఏమన్నాను అధ్యక్షా? ఈరోజు నెహ్రూ మైక్ తీసుకుని మాట్లాడేటప్పుడు .....

చైర్మన్: మీకు తరువాత అవకాశం యిస్తాను. రవీంద్రారెడ్డి గారు మాట్లాడిన తరువాత అవకాశం యిస్తాను, కూర్చోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్: జనార్దనరెడ్డిగారు మాట్లాడితే తాను యంబిబియస్ అంటారు. వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. వారు స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, తోటి శాసనసభ్యులు అనే గౌరవం లేకుండా వారి యిష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు. అంతా గమనించే మునిసిపల్ ఎలక్షన్స్‌లో వారి పార్టీని సింగిల్ డిజిట్‌లో వుంచారు. వారు తవ్వుకున్న గోతిలో వారే పడ్డారు. వారి భాషా ప్రావీణ్యం వల్ల ఆగతి తెలుగుదేశం పార్టీకి పట్టిందని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా నేను ఒకటే చెబుతున్నాను అధ్యక్షా. అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత కావాలని వారిని అడగమనండి. వారి పాలసీ ఏమిటో చెప్పమనండి. కృష్ణా డెల్టా, రాయలసీమ, తెలంగాణాలకు ఏమి కావాలో చెప్పమనండి. పోతిరెడ్డి పాడు నుండి 12 టియంసి వాటర్ మొన్నటి వర్షాలకు సముద్రంలోకి పోయింది. ఈనాడు మాకు శ్రీశైలంలో 854 అడుగులకు పైన నీరు వుంటే కాని పోతిరెడ్డిపాడుకు 40 వేల క్యూసెక్కులు పోదు. ఎక్సెస్ వాటర్ సముద్రంలోకి పోయే బదులు 40 వేల క్యూసెక్స్ వారికి యిస్తే మాకు అన్యాయం జరగదు. వాటర్ వృధాగా సముద్రంలోకి పోతోంది. ఈనాడు ప్రభుత్వ పరంగా మేము ఒకటే అడుగుతున్నాము. ఎగ్జిస్టింగ్ 107 జీవో ఫ్లెక్సిబుల్‌గా వుంది. ఆ జీవో ఆర్డర్ మాకు యివ్వండి. భవిష్యత్తులో కృష్ణా డెల్టాకు ఫస్ట్ ప్రిఫరెన్స్‌యిచ్చి, ఎటువంటి పరిస్థితుల్లో అయినా సరే కృష్ణా డెల్టాను, నాగార్జునసాగర్‌ను రక్షించి , పోతిరెడ్డిపాడుకు, కరువు ప్రాంతాలు అన్నింటిలో తప్పకుండా వాటర్‌ను యుటిలైజ్ చేసుకోండని ప్రభుత్వపరంగా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . ఎ. గఫూర్: ( కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల సభ్యులను వుద్దేశించి) అధ్యక్షా, వారు వారు మాట్లాడుకుంటే చాలా? మాకు అవకాశం కావాలి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మేము వారిని అగౌరవపరచే మాట అనలేదు. చాలా సపోర్ట్ చేస్తున్నారు. మంత్రిపదవి వస్తుందని మాత్రమే అన్నాను.ఇంతకంటే ఎక్కువ ఒక్క మాట మాట్లాడలేదు. రోశయ్యగారికి ఏదేదో వినబడుతుంది. ఈనాడు నెహ్రూ గారికి కనబడడం లేదు. పులిచింతలకు అడ్డంపడింది కాంగ్రెస్ ఎంఎల్ఏలు కాదా ఆ రోజు? కాంగ్రెస్ ఎంఎల్ఏలు అడ్డంపడి గొడవ చేశారు. అవన్నీ మరచిపోతే ఎలా?

చైర్మన్:దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, నేను మంత్రిపదవి కోసం ఆశపడే వాడినే అయితే ఆనాడు రామారావు గారిని వదిలి అక్కడ వారివైపు కూర్చునే వాడిని.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఒకే ఒక సిద్ధాంతాన్ని, నాయకుడిని నమ్ముకొని, ఆయనతోబాటు వున్నాను. ఆయన చనిపోయిన తరువాత, వారి సిద్ధాంతాలు నచ్చక యిటు వచ్చాను. మంత్రిపదవి కోసం కాకుండా, న్యాయం కోసం మాట్లాడాను. ఎవరినీ, ఏనాడు మంత్రిపదవి కోరలేదు. అది నా జన్మలో జరగని పని అని సభాముఖంగా జనార్ధనరెడ్డి గారికి చెబుతున్నాను.

డాక్టర్ డి.యల్. రవీంద్రా రెడ్డి: అధ్యక్షా,

( తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ నిలబడ్డారు )

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి: అధ్యక్షా, విజయరామారావు గారు సరిగా అర్థం చేసుకోలేదు. The quantum of surplus water released from Prakasam Barrage from 1989 to 2005, ఆ వివరాలు చెప్పాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నెహ్రూ గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ఏప్పుడూ, మొదటి నుండి కూడా తెలుగుదేశం పార్టీ అభిప్రాయం చాలా స్పష్టంగా చెప్పాము. అదేమాదిరిగా పులిచింతల విషయం ఇదే హౌస్‌లో చాలాసార్లు డిస్కషన్‌కు వస్తే ఎవరు అడ్డంపడ్డారనేది చరిత్ర చూడవలసిన అవసరం వున్నది.

శ్రీ నాయని నరసింహారెడ్డి: కోమటి వెంకటరెడ్డి అడ్డుపడ్డారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నిన్నటి వరకు మిత్రపక్షంలోవున్న నరసింహారెండ్డి గారు కోమటి వెంకటరెడ్డి అడ్డుపడ్డారని చెబుతున్నారు. ఇన్వెస్టిగేషన్ కూడా చేయనీయకుండా చేస్తే యిదే హౌస్‌లో మాట్లాడుతూ ' ఎవరెవరి యింటరెస్టులు వారు కాపాడుకుంటారు' అని ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు చెప్పారు. మొదటి నుండి పులిచింతల ప్రాజెక్టు రావాలని, దీనివల్ల ఎవరికీ నష్టం లేదని తెలుగుదేశం పార్టీ చెప్పింది. ఆ విషయం గమనించకుండా ఎన్నికలప్పుడు చెప్పామని చెప్పారు.

మ 12.20

మీ పార్టీ ఆ రోజు కృష్ణా డెల్టా కాపాడాలని మీరు ఉద్యమం చేశారు. రాయలసీమ ఆ ప్రాంతం కూడా నీళ్లు పోనివ్వమని వారు మాట్లాడారు. నల్గొండలో ఈ నీళ్లు ఆ పక్కకు పోవడానికి లేదని మాట్లాడారు. మాకు కావాలన్నారు. ఆ రోజు గుండు కొట్టించుకుని ఊరేగారు. ఆ రోజు ఇదే హౌస్‌లో డిస్కషన్ అయితే ముఖ్యమంత్రి గారు అన్నారు. ఎవరెవరి ఇంటరెస్టు వారు కాపాడుకుంటారని, మాకేమీ సంబంధం లేదని ఈనాటి ముఖ్యమంత్రి ఆ రోజు ప్రతిపక్షనాయకుడిగా మాట్లాడారు. ఆ రోజు

కూడా టెండర్స్ ఇవన్నీ చెప్పిన తరువాత ఎన్ని వత్తిడులు వచ్చినా పులిచింతలకు టెండర్సు పిలిచింది తెలుగు దేశం పార్టీ తప్ప మరొకటి కాదు. తరువాత మీరు డిలే చేశారు. ఈ రోజు కూడా రాష్ట్రంలో పులిచింతల పైన తెలుగు దేశం పార్టీకి ఒక స్పష్టత ఉంది. మీలో ఆ స్పష్టత లేదు. నల్గొండ ఒక మాట, హైదరాబాదు ఒక మాట, ఇంకో చోట ఇంకో విధంగా మాట్లాడుతారు. అదే విధంగా కృష్ణా డెల్టా మీరు ఆలోచిస్తే నీళ్లు తక్కువగా ఇస్తే ఒక పంటకు నీళ్లు ఇస్తే ఫస్ట్ కృష్ణా డెల్టాకు ఇవ్వాలని ఒకవేళ మళ్లీ నీళ్లు వస్తే అవసరం అయితే నాగార్జున సాగర్‌కు ఇద్దాము, ముందు ఆ విధంగా సీజన్ ప్రకారం ఇద్దాము అని ముందుకు పోయాము. ఈ విషయంలో కూడా తెలుగు దేశం పార్టీ చాలా స్పష్టంగా ఉన్నాము.

ఈ రోజు పోతిరెడ్డిపాడు వచ్చింది. వచ్చినప్పుడు మీరు అందరినీ పిలిపించి ఎందుకు మాట్లాడలేకపోయారు? ప్రాజెక్టు విషయంలో అందరికీ న్యాయం జరిగే విధంగా ఈ రాష్ట్రంలో మాట్లాడుకోవలసిన అవసరం ఉంది ఆ విధంగా మాట్లాడకుండా అపోహలు వచ్చే విధంగా, సమస్యలు వచ్చే విధంగా మీరు మాట్లాడుతున్నారు. ఆ విధంగా మీరు ముందుకు పోతున్నారు. మా పార్టీ చాలా స్పష్టంగా ఉన్నాము. మాలో ఏ మాత్రం డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేదు. అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలి. వెనుకబడిన ప్రాంతాలు బాగుపడాలి. ఎవరికీ అపోహలు రాకూడదు. అందరికీ నీళ్లు పోవాలి, అందరికీ న్యాయం జరగాలని తెలుగు దేశం పార్టీ సిద్ధాంతం. ఆ విధంగా ముందుకు పోతున్నాము. మీలో డిఫరెన్సెస్ ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా మాట్లాడుతున్నారు. మీరు అది క్లారిఫై చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయం నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. తెలుగు దేశం పార్టీలో ఎక్కడా విభేదాలు లేవు. మొదటి నుంచీ ఈ నీటి విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాము అని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, పులిచింతల కట్టే ప్రయత్నం చేశాము, టెండర్స్ పిలచాము, ఆ ప్రయత్నం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసన సభ్యుడు అడ్డుపడ్డారు అన్నారు. ఒక్క శాసన సభ్యుడు అడ్డుపడ్డంత మాత్రాన మీరు ప్రాజెక్టులు కట్టలేనంత దయనీయమైన, దిక్కుమాలిన పరిస్థితిలో ఉన్నారా ?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

లోకల్ సమస్యలను బట్టి ఎవరో ఒకరు ఏదో ఒక మాట అని ఉంటారు. ఆయన ల్యాండ్ ఎక్విజిషన్ తొందరగా చేయమనే కారణంతో అడ్డుపడ్డారు. మీకు అసలు చిత్తశుద్ధి ఉన్నదో, లేదో అన్నది తేటతెల్లంగా అర్థం అవుతోంది. అందరికంటే సుదీర్ఘంగా ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టింది మీరే. 9 సంవత్సరాలలో వారు అడ్డు పడ్డారు, వీరు అడ్డుపడ్డారు అందుకనే నేను చేయలేకపోయాను అని చేతులు వెల్లకలా వేస్తే ఎట్లా అయ్యా?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

కనీసం ఇప్పటికైనా ప్రజలు గమనిస్తున్నారన్న ఆలోచన మీకు రానే రాదా? ఎన్నికలకంటే ముందు ఆఖరికి టెండర్స్ కూడా పిలిచింది టెండర్స్ పిలిచారని చెప్పుకోవడానికి మాత్రమే. ఎన్నికల కంటే ముందు టెండర్స్ పిలిచారు. అంత కంటే ముందు పునాది రాళ్లు వేశారు. వేశాము అంటే తప్పు. వేశారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి నవ్వులు)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- ఎందుకు నవ్వుతున్నారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- చంద్రబాబు నాయుడు గారూ మీరు 9 సంవత్సరాలలో వేసిన పునాది రాళ్ల చరిత్ర చూసుకోండి. 1996 లో ఒక ప్రాజెక్టుకు పునాది రాళ్లు వేశారు. 1998 లో భూమి పూజ చేశారు. 1999 లో టెండర్స్ పిలిచాము

అన్నారు. ఆ టెండర్స్ కూడా టెక్నికల్ ప్రాబ్లమ్ వచ్చింది కాబట్టి క్యాన్సిల్ చేశారు. 2004 సంవత్సరం వచ్చే సరికి మళ్లీ టెండర్సు పిలుస్తున్నారు. ఎవరికి చెబుతున్నారు? మీరు గుండె మీద చె య్యి వేసుకుని చెప్పండి. ఒక్కటైనా చేయగలిగారా చంద్రబాబునాయుడు గారూ. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి కనీసం ఒక్క ప్రాజెక్ట్ అయినా పూర్తి చేయగలిగారా? ఈ ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పగలరా? మీరు ఊరికే మాటల కోసం మాటలు మాట్లాడే కార్యక్రమం ఊరికే చేశారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి హెరిటేజ్ పూర్తి చేశారు అన్న మాటలు)

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

I am sorry. హెరిటేజ్ అనే ప్రాజెక్టు పూర్తి చేశారట నాకు గుర్తు లేదు. నేను కోరుకునేది ఇప్పటికైనా కూడా ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతగా కనీసం మునిసిపల్ ఎన్నికలలో ఇంత పెద్ద ఎత్తున ఓటమి చూసిన తరువాత కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున తీర్పు చెప్పిన తరువాత కనీసం ఇప్పటికైనా కూడా కొంచెం వినేది నేర్చుకోండి. ప్రతిదానికి అడ్డగోలుగా మాట్లాడే కార్యక్రమం కొంచెం అయినా ఆపండి.

(అంతరాయం)

కృష్ణా డెల్టా 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కృష్ణా డెల్టా. ఆ కృష్ణా డెల్టాలో 150 సంవత్సరాల తరువాత కట్టిన ఏ ప్రాజెక్టు కూడా ఆపకూడదని, లోయర్ రైపేరియన్ రైట్స్ ఆపకూడదని ఉంది. అంతే కాకుండా మరీ ప్రధానంగా అక్కడున్న పరిస్థితి ఏమంటే సెప్టెంబర్ నెలలో తప్పనిసరిగా తుఫాను వచ్చే డేంజర్ ఎప్పుడూ కూడా కృష్ణా డెల్టాకు ఉంది. కాబట్టి కృష్ణా డెల్టాకు మొట్టమొదటి నుంచి వస్తున్న ఆనవాయితీ ఏమంటే జూన్ నెలలో నీళ్లు ఇవ్వాలి. జూన్ నెలలో నీళ్లు ఇచ్చి సెప్టెంబర్ లోపల కనీసం పైరు చేతికి వచ్చే కార్యక్రమం ఉంది. కనీసం మొదటి పైరుకు ఇవ్వవలసిన అవసరం నూటికి నూరు పాళ్లు ఉంది. అయ్యా నాగార్జున సాగరు కట్టినా కానీ లేక నాగార్జున సాగరుకు కృష్ణా డెల్టాకు నీళ్లు కావలసినన్ని ఇచ్చి ఇంకా ఏమైనా మిగిలిన నీళ్లు ఉంటే ఇంకో చోటుకు తీసుకుని పోయే ప్రయత్నం చేస్తే లోయర్ రైపేరియన్ రైట్స్ కు సంబంధించిన హక్కును ఎవరికీ కాదనడానికి లేదు. దాని తరువాత నాగార్జున సాగరు లెఫ్ట్, రైట్ కు కావలసిన హక్కులను ఏ ఒక్కరూ కాదనడానికి వీలులేదు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం అస్యూర్డ్ వాటర్, ఏలకేటెడ్ వాటర్ ఉంది. వీటికి సంబంధించి ఏ ఒక్కరూ కాదనడానికి లేదు. అస్యూర్డ్ వాటర్ తప్పకుండా ఇవ్వవలసిందే. లోయర్ రైపేరియన్ రైట్స్ తప్పకుండా కాపాడవలసిందే. ఈ లోయర్ రైపేరియన్ రైట్స్ ప్రొటెక్ట్ చేస్తూ అస్యూర్డ్ ప్రాజెక్టులకు సంబంధించిన వాటర్ ఇస్తూ ఇంకా మిగిలిన నీళ్లు సముద్రంలో కలుస్తున్న దానిని ఎక్కడో ఒక చోట వాడే ప్రయత్నం చేస్తున్నాము కాని మరొకటి కాదు. నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇవ్వాళ అయితే ఈ డిస్కషన్ పూర్తి కాదు. You be prepared for tomorrow. రేపు కూడా కావాలన్నా మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఇది చాలా పెద్ద డిస్కషన్. Till all the people in the State know what exactly is being done. అఖిల పక్ష సమావేశం అంటున్నారు. అఖిల పక్ష సమావేశం ఎందుకు? ఇంత ఓపెన్‌గా అసెంబ్లీ సమావేశాలలో చర్చ జరుగుతోంది. నిన్న జరిగింది. ఈ రోజు జరుగుతోంది. రేపు కూడా ఇదే సమస్యపైన డిస్కషన్ పెట్టి బాగా కూలంకషంగా అన్ని విషయాలు చర్చించుకుందాము. ఏమి చేస్తున్నామో చర్చించవచ్చు. చెప్పుకోవడానికి మాకు కూడా మంచి అవకాశం వచ్చింది అనుకుంటాము. ఆ కార్యక్రమం తప్పనిసరిగా చేద్దాము. ఇప్పటికే సమయం గం 12.30 అయింది. గం1.30 కి హౌస్ అడ్జర్న్ చేయండి. మళ్లీ రేపు కూడా ఇదే కార్యక్రమం పెట్టుకుందాము. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఇంత ఇంపార్టెంట్ సబ్జెక్ట్. తప్పకుండా కూలంకషంగా చర్చ చేద్దాము.

డా. డి. ఎల్. రవీంద్రా రెడ్డి:- అధ్యక్షా, ---

డా. జి. విజయరామా రావు:- అధ్యక్షా,

ఛైర్మన్:- రవీంద్రా రెడ్డి గారిని కంప్లీట్ చేయనివ్వండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:– అధ్యక్షా,

చైర్మన్:– జనార్థన్ రెడ్డి గారూ ఇందాక మీకు అవకాశం ఇచ్చాను. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. ఇంక మీకు అవకాశం ఏమిటి? దయచేసి కూర్చోండి. రవీంద్రా రెడ్డి గారిని కన్‌క్లూడ్ చేయనివ్వండి.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దాని పైన మా లీడర్ గారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్:– ఎప్పుడు సార్ మాకు అవకాశం ఇచ్చేది? సభ పబ్లిసిటీ కోసం ఉందా?

(అంతరాయం)

మ.12.30

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ తమ స్థానాలను వదలి ముందుకు వచ్చారు )

శ్రీ పి. కేశవ్: మా గొంతులు నొక్కవద్దు సర్.

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారికి అవకాశం యిచ్చాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: సియం ప్రతిపక్ష నాయకుడిని యిష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చా?

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారికి అవకాశం యిచ్చానా, లేదా? తరువాత సియం మాట్లాడారు. రవీంద్రారెడ్డి గారిని కంక్లూడ్ చేయనీయండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఈ అసెంబ్లీలో మాకూ హక్కులు వున్నాయి. వాటిని పరిరక్షించుకోవాలి.

చైర్మన్: ఆయన కంక్లూడ్ చేయగానే మీకు అవకాశం యిస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ డి. నరేంద్రకుమార్: విజయరామారావు గారు మాట్లాడారు. రవీంద్రారెడ్డిగారు నిన్న, ఈరోజు ఎంతసేపు మాట్లాడారు? ఏమిటి సర్? వారికి మైకులు యిచ్చి మరీ మమ్మల్ని తిట్టిస్తారా?

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి: మా రాయలసీమ ప్రజల బాధలు చెబుతున్నాను.

చైర్మన్: వారు కంక్లూడ్ చేసిన తరువాత మీకు యిస్తామన్నాను. ఇంతకుముందు మీకు అవకాశం యివ్వలేదా?

శ్రీ డి. నరేంద్ర కుమార్: అపోజిషన్ లీడర్ మాట్లాడుతున్నప్పుడు మైక్ కట్ చేసే సాంప్రదాయం ఏమిటి?

చైర్మన్: రవీంద్రారెడ్డి గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం యిస్తాను.

( ఇంటరప్షన్స్ )

చంద్రబాబునాయుడు గారూ, మాట్లాడండి. వన్ మినిట్‌లో చెప్పండి.

శ్రీ కె. కళా వెంకటరావు: ఏమి భాష మాట్లాడుతున్నారు సర్?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను సమస్యపైన ఏమి మాట్లాడాననేది రాష్ట్ర ప్రజలు చూడవలసిన అవసరం వుంది అధ్యక్షా. మీరు వాచ్ చేయవలసిన అవసరం వుంది. నెహ్రూ గారు మాట్లాడిన దానికి మా పార్టీపరంగా క్లారిఫికేషన్ యిచ్చాను. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏమిటి అధ్యక్షా, ఇంత దారుణంగా మాట్లాడుతున్నారు? అటువంటి భాష నేను మాట్లాడలేను. వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. ఈ హౌసేకాకుండా రాష్ట్ర ప్రజలు వాచ్ చేస్తున్నారు. అధ్యక్షా, మేము ముందే చెప్పాము. మునిసిపల్ ఎన్నికలను పరోక్ష పద్ధతిలో పెట్టి, అవినీతి కార్యక్రమాలు చేసి గెలిచారు. అది గెలుపు అనుకోకండి, ఇది వాపు తప్ప బలుపు కాదు అని మొన్ననే చెప్పాను. ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నాను. మరలా ఎన్నికలు రాబోతున్నాయి. మీరు ఒకటే అనుకుంటున్నారు. గెలిచే ప్రయత్నం తప్ప, రాష్ట్రం ఎంత అప్రతిష్టపాలయినా, వ్యవస్థ ఎంత భ్రష్టు పట్టినా ఫరవాలేదనే వుద్దేశంతో పోతున్నారు. కానీ చరిత్ర మిమ్ములను క్షమించదు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై డిస్కషన్ వచ్చిన సందర్భంగా, పులిచింతల విషయం గతంలో యిదే హౌస్‌లో డిస్కషన్‌కు వస్తే – రికార్డులు చూడండి – పులిచింతల సబబేనని ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు చెప్పి వుంటే బాగుండేది. ఒక్కరోజు కూడా చెప్పకుండా, ముఖ్యమంత్రి అయిన తరువాత మాట్లాడుతున్నారు. ఆరోజు ప్రతిపక్షంలో వున్నప్పుడు ఒక్కరూ మాట్లాడలేదు. ఈనాడు కృష్ణా డెల్టాపై ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చినట్లు మాట్లాడే పరిస్థితి వుంది. కృష్ణా డెల్టాకు నీరు యివ్వాలని నేను ఆల్ పార్టీ మీటింగ్ పెడితే ఆ మీటింగ్‌కు వచ్చి అందరికీ సమానంగా యివ్వాలని, అక్కడ యివ్వడానికి వీలులేదని చెప్పిన రాజశేఖరరెడ్డి , ఈనాడు ఆ ప్రాంతంపై ఎక్కడ లేని ప్రేమతో మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. ప్రాజెక్టులన్నీ వీరే కట్టినట్లుగా మాట్లాడుతున్నారు. తెలుగుగంగ, హంద్రీ – నీవా ఎవరు కట్టారు? యస్ఆర్‌బిసికి రు. 1000 కోట్లు వరల్డ్ బ్యాంక్ డబ్బు వస్తే అది అంతకుముందు ప్రభుత్వం ఖర్చు చేయలేకపోతే , మరలా వరల్డ్ బ్యాంక్ నుండి యస్ఆర్‌బిసికి ఖర్చు చేయడానికి, కెసి కెనాల్ మోడ్రనైజేషన్ కోసం రు. 1000 కోట్లు తెచ్చాము . ఈనాడు వీరు ఏదేదో మాట్లాడుతున్నారు. ఈరోజు జూరాల, మాధవరెడ్డి కెనాల్ మొదలైనవి చేశాము అధ్యక్షా. వెంగళరావుగారు, అంజయ్యగారు ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టులు పూర్తి చేశాము. కృష్ణా వాటర్స్‌ను ఎలా యుటిలైజ్ చేయాలనేది ఫైనలైజ్ చేశాము. ఈరోజు అందరి ఆవేదనను మీరు గమనించాలి. నేను కాంట్రవర్సీకి పోదలచుకోలేదు. అన్ని ప్రాజెక్టులకు వాటర్ ఎలకేట్ చేశాము. మీరు ఏది చేసినా ప్రజలకు అపోహలు కలుగకుండా , ప్రాంతాల మధ్య లేనిపోని విద్వేషాలు రాకుండా అందరం కలిసి చేసుకోవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేయకుండా మీరు యిష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటే , ఆ నిర్ణయాల వల్ల వివిధ ప్రాంతాల మధ్య అపోహలు వచ్చే అవకాశం వుంది. నేను దాని గురించి మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రి హుందాగా, గౌరవప్రదంగా వుంటే బాగుంటుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఈరోజు యిక్కడ మీ సభ్యులు ఎక్కువ మంది వున్నారని మీరు మాట్లాడవచ్చు. అపోజిషన్ లీడర్‌ను స్నబ్బింగ్ చేస్తూ దురుసుగా మాట్లాడడం మీ సంస్కృతి కావచ్చు. మీరెంత హ్యుమిలియేట్ చేసినా, దౌర్జన్యం చేసినా నేను ప్రజలకోసం భరించాలి కాబట్టి

భరిస్తాను. అల్టిమేట్‌గా సబ్జెక్ట్‌ను డీవియేట్ చేసే పరిస్థితి తీసుకురావద్దు. ఈ సమస్యను ఎలా పరిష్కారం చేసుకోవాలో ఆవిధంగా పరిష్కారం చేసుకొని ముందుకు పోవలసిన అవసరం వుంది.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా,

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన దానికి క్లారిఫికేషన్ యివ్వకపోతే నేను నా డ్యూటీ సక్రమంగా చేసిన వాడిని కాకుండా పోతాను. ఆయనగారు మాట్లాడుతూ పరోక్ష ఎన్నికల వల్ల మేము గెలిచామని మీ ముందే అన్నారు అధ్యక్షా. పరోక్ష ఎన్నికల్లో ఓట్లు వేసేది ప్రజలా, లేక వేరే వారా? జడ్‌పిటిసిలు జడ్‌పి చెర్మెన్‌ను ఎన్నుకునేది పరోక్ష ఎన్నికల ప్రకారమే. అందులో ఓట్లు వేసేది ప్రజలు కాదా? అలాగే యంపిపి సభ్యులు యంపిపి ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవడం సరియైన పద్ధతి అయినప్పుడు , కౌన్సిలర్స్ మునిసిపల్ చైర్మన్‌ను ఎన్నుకోవడం సరియైన పద్ధతి కాకుండా ఎట్లా పోతుందో వారే చెప్పాలి. దానికి సంబంధించిన గొప్ప విజ్ఞత వారికే వుండాలి. అంత ఆలోచన చేసే శక్తి మాకు లేదు. చాలా సింపుల్, గ్రాస్ రూట్స్ నుండి వచ్చిన వారము మేము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ( పేపర్ ఎత్తిపట్టి చూపుతూ) ఒక పార్టీకి సంబంధించిన వారికి స్పెషల్ ఫ్లయిట్‌లో పైసలు వస్తున్నాయి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: మధ్యలో యింటరప్ట్ చేస్తే మాట్లాడడం కష్టంగా వుంది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఇదంతా ఎట్లా సర్?

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: కూర్చో జనార్దన్, ఆవేశపడకు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, మునిసిపాలిటీలకు సంబంధించి కౌన్సిలర్స్ ఒక పార్టీకి సంబంధించిన వారి మెజారిటీ వుంటే , చైర్మెన్ మరొక పార్టీకి చెందిన వారు వుంటే పనులు సక్రమంగా జరగడంలేదు. చాలా రకాల యిబ్బందులు వస్తున్నాయి. అసలే మునిసిపాలిటీలకు ఆర్థిక స్థోమత చాలా తక్కువ. ఆర్థిక వనరులు చాలా తక్కువగా వుంటాయి. అటువంటి మునిసిపాలిటీలలో వీలైనంతవరకు ఒకేపార్టీకి చెందిన కౌన్సిలర్స్ నుండి చైర్మన్ ఎన్నికవుతే పనులు సక్రమంగా జరుగుతాయి. ప్రజలకు అల్టిమేట్‌గా మేలు జరుగుతుందనే వుద్దేశంతో ఈ టైప్ అఫ్ ఎన్నికలకు పోయినా ము.

మ.12.40

ఇదేదో కొత్తగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే చేస్తున్నది కాదు. నేను ఇంతకు ముందే చెప్పాను ఎంపిటిసి మెంబర్లు ఎంపిపి ప్రెసిడెంట్లను, జెడ్‌పిటిసి మెంబర్లు జిల్లా పరిషత్ ఛైర్మన్లను ఎన్నుకుంటారు. భారతదేశంలో ఒక మూడు, నాలుగు రాష్ట్రాలు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే విధమైన పద్ధతి ఉంటే, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం మేము ఆ పద్ధతి పెడితే, మీరు ఇట్లా పెట్టారు కాబట్టి మీరు గెలిచారు, మీరు అట్లా పెట్టి ఉంటే మేమే గెలిచి ఉండేవాళ్లం అని అనడం ఎంతవరకు సబబు? అధ్యక్ష, ఇవ్వాళ ఉదయమే మా దివాకర్‌రెడ్డి నాతో అన్నాడు. ప్రయివేట్ టాక్స్‌లో చంద్రబాబునాయుడుగారు తన సహచరులతో అన్నాడంట, ఇన్‌డైరక్టు ఎలక్షన్ పెట్టడం వల్ల కనీసం మనం ఈ ఏడు సీట్లు అయినా గెలుచుకోగలిగాము లేకపోతే అవి కూడా

వచ్చేవి కాదు అని ఆయనగారు తన సహచరులతో అంటే, ఆ సహచరులు వచ్చి మా దివాకర్‌రెడ్డితో అన్నారంట. టోటల్‌గా it is only hear-say అనుకోండి. అధ్యక్షా, ఇన్‌డైరక్టు ఎలక్షన్ వల్లనే మేము గెలిచాం అని అనడం ఎంతవరకు భావ్యం? చిత్తూరు జిల్లాలో 7 మున్సిపాల్టీలు ఉంటే, ఏడుకు ఏడు మీ అడ్రస్ లేకుండా పోయిందే. అడ్రస్సు గల్లంతయిందే ! ఇంకా ఆయన ఎందుకు మాట్లాడుతున్నారు? పుంగనూరు వంటి చోట్ల ఒకే ఒక వార్డు వచ్చింది. పలమనేరులో ఒకటి వచ్చింది. చిత్తూరులో ఎం.ఎల్.ఏ., ఇద్దరు ఎం.పి.లు ఉన్నారు. ఎన్నయ్యా మీకు సీట్లు వచ్చింది? మూడు , నాలుగు ఉంటాయా? ప్రజలు ఇచ్చిన తీర్పును ఇప్పటికైనా కనీసం అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. ఇంకా కూడా ప్రజలు ఏదో ప్రలోభాలకు లోబడిపోయారని, సారాకు అమ్ముడుపోయారని అంటూ ప్రజల్ని అనడం, ప్రజల్ని అవమానపరచినట్లే అవుతుంది. చిత్తూరు జిల్లాలో అత్యంత ప్రముఖ సారా వ్యాపారి ఎవరండీ? మీ పార్లమెంటు సభ్యుడు కాదా? అవునా కదా చెప్పండి. అంత పెద్ద సారా వ్యాపారిని పార్లమెంటు సభ్యులుగా చేసుకున్న మీరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు సారాతో ప్రజల్ని ప్రలోభాలకు గురి చేశారని చెప్పడం, ప్రజల్ని అవమానపరచడమే. ప్రజల్ని అవమానపరచ వద్దండీ. మీకు కోపం ఉంటే, మమ్మల్ని నేరుగా అనండి, మేము పడతాము. కాని ప్రజల్ని ఎందుకు అవమానపరుస్తారండీ? దయచేసి ప్రజల్ని అవమానపరచవద్దని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆయన మరో మాట అన్నాడు. పులిచింతల కట్టాలని ఏ ఒక్క రోజు అయినా అన్నాడా అని నన్ను గురించి అన్నారండీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగారు. పులిచింతల తప్పనిసరిగా కట్టాలని చెప్పి అసెంబ్లీలో అన్నా, అవనిగడ్డలో అన్నా, కృష్ణా జిల్లాలో నాలుగు చోట్ల అన్నా, గుంటూరు జిల్లాలో మూడు చోట్ల అన్నా, కావాలంటే ప్రెస్ కటింగ్స్ ద్వారా, అసెంబ్లీ రికార్డుల ద్వారా గాని ప్రూవ్ చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. ఋజువు చేద్దామా? మీరు దానికి సిద్ధమేనా? కనీసం ఎనిమిది చోట్ల పబ్లిక్‌గా నేను అన్నాను. ఎలక్షన్ ముందూ అన్నాను. ఆ ఎలక్షన్‌లో ఒక్క కృష్ణా జిల్లా ఓట్లు మాత్రమే కాదు కదా మాకు కావలసింది? రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల ప్రజల ఓట్లు మాకు అవసరం లేదనుకున్నారా ? 25 సంవత్సరాల నుండి చూస్తున్నాను. లోపల ఒకటి, బయట ఒకటి మాట్లాడే అలవాటు నాకు ఇంటా వంటా లేదు. ఏదైనా మాట్లాడితే మీదకు తెచ్చుకున్నానే తప్ప, ఇంకొకటి కాదు. ఉన్నది ఉన్నట్లుగా విమర్శించి, నేను ఇబ్బందులు పడ్డాను. అంతేతప్ప లోపల ఒకటి, బయట ఒకటి మాట్లాడే స్వభావం నాకు ఇంటా వంటా లేదు. ఈ జీవితమంతా అట్లాగే బ్రతకాలనుకుంటున్నాను. మరొకటి కాదు.......

డా.ఎన్. జనార్దన రెడ్డి : (ఈనాడు పత్రికను చూపిస్తూ) స్పెషల్ ఫ్లయిట్లు .......

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ప్రత్యేకంగా రెండు ప్రాజెక్టుల గురించి మెన్షన్ చేశారు. హంద్రీ నీవా సుజల స్రవంతి మేము కట్టలేదా, మేము మొదలుపెట్టలేదా అన్నారు. కరక్టే. బాగా చెప్పారు. 1996వ సంవత్సరంలో అనుకుంటా, పార్లమెంటు ఎన్నికల కంటే ముందు హంద్రీ నీవా సుజల స్రవంతికి ఉరవకొండలో పునాది రాయి వేశారు. పక్కనే కేశవ్‌గారు ఉన్నారు కనుక్కోండి. 1996వ సంవత్సరంలో పునాది రాయి వేసింది పూర్తిగా మరచిపోయారు. 1998వ సం.లో మళ్లీ పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఎప్పుడు ఏ పని చేసినా ఎన్నికలకు ముందే చేస్తారు ఆయన. 1998,1999 సంవత్సరాల్లో మళ్లీ ఎన్నికలు వస్తే రోడ్డు వెంట వెళ్లే వాళ్లు అటు ఇటు చూడటానికి వీలుగా ఉండేటట్లు రోడ్డుకు అటువైపు ఒక కిలోమీటరు, రోడ్డుకు ఇటువైపు ఒక కిలోమీటరు కాలువలకు సంబంధించి టెండర్లు పిలిచారు. 1999 సంవత్సరం వచ్చేసరికి ఆ కిలోమీటరు పొడవున ఉన్న కాల్వలను చూసి, దాని వల్ల ప్రజలు ఓట్లు వేస్తారని ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. 1998లో అట్లాగే గెలిచారు. 1999వ సంవత్సరంలో దీనికి తోడు, వాజ్‌పేయిగారి సింపతీ కూడా తోడయింది. దాంతో గెలిచారు. అధ్యక్షా, నిజంగా ఈయనకు చిత్తశుద్ధి ఉందా లేదా అని అడుగుతున్నాను.......

(డా.ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

అధ్యక్షా, హంద్రీ-నీవా సుజల స్రవంతికి సంబంధించి 2000-01 సంవత్సరంలో రూ. 3 కోట్ల 66 లక్షల రూ.లు ఖర్చు పెట్టారు. 2001-02 లో రూ. 3.81 కోట్లు ఖర్చు పెట్టారు. 2002-03 లో 63 లక్షల రూ.లు ఖర్చు పెట్టారు. 2003-04 లో 48 లక్షల రూ.లు ఖర్చు పెట్టరు. మొత్తం నాలుగు సంవత్సరాల్లో రు.8.58 కోట్లు ఖర్చు పెడితే, అందులో సగానికి పైగా జీతాల కిందే పోయింది. అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05 సంవత్సరంలో రూ.24 కోట్లు ఖర్చు పెట్టాము. 20005-06 సంవత్సరంలో రు.31 కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తానికి మొత్తం రు.56 కోట్లు మటుకు మాత్రమే అని చెపుతున్నాను. కాని ఇప్పటి నుండి ఇంకా పనులు బాగా పెరుగుతాయి. ఈ సంవత్సరంలోని మిగతా ఆరు నెలలు, వచ్చే సంవత్సరం , ఎక్కడికీ పోము, ఇక్కడే ఉంటాము, కాబట్టి, ఈ సంవత్సరంన్నర కాలంలో కనీసం రు.400 కోట్లు అయినా ఈ ఒక్క ప్రాజెక్టుపైనే ఖర్చు పెట్టబోతున్నామనే మాట మనవి చేస్తున్నాను. అట్లాగే అధ్యక్షా, ఆయనగారు తెలుగుగంగ ప్రాజెక్టు గురించి అన్నారు..........

శ్రీ నాయని నర్సింహారెడ్డి : ఎక్కడకి డిస్కషన్ పోతున్నది? మీరు డైవర్టు చేస్తున్నారు.

ఛైర్మన్ : కూర్చోండి నర్సింహారెడ్డిగారూ......

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఊకో నర్సింహ. అధ్యక్షా, తెలుగుగంగకు సంబంధించి ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. చాలా ఉన్నాయి చెప్పవలసి వస్తే మీకు. మళ్లీ అవకాశం ఉన్నపుడు చెపుతాను. తెలుగుగంగకు సంబంధించి, గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఆయనగారు అధికారంలో ఉన్నప్పుడు చివరి నాలుగు సంవత్సరాల గురించి చెపుతాను. అంత కంటే ముందు తక్కువ ఖర్చు పెట్టారు. దాని గురించి చెప్పడం లేదు. ఆయన అధికారంలో ఉన్న చివరి నాలుగు సంవత్సరాల గురించే చెపుతాను. 2000-01 సంవత్సరంలో రూ. 76.78 కోట్లు, 2001-02 సం.లో రూ. 67.99 కోట్లు, 2002-03లో రూ. 74. 76 కోట్లు, 2003-04 సం.లో రూ. 96.56 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ నాలుగు సంవత్సరాల్లో రు.67 నుండి రు.96 కోట్ల వరకు అదనంగా ఖర్చు పెట్టిన సంవత్సరం 1996 అయితే, ఆ నాలుగు సంవత్సరాలు కలిపి రూ. 316 కోట్ల ఖర్చు పెట్టారు. మేము పోయిన సంవత్సరం మటుకే రూ. 208.52 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల్లోనే రూ. 171 కోట్లు ఖర్చు పెట్టాము. మరో ఆరు నెలల్లో మరో రెండు,మూడొందల కోట్ల రూపాయలు ఖర్చు పెడతాము. వచ్చే సంవత్సరానికి తెలుగు గంగ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాము....

(అధికార పక్షం నుండి హర్షాతిరేకము)

అధ్యక్షా, అదీ మాకు ఉన్న చిత్తశుద్ధి. మా చిత్తశుద్ధికి ఆయనగారి దగ్గర నుండి మాకు సర్టిఫికేట్లు అవసరం లేదు. మాకు ప్రజలు అయితే సర్టిఫికేట్లు ఇస్తూనే ఉన్నారు. అధ్యక్షా, మాధవరెడి కెనాల్ గురించి చెప్పారు, అది పూర్తి చేశామని చెప్పి. నల్గొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ ఏదేమైనా శ్రీశైలం టన్నెల్ కావాలి, టన్నల్ నుండి మాకు నీళ్లు కావాలని అని చెప్పి. నోముల నర్సింహయ్యగారు కాని, మా పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు కాని ప్రతి ఒక్కరు కూడా అదే కోరారు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత, మొట్టమొదటిసారిగా నల్గొండ వెళ్లినపుడు, వారందరూ ముక్తకంఠంతో మాకు టన్నెల్ కావాలి అని అడిగితే, టన్నెల్ తప్పనిసరిగా ఇస్తామని చెప్పి, చేస్తామని చెప్పి, దానికి సంబంధించి అన్ని రకాలైన అనుమతులు సాధించి, టెండర్లు పిలిచి, ఫైనలైజ్ చేసే కార్యక్రమం చేశాము.

మ.12.50

దీనికి సంబంధించిన కాలపరిమితి 3-4 సంవత్సరాలు అనుకుంటాను సరిగ్గా నాకు తెలియదు. తప్పనిసరిగా ఆ కార్యక్రమాన్ని రూ.1800 కోట్లో, రూ.1900 కోట్లో టెండరు ఫైనలైజు చేశాం. ఒక్క మాధవరెడ్డి కెనాల్‌కు సంబంధించిన టెండర్లు.

మేమిన్ని కార్యక్రమాలు చేస్తూ వుంటే, అధ్యక్షా, మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడిని ఒకటి కోరుతున్నాను. మీకు ఇటువంటివి చేయాలన్న ఆలోచన రాలేదు. ఇటువంటి పెద్ద కార్యక్రమాలు ఎప్పుడూ చేయాలని అనుకోలేదు. కనీసం మేము అనుకున్నాము. ఆ కార్యక్రమాలు చేస్తున్నాము.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

మోసాలు మీవి, ఆచరణలు మావి. ఆలోచనలు మావి. మోసాలు చేసే ప్రయత్నాలు మీరు చేశారు.

శ్రీ పి. కేశవ్ : తెలుగుగంగ ఎవరు ప్రారంభించారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : కేశవ్, తెలుగుగంగకు సంబంధించిన చరిత్ర చెప్పనా? కూర్చో చెబుతాను. అడిగితే చెబుతాను. తెలుగు గంగ ఎలా రూపు దిద్దుకుందో చెబుతాను. 1978వ సంవత్సరంలో మొట్టమొదట మేము శాసనసభ్యులం అయినాము. మాతో బాటు చంద్రబాబు గారు కూడా శాసన సభ్యుడయ్యారు. అంజయ్య గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు కొత్తగా మేము మంత్రివర్గంలోకి పోయాం.

( గౌ. సభ్యులు డా. నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

జనార్దన్, చరిత్ర నీకు తెలియదు. చరిత్ర నేను చెబుతాను. అధ్యక్షా, మేమందరం కొత్తగా మంత్రులయ్యాం. అప్పటికే అంతకు ముందు వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కార్యక్రమాలు మొదలు పెట్టాం. 1976 లోనో, 77లోనో, నాకు సరిగా గుర్తు లేదు, వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు 11,500 క్యూసెక్కులతో మొదలు పెట్టారు. 1978లో శాసన సభకు మేము వచ్చేక 1980వ సంవత్సరంలో మేము మంత్రులుగా అంజయ్య గారి క్యాబినెట్‌లో ఉన్నపుడు అంజయ్య గారిని చాలా గట్టిగా అడిగేము. కేవలం ఒక్క శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ మటుక్కే ఎష్యూర్డు వాటర్ ఉంది. దానితో ఎస్ఆర్‌బిసి కాంటెమ్‌ప్లేట్ చేస్తున్నారు, ఇది కాకుండా మరిన్ని ఎక్కువగా వరద నీటినైనా తీసుకోవలసిన అవసరం ఉందని గట్టిగా అడిగితే, చిత్తూరు జిల్లాకు, కడప జిల్లాకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని, కడప, చిత్తూరు, కర్నూలు ఈ 3 జిల్లాలకు నీళ్లివ్వడానికి, ప్రాజెక్టు నామకరణం అయితే మేము చెయ్యలేదు, అది మేము ఒప్పుకుంటున్నాం. ఆ మూడు జిల్లాలకు ప్రయోజనం ఉండాలని, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని పెంచింది. వరద నీళ్లనైనా కాపాడుకోడానికి అవకాశం ఉంటుందని, 3-4 సంవత్సరాలలో ఒక సంవత్సరం వరద వచ్చినప్పటికీ దానికి అవకాశం ఉంటుందని అంజయ్య గారిని గట్టిగా అడిగితే వారు తప్పకుండా చేస్తామని చెప్పి అన్నారు. పరిశీలన చేస్తామని చెప్పి, ఒక ఇన్‌వెస్టిగేషను టీమును వేయడం జరిగింది. ఆ ఇన్వెస్టిగేషను పూర్తయ్యేక 1983లో కాంగ్రెసు అధికారం కోల్పోవడం, తెలుగుదేశం ప్రభుత్వం రావడం జరిగింది. తెలుగుదేశం వచ్చేక కూడా మరింత గట్టిగా అడిగేం, ఊరుకోలేదు. ప్రతిపక్షంలో ఉన్నాక ప్రజలకు సంబంధించిన సమస్యల గురించి మరింత గట్టిగా అడగవలసిన పరిస్థితి ఉంది. అడిగేము. మా బాధ భరించలేక అప్పటికే ఇన్వెస్టిగేషను పూర్తయింది కాబట్టి ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా మేము చెప్పినట్లు శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ ఆఫ్ రైట్ బ్యాంక్ కెనాల్ అన్నాం. తెలుగు గంగ అని పేరు మేము పెట్టలేదు. ముందు ఎస్ఆర్‌బిసి అన్నారు.

( గౌ. సభ్యులు డా. నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

అవన్నీ మినిట్సులో ఉన్నాయి డిపార్టుమెంటులో. చూసుకోండి. ఎస్ఆర్‌బిసికి రైట్ బ్రాంచ్ గానే పెట్టకోండి, లెఫ్ట్ బ్రాంచ్ ఆఫ్ రైట్ బ్యాంక్ కెనాల్ అని తీసుకోండి అని అంటే, దానికి సంబంధించిన ఇన్వెస్టిగేషను పూర్తి అయితే, లెఫ్ట్ బ్రాంచ్ ఆఫ్ రైట్

బ్యాంక్ కెనాల్‌తో బాటు మద్రాసుకు పోవలసిన నీరు మన భాగం 5 టిఎంసి, మహరాష్ట్రకు సంబంధించిన 5 టిఎంసి, కర్ణాటకకు సంబంధించి 5 టిఎంసి మొత్తం 15 టిఎంసి, దీనితో బాటు లెఫ్ట్ బ్రాంచ్ ఆఫ్ రైట్ బ్యాంక్ కెనాల్‌కు మరో 20 లేక 30 టిఎంసిలు, నాకు సరిగా గుర్తు లేదు, కలిపి తెలుగుగంగ అని నామకరణం చేశారు ఎన్.టి. రామారావు గారు. ఇందిరా గాంధీ గారిని పిలిచి, పునాది రాయి పెట్టించారు. 1983వ సంవత్సరం అనుకుంటాను. అప్పుడు ఎం.జి.ఆర్. గారు వచ్చి మన గవర్నమెంటుకి వారి షేర్ నీటి నిమిత్తం చెక్ కూడా ఇచ్చారు. ఆ రోజు మొట్టమొదట కాంటెప్లేట్ చేసింది, పోతిరెడ్డి పాడు వద్ద వెంగళరావు గారు మొట్టమొదట రెగ్యులేటర్ అనుకున్నది ఎస్ఆర్‌బిసి కోసం. ఎస్ఆర్‌బిసి రైట్ బ్రాంచ్ వరకే లిమిట్ చేసి, లెఫ్ట్ బ్రాంచ్ తో బాటు చెన్నయ్‌కి నీటి ని కూడా కలుపుకుని వచ్చింది తెలుగు గంగ. తెలుగు గంగ తర్వాత, గాలేరు నగరి సుజల స్రవంతి కోసం మేము ఉద్యమాలు చేశాం. రాయల సీమకు సంబంధించిన సీనియర్ శాసన సభ్యులు నాతోబాటు చెంగారెడ్డి గారు, దివాకర రెడ్డి గారు ఉద్యమాలు చేశాం. కుతూహలమ్మ గారు కూడా ఉన్నారు. ఇప్పుడు మీ పార్టీలో ఉన్న మైసూరా రెడ్డి గారు కూడా ఉన్నారు. మేమందరం ఉద్యమాలు చేస్తే గాలేరు-నగరి సుజల స్రవంతి రూపు దిద్దుకుంది. ఉద్యమాలు చేసింది మేము. అడిగింది మేము. ప్రతిపక్షంలో ఉన్నది మీరు. అధికారంలో ఉన్నపుడు మీరు పేరు పెట్టారు, మాకు అభ్యంతరం లేదు. పేర్లు తీసివెయ్యాలన్నది కూడా మాకు లేదు. తెలుగుగంగ మా ఉద్యమం వల్ల వచ్చింది. గాలేరునగరి సుజల స్రవంతి మా ఉద్యమం వల్ల వచ్చింది. హంద్రీ నీవా మా ఉద్యమం వల్ల వచ్చింది. రాయలసీమ నుంచి ప్రధానమైన కాంగ్రెసు పార్టీ లెజిస్లేటర్‌గా I take pride in it. మా ప్రాంతానికి సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో వెనుకంజ వేయలేదు. ఆ రోజు మా లిమిటేషనల్లా only upto Rayalaseema. We fought for Rayalaseema. There is nothing wrong. ప్రతిపక్ష నేత నైనాక మొత్తం రాష్ట్రం కోసం పోరాడాను. ఏ పోరాటాన్ని ఎప్పుడు చేశామో చెబుతాను. అభ్యంతరం లేదు. దేనిని గురించైతే కార్యక్రమాలు చేపట్టామో అవి చిత్తశుద్ధితో చేశాము.

ఈవేళ డిస్‌కషను అయితే పోతిరెడ్డి పాడు కెపాసిటీని పెంచడం గురించి. మళ్లీ డిటెయిల్సులోకి వస్తాను. ఎటుతిరిగీ ఇంటర్‌వీన్ అయినాను కాబట్టి చెబుతున్నాను. ఒక్క ఎస్ఆర్‌బిసి రైట్ బ్యాంక్ కెనాల్ కోసం డిజైన్ చేసింది పోతిరెడ్డి పాడు. తర్వాత తెలుగుగంగ కూడా కలిసి వచ్చింది కాబట్టి, దీనికోసం 35 వేల క్యూసెక్కులతో బనకచెర్ల డిజైన్ చేశారు. బనక చెర్ల పూర్తయ్యే కనీసం 10-12 సంవత్సరాలైంది. 35 వేల క్యూసెక్కుల బనకచెర్లకు నీళ్లివ్వడానికి అప్రోచ్ ఛానల్ పైనున్న పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ 11,150 క్యూసెక్కు ఉంది. అది చాలదని ఈ మేరకు నీళ్లు రావడానికి పోతిరెడ్డి పాడు డిజైన్ చేస్తున్నాం తప్ప మరొకటి కానే కాదు. దీనికి సంబంధించిన డిటెయిల్సు మళ్లీ చెబుతాను. ఏ విధమైన అభ్యంతరమూ లేదు. తర్వాత మళ్లీ డిస్‌కషను జరుగుతుంది కాబట్టి, దీనిని గురించి కనీసం ఒక గంట మాట్లాడవలసి ఉంటుంది. ప్రస్తుతం సెలవు తీసుకుంటున్నాను.

మ 1 .00

( అంతరాయం )

ఛైర్మన్ః మీరంతా కూర్చోండి . రవీంద్రారెడ్డిగారు కన్‌క్లూడ్ చేస్తున్నారు . ..... వన్ మినిట్ కూర్చోండి . రవీంద్రారెడ్డిగారూ, కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ నోముల నర్సింహయ్య ః మా అభిప్రాయం మేము చెప్పవద్దా ?

ఛైర్మన్ ః చెప్పండి .

శ్రీ పి . కేశవ్ ః అసలు చరిత్ర నేను చెబుతాను సార్ .

ఛైర్మన్ : కేశవ్‌గారూ, కూర్చోండి

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఈ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌కు సంబంధించి శ్రీశైలంలో ఉన్న నీరు క్రిందకు రాకుండా మెయిన్ రెగ్యులేటర్ ఎత్తు పెంచడం, ప్రధాన కాలువ వెడల్పు చేయడం వలన నీరు మొత్తం పైకి పోతుంది . నాగార్జున సాగర్, డెల్టా మొత్తం దీనిపై ఆధారపడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో దీనిపై ఆధారపడిన ప్రాజెక్టులు పూర్తిగా పోతాయనేది చర్చ . నిన్న మొత్తం చర్చ జరిగింది . ఈ రోజు అయింది . అందరూ కొంతసేపు మాట్లాడితే రవీంద్రారెడ్డిగారికి గంటపైన అవకాశం ఇచ్చారు . రేపు అవుతుంది . మమ్ములను కాన్ఫిడెన్స్ లోకి తీసుకోకపోవడం ఛైర్‌కు మర్యాదా సార్ ? వారు చెప్పినదానికి వీరు చెబుతారు, వీరు చెప్పిందానికి వారు చెబుతారు . మధ్యలో మేము ఎందుకు ? ఇది న్యాయం అవుతుందా? క్రింద వున్నవారి అనుమానాలు, ఆవేదన, ఆందోళన తగ్గడానికి ఏమన్నా ప్రయత్నం చేస్తారా లేదా చెప్పమన్నాము . ముఖ్యమంత్రిగారూ, మిమ్ములను కోరేది ఒకటే, ఇంత సుదీర్ఘమైన ఉపన్యాసం డి . ఎల్ రవీంద్రారెడ్డిగారు అటువైపు నుండి చేస్తే, టిడిపి, టిఆర్ఎస్, మేము అంతా నాగార్జున సాగర్‌లో 280 టిఎంసి వాటర్ 180 కి తగ్గిందని, డెల్టాకు సంబంధించి , ఈ రోజు ఉన్న ఎస్ఎల్‌బిసికి సంబంధించి చెప్పమని అడుగుతున్నాము . వీటికి గ్యారంటీ ఉందా లేదా చెప్పమనండి . అది వదిలివేసి ఎవరికోసం ఈ పంచాయతీ సార్ ?

శ్రీ పి . కేశవ్ : నాకు ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి సార్, అసలు చరిత్ర చెబుతాను .

ఛైర్మన్ : కేశవ్‌గారూ , కూర్చోండి . దయచేసి కూర్చోండి .

( అంతరాయం )

విజయ రామారావుగారూ, కూర్చోండి . వారు కన్‌క్లూడ్ చేస్తారు . మీకు కూడా తరువాత అవకాశం ఇస్తాను . రవీంద్రారెడ్డిగారూ పూర్తిచేయండి .

డా జి . విజయ రామారావు : పులిచింతల మీద చెప్పాలి సార్ .

( గౌ . సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . డిస్కషన్ కొనసాగుతున్నది . ముఖ్యమంత్రిగారు మధ్యలో ఇంటర్‌వీన్ అయ్యారు . Lot of things have been clarified. It is already 1.05 p.m. రెండవ రోజు చర్చ జరుగుతున్నది .

డా . జి . విజయ రామారావు : పులిచింతలపై చర్చ జరగలేదు .

(అంతరాయం )

MR. SPEAKER : I will come to you. ఏ పొలిటికల్ పార్టీకి క్లారిఫికేషన్‌పై మాట్లాడే అవకాశం రాలేదో, we will take your opinion. Please take your seats.

( బిఆర్ఎస్ నుండి తీవ్ర అభ్యంతరం )

This is not the way. Please take your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మేము కూర్చునే ఉంటాము . జరిగేది జరుగుతూ ఉంటుంది .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, పోతురెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు సమస్య పైన మాట్లాడడానికి కూర్చున్నాము . సభలో జరుగుతున్న పరిస్థితిని చూస్తే ఈ సమస్య పక్కకు పోయి, మునిసిపల్ ఎన్నికల నుండి అనేక గత చరిత్ర అంతా కూడా చర్చగా జరుగుతున్నది . ఒక మాట ముఖ్యమంత్రిగారు అటువైపు నుండి అంటే, ఇంకొకవైపు నుండి ఇంకొక మాట ఈ రకంగా చర్చ జరుగుతుంటే, చిన్నపుడు బడికిపోతే అక్కడి సారు చెప్పేది వినేవాళ్లం. మీరు కూడా నిజంగానే మా సార్, మీరు చెప్పింది మేము వినాలి . కానీ ఎట్లా ఉందంటే, అటువైపు, ఇటువైపు మాత్రమే మాటలు జరుగుతుంటే, మేము లేచినప్పుడు మీకు సమయం గుర్తుకు వస్తుంది . మాకు కనీసం 5 నిముషాలు సమయం ఇవ్వడానికి మీకు బాధ . మేము కూడా బాధ పడుతున్నాము . సమయం పోతున్నది . సమయం వృధాగా పోకుండా సభను సజావుగా నడపాలని మా కోరిక . మీకు అన్ని విధాలుగా సహకరిస్తున్నాము . సభ సజావుగా నడవడానికి సబ్జక్టుమీద మాట్లాడనివ్వండి . ఆ రకంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను .

డా జి . విజయ రామారావు : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు విషయాలు, గత పాలకపక్షం, నేటి పాలకపక్షం రెండు పక్షాల వారు పులిచింతల ప్రాజెక్టు పట్ల వారి అంకితభావాన్ని ప్రదర్శించగలిగారు . టిఆర్ఎస్ పార్టీ మొదటినుండి ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీతో కలిసినపుడు ..........

మిస్టర్ స్పీకర్ : సజెషన్ చెప్పండి . The issue here is **....** ఈ చర్చ త్వరగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరుతున్నాను .

డా జి . విజయ రామారావు : వారి అభిప్రాయం చెప్పినపుడు, మా అభిప్రాయం చెప్పవద్దా ? పులిచింతల పట్ల వారి అభిప్రాయం స్పష్టంగా చెప్పారు . మా అభిప్రాయం కూడా చెప్పనివ్వాలి . పులిచింతల ప్రాజెక్టు విషయంలో మొదటి నుండి మా స్టాండ్ స్పష్టంగా ఉంది . పులిచింత ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఉన్న అనేక సున్నం నిక్షేపాలు, సాగర్ ఆయకట్టు ప్రాంతం మునిగిపోతుంది, దీనివలన నల్గొండ జిల్లాకు అపారమైన నష్టం కలుగుతుంది కాబట్టి, మేము ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు కానీ దీని సైజు మార్చాలని అన్నాము . జరిగిన చరిత్ర తరువాత ..............

MR. SPEAKER : Minister for Major Irrigation, you have to reply to them.

డా జి . విజయ రామారావు : నేను కన్‌క్లూడ్ చేస్తున్నా సార్ . దీనిపై ముఖ్యమంత్రిగారు, గతంలో టిఆర్ఎస్ అధ్యక్షుల వారు, కేంద్రమంత్రిగారు వీరిద్దరికీ సైజు విషయంలో సమీక్ష చేస్తామని అన్నారు . సమీక్ష జరిగింది . జరిగితే , పులిచింతల గతంలో ఎక్కడో నిర్మించడానికి నిర్ణయం చేశారో అక్కడే కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అనేది స్పష్టంగా సమాధానం రావలసిన అవసరం ఉంది . టిఆర్ఎస్ పులిచింతల విషయంలో మొదటి నుండి సైజు మార్చి కట్టాల్సిన అవసరం ఉందని అన్నాము, దానికి కట్టుబడి వున్నాము .

MR. SPEAKER : First let the Minister reply. After the reply, I will give you the opportunity. I am sorry. D.L. Ravindra Reddy Garu, you have to finish in one minute. You have to conclude in one minute.

మ.1.10

( తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Ravindra Reddy garu, you have to conclude in one minute

( తిరిగి అంతరాయం )

You cannot go on like this. Let the Minister reply then I will allow you for seeking clarifications. ఎవరైతే మాట్లాడలేదో వారికి అందరికీ అవకాశం వస్తుంది. మధ్య మధ్యలో డీవిఏయేషన్స్ వస్తే, డీవియేషన్స్ మీద క్లారిఫికేషన్స్ అంటే ఎట్లా?

( తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

డా. డి.ఎల్.రవీంద్రా రెడ్డి : సర్, కృష్ణానది నుంచి సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని గురించి నేను మాట్లాడేటపుడు నా డాక్టర్ మిత్రులు విజయరామారావు గారు ఇంటర్‌ఫియర్ కావడం జరిగింది. ఇందులో గవర్నమెంట్ ఒక స్టేట్‌మెంట్‌ను క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. Month wise quantum of surplus water releases from Prakasham Barrage from 1989-2005 ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రభుత్వం క్లియర్‌గా 1989 నుంచి 2005 వరకూ ఎన్ని టి.ఎం.సి.ల నీటిని సముద్రంలోకి వదలాల్సివచ్చిందో క్లియర్‌గా చెప్పడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని నేను ఒకటే అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి దేవేందర్ గౌడ్ గారు ఒక వ్యూ చెప్పారు, చంద్రబాబు నాయుడుగారు మరొక విధంగా చెప్పారు. దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఈ హెడ్ రెగ్యులేటర్ ఉపయోగపడదని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ పెంచడం మాకు ఇష్టమే, అభ్యంతరం లేదు, కాని మమ్మల్ని కూడా సమావేశానికి పిలిచి వుంటే బాగుండునని అన్నారు. నేను ఒకటే మీ ద్వారా అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్, జి.ఒ. నెం.69 అనేదానిని రిలీజ్ చేసారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో ఎం.డి.డి.ఎల్. 854 ' వుంటే, దానిని 834 ' లకు తగ్గించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. ఎం.డి.డి.ఎల్. ను తగ్గించేటపుడు మీరు ప్రతిపక్ష పార్టీలను పిలిచారా ? వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్నారా ? లేదు. మీరు ప్రతిపక్ష పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకపోవడం వల్ల, వారి అభిప్రాయాలను తెలుసుకోకుండా శ్రీశైలం రిజర్వాయర్‌లో వున్న నీటిని 797 ' లకు తగ్గించి, దానిని మ్యానేజ్ చేయడంలో వైఫల్యం చెందారు.

కాని ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు శ్రీశైలం రిజర్వాయర్‌లో వున్న నీటిని 854 ' లకు పెంచేటపుడు, 107 జి.ఒ.ను ఇష్యూ చేసేటపుడు మీ పార్టీ వారిని పిలవడం జరిగింది, మీ వారందరూ రావడం జరిగింది. మీ అందరి ఆమోదంతోనే శ్రీశైలంలో ఎం.డి.డి.ఎల్. ను పెంచడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారూ, దేవేందర్ గౌడ్ గారూ ఒకటే సీట్లో కూర్చున్నారు. ' వైడెనింగ్ ఆఫ్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ' మీద ఇప్పటికైనా మీ స్టాండ్ ఏమిటో ఖచ్చితంగా చెప్పాలని కోరుకుంటున్నాను.

మా ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా చెప్పారు. కృష్ణా డెల్టా ప్రయోజనాలను పరిరక్షిస్తూ, నాగార్జున సాగర్‌డెల్టా ప్రయోజనాలను పరిరక్షిస్తూ, సముద్రంలోకి వృధాగా పోతున్న వరద నీటిని ఉపయోగించుకునేందుకు ఈ హెడ్ రెగ్యులేటర్‌ను వైడెనింగ్ చేయడం జరుగుతోందని చెప్పారు. కాబట్టి మీరు ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తూ, రాబోయే కాలంలో కట్టబోయే ప్రాజక్టులకు మీ సహకారం అందించండి. మీరు ప్రతి స్టేజ్‌లో, ప్రతి ప్రాజక్ట్‌కూ అడ్డు తగులుతూ ఇబ్బందులు పెడుతున్నారు. తెలుగు గంగ ప్రాజక్ట్ మాదని తెలుగుదేశం పార్టీ చెబుతోంది.

నేను అడుగుతున్నాను, తెలుగుగంగ ప్రాజక్ట్ మీదే అయినపుడు మీరు ఖర్చు పెట్టింది ఎంత, మీరు ఎప్పుడైనా తెలుగు గంగ ప్రాజక్ట్‌కు నీరు వదలాలనే ప్రయత్నం చేసారా ? మా ముఖ్యమంత్రి గారు ఫస్ట్ టైమ్, లాస్ట్ ఇయర్ తెలుగు గంగ ప్రాజక్ట్‌కు కృ

ష్ణా నీటిని తీసుకెళ్లి, 11,000 ఎకరాలకు నీటినిచ్చారు. మా ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రయత్నాన్ని మీరు అడ్డుకోవద్దు. మీరు సహరించకపోయినా పరవాలేదు కాని దయచేసి అడ్డుకోవద్దని కోరుతున్నాను. ఇప్పటికైనా దయచేసి మీ స్టాండ్ ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : సార్, వారు నా మీద ఒక అపవాదు పెట్టారు, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

( తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: It is not the reply by the government.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : సర్, వారు నన్ను తిట్టిపోతే నేను మాట్లాడకుండా కూర్చోవాలా ?

DR. G. VIJAYARAMA RAO: He mentioned our Member's name and made some comment. Our Member has to react to it.

MR. SPEAKER: I told you that you would be given opportunity after the reply by the government.

( తిరిగి తీవ్ర అంతరాయం )

నర్సింహారెడ్డి గారూ మీరు పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అంటున్నారు. మీ మీద అలిగేషన్స్ చేసారని అంటున్నారు. ప్రాపర్ నోటీసు లేకుండా ఎలిగేషన్స్ చేస్తే, it will not be allowed and it will not go into records.

( శ్రీ నాయని నర్సింహారెడ్డిచే తీవ్ర అంతరాయం )

మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను, నేను రికార్డులు స్ట్రెయిట్ చేస్తున్నను. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : మీరు తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: నేను మీకు మైకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను. But before that I am trying to set the record straight. Without giving notice, the Members are not allowed to make allegations against another Member. If the Members make any allegations without giving notice then it will not go into records.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ నేను కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్నపుడు ముఖ్యమంత్రి గారిని అతిరథ భగీరథుడు అని పొగిడానని అన్నారు. నేను క్యాబినెట్‌లో వుండి ముఖ్య మంత్రి గారిని తిడతానా ? అది కాంగ్రెస్ వారి సంస్కృతి. అదే విధంగా తెలంగాణా రాష్ట్ర సమితి కనుమరుగవుతుందని అన్నారు. మేము కనుమరుగవుతామో, వారు కనుమరుగవుతారో, చరిత్ర నిర్ణయిస్తుంది. ఈ విధంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం కాంగ్రెస్ వారు మానుకోవాలి. మా పుణ్యాన వారు అధికారంలోకి వచ్చారు. వారు అధికారంలోకి వచ్చి పైగా మా మీదే మాట్లాడుతున్నారు.

( ఈ దశలో మైకు కట్ చేయబడింది )

MR. SPEAKER: Narasimha Reddy garu, you have made your point. Please take your seat.

ను.1.20

శ్రీ పి. కేశవ్‌: ముఖ్యమంత్రిగారు సుదీర్ఘమైన చర్చ చేశారు. 1978 నుండి 2005 వరకూ చెప్పారు. దానిలో చాలా అంశాలు స్పృశించారు. ఇక్కడ ఒకటి రెండు అంశాలు చెబుతున్నాను. రాయలసీమకి ఎంత న్యాయం జరిగిందోఅని భ్రమింపచేసే ప్రయత్నం చేస్తున్నారు. రాయలసీమకి అంతా అన్నప్పుడు అనంతపురం జిల్లాను ప్రక్కన పెడుతున్నారన్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. 1978 నుండి ఈ రోజు వరకు జరిగిన సంఘటనలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ నేతలందరూ ఈ మాటను స్పష్టంగా చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే కర్నూలు, కడప జిల్లాలకు న్యాయం జరుగుతుంది తప్ప అనంతపురం జిల్లాకు న్యాయం జరగదు. వారు ప్రైవేట్ డిస్‌కషన్‌లో చెప్పిన విషయం ఈ రోజు సభా దృష్టికి తెస్తున్నాను. తెలుగుగంగ ప్రాజెక్ట్ చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నప్పుడు, ముఖ్యమంత్రిగారు చాలా గొప్పగా చెప్పారు. ప్రతిపక్షంలో మేము కూర్చొని ఒత్తిడి చేయడం వల్ల ఆ రోజు తెలుగుగంగ ప్రాజెక్ట్ సాధించారని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు చాలా గొప్పవారు. ప్రతిపక్షంలోను, అధికారం పక్షంలోనూ బాగా పని చేయగలరు. 89 నుండి 94 వరకూ కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు వారు ఏమి చేయించగలిగారు?

( అంతరాయం )

వారు సుదీర్ఘమైన చరిత్ర చెప్పినప్పుడు మేము చెప్పడానికి లేదా? We want to know whether it is assured water or flood water.

MR. SPEAKER: You have made your point now. మీరు క్లారిఫై చేయాలన్నారు, చెప్పారు. డీవియేషన్‌లో మళ్లీ ఫర్‌దర్ డీవియెషన్ అంటే ఎలా? You have to put a stop to the deviations. మీరు మీ పాయింట్ చెప్పారు. ఐ యామ్ సారి. ఇప్పుడు నోముల నర్సింహయ్యగారు మాట్లాడతారు. The Minister will give his reply and after that you will be given opportunity.

(INTERRUPTIONS)

క్లారిఫికేషన్‌లో కంక్లూషన్ ఏమిటి? సబ్జక్ట్ మీద మాట్లాడాలా, వద్దా? Every body is free to speak on the subject but we have to conclude now.

శ్రీ పి. కేశవ్‌: నేను క్లారిఫికేషన్ అడగనే లేదు...

MR. SPEAKER: The House cannot continue with the deviations. మైక్ ఇచ్చిన తరువాత మాట్లాడలేదంటే ఎలా? సబ్జక్ట్‌లోకి వెళదామా, వద్దా? I cannot convert the clarifications into a discussion. క్లారిఫికేషన్ వల్ల ఇంకా గందరగోళం అయ్యే పరిస్థితి ఉంది. నేను అలా చేయను. మొదలే డీవియేషన్. మళ్లీ ఇదేమిటి? ఈ పద్ధతి బాగా లేదు. 10 నిమిషాలూ లేదు, ఒక్క నిమిషమూ లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: నిన్నా, ఈ రోజు సుమారుగా మూడు, నాలుగు గంటలు చర్చ జరిగింది. ఈ చర్చలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కి సంబంధించి అంటే ఈ రెగ్యులేటర్‌కి ఒక్క కెనాలే కాకుండా దీనికి సంబంధించి మూడు కెనాల్స్ ఉన్నాయి. ఇచ్చిన నోట్ పరిశీలిస్తే 5 పేజీలు ఉంది. దీని ఉద్దేశ్యం జీ.వో. 170 ప్రకారంగా 64 టి.యం.సి., 45 రోజుల్లో ఫ్లో వాటర్ పోతుంది. కాబట్టి దానిని సముద్రంలోకి పోకుండా వాడుకుందాముఅని అన్నారు. చెప్పడం వరకూ బాగా ఉంది. ఈ జీ.వో వల్ల అనేక రకాల ఆందోళనలు, అనేక రకాల అపవాదాలు, అనేక రకాల అపనమ్మకాలు, ప్రాంతీయ పోరాటాలు, అలజడులు వస్తున్నాయి. దీనిని క్లారిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎందుకంటే, ఈ రోజు ఒక్క ఆల్‌మట్టి డ్యాం కడుతూ ఉంటే మనం ఎంతో గొడవ చేసాము. ఈసారి ఆల్‌మట్టి డ్యాం కడితే నీరు ఆగాయా, వచ్చాయి కదా, కానీ ఐదారు సంవత్సరాలు రాలేదు. గత సంవత్సరం కర్ణాటక మీద పోరాటం చేసాము, వచ్చాయా , నీరు రాలేదు. నీటికి సంబంధించి ఈ రోజు

ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ వైపు నుండి మాట్లాడిన డా.డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు చాలా సుదీర్ఘంగా రెండు గంటలూ విరామం లేకుండా చెప్పారు. వారు అనేదల్లా 854 అడుగుల నుండి 834 అడుగుల వరకూ మాత్రమే ఆ లెవెల్ ఉన్నప్పుడు వస్తాయి. పైన వచ్చే ఫ్లో, ఫ్లడ్ వాటర్ మాత్రమే వస్తుందని అన్నారు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డిః నర్సింహయ్యగారు నేను మాట్లాడిన దానిని అపార్థం చేసుకున్నారు. 834 అడుగులని చెప్పలేదు. 834 అడుగులకి చుక్క నీరుకూడా రాదు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఉంది. 841 అడుగుల్లో జీరో లెవెల్‌లో ఉంది. అంటే 841 అడుగుల్లో హెడ్ రెగ్యులేటర్ ఉంది. అక్కడ జీరో వాటర్ వస్తుంది. 841 అడుగుల నుండి 854 అడుగుల వరకూ ఆ నీరు పైకి వస్తే 1000 క్యూసెక్కులు మాత్రమే హెడ్ రెగ్యులేటర్ నుండి వస్తుంది. 854 అడుగుల నుండి 880 అడుగుల వరకూ 2,000, 3,000 క్యూసెక్కుల కన్నా ఎక్కువ రాదు. 880 అడుగుల నుండి 885 అడుగుల వరకూ నీరు వస్తుంది. కానీ వారు 834 అడుగుల వరకూ అని అంటున్నారు. అక్కడ నీరువచ్చే ప్రశ్న లేదు. 841 అడుగుల పైన అంటే 840కి, 841కి కూడా నీరు రాదు. 841 నుండి ఒకటి, రెండు క్యూసెక్కుల మొదలు 880కి ఒక విధంగా నీరు వస్తుంది. దీనిని వారు అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అక్కడ డాక్టర్‌గారి వర్షన్, ఇక్కడ వస్తున్న అన్ని వర్షన్స్, రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాలలో ఎక్కడా కూడా ఆందోళన రాని నిర్మాణాలు జరగాలి. ఎక్కడ జరిగినా అటువంటి నిర్మాణాలు జరగాలి అదే నా ఉద్దేశ్యం. 884 అడుగుల నుండి 854 అడుగుల వరకూ మద్య 10 అడుగుల లెవెల్లో మాత్రం 1000 క్యూసెక్కులు వస్తుంది. బాగా ఉంది. నీరు చేస్తున్నది బాగా ఉంది. తెలుగుగంగ రైట్ బ్యాంక్ కెనాల్, కేసి కెనాల్ ఈ మూడు ఒకే రెగ్యులేటర్ మీద ఉన్నాయి. వీటికి కలిపే ఒక ప్రధానమైన కాలువ సుమారు 12, 18 కి.మీ., 12,000 క్యూసెక్కులతో ఉంది. దీనిని వారు 40,000 క్యూసెక్కులు చేయబోతున్నారు, మంచిదే. ఒక్క తెలుగుగంగకే కాకుండా ఈ మూడింటికి వస్తుంది. ఇది ఫ్యాక్ట్. ఇదే సందర్భంగా 1983-84లో మద్రాసు మంచినీరు అవసరాలకు సంబంధించి ఆ రోజు ఉన్న మంచినీరు ఇబ్బందిని అప్పుడున్న ప్రధానమంత్రి ఇందిరాగాంధి గారు, ఏ పరిస్థితుల్లో అయినా, మంచి నీరు లేకుంటే ఇబ్బంది అవుతుందని కర్ణాటక, మహారాష్ట్ర, మనకు 5 టి.యం.సి. చొప్పున ఇవ్వాలని అన్నారు. ఆ రాష్ట్రాలను ఒప్పించడం జరిగింది. ఒప్పించిన తరువాత ఆంధ్రప్రదేశ్ నుండి మాత్రమే వెళ్లడానికి వీలుందని మొత్తం 15 టి.యం.సి., మద్రాసుకి పారాలి, అదీ ఎక్కడి నుండి పోవాలంటే రాయలసీమ మీద నుండి పోవాలి. అప్పుడు వచ్చిన ఇబ్బంది వల్ల రాయలసీమ ఆందోళనలో పడింది. ఖచ్చితంగా మాకు నీరు కావాలన్నారు. అంతకుముందు శ్రీశైలం మొత్తం పవర్ ప్రాజక్ట్. ఇరిగేషన్ ప్రాజక్ట్ కానే కాదు. కానీ జరిగింది ఏమిటంటే, కర్నూలుకి సంబంధించి వెలిగోడుకి 15టియంసి డిజైన్ చేశారు. తెలుగుగంగ మంచినీరు మద్రాసు కోసం అన్నప్పటికీ కూడా కడప బ్రహ్మంగారి మఠానికి సంబంధించి 8 టియంసి, సోమశిలకి సంబంధించి 73 టియంసి., చిత్తూరు కండలేరు దగ్గర 45 టియంసి, ఆఖరుకి బూండీ మద్రాసు దగ్గర 15టియంసి., పోయి మద్రాసుకి నీరు అందాలి. కానీ మద్రాసుకి నీరు దొరక లేదు. రు.800 కోట్లు అప్పుడు యం.జి.ఆర్., ప్రభుత్వం ఇచ్చింది. అది అంత వరకూ ఆగి ఉంది. నీరు మొత్తం పైన వారు వాడుకున్న తరువాత క్రిందకు వస్తుంది. 15 టియంసి లేదు. ఉన్న వాటర్ మొత్తం వాడుకోబడింది. ప్రజల అవసరం కాబట్టి ఆందోళనగా ఆ విధంగా వాడుకున్నారు. నికర, మిగులు జలాలకు ఒక విధమైన ఆలోచన వచ్చిన తరువాత ఆ రోజు ఉన్న శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, తెలుగు గంగ కానీ, నల్గొండ జిల్లాకు ఉన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ, దీనితోబాటు మహబూబ్‌నగర్‌లోని నెట్టెంపాడు, ఇతర ప్రాజెక్టులన్నీ ఒకే ఆలోచనతో నికర జలాలు, మిగులు జలాలను కేటాయిస్తూ తయారుచేసిన ఆలోచనే.
మ. 1.30

సభ్యులు రవీంద్రారెడ్డి గారు చెప్పినట్లు మూడు కాలువలు ఉన్నాయి. కుడి కాలువ శ్రీశైలంకి సంబంధించింది, కె.సి. కెనాల్, అటు ప్రక్కన ఉన్న తెలుగు గంగ ఒకటొక్కటే 11వేల క్యూసెక్కులతో ఉందని అన్నారు. దీనికి 12వేల క్యూసెక్కులే

డిజైన్ చేసిందని అన్నారు. ఇప్పుడు 40వేలు క్యూసెక్కులకు చేశామని అంటున్నారు. వారు చెప్పిన లెఖ్ఖల ప్రకారం ఎంత వచ్చినా సరే పై లెవల్ శ్రీశైలంలో ఉన్నప్పుడు 12వేలక్యూసెక్కులకు మించి రావని అంటున్నారు. ఈ ఆందోళనంతా ఎందుకు? రాష్ట్రంలో రాయలసీమ, తెలంగాణా, కోస్తా ప్రాంతాలన్ని కలిసి ఉండాలి. రైపేరియన్ రైట్స్‌ని ఎవరూ డినై చేయడానికి వీల్లేదని ముఖ్యమంత్రి గారు చెపుతున్నారు. అది వాస్తవం. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఈ రోజు రెగ్యులేటర్‌ని 884 నుండి 54 అడుగుల వరకు ఉంచిన నీటిని తీసుకువెళతామని అంటున్నారు. మేము ఆందోళన చెందేదేమంటే,దీనిపైన పూర్తి స్థాయి విచారణ జరుగకుండా, ఇన్‌వెస్టిగేషన్ లేకుండా చెయ్యరాదు. మీ ప్రయత్నం మంచిదే కావచ్చు. సముద్రంలోకి నీరు పోనీయకుండా చేయాలని అనుకొంటున్నారు. కడప, రాయలసీమ మూడు కాలువలు, కెసి కెనాల్ కోసం కుడి కాలవకి నీరు ఇవ్వాలని అనుకొంటున్నారు. రెగ్యులేటర్ వెడల్పు చేసే నిమిత్తం ఆదరాబాదరాగా జి.ఓ. ఎందుకు ఇచ్చారు? రూ.1200ల కోట్ల అడ్మినిస్ట్రేటీవ్ అప్రూవల్ ఇచ్చారు. కాలువకి సంబంధించిన ఎక్స్‌కవేషన్స్ నిమిత్తం సుమారు రూ.7 కోట్లకు జి.ఓ. ఇచ్చారు. మీరు ఒకసారి అన్ని పార్టీల వారితో మాట్లాడండి. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లోయర్ రైపేరియన్ రైట్స్ ఇబ్బంది జరగడంలేదు. వరదనీరు మాత్రం తీసుకొంటున్నాము, నికర జాలాలు పోవడం లేదని చెప్పాలి. డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు ఒక్క నీటి చుక్క కూడా పోదని అన్నారు. మొదట వరద వచ్చినప్పుడు పార్లమెంట్ సభ్యుడు గేట్స్ తెరవలేదా? ఆయన ఆందోళన ఆయనది. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో, మళ్లీ ఆ పరిస్థితులు తయారు చేసి ఉంటే ఇది జరుగకుండా ఉంటుందా? ఒకవేళ లేపినా, నీరు పోరుతుందా లేదా అన్నది వేరే మాట. ఈ ఆందోళనకు సంబంధించి మనం ఆలోచించాలి. నెహ్రూ గారు డెల్టాలో ఉండి దీనికి సపోర్టు చే స్తున్నారని అనుకోవడం, లేకపోతే, మేము కాదంటున్నామని అనుకోవడమో కాదు. అటు నెహ్రూ గారు చెప్పినా, నేనుచెప్పినా ఏ వైపు నుండి చెప్పినా వాస్తవంగా ఏ ప్రాంతానికి ఆందోళన లేని విధంగా హెడ్ రెగ్యులేటర్‌ని వైడెన్ చేయాలి. ఆ జి.ఓ.ని అబేయన్స్‌లో పెట్టండి. నిపుణులతో మాట్లాడండి. లోయర్ రైపేరియన్ రైట్ ఇబ్బంది లేదని చెప్పండి. ఈ రోజు చాలా ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. ఒక వైపు నుండి నీరు రాకపోతే శ్రీశైలంలోకి నీరు రాకపోతే నష్ట పోయేది ఒక్క నాగార్జునసాగరే కాదు. ఇప్పుడు ఉన్న హంద్రీ, నీవా 40 టి.ఎమ్.సి.లతో దాదాపు పూర్తి చేశారు. భీమ 28, గాలేరు నగరి 38 టి.ఎమ్.సి.లు, కల్వకుర్తి 25, నెట్టెంపాడు 13 దాదాపు ఇవన్నీ పూర్తి అయ్యాయి. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ లిఫ్ట్‌తో తీసుకొంటాము. సుమారుగా అదో 35 టి.ఎమ్.సి.లు. దీనికి సొరంగ మార్గం కావాలని ముఖ్యమంత్రి గారు మా జిల్లాకి వచ్చినప్పుడు చెప్పాము. నల్గొండ జిల్లాలో అణగారిన ప్రజల చిరకాలకోరిక ఇది. దీనికి టెండర్లు పిలిచారు. అది 19 మీటర్స్ డిజైన్‌ది, 12 మీటర్ల డయా కే వచ్చిందనే అపోహ ఉంది. ఏదేమైనా దీన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. సముద్రంలోకి నీరు పోకుండా కాపాడుకోవాలి. దీని విషయంలో ఆలోచన చేయాలనిచెపుతున్నాము. ఏదేమైనా వరద నీరు వృ థాగా పోతోంది. 280 టిఎమ్.సి.ల నీటిని నాగార్జునసాగర్‌లోకి వదిలారు. 9 లక్షల హెక్టార్లు పారాలి. డెల్టాకి సంబంధించి 180 టి.ఎమ్.సి. ల నీరు సుమారు 13 లక్షల హె క్టార్లు. వీటితోబాటు మిగిలిన ప్రాజెక్టులు హంద్రీ, నీవా, గాలేరు-నగరి ఇవన్ని ఉన్నాయి. మూడు లక్షల చిల్లర నల్గొండ జిల్లాకి సంబంధించి ఇచ్చారు. 650 గ్రామాలకు, ఫ్లోరిన్ పీడిత గ్రామాలకు మంచినీళ్లు, హైదరాబాద్‌కి ఇచ్చే నీరు కూడా దాంట్లోదే. ఈ విషయం కుడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. వీటన్నిటిని ఆలోచించాల్సిన అవసరం ఉంది. నీరు సముద్రం పాలు కాకుండా చేయాలంటే అర్జంట్‌గా మీరు మాకు ఇచ్చిన సొరంగ మార్గాన్ని పూర్తి చేయండి. అప్పుడు ఫ్లడ్ వాటర్ పూర్తిగా వినియోగించుకోవడానికి వీలు ఉంటుంది. దీనికి కూడా యాక్టివ్‌గా ఇనిషియేట్ తీసుకొని వర్క్స్ కావాల్సినవిగా ఉండేవి . అవి పదిరోజుల్లో పూర్తి అయ్యాయి. టెండర్లు పిలిచారు. ఇప్పటి వరకు పూర్తిచేయక పోతే ఎట్లా. ఇవి ఎప్పుడొ డిజైన్ చేయబడ్డాయి. ఇప్పటికి పూర్తి కాలేదు. దీని వల్ల అనుమానాలకు తావు ఇచ్చినట్లు అవుతోంది. కడప కోసం చేస్తున్నామంటే ఒక్క కడప జిల్లాకే వెళ్లవు. ఈ మూడు కాలువలకు వస్తున్నాయి. ఇవి పూర్తి చేయకుండా, అవి పూర్తి చేయడం ఆందోళన కరంగా ఉందని గమనించాలి. మహబూబ్ నగర్ జిల్లా కూలీలను పెద్ద చేసే కర్మాగారం. దీనికి సంబంధించి చూస్తే, వరద నీరు వృధాగా పోతోందని అంటున్నారు. జూరాలకు సంబంధించి 11.5 టి.ఎమ్.సి.లు మహబూబ్‌నగర్‌కి ఇవ్వాలి. ఇక్కడ ఆరు టి.ఎమ్.సి.లు మాత్రమే ఇస్తున్నారు. కర్నాటకకు సంబంధించి 5 గ్రామాలు మునిగి పోతున్నాయి. వీటికి గాను 1974లోనే వారు రూ.43 కోట్ల కాంపెన్సేషన్ అడిగారు. ఎన్నికల ముందు వరకు చంద్రబాబునాయుడు గారి కాలంలో రూ.31 కోట్లు

ముట్టాయి. వారు ఇప్పుడు 78 కోట్లు అడుగుతున్నారు. లెవల్ మెయింటేన్ చేయడం లేదు. జూరాల లెవల్ మెయింటేన్ చేయవద్దని వెంటాడి ప్రక్కకు పంపిస్తున్నారు. 60 వేల ఎకరాలకుగాను 30 వేల ఎకరాలు కూడా సేద్యం కాని పరిస్థితి ఉంది. జూరాలకు సంబంధించి తూములు ఒకటి నాలుగు వందల క్యూసెక్కులు, ఆరు వందల క్యూసెక్కులు ఇవి సరిపోకపోతే సైజు పెద్దదిగా చేయాలని తన్నుకొంటున్న పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రాన్ని సమదృష్టితో చూడండి. రాయలసీమను ఎండపెట్టడం, తెలంగాణాను అన్యాయం చేయడం, కోస్తాకి మరొక రకంగా చేయడం కాదు. వీటన్నిటిని ఆలోచనతో తీసుకొని చేయాలి. అలా చేస్తున్నారా? రూ.46వేల కోట్లతో ప్రాజెక్టులు కడుతున్నారు. మంచిదే. రైతాంగం కూడా హర్షిస్తోంది. అదిపూర్తి కావాలి. ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలంటున్నాము. కడప,రాయలసీమ జిల్లాలకు ఖచ్చితంగా ఇవ్వాలి. కె..సి. కెనాల్ కి సంబంధించి లోతుగా వెళితే అది 128 కి.మీ. తరువాత శ్రీశైలం వాటర్‌తోనే వస్తున్నది. కానీ తుంగభద్రతో కాదు. ఆ నీరు వాడుకొంటున్నాము. ఏదైనాసరే నీరు వాడుకొనేప్పుడు అక్కడి ప్రజలకు ఏ మాత్రం అనుమానం రాకుండా ఉండాలి. దీనితోబాటు మహబూబ్‌నగర్ జిల్లా ఈ పరిస్థితిలో చేయలేకపోయాము. మహబూబ్‌నగర్‌లో జూరాల స్లూయిస్ పెంచలేకపోయాము. శ్రీశైలం సొరంగం పూర్తి చేయలేకపోయాము. ఎ.ఎమ్ఆర్. వరద కాలువ పూర్తికాలేదు. సముద్రంలోకి నీరు వెళ్లిపోయింది. లిఫ్ట్‌తో నడిపించాలంటే నడిపించడం లేదు. చెరువులు నిండడం లేదు. పెండింగ్ ప్రాజెక్టులుపూర్తి చేసి నీటని వాడండి. తరువాత డిజైన్ చేస్తే బాగుంటుంది. ఏదేమైనప్పటికి రెండు మూడు యాంగిల్స్‌లో చూడండి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి అవసరం. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేయాలి. క్రింద ఉన్న శ్రీశైలంకి నీరు రాకపోవడం వల్ల నాగార్జున సాగర్, దాని క్రింద తయారైన అన్ని ప్రాజెక్టులకు నష్టం జరుగకుండా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి గారు చెపుతున్నారు. ముఖ్యమంత్రి గార్ని కోరేదేమంటే మీరుచేస్తున్నది మంచి పనే. మేధావులతో , విజ్ఞులతో, ఆల్ పార్టీ వారితో చర్చించండి. లోయర్ రైపేరియన్ రైట్ దెబ్బతినడం లేదని చెప్పండి. గతంలో నిర్లక్ష్యం చేసిన దానిని నేను బాగు చేస్తున్నానని చెప్పండి. ఆ మంచి క్రెడిట్ మీకు వస్తుంది. ఎక్కడి వారు అక్కడ ఆందోళన చేస్తుంటే మీరు చేస్తున్నది మంచి పనే అయినా ప్రమాదం ఉంటుందని తెలియజేస్తున్నాను. జి.ఓ. 107 ప్రకారం, 854 అడుగులు శ్రీశైలంలో నీరు నిల్వ చేసుకోవచ్చు దానిని నిలబెట్టాలి. అనేక రకాలైన అనుమతులు వచ్చిన తరువాత పోయిన సారి ముఖ్యమంత్రి గారు తీయించారు. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. 170 ప్రకారం ఆ రకమైన నీటిని నిల్వ చేసుకోవడం వల్ల రైతుకి వచ్చే ప్రయోజనం కంటే జరిగిన నష్టమే ఎక్కువగా ఉంటుంది. లోయర్‌రైపేరియన్ రైట్స్ పోతోందన్న ఆందోళన ఉంది. మంచి కంటే చెడు ఎక్కువగా ఉంది. చేయకపోతే మూడు నష్టం, చేస్తే ఆరు నష్టంలాగా ఉంది. మీరు ఆలోచించాలని చెపుతున్నాను..

మ. 1.40

ఏదైనా రాయలసీమ అనేక రకాలుగా ఆందోళన పడుతున్నది, దానిని ఆదుకోవాలి. అది బాంబుల జిల్లాగా ఎందుకయింది? పనిలేక అయింది. అందరూ చెప్పినటువంటి విషయం అది. మంత్రి వర్గ సబ్ కమిటీ చెప్పింది. మనం వేసిన హౌస్ కమిటీ చెప్పింది. పని లేకపోవడం వల్లనే వారు బాంబులు తయారు చేస్తున్నారు. పనిలేక ముఠా నాయకుల వెనక వారు దాగుతున్నారు. అందుచేత దానికి అన్ని రకాలుగా ఇవ్వవలసిందే. కాని కింద ఉన్నటువంటి నాగార్జున సాగరు గాని, డెల్టా గాని మహబూబు నగరు జిల్లాను కాపాడవలసిన అవసరం ఉంది. వీటినన్నింటినీ ఆలోచించి, ఆ రకమైన పద్ధతిలో 170 జీవోను అబేయన్సులో పెట్టింది. ఈ రకమైన అనుమానాలన్నింటినీ నివృత్తి చేయండి. ప్రాంతీయంగా వచ్చే అలజడులు ఆందోళనలు సరైనవి కావని చెప్పి, ఒకసారి రుజువు చేస్తే ప్రయోజనం ఉంటుంది తప్ప మరొకటి కాదు.

ఇంకో విషయం – దీనిలో అదే రోజు ఇచ్చింది సిద్ధేశ్వరం. దానికి సంబంధించింది, ఇది ఒక పెద్ద కథ సార్. దీనికి పరిష్కారం సిద్ధేశ్వరమే. ఎందరో మేధావులు, రకరకాల మేధావులు వారి అవసరం కోసం వారి అక్కర కోసం వారు గైడ్ చేస్తున్నారు. తీరుగా సీమ జిల్లాకు మంచి నీరు, పాలమూరుకు సాగునీరు సాధ్యమా? అసలు పెండింగు ప్రాజెక్టులు ఉన్నాయి.

అవి పూర్తి చేయాలి. అంటే జూరాలకు శ్రీశైలానికి మధ్యన ఒక వంద టిఎంసిల నీరు వాడుకోడానికి ఇంకో ప్రాజెక్టు డిజైన్ చేయాలంటున్నారు. అది కూడా అవసరమే. అది వద్దనడం లేదు. మీకు వాటరు ఎక్కడుంది? బచావత్ అవార్డు ప్రకారం ఉన్న వాటర్ వాడుకోవలసింది ఎంత? ఎంత నీరుంది? అవన్నీ ఆలోచించకుండా ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్యకు బండి లేదు సార్. వీళ్లిద్దరు కలిసి, బాడుగకు తెచ్చి పంచుకుందామనుకున్నారు. తీరా చూస్తే, ఈయనకు ఎడ్లు లేవు, ఆయనకు బండి లేదు. ఇద్దరి కిద్దరు కొట్లాడి, కొట్లాడి ఆఖరుకి తన్నుకున్నారు. నీ బండికి ఎంత కిరాయి, నా ఎడ్లకు ఎంత కిరాయి అని తన్నుకున్నారు. ఆయన బండి కొనలేదు, ఈయన ఎడ్లు కొనలేదు. అందుకే ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్యకు బండి లేదు. కాని పొద్దున్న దాకా పంచాయతీ పెట్టుకున్నారు అన్నట్లుంది తప్ప, నిన్న, ఈ రోజు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన వెడల్పు చేయడం వల్ల కింద ఉన్నటువంటి రైతులకు రైపేరియన్ రైట్సు పోతుందని, లేదా పోవడం లేదనే దానిలో సందేహాలు ఉన్నాయి. దీనిని నివృత్తి చేయ వలసిన బాధ్యత ఉంది. ఎవరికీ హాని లేదనే విషయం స్పష్టం చేయాలి ఇది జరగకుండా నివృత్తి చేయాలి. ఇది టెంపరరీగా అయినా ఈ విషయం ఆలోచించండి. సిద్ధేశ్వరం గురించి, ఆ విధమైన ఆలోచన రావద్దు. 170 జీవోకు సంబంధించి ఖచ్చితంగా రద్దు చేసి, ఏదైనా సరే రద్దు చేయాలి. అబెయెన్సులో పెట్టండి. వాస్తవిక పరిస్థితులను తేల్చండి. ఎవరికీ లొయర్ రైపేరియన్ రైట్సుకు ఇబ్బంది లేదని చెప్పండి. ఎక్స్‌పర్ట్సుతో ఒపీనియన్ తీసుకోండి. ఆల్ పార్టీలను పిలిచి, వారి ఒపీనియన్ పరిగణన లోకి తీసుకోండి. దానితో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

ఇప్పటికే మేము ఒకటి మనవి చేసేది, మహబూబు నగరు జిల్లా, నల్గొండ జిల్లా తెలంగాణాలో అన్యాయానికి గురి అయ్యాయని, ఈ ఎడమ గట్టు కాల్వ నుంచి లక్షలాది ఎకరాలకు నీరు ఇస్తామని అన్నారు లిఫ్టులను పెడితే. ఆ లిఫ్టులు ఒక్కరోజు నడవలేదు. లక్ష ఎకరాలకు లిఫ్ట్ ఉంటే ఎప్పుడైనా 20 వేల ఎకరాలకు మించి పారలేదు సార్. మాకు ఇవ్వండి. మీరు సొరంగ మార్గాన్ని పూర్తి చేసి ఇవ్వండి. దానితో బాటు మీరూ నీరు తీసుకోండి.

వరద నీరు వచ్చినపుడు సముద్రంలోకి పంపాలని ఎవరు చెబుతున్నారు? సముద్రంలోనికి పంపడానికి అనేక రకాల కారణాలున్నాయి. ఇంకొకటి, మరొకటి, మరొకటి. ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడ్డాయి. మీరు ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నా మంటున్నారు. ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు? ఈ రకమైన ఆలోచన ఉండాలా వద్దా? అన్ని ప్రాంతాలను సమ దృష్టితో చూసి, అన్ని ప్రాంతాలకు ఇబ్బందులు లేకుండా మన పరిస్థితులు ఉండాలా వద్దా ఇది ఆలోచించుకోండి. మీరు వన్‌సైడెడ్‌గా వెళ్లడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. ఇదేదో పద్ధతిలో ఎవరి మీదో ఒకరి మీద పోతే కాదు.

దయచేసి ఒకసారి జీవోను తమరు చూడండి. ఆ జీవోలో ఏముంది? ఈ జీవోలో ఏ రకంగా చూసినా క్లారిటీ లేదు. మట్టిపని చేయడం కోసం 66 కిలోమీటర్ల పైచిలుకు - Excavation of canal including lining from Gorakallu to Owk of 66.00 km. length - Rs. 702.75 crores - _ నేను ఎందుకంటున్నాను, ఇన్ని కోట్లు ఒక దగ్గర పెట్టడం నుంచి మనకు బడ్జెటు ఎలొకేషను ఎంత ఇచ్చామో తెలుసు. ఒకసారి ఇన్నికోట్లు ఇవ్వలేరు. వెయ్యి క్యూసెక్కు కంటే వాటర్ శ్రీశైలం నుంచి నీరు రావని మీరే చెబుతున్నారు. ఎందుకోసం? ఇవన్నీ పూర్తి చేసిన తర్వాత దానిని కూడా తీసుకోండి. దీనిని తీసుకోవడం వల్ల రాయలసీమ అంటే మీ ఒక్కరికే ప్రేమ అన్నట్లు. మాకు వ్యతిరేకతా? ఇతిర ప్రాంతాల మీద మీకు వ్యతిరేకతా? అన్ని ప్రాంతాలను సమ దృష్టితో ఉన్నాయి అన్నారు. ఈ జీవోలో క్లారిటీ లేదు. ఈ జీవో అన్ని రకాలుగా, అన్ని కోణాల నుంచి ఆలోచించబడలేదు. అందుచేత ఈ విషయాలన్నింటినీ ఆలోచించవలసిన అవసరం ఉంది. తర్వాత, ఈ స్టేట్‌మెంటుకు సంబంధించి తమరిద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఈ స్టేట్‌మెంటులో కూడా ఏదైతే సభ్యులం అందరం వ్యక్తం చేసినటువంటి లొయర్ రైపేరియన్ రైట్సు దెబ్బ తినకుండా ఉంటాయని ఏమైనా గ్యారంటీ ఉందా? లొయర్ రైపేరియన్ రైట్సు దెబ్బ తినవు, ఇంతవరకూ మాత్రమే నీళ్లు పోతాయని చెప్పి ఎక్కడైనా ఉందా? ఎం.పి. గారు లోలెవల్లో ఉన్నపుడే శ్రీశైలంలో గేట్లు లేపారు. మీరు అరాచక వేత్తలు కానేకారు. అహింసావాదులు అనడానికి నేను ఎన్నడూ కాదనను. కానీ మరి ఇప్పుడిదంతా చూసిన తర్వాత జరుగుతుందా?

నేననేది ఏమంటే, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మీరు ఇచ్చిన స్టేట్మెంట్లో కూడా క్లారిటీ రాలేదు. అందుకనే నాగార్జున సాగర్, ఎస్ఎల్బిసి గాని, ఇతర వాటికి గాని, డెల్టాకు ఇబ్బంది రాలేదని మీరు చెప్పడానికి వీలు లేదు.

దయచేసి, మళ్లీ ఒకసారి ఆలోచించండి. వీటిలో భేషజాలకు పోవలసిన అవసరం లేదు ముఖ్యమంత్రి గారూ. దీనిలో లోయర్ రైపేరియన్ రైట్సు దెబ్బ తినడం లేదని, క్లారిటి రావడానికి చూడండి. ఎక్స్పర్ట్సుతో మీటింగు పెట్టండి. ఆల్పార్టీలతో మీటింగు పెట్టండి. ఈ జీవో 170కి సంబంధించి అబెయెన్సులో పెట్టి, ఇవన్నీ చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాజక్టులు చేస్తుందని పేరు వచ్చింది. ఎటు బడితే అటు ఇబ్బందులు రాకుండా ఉండటం కోసం ఒక మంచి క్లారిటీ రావడం కోసం రాష్ట్ర ప్రజలందరికీ ఒక మంచి మెసేజ్ ఇవ్వడం కోసం ఆ రకమైన ఆలోచన చేయండి. కాని దీనిని ఆసరా చేసుకుని, పులిచింతల చూస్తే ఒకాయన కట్టాలంటారు, ఒకాయన వద్దంటారు, నల్గొండ జిల్లా మునుగుతుందంటారు. పులిచింతల గాని మరొకటి గాని, మేము చెప్పేది ఒకటే. సిపిఎం పార్టీ ఆ రోజు నుంచి, ఈ రోజు వరకూ ఒకే విధంగా క్లియర్కట్ స్టాండ్తో ఉంది. ఎక్కడైనా సరే, నీరు సముద్రం పాలు కాకూడదు. ఆ రోజే మా మహా నాయకుడు, మహానుభావుడు సుందరయ్య గారు ఆంధ్రదేశం మొత్తం సమగ్రమైనటువంటి నీటి పారుదల ఏ విధంగా చేయాలి, అణువు అణువు ప్రతి ఎకరాకు నీరివ్వడానికి వీలుందని అన్నారు. ఆ రోజే సమగ్రమైన నీటి కోసం ఒక పెద్ద డాక్యుమెంటు మన ముందు పెట్టారు. మీరు ఆలోచిస్తే ఆలోచించండి . ఆయన నీరు సముద్రం పాలు కావద్దని ఏనాడో చెప్పారు. ఇంత సుదీర్ఘమైన ఆలోచన, అనుభవంతో ఆయన చెప్పారు. అంతే తప్ప ప్రాజెక్టులకు సంబంధించి కట్టిస్తూవుంటే ఇక్కడ మా తెలంగాణాకు అన్యాయం జరుగుతోందనో, అక్కడ మా ఆంధ్రకు అన్యాయం జరుగుతోందనో కాదు.

నిన్న రాయలసీమ పోరాటహక్కుల నాయకులు ఆ టీవీ చూస్తూ వుంటే నాకు కళ్లు మూతలు పడ్డాయి. మొన్నటి దాకా ఇటుపక్కన ఉండి, అంటే చంద్రబాబు నాయుడు పక్కన ఉండి, ఇప్పడు రాయల సీమ హక్కులకు భంగం కలిగితే నేను ఊరుకోను ఊరుకోను ఉరిపెట్టుకుంటాను అనే మాటలు మాట్లాడుతున్నాడు. ఏడ, ఎప్పుడు ఉన్నాడో తెలియదు. ఇదేమిటి సార్? ఆయన నిన్నటి దాకా ఎక్కడ ఉన్నాడు? ఈ రకమైన ఈ హక్కుల పోరాట కమిటీతో రాయల సీమ హక్కులు, తెలంగాణా హక్కులు, ఆంధ్ర హక్కులు వేరే వేరే కాదు. సమైక్య ఆంధ్రలో రైపేరియన్ రైట్సు, అన్ని రకాల హక్కులు ఉన్నాయి. మనకు ఉన్నటువంటి హక్కులను గురించి ఒకసారి దయచేసి, నికర జలాలకు, మిగులు జలాలకు హాని కాకుండా కేటాయించిన నీళ్లకు ఇబ్బంది కలగకుండా దెబ్బ తీసే విధంగా లేకుండా ప్రభుత్వం వ్యవహరించాలని, ఇది వన్సైడెడ్గా ఉన్నదనే పరిస్థితి కాకుండా చేయాలి. ఇంత రాద్ధాంతం జరిగిన తర్వాత పోతిరెడ్డిపాడు రెగ్యులేటరుకు సంబంధించి, అన్ని రకాలుగా ఆ జీవోను అబేయన్సులో పెట్టి , ఎక్స్పర్టుల ఒపీనియన్, ఆల్ పార్టీల ఒపీనియన్ తీసుకుని, పనులు నిర్వహించండి. రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేయండని చెప్పి, తమ ద్వారా మనవి చేస్తూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 04.30 PM today.

(The House then adjourned at 01.48 PM to meet again at 04.30 PM)

(సభ సాయంత్రం 4.30 నిమిషములకు మరల సమావేశమైనది)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

SRI Y. RAMAKRISHNUDU: Sir, I am on Point of Order under Rule.93. అధ్యక్షా, రూల్.93 ప్రకారం ఎక్స్‌పెండిచర్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు ఏ బిల్లుకు అయినప్పటికీ ఫైనాన్షియల్ మెమొరాండం తీసుకురావలసిన అవసరం ఉంటుంది. ఈ బిల్లులోని క్లాజ్-12, సబ్‌క్లాజ్-5లో మనం ఎవరైతే ఎక్స్‌పర్ట్స్‌ను అపాయింట్ చేస్తామో వారు మీటింగ్స్‌కు అటెండ్ అవుతున్నప్పుడు టి.ఎ., డి.ఎ. ఎలవెన్స్ పే చేయాలనేది మెన్షన్ చేశారు. అయినప్పటికీ ఫైనాన్షియల్ మెమొరాండం అనేది ఈ బిల్లుకు ఎటాచ్ చేయలేదు. అందుచేత ఈ బిల్లును మనం కన్‌సిడరేషన్‌లోనికి తీసుకోవటానికి వీలుపడదు. ఫైనాన్షియల్ మెమొరాండం ఉంటే తప్ప వీలుపడదు. Rule is very clear. Kaul and Shakdar is very clear. Whenever expenditure is involved from the government exchequer, financial memorandum should be attached to the Bill. In the absence of the financial memorandum, the Bill cannot be taken. This is my objection.

MR. SPEAKER: The financial memorandum is needed as per the rule provision. But, let the Minister concerned be permitted to move the Motion and during the course of the explanation, the same may be furnished.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇంట్రడక్షన్ స్టేజ్‌లోనే అబ్జక్ట్ చేయాలి. ఇంట్రడక్షన్ స్టేజ్‌లో అవసరం లేదని వదిలేశాము. కన్‌సిడరేషన్ స్టేజ్‌లోనైనా ఫైనాన్షియల్ మెమొరాండం ఇవ్వకుండా రూల్స్‌కు వ్యతిరేకంగా చేస్తే మంచిది కాదు. దానికి పంచాయితీరాజ్ మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. ఆయన సమాధానం చెప్పలేకపోతే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారిని సమాధానం చెప్పమనండి.

MR. SPEAKER: Financial implication will be informed during the course of the discussion.

శ్రీ కె. రోశయ్య: మామూలుగా ఒక చట్టం తీసుకువస్తే ఆ చట్టాన్ని అమలుచేసే సందర్భంలో బడ్జెటరీ ఎలొకేషన్స్ పెంచవలసి వచ్చినా లేదా తగ్గించవలసి వచ్చినా గౌరవనీయులు రామకృష్ణుడుగారు చెప్పినట్లుగా తప్పకుండా ఫైనాన్షియల్ మెమొరాండం ఎటాచ్ కావాలి. కాని ఇది ఉన్నటువంటి బడ్జెట్ పరిధిలోనే ఉంటుంది. ఇదివరకు సమావేశానికి హాజరైనవారికి టి.ఎ., డి.ఎ. ఇచ్చేవారు, కాకపోతే కాంపోజిషన్ మారుతుంది. దానికి ఎడిషనల్ బడ్జెట్ ప్రొవైడ్ చేయవలసిన అవసరం లేదు. ఆ ఉద్దేశ్యంతోటే ఫైనాన్షియల్ మెమొరాండం ఎటాచ్ చేయలేద తప్ప ప్రక్కదారి పట్టించటానికో, మరొకటో కాదు. చట్టంపట్ల, నిబంధనలపట్ల గౌరవం ఉంది. బడ్జెట్‌నుండి ఎడిషనల్ ఎలొకేషన్ లేదు. ఉన్నటువంటి దానినే సరిపుచ్చుకుంటారు.

SRI Y. RAMAKRISHNUDU: It is not satisfactory. I think you are also not satisfied. బడ్జెట్ ఎలాట్‌మెంట్‌కు బిల్లుకు సంబంధం లేదు. అవి ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. అట్లా అయితే ఏ బిల్లుకు ఫైనాన్షియల్ మెమొరాండం అవసరం లేదు. Kaul and Shakdar is very clear. ఏ బిల్లు పెట్టినప్పటికీ ఆ బిల్లులో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉన్నట్లయితే, that may be met either from the new budget or from the within budget, బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ఎక్కడైనా ఎక్స్‌పెండిచర్ ఇంకర్ అయిన ట్లయితే ఆ ఎక్స్‌పెండిచర్ ఇక్కడ మెన్షన్ చేయాలి. ఎక్స్‌పర్ట్స్, ఎమ్.ఎల్.ఎ.లు, మిగిలిన సభ్యులందరూ వెళుతూంటారు కాబట్టి వారికి టి.ఎ., డి.ఎ. ఇస్తారు. దానికి ఎంత డబ్బు ఖర్చవుతుందనేది మెన్షన్ చేయాలి. ఎక్కడనుండి మీట్ అవుతారు అనేది మెన్షన్‌చేయాలి. ఎక్కడనుండి మీట్ అవుతున్నారనేది that is a different question. ఆల్‌రెడి బడ్జెట్ ఉండవచ్చు, ఎడిషనల్ బడ్జెట్ తీసుకోకపోవచ్చు. దానికి, దీనికి సంబంధం లేదు. అసెంబ్లీలో బిల్లు పెట్టేప్పుడే దేనికి ఎంత ఖర్చవుతుంది, ఇయర్లీ ఎంత ఉంటుంది, రికరింగ్ ఎక్స్‌పెండిచర్ ఎంత ఉంటుంది, కరెంట్ ఎక్స్‌పెండిచర్ ఎంత ఉంటుందనేది మెన్షన్‌చేస్తూ బిల్లుతోపాటు ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఎటాచ్ చేయాలి. That is the rule.

MR. SPEAKER: I have made it very clear.

SRI Y. RAMAKRISHNUDU: It is not correct. Let us go in the right way.

SRI K. ROSAIAH: "Practices and Procedure of the Parliament" by G.C. Malhotra, page No.533, "Financial Memorandum to Bills involving expenditure. A Bill involved expenditure from the Consolidated Fund of India is required to be accompanied by a Financial Memorandum which outlines the budget on which the expenditure is likely to be involved. " అధ్యక్షా, ఇది కన్‌సొలిడేటెడ్ ఫండ్‌నుండి కాదు అనేది స్పష్టంగా చెబుతున్నాను. వారికి ఎలొకేట్ చేయబడిన బడ్జెట్‌నుండి మీట్ అవుతాము తప్ప కన్‌సొలిడేటెడ్ ఫండ్‌నుండి మీట్ అవ్వటంలేదు. I think and I feel that Financial Memorandum is not very essential here for this very particular case.

SRI Y. RAMAKRISHNUDU: This is not correct.

MR. SPEAKER: Can you please quote the rule.

శ్రీ వై. రామకృష్ణుడు: రూల్.93 క్వోట్ చేశాను. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్స్‌గారు క్వోట్ చేసినదే నేను క్వోట్ చేశాను. కన్‌సొలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ది స్టేట్‌నుండి ఒక్క పైసా ఇన్‌వాల్వ్ అయినప్పటికీ దానికి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఉండాలని స్పష్టంగా ఉన్నది. జిల్లాపరిషత్, మునిసిపాలిటీలు వారివారి ఫండ్స్‌నుండి వారు మీట్ అవుతారు. వాటికి అవసరం లేదు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీస్ కలెక్టర్ లేక ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వింగ్‌నుండి కాని ఎక్స్‌పెండిచర్ మీట్ అవుతారు. ఇది కన్‌సొలిడేటెడ్ ఫండ్‌నుండే వెళుతుంది. ఆ ఎమౌంట్ ఎంత ఖర్చవుతుందో దానిని మెన్షన్‌చేయాలి. This amount should come from the Consolidated Fund of the state.

SRI K. RAMULU: Sir, as far as Mr. Ramakrishnudu is concerned, he is right, and the Legislative Affairs Minister has also rightly answered to it.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, కొమిరెడ్డి రాములుగారు ఇద్దరూ కరెక్ట్ అంటున్నారు. ఎవరు కరెక్టో అర్థంకావటంలేదు.

SRI K. RAMULU: His objection is correct and the explanation is perfect.

శ్రీ కె. రోశయ్య: సమస్య చాలా సింపుల్. ఇదివరకు ఉన్నటువంటి ప్లానింగ్ బోర్డ్ కాన్‌స్టిట్యూషన్ మారిపోతుంది తప్ప, కాంపోజిషన్ మారిపోతుంది తప్ప క్రొత్తగా బోర్డ్ క్రియేట్‌చేయటం, ఎడిషనల్‌గా ఎక్స్‌పెండిచర్ ఇంకర్ అవ్వటం లేదు. ఆ మార్పులకు ఎడిషనల్‌గా ఎక్స్‌పెండిచర్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు. Instead of 'X', 'Y' అని పెడుతున్నాము. దీనికి ఎడిషనల్‌గా ఎటువంటి ఎక్స్‌పెండిచర్ అవుతుంది? అందువలన there is no necessity for the Financial Memorandum. రామకృష్ణుడుగారికి స్పీకర్‌గా, ఫైనాన్స్ మినిష్టర్‌గా రెండు పాత అనుభవాలూ ఉన్నాయి. ఆ రెండింటినీ జోడించి ఏదో ఒక అబ్జక్షన్ రెయిజ్ చేస్తున్నారు తప్ప ఇది sustainable objection కాదు. దీనికి Financial Memorandum అవసరం లేదు.

శ్రీ పై. రామకృష్ణుడు: మీరు నిర్ణయం తీసుకోండి. It is definitely a sustainable objection. 'కాదు' అని ఓవర్‌రూల్ చేయటం కరెక్ట్ కాదు. రూల్‌లో క్లియర్‌గా చెప్పారు. ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ ఎక్కడా చెప్పలేదు. Expenditure incurred అని మాత్రమే అన్నారు. మరొక విషయం ఏమిటంటే బిల్లు ఏ బిల్లు అయినప్పటికీ అది అసెంబ్లీకి వచ్చే బిల్లు అని మాత్రమే చెప్పారు తప్ప మరొకటి చెప్పలేదు. అట్లా అయితే చాలా బిల్స్‌కు అవసరంలేదు. అన్నీ క్రొత్త బిల్స్ రావు. ఏ బిల్ ప్రవేశపెట్టినప్పటికీ ఇది వర్తిస్తుంది. క్లాజ్-12, సబ్‌క్లాజ్-5లో క్లియర్‌గా ఉన్నది. 'ఎక్స్‌పర్ట్స్' అనేది క్రొత్తగా ఇన్‌కార్పొరేట్ చేశారు. ఇంతకుముందు ఉండే బాడీ కాంపోజిషన్‌లో ఎక్స్‌పర్ట్స్ ఎవరూ లేరు, ఇప్పుడు క్రొత్తగా ఇన్‌కార్పొరేట్ చేశారు.
సా.4.40

శ్రీ పై. రామకృష్ణుడుః అధ్యక్షా, RULE 12 (5) is very very clear. వీళ్లే కాకుండా మామూలుగా ఎగ్జిస్టెన్స్‌లో వున్న బాడీని చూస్తే ఎమ్ ఎల్ ఏస్ అటెండ్ అయితే వారికి పే చేస్తున్నారు. ఒకవిధంగా అలాంటిది తీసుకున్నప్పటికి కూడా ఇప్పుడు ఎగ్జిస్టెన్స్‌లో వున్న మెంబర్స్ కు ఇప్పుడు అడిషనల్‌గా ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి పెట్టారు. అంటే వీళ్లకు అడిష నల్ ఎక్స్‌పెండిచర్ వస్తుందా లేదా అనేది క్లారిఫై చేయాల్సిన అవసరముంటుంది.అందుచేత ఏ ఎక్స్ పెండిచర్‌కు సంబంధించి కాని, అడిషనల్ ఎక్స్ పెండిచర్‌కు సంబంధించి కాని బిల్లు హౌస్‌లోకి వచ్చినప్పుడు దానికి సంబంధించి ఎంత ఎక్స్‌పెండిచర్ అవుతుందన్న విషయాన్ని చెప్పడమనేది సందర్భం అధ్యక్షా. మేము చెప్పం అంటే దటీజ్ డిఫరెంట్ థింగ్. దానిపై తమరు రూలింగ్ ఇచ్చినా మాకు అబ్జెక్షన్ లేదు.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, రూల్ 93 వారు బాగా చదివి వచ్చారు. నేను కూడా ఒక సారి తమరికి చదివి వినిపిస్తాను. Every Bill involving expenditure shall be accompanied by a Financial Memorandum. అధ్యక్షా, ఇక్కడ నుండి వినాలి. "which shall invite particular attention to the Clauses involving expenditure and shall also give an estimate of the recurring and non-recurring expenditure involving in case the bill is passed into the law. అడిషనల్‌గా ఫైనాన్షియల్ ఎక్స్‌పెండిచర్ ఇంత అని వుంటే తప్ప ఇది వుండి తీరాలి అని కాదుఅధ్యక్షా. To the classes involving the recurring and non-recurring expenditure. కాబట్టి ఈ రెండూ ఇన్వాల్వ్ అయ్యింది లేదు అధ్యక్షా.

శ్రీ పై. రామకృష్ణుడుః I am advising the Government not to justify the case. ఎందుచేత అంటే అది రాంగ్ కేస్ అని జస్టిఫై చేసుకోవడం కాదు అధ్యక్షా. ఒకె తమరు రూలింగ్ ఇస్తే కూర్చుంటాము. మాకు అబ్జెక్షన్ లేదు అధ్యక్షా. రూల్‌లో క్లియర్‌గా వుంది. అందుచేత నేను చదివి వినిపించాను. అదే కాకుండా ఎగ్జిస్టెన్స్ బాడీకి నలుగురు ఎక్స్‌పర్ట్స్‌ని అధికంగా మెంబర్స్‌గా పెడుతున్నారు. ఇంతకుముందున్న బాడీలో వీళ్లు లేరు కాబట్టి ఇది అడిషనల్ ఎక్స్‌పెండిచర్ క్రిందికివస్తుంది. ఇందాకేమో బడ్జెట్‌లోఇచ్చారు ఎక్స్‌పెండిచర్ అన్నారు. కాబట్టి అధ్యక్షా, I hope that your ruling should be in a right way.

మిస్టర్ స్పీకర్: You have made your point clear. Financial Memorandum has to be accompanied whenever any expenditure is involved. Rule is also very clear. Now the ambiguity is that the Government feels that there is no additional expenditure involving while taking up this being into consideration. Anyhow, I will examine it thoroughly and I will give my ruling tomorrow. Now let us go ahead with the motion.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇది సందర్భం కాదు అధ్యక్షా, till then let it be put off. ఎనీవే యువర్ రూలింగ్ ఈజ్ పెండింగ్. రూలింగ్ పెండింగ్‌లో వుండగా బిల్ పాస్ చేయడం సమంజసం కాదు. అందుచేత రేపు ఇవ్వండి రూలింగ్. రేపు ఆ స్టేట్‌మెంట్ పెట్టమనండి. రేపు స్టేట్‌మెంట్స్ పెట్టిన తరువాత మనం కన్సిడరేషన్‌కు తీసుకుందాము.

మిస్టర్ స్పీకర్: I will go through the rule.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడు గారిని నాకు ఒక రోజు టైం ఇవ్వమనండి. వారి కాలంలో ఫైనాన్షియల్ మెమోరాండంలు లేకుడా పాస్ చేసిన బిల్స్‌ని నేను రేపు తీసుకొచ్చి వారికి అప్పగిస్తాను.

శ్రీ వై. రామకృష్ణుడు: లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారిని రేపు గాని, ఎల్లుండి గాని పెట్టమనండి. రేపైతే నేను ఉండడం లేదు. ఎల్లుండి ఈ బిల్లులన్నీ తీసుకురమ్మనండి. ఫైనాన్షియల్ మెమోరాండంలు లేకుండా ఏ బిల్లులైతే పాస్ చేశారో వాటి గురించి వుయ్ విల్ డిస్కస్ ఇన్ డిటెయిల్. అందుచేత రూలింగ్ పెండింగ్‌లో వుండగా ఇది చేస్తే ఒక బ్యాడ్ ప్రిసిడెంట్ అవుతుంది అధ్యక్షా. ఎల్లుండి తీసుకోవచ్చు. తప్పేమీ లేదు. లేకపోతే రేపుపెట్టండి. నేను లేకపోయినా మావాళ్లు పార్టిసిపేట్ చేస్తారు.

MR.SPEAKER: I have made it very clear and the Government has also gone on record stating that there is no additional financial expenditure is involving while taking into consideration of the Bill. Therefore, a copy of the Financial Memorandum is not required, which you are quite aware.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నా సబ్మిషన్ ఒకటే. బి ఎ సి లో అందరూ వున్నారు. రోజుకు ఐదు బిల్లుల చొప్పున పాస్ చేస్తే తప్ప గవర్నమెంట్ తెచ్చిన ఆర్డినెన్స్‌లను రీప్లేస్ చేయడం సాధ్యం కాదని క్లియర్‌గా చెప్పాం. నిన్న ఐదింటికి గాను మూడు బిల్లులు మాత్రమే పాస్ చెయ్యగలిగాం. మిగతా రెండు బిల్లుల విషయంలో టైం అయిపోయిందని అందరూ ఫీల్ అయితే వాయిదా పడ్డాయి. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ బిల్లును పాస్ చేద్దాం. ఒకవేళ నేను చెప్పిన మాట కరెక్ట్ కాదు ఫైనాన్షియల్ మెమోరాండం వుండాల్సిందే అంటే we will give that later on and the same may be accepted.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారూ, దయచేసి కూర్చోండి. I have made it very clear and the Government has also gone on record stating that there is no additional financial expenditure is involving while taking into consideration of the Bill. Therefore, a copy of the Financial Memorandum is not required, which you are quite aware.

శ్రీ కె. రోశయ్య: సర్, పాస్ చేయవలసిన చాలా బిల్లులువున్నాయి. ప్రతి బిల్లుకు ఇంత అని టైం ఫిక్స్ చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: I am coming to it. I have already stated that I will examine it and the Minister for Finance has also made it clear that there is no additional financial expenditure is involved in passing the Bill. Therefore, they did not enclose the copy of the Financial Memorandum. Therefore, I request the Members to kindly cooperate with the Chair in passing the Bills.

SRI Y.RAMAKRISHNUDU: I will leave it to the Chair.

### ప్రభుత్వ బిల్లు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల బిల్లు

### ( 2005, ఎల్.ఎ.బిల్ నెం.14 )(ఆమోదించబడినది)

SRI J.C.DIWAKAR REDDY: Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh District Planning Committee Bill, 2005 be taken into consideration"

MR.SPEAKER: Yes, Motion moved and now the discussion on the Bill.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, డిబేట్ జరిగే ముందు మంత్రి గారిని ఇప్పుడున్న బాడీకి, కొత్త బాడీకి వున్న డిఫరెన్స్ ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: సర్, ఈ బాడీలో 30 మంది సభ్యులుంటారు. జిల్లా పరిషత్తుల విషయంలో అయితే 24 మంది సభ్యులు జడ్‌పిటిసిలు కాని లేకపోతే మునిసిపాలిటీలైతే కౌన్సిలర్స్ కాని వుంటారు. అందులో ముగ్గురు ఎక్స్‌పర్ట్స్‌ని గావర్నమెంట్ నామినేట్ చేస్తుంది. ఒకరేమో మైనారిటీ, ఒకరేమో జిల్లా కలెక్టర్, ఇంకొకాయన జడ్ పి ఛైర్మన్. దీనికి జడ్‌పి ఛైర్మన్ ఛైర్మన్‌గా వుంటారు. కలెక్టర్ కార్యదర్శిగా వుంటారు. గ్రామ పంచాయతీలురాబోయే సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించిన ప్లాన్స్‌ను ప్రిపేర్ చేసి సంబంధిత మండల పరిషత్తులకు, జిల్లాపరిషత్తుకు పంపిస్తారు. జిల్లా పరిషత్తు వాటినన్నిటినీ కన్‌సాలిడేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తుంది. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వంలో వాటిలో ఏయే కార్యక్రమాలు చేపట్టాలో, ఏయేకార్యక్రమాలు అవసరం లేదో వాటన్నిటినీ సరిదిద్ది అందులో అవసరమైతే తీసి వేయడం లేదా ఇన్‌క్లూడ్ చేయడం కోసం దీనిని పెట్టబోతున్నాము.

సా 4.50

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇందులో మొదటి విషయం – ఈ సెషన్‌కు సంబంధించి అసెంబ్లీ మీట్ కావడానికి 13.9.2005 నాడు నోటిఫికేషన్ ఇష్యూ చేశారు. ఈ ఆర్డినెన్స్‌ను 11.9.2005 నాడు ఇష్యూ చేశారు. అంటే 11 వ తారీఖు నాటికే అసెంబ్లీ సమ్మన్ చేస్తున్నట్లుగా ప్రభుత్వం దగ్గర, మీదగ్గర, అదే విధంగా గవర్నర్‌గారి దగ్గర సమాచారం ఉండే ఉంటుంది. అసెంబ్లీ సమ్మన్ చేస్తున్నామని తెలిసి కూడా ఈ ఆర్డినెన్స్‌ను ఇష్యూ చేయడం సమంజసం కాదు. ఈ బిల్లులో అర్జెన్సీ కూడా ఏమీ కనబడడం లేదు. రాజ్యాంగపరంగా గవర్నర్‌గారు స్యాటిస్‌ఫై అయ్యారంటే అది వారి ఇష్టం . అయినప్పటికీ అది సందర్భం కాదు. అసెంబ్లీ సమ్మన్ చేస్తున్నపుడు, డైరెక్ట్‌గా బిల్లును హౌస్‌లో ఇంట్రడ్యూస్ చేసుకోవడానికి ప్రభుత్వానికి అవకాశం ఉన్నపుడు, అసెంబ్లీ సమ్మన్‌కు సంబంధించి నోటిఫికేషన్ ఇష్యూ చేయడానికి కేవలం రెండు రోజుల ముందు ఈ ఆర్డినెన్స్‌ను జారీ

చేయడమన్నది మంచి పద్ధతి కాదు. పైగా ఈ బిల్లు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో వుంది. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అవసరం లేదు, 2003 లోనే ఈ చట్టం వచ్చినప్పటికీ ఇప్పటి వరకూ ఏ యాక్టివిటీస్ కూడా దీని క్రింద జరగలేదు. మీటింగులు జరగలేదు, కాంపోజిషన్ జరగలేదు, కమిటీలు కానిస్టిట్యూట్ కాలేదు, ఏ డెసిషన్ కూడా తీసుకోలేదు. ఆ చట్టం వచ్చిన తర్వాత మీటింగ్స్ జరిగి ఉంటే, ఆ మీటింగులలో ఏవైనా నిర్ణయాలు తీసుకుని ఉంటే, ప్లాన్స్ తయారు చేసి ఉంటే వాటిని ర్యాటిఫై చేసుకోవడానికి ఈ బిల్లుకు రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వడానికి అవకాశం ఉండేది. అలాంటి అవసరం, సందర్భం లేకుండానే బిల్లును రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో తీసుకరావడంలో అర్థం ఏమిటో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. రెండో విషయం – ముఖ్యంగా కంపోజిషన్. రాజ్యాంగంలోని ఆర్టికిల్–243 జడ్(డి) ప్రొవిజో క్లియర్‌గా ఉంది. ఈ ప్రొవిజోను ఒకసారి చూడాలి. "Provided that not less than 4/5th of the total number of members of such committee shall be elected by, and from amongst, the elected members of the Panchayat at the district level and of the municipalities in the district in proportion to the ratio between the population of the rural areas and of the urban areas in the district" అని ఉంది. ఇందులో రెండు, మూడు వర్డ్స్ చాలా ఇంపార్టెంట్. ఎందుకంటే ఈ ప్రొవిజో యొక్క స్పిరిట్‌ను మనం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఏర్పాటు చేస్తున్న కమిటి యొక్క కంపోజిషన్ 30 మంది మెంబర్స్‌తో ఉంటుందని చెప్పారు. ఆ మెంబర్స్‌లో తప్పకుండా 4/5 వంతు మంది స్థానిక సంస్థలకు ఎన్నుకోబడిన వాళ్లుండాలి. కమిటీలో స్పెషల్ ఇన్వైటీస్ ఉండాలని ఆర్టికిల్‌లో ఎక్కడా చెప్పలేదు. స్పెషల్ ఇన్వైటీస్‌గా ఎంఎల్‌ఏ లు, ఎంపిలు, మేయర్స్, మున్సిపల్ ఛైర్మన్లు, భవిష్యత్తులో ఒకవేళ రావడానికి అవకాశం వుంటే ఎంఎల్‌సి లను కూడా వేశారు. దీని ప్రకారం స్పెషల్ ఇన్వైటీస్ కంపోజిషన్‌లో తప్పకుండా వస్తారు. ప్లానింగ్ ప్రిపరేషన్‌లో వీరి పాత్ర తప్పకుండా ఉంటుంది. రాజ్యాంగం యొక్క 73 వ సవరణ ఇంపార్టెన్స్ గాని, ఈ ఆర్టికిల్ యొక్క ఇంపార్టెన్స్ గాని చూస్తే, ఇండిపెండెంట్ బాడీని పూర్తిగా డీసెంట్రలైజ్ చేసి హైయర్ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం . ఇప్పటికే జిల్లాపరిషత్తులలో ఎంఎల్ ఏ లు, ఎంపిల జోక్యం అధికంగా వుందనే భావన మనకుంది. అదే విధంగా డిడిఆర్‌సి లలో కూడా ప్యారలల్ ఆబ్లిగేషన్స్ వున్నాయనేఅర్థం వచ్చింది. అందుచేత డీసెంట్రలైజేషన్ పర్‌ఫెక్ట్‌గా జరగాలనుకున్నపుడు ఇటువంటి బాడీస్‌లో బయటివారు ఎవ్వరూ కూడా ఉండకూడదన్నదే ఈ ఆర్టికిల్ స్పిరిట్. పది మంది ఉంటే అందులో 4/5 వంతు, అలాగే 30 మంది ఉంటే అందులో 4/5 వంతు మంది ఎలెక్టెడ్ బాడీస్ నుంచి ఉండాలి. కాని ఇక్కడ ఎలెక్టెడ్ బాడీస్ యొక్క మెంబర్స్ కంటే ఎక్కువగా ఎంఎల్‌ఏ లను, ఎంపి లను వేస్తున్నారు. ఉదాహరణకు మా జిల్లాలో 21 మంది ఎంఎల్‌ఏ లు, ముగ్గురు ఎంపిలు, మున్సిపాలిటీస్, కార్పోరేషన్స్‌కు సంబంధించి మేయర్లు, ఛైర్మన్లు ఎనిమిది మంది వున్నారు . అన్నీ కలుపుకుంటే వీళ్లే 30 మంది అవుతున్నారు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలో 30 మంది సభ్యులుంటారు, అంటే ఆ 30 కు ఈ 30 ఇంచుమించు బీటవుట్ చేసే పరిస్థితి వుంది. ఈ ఆర్టికిల్‌ను అండర్‌మైన్ చేసే విధంగా ఈ కంపోజిషన్ తయారుచేశారన్నది నా అభియోగమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ఆర్టికిల్ యొక్క ప్రధానోద్ధేశ్యమేమంటే, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలో లోకల్ బాడీస్ నుంచి ఎలెక్ట్ అయిన మెంబర్స్ ఎక్కువగా ఉండాలని. కమిటీలో గల మొత్తం మెంబర్స్‌లో వీళ్లు 4/5 వంతు ఉండాలి. వాళ్లే ప్రిపరేషన్ చేయాలి, నిర్ణయాలు కూడా వాళ్లే చేయాలి. అలాగాకుండా ఎంఎల్‌ఏలు, ఎంపిలను సూపర్ పొజిషన్ క్రింద స్పెషల్ ఇన్వైటీస్‌గా పెట్టినపుడు వీళ్లందరి ప్రమేయం కూడా అందులో ఉంటుంది. రేపు సమావేశాలలో స్థానిక ఎంఎల్‌ఏ ల ముందు జడ్‌పిటిసి లు ఏమి మాట్లాడతారు? వారికి సరైన వాయిస్ లేకపోవచ్చు . వాళ్లను అండర్‌మైన్ చేసే విధంగా ఉంది. ఇది కరెక్ట్ విధానం కాదు. ప్రత్యేకంగా నామినేటెడ్ మెంబర్స్‌ను పెట్టారు కమిటీలో . వారిలో ఒకరు మైనారిటీస్ నుంచి, మరో ముగ్గురు సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ ఉంటారని చెప్పారు, మేము దీన్ని స్వాగతిస్తున్నాం, ఇది చాలా మంచిది, ఏవిధమైన అనుమానం లేదు. నలుగురిని నామినేట్ చేయడానికి స్కోప్ ఉంది కాబట్టి ఆవిధంగా చేశారు. అందులో ఎవరిని నామినేట్ చేయాలన్నది గవర్నమెంటు ఇష్టం . అయితే ఎక్స్‌క్లూజివ్‌గా లోకల్ బాడీస్ నుంచి ఎలెక్ట్ అయిన మెంబర్స్‌తో ఒక బాడీ ఉంటే బాగుంటుందన్నది నా అభిప్రాయం . అలాగాకుండా సూపర్ ఇంపోజ్‌గా బయటివారిని స్పెషల్ ఇన్వైటీస్‌గా తీసుకొచ్చి వేయడం మూలంగా కమిటి పర్పస్ సర్వ్ గాకుండా పోతుందని నా అభిప్రాయం .

శ్రీ ఎం.ఏ. గఫూర్ ః  సార్, జిల్లా స్థాయిలో ప్లానింగ్ కోసం ప్రత్యేకంగా ఒక జిల్లా సంస్థను ఏర్పాటు చేయడాన్ని మేము స్వాగతిస్తున్నాం .   ఇతర రాష్ట్రాలలో ఇటువంటి అనుభవం ఉంది.   74, 74 రాజ్యాంగ సవరణల తర్వాత  జిల్లా ప్రణాళికా మండళ్లను  రూపొందించి జిల్లా ప్రణాళికలను తయారుచేసుకోవడం  చాలా సంతోషకరం .  అయితే దురదృష్టమేమంటే, ప్లానింగ్ బోర్డ్సు ఏవైతే ఉన్నాయో వాటి నిధులకు సంబంధించి చూచాయగా చెప్పడం జరిగిందే తప్ప  ప్రభుత్వం తాను ఏమి ఇస్తుందో చెప్పడం లేదు.   ట్యాక్స్ లెవీ చేసే అధికారం ఇస్తామన్నారు.   జిల్లా స్థాయిలో ట్యాక్స్ లెవీ చేసే అధికారం ఏముంటుంది సార్? కాబట్టి మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదేమంటే, ఎప్పుడైతే జిల్లా అభివృద్ధి కోసం ప్రణాళికా మండళ్లను ఏర్పాటు చేస్తున్నారో, ఆ జిల్లా అభివృద్ధి కోసం వారు చర్చించుకుని ఆ జిల్లా యొక్క అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించుకోవడానికి అధికారాలు ఎప్పుడైతే ఆ మండళ్లకు ఇస్తున్నారో, అదే విధంగా వాటికి సంబంధించిన నిధులు కూడా బడ్జెటులో ఎలోకేట్ చేయాలి. కేరళ, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో ఆ సిస్టం ఉంది.  ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడకుండా  నేరుగా బడ్జెటు నుంచి జిల్లాపరిషత్‌లకు గాని, మండల పరిషత్‌లకు గాని , గ్రామ పంచాయతీలకు గాని  ఒక శాతాన్ని కేటాయించి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం బదలాయించే విధానం ఉంది.  ఎప్పుడైతే ఆ నిధులు వారికి చేరుతాయో, అప్పుడు ఆ నిధులను ఎలా ఖర్చు చేయాలి, ఏఏ ప్రయారిటీస్‌కు వాడుకోవాలో  వారే నిర్ణయం చేసుకోవచ్చు .  మన దగ్గర ఒక ఓవర్‌హెడ్ ట్యాంక్ కట్టుకోవాలన్నా రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు రావాలి, ఏదైనా కార్యక్రమం చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు రావాలి, ప్రతిదీ రాష్ట్ర ప్రభుత్వంతో ముడిపడి ఉంది.  మన పంచాయతీరాజ్ వ్యవస్థంతా కూడా రాష్ట్ర ప్రభుత్వ గుప్పిట్లో ఉందనాలో లేక ఏమనాలోగాని మొత్తం అధికారాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కేంద్రీకరించబడ్డాయి.  వాస్తవంగా ప్రజల అవసరాలు ఏమిటన్నది తెలుసుకోవడం లేదు.   క్రింది స్థాయిలో అవసరాలు వేరు,  పై స్థాయిలో నిర్ణయాలు  వేరుగా వున్నాయి  మండళ్ల ఏర్పాటు చేయడమన్నది సరైన చర్యే .   కాని ఆర్థిక అధికారాలు ఇవ్వకపోతే ప్రయోజనం లేదు.   మీ ప్రమేయం లేకుండా జిల్లా స్థాయిలో  వాళ్లు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి బడ్జెటు నుంచి నిధులు కేటాయించండి.   ఆరకంగా నిధులు  కేటాయిస్తే ఆ నిధులను బట్టి అక్కడ వారు ప్రణాళికలు రూపొందించుకుంటారు.   మీమీద ఆధారపడే పరిస్థితి ఉండదు.   అలాగాకుండా కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని స్యాటిస్‌ఫై చేయడానికి ఇదిగో మేము ఈ చట్టం చేశామని చెప్పుకోవడానికి మాత్రమే ఇది పనికి వస్తుందే తప్ప  ఈ చట్టం వల్ల కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు .  ఎందుకంటే ఆర్థికాధికారాలు లేకుండా ఎటువంటి కమిటీలు ఏర్పాటు చేసినా వాటి ప్రయోజనం పెద్దగా ఉండదు.

సా.5.00

24 మంది  జిల్లాపరిషత్తు మున్సిపల్   కౌన్సిలర్సు స్థాయి వేరు అవుతుంది.   జిల్లాపరిషత్తు సెగ్‌మెంట్ ఒక మండలంలో ఉంటుంది.  కౌన్సిలర్ సెగ్‌మెంట్ చిన్నగా ఉంటుంది.   దీని నుండి ఎలకేట్ చేస్తామన్నారు.   దాని వివరాలు  ఎమ్‌ఎల్‌ఏలు, ఎమ్‌పి, నలుగురు స్పెషల్ ఇన్‌వైటీస్, మేయర్లు, ఛైర్మన్లు, జిల్లాపరిషత్తు ఏ జిల్లా తీసుకున్నా 50 నుండి 60 మంది వరకు సభ్యులుంటారు. పారలల్‌గా పెడితే ఒక జిల్లా పరిషత్తు అవుతుంది .   అంతమంది ఉంటే చర్చలు ఎలా జరుగుతాయి?   నిజంగా ప్రణాళిక రూపొందించడానికి  ఇది ఉపయోగ పడుతుందా?   మరికొంత సమయం తీసుకొని ఆలోచిస్తే  మంచిది.   అధికారాన్ని కేటాయించండి.  క్రింది స్థాయిలో  ఇబ్బందులుంటే సవరించుకోవచ్చు.   ఆర్థికాధికారాలు కేటాయించమని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పల్లా వెంకట రెడ్డిః అధ్యక్షా,   స్థానిక సంస్థలకు ఎన్నికైన  ప్రతినిధులకు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు  తయారు చేయడానికి కార్యవర్గం క్రియా శీలక పాత్ర వహించడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుందని మేము భావిస్తున్నాము.   దీనిలో సంశయాలున్నాయి.  ఎన్నికైన సభ్యులు కాకుండా శాశ్వత ఆహ్వానితుల పేరుతో, మిగిలిన ఎమ్‌ఎల్‌ఏలు, ఎమ్‌పిలు, జెడ్‌పిటిసిలు అందరూ కలిసి ఒక జిల్లాపరిషత్తు మాదిరిగా ఉంటుంది.    ఎమ్‌ఎల్‌ఏలకు, ఎమ్‌పిలకు జిల్లా ప్రణాళిక తయారు చేసే దానిలో క్రియాశీలక పాత్ర ఉండక పోవచ్చు. దానికి వివరణ ఇవ్వాలి.   తయారు చేసిన ప్రణాళిక డబ్బు కేటాయింపులు తప్పనిసరిగా ఉంటే తప్ప  వీటికి ఉపయోగం లేదు.  ప్రాముఖ్యత రాదు.   ప్రణాళికకు సరిపోను నిధులు రాష్ట్ర ప్రభుత్వం  కేటాయించినప్పుడు  దీనికి సార్థకత ఉంటుంది.   ఆ విధంగా ప్రభుత్వం  ఆలోచించి ప్రణాళికా బోర్డును తయారు చేస్తే ఇది భవిష్యత్తులో జిల్లాల అభివృద్ధికి

తోడ్పడుతుంది. దీనికి వివరణ ఇవ్వాలి. మిగిలిన జడ్‌పిటిసిలను ఏరకంగా తీసుకుంటారనే సంశయం ఉంది. ఇది ఒక మిని జిల్లాపరిషత్తులాగా అయ్యే ప్రమాదం ఉంది. అది నిర్ధారణ చేసి జిల్లా ప్రణాళిక కమిటీకి పరిపుష్టి కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. నాలుగురు నామినేటెడ్ సభ్యులు నిపుణులు ఉండవలసిన అవసరం ఉంది. మిగతా ముగ్గురు నిపుణులుంటే , ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారిని నామినేట్ చేసుకుంటుంది తప్ప ఆ నిపుణులను సరిగా పరిగణనలోనికి తీసుకోవడం లేదు. దానిని పాటించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, జిల్లా ప్రణాళిక మండళ్లను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చొరవ చూపడాన్ని సపోర్టు చేస్తున్నాము. కాకపోతే గతంలో జరిగిన మిస్టేక్సు నుండి బయట పడడానికి స్థానిక సంస్థలలో అధికారాలు బదలాయిస్తేనే స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామీణ ప్రాంతాలలో నిజమైన అభివృద్ధి చెందుతాయనే భావన స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయలేదు. కేవలం వ్రాత పూర్వకంగా కాకుండా ఆచరణలో అమలు చేసే బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. కేవలం పేరు మార్చినంత మాత్రాన అధికారాలు బదలాయించకుండా వారికి నిధులు కేటాయించకుండా ఉంటే గ్రామీణ ప్రాంతాలు కానీ పట్టణ ప్రాంతాలలో కానీ కోఆర్డినేషన్ డెవలప్ చేయాలనుకుంటే ఈ సిస్టమ్ ద్వారా నిజమైన అభివృద్ధి చెందే ఆస్కారం లేదు. కాబట్టి తప్పకుండా మెకానికల్‌గా కాకుండా సిస్టమాటిక్‌గా వారి అధికారాలు నిర్దిష్టంగా కేటాయిస్తూ వారికి నిధులు కేటాయించాలని తెలంగాణా రాష్ట్ర సమితి భావిస్తుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః అధ్యక్షా, ఒక ఉచితమైన అవసరమైన చట్టాన్ని ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కొరకు రూపొందించుకునే సందర్భంలో న్యాయంగా చెప్పాలంటే మనం ఒకసారి చారిత్రకంగా పరిశీలిస్తే భారత దేశంలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కావాలని చాలామంది పెద్దలు మహా నాయకులు రూపొందించారు. అంతర్జాతీయంగా చేశారు. రష్యా, చైనా మిగతా దేశాలు కాని ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సాధించడం వల్ల సమస్యలను సమగ్రంగా పరిశీలించి అటువంటి వ్యత్యాసాలు లేకుండా, ప్రాంతీయ వ్యత్యాసాలు, వర్గ వ్యత్యాసాలు లేకుండా, ఉన్నట్లయితే, వాటిని తగ్గించుకుంటూ, సమతూకంగా అభివృద్ధిని సాధించే ఆలోచనతో సృష్టించబడిన ప్రణాళికాబద్ధ సిద్ధాంతము. ప్రణాళిక కమీషన్ ఏర్పాటు చేసుకున్నాము. కేంద్రంలో ప్లానింగ్ కమిషన్ ఉంది. దాదాపు స్వాతంత్ర్యానంతరం 6 దశాబ్దాల నుండి చూస్తున్నాము. ప్రణాళికా బోర్డు అనేది మిగతా ఆర్థిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటుంది. కాని నిజమైన ప్రణాళికని రూపొందించడానికి, దేశ వ్యాప్తమైన ప్రణాళిక అభివృద్ధి కొరకు వారు కాని వారి తరువాత క్రింద రాష్ట్రాలు తరువాత జిల్లాలు, గ్రామాల వరకు ప్రణాళికా బద్ధమైన ప్రగతిని సాధించే ప్రయత్నాలు సూచనలు చెబుతున్నారు. కాని ఆచరణలో పూర్తిగా విఫలం అవుతున్నారనే విషయాన్ని తెలియ చేస్తున్నాను. రాజకీయాలకు, వ్యక్తిత్వాలకు ప్రమేయం లేదు. అందులో ఓటమి పాలవుతున్నాము. న్యాయంగా అనేక వందల వేలాది అనుభవాలు తెలుపుతున్నాయి. మన పథకంలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను అంతా కలెక్టర్ కేంద్రందంగా లేకపోతే సిబ్బంది కేంద్రంగా డబ్బు ఖర్చు పెడుతున్నాము. దానికి సంబంధించిన గైడ్‌లైన్స్, సూచికలు, పారామీటర్సు అన్ని పై నుండి వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కావచ్చు. అందరికి పంపిస్తున్నాము. కలెక్టరు తనకు ఉన్న అత్యధిక బాధ్యతలలో దీనిని ఒక బాధ్యతగా తీసుకొని ఖర్చు పెడుతున్నారు. లెక్కలు చూపుతున్నారు. ప్రణాళిక అమలులో వస్తుందనుకుంటున్నాము తప్ప మన రాజకీయ పరిణామం ఎంతవరకు వచ్చిందంటే ప్రణాళిక అనే ఆలోచన దాదాపు మృగ్యం అవుతుంది. అందుకొరకు, మన ప్రజాభివృద్ధి కొరకు, ఆర్థిక సామాజిక అభివృద్ధి కొరకు అనేకానేక లోపాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రాంతీయ విభేదాలు, వర్గ విభేదాలు చాలా తీవ్రంగా కనపడుతున్నాయి. అందుకొరకు అడ్‌హాకిజమ్ ఏ పథకం కేంద్రం నుండి వస్తుందో ఏ లక్ష్యంతో ఏ గైడ్‌లైన్స్ ఉన్నాయో వాటికి మీటింగ్ పెట్టడం మంత్రులు, ముఖ్యమంత్రులు ఖర్చు పెట్టే వరకు కొందరికి ఒప్పచెప్పడం. సంవత్సరానికి ఖర్చు కాకపోతే ఎందుకు కాలేదని, మరల ఖర్చు చేయడం చేతులు దులుపుకోవడం తప్ప దేనికి ఖర్చు పెడుతున్నారు? అనేక సందర్భాలలో ఖర్చు చేసేందుకు నిర్ణయించే అధికారం ఎవరిది? ఆచరణలో చెప్పాలంటే బాధ్యత గల గౌరవ సభ్యులు అధికారంలో ఉన్న మంత్రులు , లేక ఎవరో ఒకరితో కలిసి ఉన్నకొంత మంది

మధ్యవర్తులో వీరి ప్రమేయంతో కలెక్టరుగారు శంఖులో వేసి ఖర్చు పెడుతున్నాము తప్ప ప్రజల దైనందిన సమస్యలు ఏమిటి, ఆ గ్రామంలో ఉన్న సమస్యలేమిటి, నీటిపారుదల సమస్యలా, విద్యా సమస్యలా, మంచినీటి సమస్యలా, ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలా,? పారిశుద్ధ్యానికి సంబంధించిన సమస్యలా అనే వాటిని ప్రణాళికా బద్ధంగా నిర్ధారణ చేసి ఐదు సంవత్సరాలు లేదంటే మరో ఐదు సంవత్సరాలలో మా గ్రామాన్ని సస్యశ్యామలం చేసుకుందాము, ఏ నిధులు వచ్చినా దానికి మళ్లిద్దామనే కట్టడితో నిర్ణయించుకునే పద్ధతిలో చేస్తే మనం ఖర్చు పెట్టే డబ్బు చాలా చాలా సద్వినియోగం జరుగుతుంది. పది సంవత్సరాల క్రితం ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచినీటి కార్యక్రమాలు చేపడితే, కలెక్టరు వద్దకు కొన్ని శాంక్షనుల కొరకు వెళితే ఒక మాట చెప్పారు. ఈ జిల్లాలో గత 20 సంవత్సరాల నుండి కరీంనగర్‌లో 1200 గ్రామాలకు సంబంధించి మంచినీటి సంపూర్ణ పథకంలో సోర్సు మొదలునుండి ఓవర్‌హెడ్ అన్ని కట్టడానికి సరిపోయే డబ్బు ఎప్పుడో వచ్చింది, ఖర్చు అయిపోయింది. అయినా ఇంకా సగం జిల్లా అలాగే ఉంది.

సా 5.10

అధ్యక్షా, డబ్బులు వస్తున్నాయి, ఖర్చు అవుతున్నాయి. పెట్టిన చోటే పెడుతున్నాము. ఏ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు. ఒకే రకమైన పని కొరకు, మంచినీళ్ల కొరకు ఖర్చు పెడుతున్నాము. పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్ వుంది, ఇంకొక డిపార్టుమెంట్ వుంది, మరొక డిపార్టుమెంట్ వుంది, సెంట్రల్ డిపార్టుమెంట్ వుంది. ఈ విధంగా గజిబిజి, గందర గోళం, ఒక దృష్టి లేకపోవడం జరుగుతుంది. కార్యక్రమాలను రూపొందించినప్పుడు నిజమైనటువంటి లబ్దిదారులకు, గ్రామస్తులకు అసలే లేకపోవడం జరుగుతుంది. అందుకొరకే ఈ రోజున పథకాలు ఏవైనా వస్తే మాకు ఇవ్వండి, పనులు చేసుకొని బతుకుతాము అని గ్రామ సర్పంచులు, మండలాధ్యక్షులు మమ్ములను అడుగుతుంటారు. ఈ విధమైన పద్ధతిలో మన ప్రణాళికా సిద్ధాంతము దిగజారిపోయింది. అధికారాలు కావాలని కొంతమంది మిత్రులు అడిగారు. ఇప్పుడు వున్న డిడిఆర్‌సి., పద్ధతిలో ప్రణాళికా సంఘం, ప్లానింగ్ బోర్డునకు ఏలాంటి అధికారాలు అక్కరలేదని నా అభిప్రాయం. ఆర్థిక అధికారాలు కాదు. ఆర్థిక అధికారాలకు పంచాయితీ వుంది, మండలము వుంది, జిల్లా పరిషత్తు వుంది, స్టేట్ గవర్నమెంట్ వుంది, సెంట్రల్ గవర్నమెంట్ వుంది. ఈ నిధులన్నింటినీ ఏ విధంగా, ఏ కార్యక్రమం కొరకు మళ్లించాలనేటటువంటి ఒక పద్ధతిని ప్లాన్ చేయడమే దీని ఉద్దేశ్యము. అంతవరకూ జిల్లా వ్యాప్తంగా గల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలి. పరిస్థితులను బాగా క్షుణ్ణముగా పరిశీలించి, ప్రాంతీయ ప్రజల యొక్క ప్రమేయముతో అభివృద్ధి కావాలి. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కావాలి. మీ గ్రామానికి ఈ పథకాలు తీసుకు వస్తున్నామని అంటే అందరూ తు,చ తప్పకుండా పాటిస్తారు. వచ్చే ఐదు సంవత్సరములలో మా గ్రామం సమృద్ధిగా అభివృద్ధి అవుతుంది. నేను సర్పంచిని కాకపోయినా, మా వాళ్లు మండలాధ్యక్షులు కాకపోయినా, మా వాడు ఎం.ఎల్.ఏ., కాకపోయినా ఈ కార్యక్రమం అయితీరుతుందనే విశ్వాసం వుంది. లేకపోతే బలం కలవాడు, అధికారం కలవాడు మరొక విధంగా జోక్యం చేసుకని, తారుమారు చేసి నా పథకం తీసి నీ పథకాన్ని పెట్టి, నీ పథకం తీసి నా పథకాన్ని పెట్టి, ఆ విధంగా చేసే పద్ధతులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అవే కొనసాగుతున్నాయి. నిజమైన ప్రజల ప్రమేయముతో ప్రణాళికాభివృద్ధి కావడం లేదు. దాని కొరకు ప్రభుత్వం ఈ రోజు ప్లానింగ్ కమిటీలను రూపొందిస్తే దీనిని బాగా అర్థం చేసుకొని మన రాజ్యాంగము రూపొందించిన స్పిరిట్‌ను, ఆ సూత్రాన్ని, సిద్ధాంతమును బాగా అర్థం చేసుకొని ఈ నామినేటెడ్ వారి యొక్క ప్రమేయాన్ని తగ్గించి, నిజమైన గ్రామ ప్రజలతో వెనుకబడిన వారి యొక్క వాయిస్, వారి నిర్ణయము, వారి కోరిక, ప్రకారం గ్రామానికి వెళ్లి, చూచి, ప్రాంతానికి వెళ్లి చూచి, సర్వే చేసి కానీ ఫైనల్ పిక్చర్‌ను దాటడానికి వీలులేదు. డబ్బు అంతా దీని కొరకు పెట్టాలనే పద్ధతిలో సిద్ధాంతమును తయారుచేస్తే నిజమైన ప్లానింగ్ కమీషన్ వుంటుంది. లేకపోతే ఎవరికి వీలుంటే వారు జోక్యం చేసుకొని అది తీసి ఇది పెట్టడం, ఇది తీసి అది పెట్టుకోవడం, కలెక్టరుతో చెప్పి చేయించుకోవడం అనేది అనవసరమైనది. అర్థరహితమైన అభివృద్ధికి నిజంగా అవాంఛనీయమైన జోక్యము వలన మన ప్రగతి చాలా మందకొడిగా, లాంఛనప్రాయంగా జరుగుతుంది తప్ప ప్రజలలో సంతృప్తి రావడం లేదు. ప్రజలలో విశ్వాసం రావడం లేదు. ఏ పార్టీ అయినా గాని, ఏ ముఖ్యమంత్రి అయినా గాని నిజమైన విశ్వాసాన్ని, సంతృప్తిని దేశం పట్ల, మన డబ్బు పట్ల, మన దేశ పనుల పట్ల చూపాలి. మనంనిజంగా వెనుకబడిపోయామని చెప్పవచ్చు. కానీ

ఏమీ లేదని అంటారు. ఎందుకు? అలాగంటేనే ఎవరైనా అరువు ఇస్తాడు. పది పైసలు ఇస్తారు, పది లక్షలు ఇస్తారు అనేటటువంటి ఆలోచనా సరళి ప్రజలలో వచ్చింది. దీనికి చరమాంకము పలికి, ఫుల్‌స్టాప్ పెట్టి నిజమైన అభివృద్ధికి సోపానం చేయాలంటే మన ప్రణాళికా సంఘాలు చిత్తశుద్ధితో, రాజ్యాంగము యొక్క నియమ, నిబంధనలకు అనుగుణ్యంగా ఫంక్షన్ చెయ్యాలి. అందుకొరకే ఆ స్పిరిట్‌తో మీరు గాని, కలెక్టర్స్ గాని, అధికారులు గాని జోక్యం చేసుకోవాలని, అటువంటి పద్ధతులలో ప్లానింగ్ కమిటీలు పని చేయాలని, అప్పుడే మన యొక్క లక్ష్యం సాధ్యమవుతుందని కోరుకుంటూ, స్థూలంగా ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొని రావడానికి గల కారణమేమంటే గత అసెంబ్లీలోనే దీనిని ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. Due to lack of time మేము విశ్వాసం, ఆమోదం పొందలేకపోయాము తప్ప మరొకటి కాదు. దీనిలో ఎం.ఎల్.ఏ.,లు ఎం.పి.,లను స్పెషల్ ఇన్వైటీలుగా పెట్టాము. వారి అనుభవం ఉపయోగపడాలనేదే మా ఉద్దేశ్యము. కాని వోటింగ్ పవర్ గాని, మరొకటి గాని వారికి లేవు. They can advice to the Committee. అంతకంటే మరొకటి లేదు. ఎం.ఎల్.ఏ.,లు, ఎం.పి.,లు వుండడం వలన వచ్చేటటువంటి నష్టం ఏమీ లేదు. అంతేకాదు అధ్యక్షా, ఈ ప్లానింగ్ బోర్డును గత ప్రభుత్వమే తయారు చేసింది. కాని వారు చేసినదానికి, మేము చేసిన దానికి గల మార్పు ఏమిటంటే ఆనాడు అధ్యక్షుడుగా ఇన్‌ఛార్జ్ మంత్రిని పెట్టారు. మేము అది తీసి వేసి జిల్లా పరిషత్తు ఛైర్మన్‌ను పెట్టడం జరిగింది. అంతకంటే వేరు ఏమీ లేదు. తరువాత ఇక్కడ ఫంక్షన్స్, ఫంక్షనరీస్, ఫండ్స్ అనేవి కూడా వున్నాయి. పంచాయితీలకు అధికారాలు ఇవ్వాలనేటటువంటి ఉద్దేశ్యముతో మేము పని చేస్తున్నాము. ఇప్పటికే తొమ్మిది డిపార్టుమెంట్స్‌కు **మ్యాపింగ్** ఇవ్వడం జరిగింది. అతి తొందరలోనే ఆ పవర్స్ అన్నిటినీ కూడా ఇవ్వడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్లానింగ్ అనేది వుండాలి. ఎవరి ఇష్టానుసారం వారు కాకుండా సమగ్రంగా ఒక ప్లాన్ తయారుచేసి సంవత్సరానికి సరిపోయేటట్లుగా చేసి, దానిని ప్రభుత్వానికి పంపించి ప్రభుత్వ ఆమోదంతో గ్రామాలను అభివృద్ధి పరచాలనేటటువంటి ఒక సదుద్దేశముతో తయారు చేస్తున్నాము. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు ఇవన్నీ సక్రమంగా జరగాలనేటటువంటి ఉద్దేశ్యముతో చేస్తున్నాము. కాబట్టి దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఈ బిల్లును వెల్‌కం చేస్తూనే ఒక సజెషన్‌ను ఇస్తున్నాను. ఇందులో నామినేటెడ్ మెంబర్స్ నలుగురు వున్నారు. నార్మల్‌గా నామినేటెడ్ మెంబర్స్ అంటే మన అనుభవంలో ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు. కేవలం ఏ రాజకీయ పార్టీ ఆ రోజున అధికారంలో వుంటే వారి సభ్యులను నామినేట్ చేసుకుంటూ ప్రభుత్వ పరంగా వేస్తూ వుంటాము. అయితే కనీసం ఇక్కడ రూల్స్‌ను అయినా ప్రిస్క్రైబ్ చేయండి. నామినేటెడ్ మెంబర్స్ ఎవరై వుండాలి? ఎక్స్‌పర్ట్స్ అనేది వుంటే సరికాదు. వేసిన ప్రతి ఒక్కరూ ఎక్స్‌పర్ట్‌గానే ట్రీట్ చేయబడతారు. కనీసం ఆ బాడీలో ఎంటర్ అయిన తరువాత, ఆ బాడీలో కనీసం కంట్రిబ్యూట్ చేయగల వ్యక్తులు నార్మల్‌గా నామినేటెడ్ మెంబర్స్‌గా వుండాలి. ఋట్జి ఋరుఋు ౌజ్టజ్ఞ్ఞుఞ్టటట ఎక్స్‌పర్ట్స్ అయినందున పెట్టుకున్నామంటే, ఎన్నికైనటువంటి సభ్యులకు ఏవైనా తెలియకపోయినా లేకపోతే ఇంకా ఎక్కువ తెలిసినటువంటి వ్యక్తులు ఆ ప్రణాళికా సంఘములో ఏదైనా చేయగలిగేటటువంటి వ్యక్తులు వుంటారు గనుక మినిమం ప్రిస్క్రైబ్ అయినా చేస్తే బాగుంటుంది. మేము వున్నా, మీరు వున్నా, ఇంకొకరు వున్నా కనీసం ఈ మాత్రం అర్హత అయినా వుండాలనే పద్ధతిలో ప్రిస్క్రైబ్ చేయండని చెప్పి, మొదటగా నామినేషన్ మెంబర్స్ వుండకూడదు అనేది నా పర్సనల్ అభిప్రాయం. ఎందుకంటే అక్కడ సరిపోయినంతగా సభ్యులు వున్నారు. ఇరవై నాలుగు మంది సభ్యులు వున్నారు. ఎన్నికైన సభ్యులను మనం తీసుకుంటాము. ఛైర్‌పర్సన్ వున్నారు, జిల్లా కలెక్టరు గారు వుంటారు. వారందరూ సరిపోతారు. దానికి తగినట్లుగా మరలా **ప్రిపరేషన్ ఆఫ్ ది ప్లాన్** అనేది వుండాలి. కనుక ఎక్స్‌పర్ట్స్ అన్నప్పుడు కనీస అర్హతలు అనేవి మీరు రూల్స్‌లో ప్రిస్క్రైబ్ చేయండి. యాక్ట్‌లో చేయమని నేను అడగడం లేదు కాని రూల్స్‌లో ప్రిస్క్రైబ్ చేయండని నేను సజెస్ట్ చేస్తున్నాను. రెండవదేమిటంటే నార్మల్‌గా ఎప్పుడూ కూడా

జిల్లా పరిషత్తుకు **ప్రిపరేషన్ ఆఫ్ ది బాడీ గాని, ప్లానింగ్ బోర్డు గాని మొదటి నుండి వున్నది.** నేను ఐదు సంవత్సరములు జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా పని చేశాను. ఆ కాగితాలు సెక్రటేరియట్‌కు పంపిస్తే ఎవరూ చూసే వారు కూడా వుండరు. అదేదో మొక్కుబడిగా వుంటుంది. ప్రణాళిక అంటూ కాగితాలు తయారుచేసి పంపిస్తే కొంత కాలం పెట్టుకొని పంపిస్తారు. కాగితాలు గాని, ప్రణాళిక గాని ఎక్కడకు వెళతాయో గాని మరలా రావు. తయారుచేసిన ప్రణాళికకు ఏ మాత్రం విలువ వుండదు. కనుక ఆ పరిస్థితి వుండకుండా కనీసం మినిమం ప్రోగ్రాం క్రింద అయినా సరే ప్రణాళిక చెయ్యాలి. ముఖ్యంగా స్టేట్ గవర్నమెంట్‌తో చాలా సమస్యలు వుంటాయి. లోకల్ బాడీలకు స్టేట్ గవర్నమెంట్ పైన చాలా హోప్స్ వుంటాయి. అవేవీ కూడా ఇక్కడ పట్టించుకొనే వారు లేరు. కనుక స్పెషల్ వింగ్ అనేది ఒకటి మీరు క్రియేట్ చేయాలి. ప్రిపరేషన్ ఆఫ్ ది ప్లానింగ్ అనేది ముఖ్యం. కొంతమంది ఆఫీసర్స్ అయినా ఖచ్చితంగా అటెండ్ కావలసి వుంటుంది. మనకు ఇరవై మూడు జిల్లాలు వున్నాయి. Some representation they are needed to be provided. దీనికి సంబంధించి కోఆర్డినేషన్ వున్నట్లయితే కొంచెం శాంక్టిటీ వుంటుందని నా అభిప్రాయం. దానిని కూడా కీప్‌అప్ చేసుకోవాలి. కాబట్టి ఇది చర్చల వరకే పరిమితమవుతుంది గాని ప్రాక్టికల్‌గా అవుతుందని నేను అనుకోవడం లేదు. కనుక గైడ్‌లైన్స్‌ను ప్రిపేర్ చేయండి. డీసెంట్రలైజ్ చేయకపోయినట్లయితే ఇబ్బందులు వస్తాయి. ఈ రోజున అడ్వాన్స్‌డ్ కంట్రీలలో కూడా డీసెంట్రలైజేషన్ జరిగింది. దురదృష్టం వలన మన దేశంలో, మన రాష్ట్రములో చేసుకోలేకపోయాము. స్థానిక సంస్థలు పేరుకు మాత్రమే వున్నాయి. రాజకీయ పార్టీలకు గెలిచామని చెప్పుకోడానికి, మా పార్టీ వారు ఇంతమందిమి గెలిచామని నెంబరు చెప్పుకోడానికి వస్తుంది తప్ప చివరగా నిర్దేశించిన కార్యక్రమాలు ఏవీ ఇవి చేయలేకపోతున్నాయి. కనుక మినిమం గైడ్‌లైన్స్‌ను మీరు ప్రిపేర్ చేసి గ్రామ పంచాయితీలను, మండలాలను ఆ గైడ్ లైన్స్ ప్రకారంగా నిర్ణయించేటట్లు మీరు ప్రిపేర్ చేయండని, ప్రభుత్వ పరంగా ఈ ఆలోచన వచ్చేటట్లుగా చేయాలని చెప్పి మినిష్టరు గారికి నా సజెషన్‌ను ఇస్తున్నాను.

సా.5.20

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్స్. స్పెషల్ ఇన్‌వైటీస్ అన్నప్పుడు ఎప్పుడైనా కాంపోజిట్ కంటే తక్కువ ఉండాలి. కాని జిల్లాలలో అసలు కాంపొజిషన్ కంటే స్పెషల్ ఇన్‌వైటీస్ ఎక్కువ అయిపోతున్నారు. This looks awkward. రెండవది, ఓటింగ్ రైట్ గురించి చెప్పారు. ఈ చట్టంలో ఎక్కడా కూడా మెన్షన్ చెయ్యలేదు. ఎవరికి ఓటు ఉంటుంది ఎవరికి ఓట్ ఉండదని మెన్షన్ చెయ్యలేదు. ఈ 24మెంబర్స్‌కే ఓటింగ్ రైట్ ఉంటుందా, మిగతా వారికి ఉండదా అనేది స్పెసిఫై చెయ్యాలి. అఫీషియల్ అమెండ్‌మెంట్ తీసుకురావాలి. అఫీషియల్ అమెండ్‌మెంట్ లేకపోతే అందరికీ ఓటింగ్ ఉన్నట్లు లెక్క వస్తుంది. అసలు బిల్లులో ఓటింగ్ గురించి మెన్షన్ చెయ్యలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మండలాలకు, గ్రామ పంచాయతీలకు సంబంధించి జిల్లా పరిషత్తు దాకా మనం చూస్తున్నాము. జిల్లాకు సంబంధించి ఒక ప్లాన్ తయారుచేస్తామని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ ప్లాన్ తయారు చేస్తుంది, మండలాలకు పంపుతుంది, అన్ని మండలాలు కలసి జిల్లాకు పంపుతుంది. జిల్లాపరిషత్తులో కాని మండలాలలో కాని ఆ గ్రామ పంచాయతీలలో తయారు చేసే దగ్గర కాని వారికి సంబంధించినటువంటి అనేక అంశాలను పరిశీలించడంలో కొరత ఉంది. ఈ బిల్లు ప్రకారం కూడా జిల్లా ప్లాన్ తయారుచేస్తామని చెప్పి ఒక లక్ష్యంతో ఉన్నారు. రామకృష్ణుడు గారు చెప్పినట్లు జిల్లా పరిషత్ కంటే సంఖ్య తక్కువ అవడం లేదు. ఆ ప్లాన్‌ను ఎట్లా కౌంటర్ చెక్ చేసుకోగలరు? కౌంటర్ చెక్ చేసుకొని ఈ గ్రామానికి సంబంధించి, మండలానికి సంబంధించి మొత్తం జిల్లా స్వరూపానికి సంబంధించి తగిన విధంగా ఉందని చెప్పుకోడానికి what is your agency? ఏ రకంగా చేస్తారనే దాని పైన క్లారిటీ లేదు. డి.ఆర్.సి, డి.డి.ఆర్.సి మీటింగ్స్ చూస్తున్నాము, జిల్లా పరిషత్ మీటింగ్స్ చూస్తున్నాము. అక్కడికి వచ్చిన తరువాత నేను పంచుకోవాలా, నువ్వు పంచుకోవాలా అని నిధులు పంపకాలు చేసుకోడానికే సరిపోతుంది. అట్లా కాకుండా ప్లానింగ్ కోసం పర్టిక్యులర్ ఏజెన్సీని పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లును నేను స్వాగతిస్తున్నాను. ప్రధానంగా గ్రామాలలో, మండలాలలో కూడా ప్లానింగ్ తయారు కావాలి, అది కావడం లేదు. జిల్లా వరకు వచ్చేసరికి 24 మంది సభ్యులంటున్నారు. వారిని ఎవరు ఎన్నుకుంటారు? ఇప్పుడు ఇక్కడ ఎన్నికైన సభ్యులు 5 సంవత్సరాలుంటారా, ప్రతి సంవత్సరం మారుతూ ఉంటారా? ఇప్పటి దాకా ఉన్నటువంటి డి.ఆర్.సిని ఏమి చేస్తారు? అది ఉంటుందా, ఉండదా? అభివృద్ధి కమిటీకి సంబంధించి నిపుణులంటే ఎవరు? ఆర్థిక నిపుణులా, ఎవరు అనేది క్లారిటీ ఉంటే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఈ ప్లానింగ్ కమిటిలో సరైన నిర్వచన ఇవ్వలేదు. అదే విధంగా కార్పొరేషన్‌లో సిస్టమ్ ఏ రకంగా ఉంటుంది? డిఆర్‌సి కమిటీస్ ఉన్నాయి. అవి ఉంటాయా? డి.ఆర్.సి చేసే యాక్టివిటీస్ డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డ్స్ చేస్తాయని పొందుపరిచారు. ఆ విషయాన్ని కూడా క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ కమిటీకి 5 ఇయర్స్ టర్మ్ ఉంటుంది. జిల్లా పరిషత్, మున్సిపల్ ఎలక్షన్స్‌కి 5 ఇయర్స్ ఉంటుంది కాబట్టి జిల్లా పరిషత్ నుండి వచ్చే మెంబర్స్‌ని ఆ జిల్లా పరిషత్ జెడ్.పి.టిస్ ఎన్నుకుంటారు. అట్లాగే మున్సిపల్స్ నుండి వచ్చేవారు రేషియో ప్రకారం మున్సిపల్ కౌన్సిలర్స్ ఎన్నుకుంటారు. దీనికి చట్టబద్ధత కల్పించాలని ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. దీనిని తప్పకుండా ఇంప్లిమెంట్ అవడానికి ఆఫీసర్స్‌ని పెట్టి ట్రెయినింగ్ ఇవ్వడం కూడా జరుగుతుంది. డి.ఆర్.సి అనేది కేవలం ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్. ఇది వచ్చిన తరువాత దానిని తీసి వెయ్యవచ్చు. ఎవరికైనా ఎప్పుడైనా అవసరం అనుకుంటే వెయ్యవచ్చు it depends on the Government. చట్టబద్ధత వస్తుంది కాబట్టి ఖచ్చితంగా ఉంటుంది. అవసరమనుకున్నప్పుడు ఎం.ఎల్.ఏలు కూర్చొని మాట్లాడుకోవచ్చు, సలహాలు ఇవ్వకూడదనే మాట లేదు. ఇక్కడ ఈ కమిటీస్‌లో స్పెషల్ ఇన్‌వైటీస్‌గా వస్తారు తప్ప, వీళ్లకు ఓటింగ్ హక్కు అనేటువంటిది లేదు. రామకృష్ణుడు గారు చెప్పారు ఎక్కడ ఉందని, రూల్స్‌లో మళ్లీ పొందుపరచుకోవచ్చు అది పెద్ద సమస్యేమి కాదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మంత్రి గారు తెలిసి చెబుతున్నారో లేక తెలియక చెబుతున్నారో లేకపోతే హౌస్‌ను మిస్‌లిడ్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. చట్టబద్ధంగా మనకు రెవ్యూ కమిటీస్ లేవు. ఊరికే ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్స్‌తో డి.డి.ఆర్.సిలు ఉన్నాయి. అది కరెక్టే. It is only dealt by an executive order by the Government. ఈరోజు మనం చట్టబద్ధంగా ప్లానింగ్ కమిటీస్ ఏర్పాటు చేసుకుంటున్నాము. ప్లానింగ్ కమిటీ ఒకటి ఉంది, జిల్లా పరిషత్ ఉంటుంది మళ్లీ ఇలాంటి ఒక ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ ఇచ్చి డి.డి.ఆర్.సిలు సృష్టిస్తామని వారి మాటలు బట్టి తెలుస్తుంది. ఈ విధంగా మూడు బాడీలుంటే అక్కడ పరిస్థితి మరో విధంగా తయారవుతుంది. నేను ఇంతకు ముందు చెప్పాను. ఛైర్మన్‌గా నేను జిల్లా పరిషత్‌లో చూసాను. సంవత్సరానికి ఒకసారి జరిగే జిల్లాపరిషత్ మీటింగ్స్ ...స్పెషల్ మీటింగ్ ఒకటి ఏర్పాటు చేసుకోవాలని ప్రొవిజన్ ఒకటి ఉంది. అందులో ప్లానింగ్ పైన డిస్కస్ చేసుకోవాలి. ఆ జిల్లా ప్లానింగ్ పైన ఎవరికి అర్థమయ్యేది కాదు. వచ్చే బడ్జెట్ చూస్తే ఇంత ఖర్చు వస్తుందని ఏదో ఒక పుస్తకం తయారుచేసి గవర్నమెంట్‌కి ఇవ్వడం కోసం ఒక ఫార్మాలిటీ తప్ప మరొకటి కాదు. ఇది దేనికి పనికి రాని బాడీగా తయారవుతుంది, అల్‌రెడీ డి.డి.ఆర్.సి ఉన్నట్లయితే. స్పెసిఫిక్‌గా హౌస్‌కు ప్రామిస్ చెయ్యాలి. ఎట్టి పరిస్థితులలో మళ్లీ డిడిఆర్‌సిలను రివైవ్ చెయ్యడానికి వీలు లేదు. శాశ్వతంగా, చట్టబద్ధంగా వీటికే ఉండాలి అధికారాలు ఏవి ఉన్నా. అదే విధంగా ప్రభుత్వపరంగా ఇచ్చే నిధులు ఖర్చు చేసి, పరిణామాలు పర్యవేక్షించడానికి అధికారాలు ఇవే బాడీస్‌కి ఇవ్వాలి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారికి చెప్పేదేమిటంటే, డి.డి.ఆర్.సి అన్ని డిపార్ట్‌మెంట్లను కూడా రెవ్యూ చెయ్యడానికి అధికారం ఉంది. Where as this planning board ఇది పంచాయతీ రాజ్‌కు లోకల్ బాడీస్‌కి సంబంధించినంతవరకు ప్లాన్స్ తయారుచేసుకోవడానికి ఉంది. దానికి, దీనికి చాలా డిఫరెన్స్ ఉంది. ఎక్కడా లేదని అనడం సమంజసం కాదు. ఎం.ఎల్.ఏస్ అయినంత మాత్రాన ఏ డిపార్ట్‌మెంట్ కూడా రెవ్యూ చెయ్యకూడదని అంటే ఎట్లా? లోకల్

బాడీస్‌కు సంబంధించినంతవరకు ప్లానింగ్ ఏ విధంగా చెయ్యాలి, సంవత్సరం పొడుగునా ఏ కార్యక్రమాలు చేసుకోవాలి, దాని నిధులు ఏ రకంగా చేసుకోవాలి, ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా జరపాలి అనేటువంటి దాని మీద జరుగుతుంది.

సా 5.30

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మినిస్టర్ గారు చెప్పేది కరక్ట్ కాదు. జిల్లా పరిషత్తు రెవ్యూ చేసినప్పుడే ఎమ్.ఎల్.ఏలు అందరూ జడ్.పి లో ఉంటారు. అక్కడ అన్నీ రెవ్యూ చేస్తారు నెంబర్-1. నెంబర్-2 వచ్చేసరికి Zilla Parishad deals with all Departments. జడ్ పి లో రెవ్యూ చేసేప్పుడు ఆల్ డిపార్ట్‌మెంట్స్ ఉంటాయి. జడ్.పి లో ఇంజనీరింగ్ ఉంది. ఆల్ ఇంజనీర్స్ వస్తారు. జడ్.పి లో ఎమ్.ఎల్.ఏలు ఉన్నప్పుడు అక్కడ రెవ్యూ చేయడానికి అవకాశం ఉంది. కానీ మూడు బాడీస్ పెట్టుకుని మూడు బాడీస్ మధ్య క్లాష్ పెట్టుకుని అనవసరంగా అఫిషియల్స్‌కు లోకల్‌గా బర్డెన్ అవుతుంది. అది కూడా కరక్టు కాదు. It is against the spirit of the Constitution. అందుచేత డిడిఆర్‌సి ఉండడం మంచిది కాదు.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh District Planning Committees Bill, 2005 be taken into consideration.

(Pause)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 11**

MR.SPEAKER: There are no amendments to Clauses 2 to 11. The question is:

"That Clauses 2 to 11 do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 to 11 were added to the Bill.

**Clause 12**
**Non-official amendment**

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That substitute "every quarter" with "every month" in sub-clause(1) of Clause 12."

MR.SPEAKER: Motion moved. The question is:

"That substitute "every quarter" with "every month" in sub-clause(1) of Clause 12."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR.SPEAKER: The question is:

"That Clause 12 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 12 was added to the Bill.

**Clauses 13 to 15 clause, Enacting Formula and Long Title**

MR.SPEAKER: There are no amendments to Clauses 13 to 15, Clause, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 13 to 15 Clause, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 13 to 15, clause 1, Enacting Formula and Long Title were added to the Bill

SRI J.C.DIWAKAR REDDY, MINISTER FOR PANCHAYAT RAJ AND ENDOWMENTS: Sir, I beg to move:

"That the Andhra Pradesh District Planning Committees Bill, 2005 be passed."

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, ఈ టైమ్‌లో కూడా రెయిజ్ చేయవచ్చు. థర్డ్ రీడింగ్. నేను రెయిజ్ చేశాను. మినిస్టర్ గారు డిడిఆర్‌సి ఉండదు అని క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇస్తారా? చెప్పవలసిందిగా కోరుతున్నాను. Yes or No చెప్పమనండి.

MR. SPEAKER: He has clarified it. He is very clear. You have understood what he said, Ramakrishnudu Garu.

The question is:

"That the Andhra Pradesh District Planning Committees Bill, 2005 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

## STATUTORY RESOLUTION

MR.SPEAKER: I request Sri Nomula Narsimhaiah to move the statutory resolution.

SRI NOMULA NARSIMHAIAH: Sir, we are not pressing it.

### ప్రభుత్వ బిల్లులు

**2. 2005, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను (సవరణ) బిల్లు (2005, ఎల్.ఎ.నెం.20 )(ఆమోదించబడినది)**

SRI D.SRINIVAS, MINISTER FOR RURAL DEVELOPMENT AND BACKWARD CLASSES WELFARE: Sir, the two Bills listed may kindly be taken up together. They will take only fifteen minutes.

SRI D.SRINIVAS, MINISTER FOR RURAL DEVELOPMENT AND BACKWARD CLASSES: Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 2005 be taken into consideration," and

"That the Andhra Pradesh Reservation of Seats in the Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State to Muslim Community Bill, 2005 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now consideration of the Bills.

శ్రీ పి. అరుణ:- అధ్యక్షా, ఈ రోజు ప్రవేశ పెట్టిన ముస్లిమ్ మైనారిటీ బిల్లును అదే రకంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ బిల్లును మేము మా పార్టీ తరపున స్వాగతిస్తున్నాము. ముస్లిమ్ మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ అన్నది నిజంగా అందరూ కూడా అభినందించవలసిందే. రిజర్వేషన్ పెట్టి చట్టం తేవడమే కాకుండా ముఖ్యంగా ఎవరైతే ముస్లిమ్ మైనారిటీలు వెనుకబడి ఉన్నారో వారికి తప్పనసరిగా అమలు చేసేట్లు చేయాలని వారికి ఎడ్యుకేషన్ పట్ల అవగాహన కలిగించి రిజర్వేషన్ తప్పకుండా అమలు చేయాలని కోరుతున్నాను. విద్యలో కాని, ఉద్యోగ విషయాలలో కానీ స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా బిసి లకు కూడా మేము తప్పని సరిగా స్వాగతిస్తున్నాము. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెనుకబడిన కులాలను ఇంకా వెనుకబాటు తనంగా చేస్తున్న విషయం ఒక్కసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే ఎవరైతే బిసి విద్యార్థులు ఉన్నారో వారికి ఈ రోజు ఇంటర్మీడియట్, టెన్త్, డిగ్రీ చదివే వారికి స్కాలర్‌షిప్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. అదే రకంగా వెనుకబడిన జాతులు కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి మొదలైన చేతివృత్తుల వారికి పనులు లేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. వారికి మా ప్రభుత్వంలో ఆదరణ ప్రోగ్రామ్ పెట్టి పనిముట్లు ఇచ్చి పని కల్పించే పరిస్థితి ఉంది. ఈ రోజు అది కూడా లేకుండా చేసే పరిస్థితి ఉంది. చదువుకున్న బిసి విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ మెడికల్‌లో, ఇంజనీరింగ్‌లో ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికే జనాభాలో 77 శాతం బిసిలు ఉన్నారు. లోన్స్ ఇప్పించే సౌకర్యం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ 5 శాతం రిజర్వేషన్ కలిపితే సుమారు 80 శాతం పైన రిజర్వేషన్‌లో వస్తున్నాయి. దానికి అనుగుణంగా బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా బిసి, వెనుకబడిన కులాల వారు అన్ని రంగాలలో చదువుకునేట్లు గత ప్రభుత్వంలో ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కరికి కూడా ఇవ్వలేని పరిస్థితి ఉం ది. స్వయంగా ఫోన్ చేసి అడిగినా బడ్జెట్ రిలీజ్ కాలేదని చెబుతున్నారు. ఇంటర్మీడియెట్ కాని, డిగ్రీ కాని చదివే పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇచ్చే దానిలో కోత విధించే పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. బిసి రిజర్వేషన్స్‌ను స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదించిబడిన ఈ రెండు బిల్లులను మా పార్టీ ఆహ్వానిస్తున్నది. బిసిలకు సంబంధించినంతవరకు కమిషన్ యొక్క సలహా తీసుకుని అవసరమైన మార్పులు చేయడంతోబాటుగా జాబితాలో పొందుపరచడం కొత్త కులాన్ని గుర్తించడంతో బాటు విద్యా, ఉపాధి రెండు రంగాలలో వారికి రిజర్వేషన్ కల్పిస్తూ ఈ బిల్లు ప్రతిపాదించిన దానిని ఆహ్వానిస్తున్నాను. అలాగే రెండవది ముస్లిమ్‌లను, బిసిలను గుర్తించి వారికి విద్యా, ఉపాధి అవకాశాలకు రిజర్వేషన్ కల్పిస్తూ, చట్టబద్ధత కల్పిస్తూ ఈ రోజు బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది.

సా.5.40

గతంలో యిదే శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు ఆనాడు చాలా స్పష్టంగా చెప్పాము. మైనారిటీస్, ప్రత్యేకించి ముస్లిం మైనారిటీస్ విద్యలో అందరికంటే వెనుకబడి వున్నారు. వారిలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా వుంది. వృత్తి విద్యలో కూడా

వారికి నామమాత్రపు ప్రాధాన్యత మాత్రమే వుంది. వీరికి రిజర్వేషన్ కల్పించకపోతే మిగతా సమాజంతో సమానంగా అభివృద్ధి చెందలేరు. ప్రభుత్వం తప్పకుండా వీరికై చట్టం చేయాలని ఆరోజు కోరాము. ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రి ఎంతో శ్రద్ధ తీసుకొని రిజర్వేషన్స్ అమలుకై చట్టం తెస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ముఖ్యమంత్రిగారి చొరవతో ఈనాడు ఆదర్శప్రాయమైన పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిందని మేము చెబుతున్నాము. మరొక విషయం, బిసి కులాలకు సంబంధించిన ఆర్థిక సంస్థలు కానివ్వండి, మైనారిటీస్‌కు చెందిన ఆర్థిక సంస్థలు కానివ్వండి, వాటిలో నిధులు లేవు. సమాజ సమగ్రాభివృద్ధి కోసం విద్యా రంగంలో రిజర్వేషన్స్ చాలా అవసరం . ఉపాధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉపాధికల్పన జరగడం లేదు. ఆ రంగంలో రిజర్వేషన్స్ యిచ్చినా, యివ్వకపోయినా తేడా లేదు. అందువల్ల చదువుకున్న యువకులందరికీ స్వయం ఉపాధి కల్పన కోసం చొరవ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కానీ నిధులు లేనందున ఆయా ఆర్ధిక సంస్థలు నామమాత్రంగా వ్యవహరిస్తున్నాయి. అందువల్ల యువత ఉపాధి లేక యిబ్బంది పడుతున్న విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి చర్య తీసుకొని, దాని ఫలితాన్ని కూడా చవి చూసింది. ఈనాడు కాంగ్రెస్ పార్టీ పట్టణాల్లో ఘనవిజయం సాధించడం వెనుకాల మైనారిటిస్ పాత్ర వుంది. మైనారిటీస్ అంతా ఏకోన్ముఖంగా ఒకే వైపు వుండి కాంగ్రెస్ పార్టీ ఘనవిజయానికి కారణమైనారు. కేవలం రిజర్వేషన్ వల్లనే వీరికి పూర్తి న్యాయం జరగదు. వారికి యింకా అనేక సమస్యలు వున్నాయి. బడ్జెట్‌లో మీ కేటాయింపులు సంతృప్తికరంగా లేవు. గత ప్రభుత్వ కేటాయింపులతో పోల్చినప్పుడు మీ కేటాయింపులు ప్రజలను సంతృప్తిపరచే విధంగా లేవు . అందువల్ల కే టాయింపులు పెంచవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం వక్ఫ్ భూములను కాపాడవలసిన అవసరం వుంది. అందుకోసం అవసరమైతే చట్టంలో మార్పులు చేయండి. దీనికోసం మీకు ఒక్క పైసా ఖర్చు కాదు. వక్ఫ్ భూములు చాలావరకు దురాక్రమణకు గురియగుచున్నాయి. ఉన్న భూములను కాపాడి ప్రజోపయోగంగా చేయవలసిందిగా కోరుతున్నాను. కానీ ఆవైపు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు. ప్రభుత్వంలో మైనారిటీస్ సంక్షేమ శాఖకు, మిగతా శాఖలకు సమన్వయం లేదు. పోలీస్, రెవిన్యూ శాఖలు సహకరించడం లేదు. అందువల్ల మైనారిటీస్ భూములు దురాక్రమణలకు గురియగుచున్నాయి. ఆ ఆస్థులను కాపాడకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఈ వైపు కూడా ప్రభుత్వం పరిశీలించాలని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీస్‌కు 5 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మరొకసారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మిగతా విషయాలలో కూడా మైనారిటీస్ అభివృద్ధి కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తే మైనారిటీస్ మీ వెంట వుంటారు. ప్రభుత్వం మీది. ముస్లిం మైనారిటీస్ సమగ్రాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా , మిగతా బిసి కులాలకు సంబంధించి కొన్ని మార్పులు చేయాలని బయట డిమాండ్ వుంది. కొన్ని కులాలవారు బిసిల జాబితాలో తమను చేర్చవలసిందిగా కోరుతున్నారు. మరి కొన్ని కులాలవారు తమకు బిసిలుగా గుర్తింపు వున్నా , తమ పరిస్థితి యస్‌సిలకంటే అధ్వాన్నంగా వుందని కనుక తమను యస్‌సిల జాబితాలో చేర్చాలని కోరుతున్నారు. ప్రభుత్వం సానుభూతితో స్పందించి ఆరకంగా సర్దుబాటు చేయాలని, బిసి కమిషన్ ద్వారా ఆ పని చేయించాలని కోరుతున్నాను. బిసి ఫైనాన్స్ కమిషన్ వారు , వారి దగ్గర నిధులు లేనందున చిన్న పనులు కూడా చేయడం లేదు. బిసిలు చాలా వేదనతో వున్నారు. వారి బాధలను తొలగించడం కోసం బడ్జెట్ ఎలకేషన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాను. రెండు బిల్స్‌ను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్లిమ్స్‌కు సంబంధించిన బిల్, అదేవిధంగా వెనుకబడిన కులాలకు సంబంధించిన బిల్‌ను సిపిఐ పార్టీ తరఫున పూర్తిగా బలపరుస్తున్నాము. ప్రభుత్వ ఉద్యోగాల్లో , అదేవిధంగా విద్యాసంస్థలలో ముస్లిమ్స్‌కు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించే బిల్‌ను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలోని ముస్లిమ్స్ విద్యాసంస్థలలో విద్యావకాశాలు లేక, చదువుకునే వీలులేక, నిరక్షరాస్యతతో అనేక విధాలుగా

బాధపడుతున్నారు.  ముఖ్యంగా ముస్లిమ్ మహిళలలో నిరక్షరాస్యత శాతం అత్యధికంగా వుంది.  వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకొని ఈ ప్రభుత్వం ముస్లిమ్స్‌కు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా హరంప్రణీయం .  దేశ వ్యాప్తంగా చూసినప్పుడు యితర రాష్ట్రాలలో ముస్లిమ్ రిజర్వేషన్స్ గతంలోనే అమలులోకి వచ్చాయి.  మన రాష్ట్రంలో కూడా ముస్లిమ్స్‌కు ఐదు శాతం రిజర్వేషన్ అమలుచేస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ముస్లిమ్స్ రిప్రజెంటేషన్ వివిధ ఉన్నతోద్యోగాల్లో ఏవిధంగా వుందనేది పరిశీలిద్దాము.  రాష్ట్రంలో ఐపియస్ అధికారులు మొత్తం 183 మంది కాగా ఐదుగురు మాత్రమే ముస్లిం ఉద్యోగస్థులు వున్నారు.  320 మంది ఐఎయస్ అధికారులలో ఎనిమిది మంది మాత్రమే ముస్లిమ్స్ వున్నారు.  131 మంది  ఐయఫ్‌యస్ ఉద్యోగుల్లో ముగ్గురు మాత్రమే ముస్లిమ్స్ వున్నారు.  గ్రేడ్ వన్ ఉద్యోగాలలో 25 మందికి 8 మంది ముస్లిమ్స్, గ్రేడ్ – టు ఉద్యోగాలలో 150 మందికి ముగ్గురు మాత్రమే ముస్లిమ్స్ వున్నారు. ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారికి కూడా అప్రాప్రియేట్‌గా ఉన్నతోద్యోగాలు , ఉన్నత విద్య అభ్యసించే అవకాశం కలుగుతుంది. ఈ బిల్లును మా సిపిఐ పార్టీ పూర్తిగా బలపరుస్తోంది.  బిసి విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్స్ రాని పరిస్థితి వుంది.  వారు పెట్టుబడి పెట్టి చదువుకునే పరిస్థితి లేక చదువుకునే అవకాశాలను దూరం చేసుకునే పరిస్థితుల్లో  ప్రభుత్వం సక్రమంగా స్కాలర్‌షిప్స్ యివ్వవలసిన అవసరం వుంది.  మా నియోజకవర్గం దేవరకొండలో మొత్తం మీద ఒకే బిసి హాస్టల్ వుంది. ఒక హాస్టల్‌లో 150 మందికంటే ఎక్కువమందికి అడ్మిషన్స్ యివ్వలేని సందర్భంలో  ఎక్కువ మందికి హాస్టల్ సదుపాయం కలగడం లేదు.  బిసి కులాలకు ఎక్కువ హాస్టల్స్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.  ఈ రెండు బిల్స్‌ను మా పార్టీ తరఫున సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Akbaruddin Owaisi

جناب اکبرالدین اویسی - منسٹر صاحب نے آج اس ایوان میں دو بلوں کی منظوری کیلئے پیش کئے ہیں مجلس اتحادالمسلمین نے ان دو بلس کی تائید کرتی ہے - ساتھ ہی ساتھ یہ کہنا بھی ضروری سمجھتا ہوں کہ دیر آید درست آید یہ ایک تاریخ ہے پورے ہندوستان میں - آزادی کیلئے مسلمانوں نے جو جدوجہد کی تھیں جو قربانیاں دی تھیں 54 برس کے بعد بھی صحیح اس جدوجہد کی قربانیاں کم سے کم سارے ہندوستان میں ہی صحیح آندھراپردیش نے تسلیم کیا ہے - میں اس بات کا خیر مقدم کرتا ہوں - ساتھ ہی ساتھ یہ بھی ضرور کہونگا کہ سب سے پہلے بیاک ورڈ کمیشن قائم کیا گیا تھا اس کے چیرمن مسٹر اننت رام صاحب تھے - اس کمیشن سے مجلس اتحادالمسلمین کے صدر مسٹر عبدالواحد اویسی صاحب مرحوم نے نمائندگی کی تھی کہ مسلمانوں کو تعلیمی اور روزگار میں ریزرویشن دیا جائے - 1970 کے دہے سے مجلس اتحادالمسلمین نے مسلسل نمائندگی کرتے ہوئی آرہی ہے مسلمان تعلیم کے میدان میں اور معاشی اعتبار سے بہت پسماندہ ہے - ریزرویشن دیا جانا چاہئے - بالاخیر مسلمانوں کو ریزرویشن دیا گیا اس کے لئے جی او بھی جاری کیا گیا - اس ایوان میں مجلس اتحادالمسلمین پارٹی نے اس جی او خیر مقدم کی تھی اس وقت ساتھ ہی ساتھ یہ بھی کہی تھی کہ جب تک مسلمانوں کو ریزرویشن دینے کیلئے فوری ایک آرڈیننس جاری کریں اور اس کو بل کی شکل میں ایوان میں لاکر پاس کریں - آپ نے ایک آرڈیننس جاری کردیا اور اس کے تحت ایک جی او کو جاری کیا تھا - اس جی او کو چند لوگوں نے ہائیکورٹ میں چیلنج کردیئے، مجلس اتحادالمسلمین نے اس جی او کی تائید میں ہائی کورٹ میں کیویٹ داخل کردی تھی - ہائی کورٹ میں ریزرویشن کا مقدمہ کا فیصلہ محفوظ کردیا گیا ہے میں سمجھتا ہوں کہ اس ریزرویشن کا فیصلہ چار، آٹھ دن کے اندر آجائیگا فیصلہ بھی مسلمانوں کے حق میں ہوگا - خدانا خواستہ خدانا خواستہ ایک ہزار بار خدانا خواستہ اگر فیصلہ مسلمانوں کے حق میں نہیں ہوتا ہے تو اس بات کی امید ہے کہ مسلمانوں کے ریزرویشن اور اس حقیقت کو عملی جامہ پہنانے کو کیلئے کانگریس برابر جستجو کریگی - مجلس اتحادالمسلمین نے ایک پیغام دی تھی کہ مسلمان تعلیمی میدان میں سب سے زیادہ پسماندہ ہے اور معاشی اعتبار سے بھی بہت پسماندہ ہے - اس پسماندگی کو دور کیا جاسکتا ہے اپنی مضبوط اتحاد اور سیاسی بیداری کے ذریعہ بار بار آواز دیئے کا نتیجہ ہے - ہندوستان میں نہ صحیح کم سے کم آندھراپردیش کی ریاست کے سارے سیاسی جماعتوں نے مسلمانوں کے سیاسی وجود کو تسلیم کرنے پر مجبور ہوگئے - میں یہ بات ضرور کہونگا کہ کانگریس پارٹی نے اقتدار پر آنے کے بعد اپنے وعدہ کو پورا کیا - یعنی مسلمانوں کو ریزرویشن دیا - تلگودیشم پارٹی نے اپنے الیکشن کے manifesto میں کہی تھی کہ مسلمانوں کو تین فیصد ریزرویشن دیئے کا اعلان کی تھی - اس کے بعد کانگریش پارٹی نے مسلمانوں کو پانچ فیصد ریزرویشن دیئے کا وعدہ کی تھی مسلمانوں کو ریزرویشن دیئے کیلئے ایک دوڑ سی پیدا ہوگئی تھی - مسلمانوں کے ووٹوں کی خاطر انھیں منانے اور اپنی طرف راغب کرنے لگے تھے - تلگودیشم پارٹی نے پانچ فیصد سیاسی ریزرویشن دیئے کا وعدہ کیا - بہر حال ایک اچھی بات ہے کہ مسلمانوں کے وجود کو سارے ہندوستان میں نہ صحیح کم سے کم آندھراپردیش میں تسلیم کیا گیا - میں کانگریس پارٹی سے مطالبہ کرتا ہوں کہ سارے ہندوستان میں جن ریاستوں میں کانگریس پارٹی کی حکومت ہے ان ریاستوں میں مسلمانوں کی آبادی کے تناسب سے وہاں پر ریزرویشن دیئے کیلئے پہل کریں - ہماری پارٹی اس بل کا خیر مقدم کرتی ہے اور میں امید کرتا ہوں کہ یہ بل پر حقیقی معنوں میں اس پر عمل آوری ہوگی - سابق حکومت تلگودیشم نے 12 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا موقف دیا لیکن اس پر عمل آوری اتنی نہیں ہورہی ہے جتنی کے ہونا چاہئے - میں امید کرتا ہوں کہ اس ریزرویشن پر عمل آوری برابر ہوگی - مسلمانوں کو اپنا حق ملیگا - میں اسپیکر صاحب آپ کا شکریہ ادا کرتا ہوں آپ نے مجھے جو بات کرنے کا موقع دیا - کانگریس پارٹی اور چیف منسٹر مسٹر وائی ایس راج شیکھر ریڈی، تمام منسٹرس اور مسلم وزراء اور مسلم اراکین اسمبلی کا شکریہ ادا کرتا ہوں تمام مسلمانوں کی طرف سے - ہم سے کی جستجو اور جدوجہد کا نتیجہ ہے - یہ مسلمانوں کی دیرینہ خواہش پوری ہوئی ہے مسلمانوں کو ریزرویشن ملا -

---

సా.5.50

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, మనం ఈ రోజు లిబరల్ డెమక్రటిక్ ప్రిన్సిపుల్స్ ప్రకారం జీవిస్తున్నాము. లిబరల్ డెమక్రసీలో మన individual differences గాని, group differences గాని రిజాల్వ్ చేసుకోవడానికి ఇలాంటి చట్ట సభల ద్వారా ప్రజల యొక్క అవసరాల్ని తెలుసుకుని చేయడం అనేది ప్రభుత్వాల యొక్క కర్తవ్యం. అధ్యక్షా, మరి ఈ రోజు మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం అన్నది రాజశేఖర్‌రెడ్డిగారు తీసుకున్న ఒక సాహసోపేతమైన నిర్ణయం. అధ్యక్షా, ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటినా ముస్లిం సోదరులు ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలు జరుపుకోకపోవడం పట్ల వారు చాలా వెనుకబడి ఉన్నారన్న విషయం మనందరికీ తెలిసిందే. వారి అభివృద్ధికి, సమాజంలో వారిని మేయిన్ స్ట్రీమ్‌లోకి ఎలా తీసుకొని రావాలి, వాళ్లను సమాజంలోని మిగతా వర్గాలతో ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలి అనే దాని గురించి రాజశేఖర్ రెడ్డిగారు ఆలోచించి ఈ రోజు ఈ బిల్లు తేవడమయింది. ఆనాడు Constituent Assembly Debates సమయంలో కూడా డా.అంబేద్కర్‌గారు ముస్లిం మైనార్టీలను, షెడ్యూల్డు కులాల వారిని ఒకేసారి డీల్ చేయడం జరిగింది. మన Constituent Assembly లో Fundamental Rights of the Citizents and Minorities అనే దానిని ఒక సబ్జెక్టుగా పటేల్‌గారి నాయకత్వంలో డీల్ చేయడం జరిగింది. ఆ విధంగా ముస్లింలను, ఎస్సీలను ఒకే విధంగా డీల్ చేసి, ముస్లింలు ఈ దేశంలో చాలా అవస్థ పడుతున్నారు, వారిని కూడా పైకి తీసుకుని రావాలని చెప్పి ఆనాడు అంబేద్కర్‌గారు చాలా ఆలోచించారు. అధ్యక్షా, ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారు కూడా affirmative action ద్వారా, ఈ రిజర్వేషన్ బిల్లు ద్వారా, ఈ positive discrimination ద్వారా,మనం ఏ విధంగా అయితే ఎస్సీ, ఎస్టీ, బి.సి., మహిళలకు రిజర్వేషన్ కల్పించి కొద్దోగొప్పో పైకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నామో, అదే విధంగా ముస్లిం సోదరులకు కూడా రిజర్వేషన్ కల్పించి, వారిని కూడా సమాజంలోని మేయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకొని రావడం కోసం రాజశేఖర్‌రెడ్డిగారు కంకణం కట్టుకున్నారు. అయితే ఈ రిజర్వేషనుపై కొంత మందికి అపోహలు ఉన్నాయి. సమాజంలోని కింది వర్గాలను పైకి తేవడం ద్వారా తాము ఏదో నష్టపోతామని కొంత మందిలో దురభిప్రాయం ఉంది. అయితే నేను చెపుతున్నాను, సమాజంలో కింది వాళ్లను పైకి తేవడం ద్వారా మొత్తం సమాజానికి ఉపయోగం జరుగుతుంది, ఎవరికీ నష్టం జరగదు. ఆ ఉంది ఏమిటంటే, ఈ positive discrimination ప్రిన్సిపుల్‌లోనే ఉంది ఏమిటంటే, సమాజంలోని కింది వర్గాలను పైకి తేవడం ద్వారా సమాజంలో అన్ని వర్గాలు, ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, బి.సి.లు, మహిళలు మొత్తం కూడా ఈ సమాజంలో equal citizens , మేము కూడా అందరితోపాటు సమాజంలో కలిసి జీవించవచ్చు అనే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ బిల్లు ద్వారా క్రియేట్ చేశారు. ఈ బిల్లు తేవడం కోసం రాజశేఖర్‌రెడ్డిగారు జస్టిస్ దాళ్వా సుబ్రహ్మణ్యంగారి నాయకత్వంలో ఒక కమీషన్ వేయడమయింది. ఆ కమీషన్ 98 పేజీల రిపోర్టు ఇచ్చింది. అందులో ముస్లింలను ఏ విధంగా పైకి తీసుకుని రావాలో చాలా కూలంకషంగా చర్చించింది.

మన రాష్ట్ర జనాభాలో ముస్లింలు 9.2 శాతం ఉన్నారు. వీరిలో 80 శాతం మంది పేదరికంలో బ్రతుకుతున్నారు. National Sample Survey Organisation చేసిన సర్వే ఈ విధంగా ఉంది. ప్రైమరీ స్కూల్స్‌లో ముస్లిం విద్యార్థుల శాతం 9.45, పదవ తరగతిలో అయితే 6.93 శాతం, ఇంటర్‌లో 6.6 శాతం, డిగ్రీలో 6.17 శాతం, బి.ఇడి లో 2.51 శాతం, ఇంజనీరింగ్‌లో 1.3 శాతం, మెడికల్‌లో 3 శాతం మాత్రమే ఉన్నారు. అంటే 9 శాతం పైగా జనాభా మన రాష్ట్రంలో ఉన్నప్పటికీ ఇంత ఘోరమైన పరిస్థితుల్లో ముస్లిం సోదరులున్నారు. అంటే వారి జనాభా శాతం ప్రకారం సమాజంలో వారు లేకపోవడం అన్నది స్వతంత్ర భారత దేశంలో చాలా దురదృష్టకరమైన సంఘటన. అదే విధంగా ముస్లిం మహిళల్లో అయితే మరీ ఘోరం అధ్యక్షా. వారిలో కేవలం 4 శాతం మాత్రమే లిటరసీ రేటు ఉంది. అనేక మంది ఈనాడు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ, సైకిళ్ల పంప్చర్లు వేసుకుంటూ, సమాజానికి దూరంగా నికృష్టమైన జీవితాన్ని గడుపుతున్నారు. అటువంటి వారిని ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో రాజశేఖర్‌రెడ్డిగారు ఈనాడు ఈ బిల్లును తీసుకుని వచ్చారు. ముస్లింల్లో 67 శాతం మంది నిరుద్యోగ సమస్యతో

బాధపడుతున్నారు. 50 శాతం అయితే కనీసం వారికి ల్యాండ్ కూడా లేదు. నా నియోజకవర్గంలో సుమారు 15 వేల మంది ముస్లిం సోదరులున్నారు. వారిలో చాలా మంది పట్టణాలకు రోజు కూలీ కోసం వెళ్లి చాలా అవస్థలు పడుతున్నారు.

బి.సి. కమీషన్ ఇచ్చిన statistics చూసినట్లయితే, రాష్ట్రంలో మొత్తం 320 మంది ఐఏఎస్‌లు ఉంటే, వారిలో 8 మంది మాత్రమే ముస్లింలు, ఐపిఎస్ లో 183 మంది ఉంటే 5 మంది, ఇండియన్ ఫారెస్టు సర్వీసులో 131మంది ఉంటే ముగ్గురు ముస్లిం అధికారులున్నారు. అదే విధంగా ఇక్కడ 11 మంది ముస్లిం శాసనసభ్యులు ఉన్నారు. ఇద్దరు ఎం.పి.లు ఉన్నారు. జెడ్‌పి ఛైర్మన్ అయితే ఒక్కరూ కూడా లేరు. వైస్ ఛైర్మన్ ఒకరు ఉన్నారు. 13 మంది జెడ్‌పిటిసి మెంబర్లు, నల్గురు ఎం.పి.పి. ప్రెసిడెంట్లు, 289 మంది ఎంపిటిసి మెంబర్లు, 215 మంది ముస్లిం సర్పంచులు ఉన్నారు. అంటే decision making లో ఈ విధంగా ముస్లిం సోదరులు సరైన సంఖ్యలో లేక సమాజానికి దూరంగా చాలా నిక్రష్టమైన బ్రతుకు బతుకుతున్నారు. మనది సెక్యులర్ అని రాజ్యాంగం చెపుతోంది. ముస్లిం సోదరులు ఈ దేశంలో భాగమని మన రాజ్యాంగం చెపుతోంది. కాబట్టి వారిని దేశంలోని అందరితోపాటు పైకి తీసుకొని రావడం కోసం ఏదైతో ఎన్నికల మ్యానిఫెస్టోలో రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారో, ఆ మాటను నిలబెట్టుకోవడం కోసం ఈనాడు ఈ బిల్లును తీసుకుని వచ్చారు........

(శ్రీమతి పి. అరుణ నుండి అంతరాయం )

ఉండమ్మా, చెపుతాను. గత ప్రభుత్వం పుట్టుస్వామి కమీషన్‌ను వేస్తే, అది తొమ్మిది సంవత్సరాలపాటు నిద్రపోయింది. మొన్నటి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కూడా మంగళగిరిలో చంద్రబాబునాయుడుగారు ఒక మాట అన్నారు.

సా.6.00

నేను జీవితంలో బీజేపీతో ప్రయాణం చేయను అని చెప్పారు. ఎందుకధ్యక్షా, ఈ మాట లు చెప్పడం? మనం ఏం చెబుతున్నామో దానికి కట్టుబడి ఉండాలి. ముస్లిం సోదరులు ఎంత బాధ పడుతున్నారో చూస్తున్నాం . రాజశేఖర రెడ్డి గారు ఏ మాట చెబుతారో దానికి కట్టుబడి ఉంటారు. రాజకీయాల కోసం ఒక మాట, ఎన్నికలు అయినాక ఒక మాట చెప్పే అలవాటు కాంగ్రెసు గాని, రాజశేఖర రెడ్డి గారికి గాని లేదని ఈ సభా ముఖంగా చెబుతున్నాను. పోయిన మునిసిపల్ ఎలక్షన్సులో హైదరాబాదులో చంద్రబాబు నాయుడు గారు ఏం చెప్పారు? రెచ్చ గొట్టారు. గుజరాత్‌లో ఏం జరిగింది? ఎన్‌డిఎ హయాంలో ఏం జరిగింది? అధ్యక్షా, గత మునిసిపల్ ఎన్నికలలో ముస్లిముల మనస్తత్వాన్ని చంద్రబాబు నాయుడు గారు గాయపరిచారు. రాజశేఖర రెడ్డి గారు కమిట్‌మెంటుతో ఏం చెప్పారో, అది చేయడం కోసం, మైనారిటీల కోసం, పేద ముస్లిముల కోసం ఈ బిల్లును తెచ్చారని, దీనిని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నాణేనికి ఒక పక్కనే ఇంతవరకూ విన్నాం. ఇంకో పక్క కూడా వినవలసిన అవసరం ఉంది. ఎట్లా అంటే, విద్యాసంస్థలలో ప్రభుత్వ ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్సు కల్పిస్తూ బిల్లును ఈ రోజు చర్చకు ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఇది బుజ్జగింపు రాజకీయాలకు, ఓట్ల రాజకీయాలకు పరాకాష్ట అని చెబుతున్నాను. ముస్లిములకు మత పరమైన రిజర్వేషన్సు అనేవి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1947 ఆగస్టులో జరిగిన రాజ్యాంగ సభలో ఇదే అంశం చర్చకు వచ్చినపుడు ఆ రోజు రాజ్యాంగ సభ ఏకగ్రీవంగా ఆ రోజు మతపరమైన రిజర్వేషన్సు ఈ దేశంలో ఉండటానికి వీలు లేదని, ఈ దేశం లౌకిక దేశమని, లౌకిక రాజ్యాంగం రూపొందించుకోవలసిన అవసరం ఉందని, మతపరమైన రిజర్వేషన్సు ఇస్తే అనేక రకాలైన వినాశనాలకు దారి తీస్తుందని ఆ రోజు వాటిని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో జరిగిన రాజ్యాంగ సభలో వ్యతిరేకించిన విషయం మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఇది ముస్లిములకు మతపరమైన గుర్తింపే గాని, కుల పరమైన గుర్తింపు, రిజర్వేషను కాదు. మత ప్రాతిపదిక

మీద రిజర్వేషన్ను ఉండకూడదని చెప్పి అనేకసార్లు సుప్రీం కోర్టు చెప్పిన విషయమే కాకుండా, నిన్న అలహాబాదు హైకోర్టు అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ విషయంలో ఇచ్చిన తీర్పును కూడా అందరూ ఆలోచన చేయాలని కోరుతున్నాను. రాజ్యాంగంలో ఆర్టికల్ 15 క్లాజు 4 ప్రకారం వెనుక బడిన తనానికి నిర్దుష్టమైన నిర్వచనం ఉందని సభ దృష్టికి తెస్తున్నాను. సామాజికంగా గాని, విద్యాపరంగా గాని వెనుకబడిన వర్గాలను బి.సి.లుగా గుర్తించవలసిన అవసరం రాజ్యాంగపరంగా ఉంది. మన రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన ముస్లిమ్ సోదరులు లడాఫ్, పింజారి, నూర్‌బాషి, వహీదర్ వ్యక్తులకు రిజర్వేషను లబ్ధి ఇప్పటికే ఉంది. ఇప్పుడు ఉన్న ముస్లిములందరినీ ఈ బి.సి.లలో కలిపితే ఇది ఫండమెంటల్‌గా రాజ్యాంగ పద్ధతికి సమస్య అనేది ప్రభుత్వం ఆలోచించడం లేదు.

మన దేశంలో మన రాష్ట్రంలో మైనారిటీలకు ఇప్పటికే రాజ్యాంగపరమైన హక్కులు ఇవ్వాలి కాబట్టి ఆ రోజు ఇవ్వడం జరిగింది. ఈ రోజు మైనారిటీలకు సంబంధించి లింగ్విస్టిక్ మైనారిటీలు, ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్ మైనారిటీలు వీరందరికీ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ను ఉన్నాయి. వారికి రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించాము. మైనారిటీలు ఎడ్యుకేషనులో వెనుకబడి ఉంటారు కాబట్టి, వారిని పైకి తీసుకురావడానికి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ను పెట్టడం జరిగింది. ఈ రోజు ముస్లిమ్ను అందరినీ బి.సి.లలో కలపడం వల్ల మైనారిటీ ఇనిస్టిట్యూషన్ను ఏ విధంగా ఫంక్షన్ చేస్తాయి? వాటి భవిష్యత్తు ఏమిటి? వాటిల్లోకి బి.సి.లను అందరినీ తీసుకుపోతారా? ఏ రకంగా ప్రభుత్వం పరిష్కారం చేస్తారో ఆలోచించారా? ఈ రోజు మన రాష్ట్రంలో 34 మైనారిటీ ముస్లిం ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. బి–ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. ఎంబిఏ కాలేజీలు మైనారిటీలకు 29 ఉన్నాయి. ఎంసిఏ ముస్లిం మైనారిటీ కాలేజీలు 29 ఉన్నాయి. బి.ఎడ్.కి సంబంధించి 43 కాలేజీలున్నాయి. ఈ రోజు ముస్లిములను సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడం విషయంలో బి.జె.పి. వ్యతిరేకించడం లేదు. అందరినీ పైకి తీసుకురావాలి. కాని ఆర్థికంగా వెనుకబడిన కేటగిరీ పెట్టి అందరికీ రిజర్వేషన్ను కల్పించాలి గాని మొత్తం ముస్లిము లందరికీ రిజర్వేషన్ను కల్పించడం వల్ల అన్యాయం జరుగుతుంది. సమాజంలో మత పరమైన చీలిక వస్తుంది.

ఈ బిల్లులో చెప్పారు, ఎవరైతే ఇస్లామును నమ్ముతారో వారందరూ ముస్లిములని అన్నారు. ఇది మత మార్పిడికి దారి తీస్తుంది. ఎవరు దీనిని సర్టిఫై చేస్తారు? ఎవరు చేయాలి? నేను మతం మార్చుకున్నాను అంటే వారికి రిజర్వేషను కల్పిస్తారా? ప్రభుత్వం సర్టిఫై చేస్తుందా? ముస్లిము పెద్దలు సర్టిఫై చేస్తారా?

ఈ రోజు బి.సి.లకు సంబంధించి ఎడ్యుకేషను విషయంలో వీరిని ఆ కేటగిరిలో కలిపాము. నిన్నటి నుంచి ఈ చర్చ జరుగుతోంది. బిసి లకు సంబంధించి ఎడ్యుకేషను ఇనిస్టిట్యూషన్నులో స్కాలరుషిప్పులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు ముస్లిములను అందులో కలపడం వల్ల ఎగ్జిస్టింగ్ బిసిలకు ఉన్న బడ్జెటు సరిపోదు. బిసిలకు ఇప్పుడే స్కాలర్‌షిప్పులు రావడం లేదు. ఇంజనీరింగ్ కాలేజీలలో, వృత్తిపరమైన కాలేజీలలో రీయింబర్స్‌మెంటు చేయడం లేదు. 2004 ఆర్థిక సంవత్సరంలో రీయింబర్సుమెంటు కోసం రూ.13 కోట్ల 21 లక్షలు కేటాయించగా ఈ సంవత్సరం దానిని రూ.6 కోట్లకు కుదించారు. దీని వల్ల 3 లక్షల 50 వేల మంది ఫ్రెష్ విద్యార్థులు రెన్యువల్ కావలసిన వారికి ఫీజు మంజూరు కాదు. బిసిలకు సంబంధించి ఫీజు రీయింబర్సుమెంటు, స్కాలర్‌షిప్పులు సరిపోవడం లేదు అంటూ బిసి విద్యార్థులు నెలల తరబడి ధర్నాలు చేస్తూ వుంటే మరి బడ్జెటు పెంచుతారా? ముస్లిములందరినీ తెచ్చి, కలిపితే వీరి బడ్జెటు పెంచాలి కదా? బిసిలకు సంబంధించిన స్కాలరుషిప్పుల్ని పెంచకుండా వారిని తెచ్చి కలిపితే బిసి లకు ఏ విధంగా న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది? ఆలోచన చేయాలి. ఈ రోజు ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు హడావుడిగా బిసి కమిషను ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకు ఏర్పాటు చేశారంటే, ముస్లిములను బిసిలలో కలపడం కోసం అని ముందే నిర్దేశం ఇచ్చారు. ఈ బిసి కమిషను ఏ విధంగా పని చేయాలో ప్రభుత్వం డైరెక్టుగానో,

ఇన్‌డైరెక్టుగానో నిర్దేశం ఇచ్చి, బిసి కమిషనును ఏర్పాటు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో బిసిలకు సంబంధించి ఎక్కడెక్కడ ఎన్ని జిల్లాలు తిరిగారో ఎన్ని మండలాలు తిరిగారో సర్వే చేశారా? ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ముస్లిములు అందరినీ బిసిలలో చేర్చడం అంటే సహజంగా వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలు అయ్యింది. అయినా ఇంతవరకూ ముస్లిములు వెనుకబడి ఉన్నారంటే దానికి కారణం మీరు కాదా? మమ్మల్ని అంటున్నారు కాని, మేము కారణం కాదు. మేము రాష్ట్రంలో ఎప్పుడూ పరిపాలన చేయలేదు. 58 సంవత్సరాల తర్వాత కూడా ముస్లిములు వెనుకబడి ఉన్నారంటే , ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారంటే దానికి కారణం ఎవరని అడుగుతున్నాను. పరిపాలన చేసిన మీ రెండు పార్టీలే దీనికి కారణం. మీరు పరిపాలించినపుడు ఏం చేశారు?

సా . 6 . 10

కాబట్టి ఈ రెండు రాజకీయపార్టీలు ..........

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఒకవైపు రిజర్వేషన్‌కు వెళ్లవద్దు అంటున్నారు . ఇంకొకవైపు వెనుకబడి వున్నారు అంటున్నారు . ఏమిగా వున్నారో మీరు డిసైడ్ చేసుకుని చెప్పండి . మేము వెనుకడి వున్నారని రిజర్వేషన్ ఇచ్చాము . దగ్గర దగ్గర 7 మంది ఛైర్మన్లుగా గెలిచారు . 14 మంది వైస్ ఛైర్మన్లుగా గెలిచారు . We are committed to it. We are committed for helping Muslims and we will surely see that it is implemented properly. ఇంకా వీలుంటే ఎక్కువ కూడా ఇస్తాము . దాంట్లో డౌట్ లేదు . వారు వెనుకబడి వున్నారో లేక ఫార్వర్డ్ వున్నారో మీరు డిసైడ్ చేసుకుని చెప్పండి .

శ్రీ జి . కిషన్ రెడ్డి : ఎం . ఎల్ . ఏలను చేస్తున్నాము, శాసనసభలో మినిస్టరుగా చేస్తున్నాము, ఛైర్మన్లుగా చేస్తున్నాము, ఇంకా వైస్ ఛైర్మన్లుగా చేస్తున్నాము అంటే ముస్లిం సమాజానికి కావలసింది ఇది కాదు . చిత్తశుద్ధి ఉంటే 58 సంవత్సరాలు ఏమిచేశారు ? స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముస్లింల విషయంలో మీరు ఎందుకు చిత్తశుద్ధితో పనిచేయలేదు ? మీరు వైఫల్యం చెందారా ? లేక ప్రజలు మీరు పూర్తిగా 58 సంవత్సరాలు అధికారం ఇవ్వలేదా ? జవహర్‌లాల్ నెహ్రూ నుండి ఈ రోజు వరకు ముస్లింలు పెద్దశాతంలో కాంగ్రెస్‌కే వోటుచేశారు . మీరు ఎందుకు వారి అభివృద్ధికి పని చేయలేదు ? విద్యాపరంగా ఎందుకు అభివృద్ధి చేయలేదని అడుగుతున్నాను . అనేక రకాలుగా ఈరోజు ఒక రాజకీయ నివేదిక, రాజకీయ విధానాలు ఇవన్నీ ముస్లిం రిజర్వేషను, మత ప్రాతిపదిక మీద రిజర్వేషన్ ఇస్తున్నారు . సామాజికంగా, విద్యాపరంగా వారు వెనుకబడివున్నారని ఆలోచన చేస్తే ఈ రిజర్వేషన్ ఏదైతే ఇచ్చారో ఇది చాలా అన్యాయం . హిందుత్వ వివక్షత ఉన్న కారణంగా కొన్ని వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చాము . వెనుకబడిన వర్గాలకు, షెడ్యూల్డు తెగలు, షెడ్యూలు కులాలు వీరంతా హిందూ సమాజంలో , సామాజికంగా అనేక కారణాలుగా వివక్షతకు గురిచేశారు కనుక ఆ వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చాము . ముస్లిం సోదరులు వివక్షతకు గురి కాలేదు . వారిని ఏ విధంగా బిసి రిజర్వేషన్ క్యాడర్ క్రిందకు తెచ్చి రిజర్వేషన్ ఇచ్చారనే విషయం ఆలోచించాలి . ముస్లింలకు రెండు బెనిఫిట్స్ ఇచ్చారు . ఒకటి మైనారిటీ, రెండవది బిసి క్యాటగిరీ . ఇప్పుడు 100 ఉంటే మూడు ఇచ్చేదాన్ని, అదే 100 లో ఇప్పుడు 5 మందికి పంచుతున్నాము అంటే బిసిలకు అన్యాయం చేస్తున్నామా, న్యాయం చేస్తున్నామా ఈ ప్రభుత్వం ఆలోచించాలి . ఒక్క బిసి హాస్టలు కొత్తగా కట్టలేదు . ఒక్క హాస్టలు కట్టకుండా, ముస్లింలకు బిసి రిజర్వేషన్ కల్పించడం కరక్టు కాదు, బిసిలకు న్యాయం చేస్తున్నామా? అన్యాయం చేస్తున్నామా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది . ఇది పూర్తిగా వోటుబ్యాంకు పాలిటిక్స్ . ఇది ఈ మధ్యలో మన రాష్ట్రానికి సీతారాం ఏచూరి గారు వచ్చారు . రాజ్యాంగ సవరణ చేయకుండా, ముస్లింలకు విద్య, ఉద్యోగాలలో

రిజర్వేషన్ ఇవ్వడం తగదని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు అన్నారు . ఇది చాలా స్వాగతించవలసిన విషయం . ఇప్పటికీ కానిస్టిట్యూషన్ మార్చకుండా ఇప్పుడు ఉన్న రాజ్యాంగంలో ఏ రకమైన చట్టం సుప్రీంకోర్టుకు వెళ్లడానికి అవకాశం లేదు . దీనిని ప్రభుత్వం ఆలోచించాలి . ఈ రోజు ఏదైతే, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు సమాజంలో వున్నారు . ముస్లింలలో వున్న వెనుకబడిన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల క్యాటగరీ క్రిందకు తెచ్చి రిజర్వేషన్ కల్పించండి . భారతీయ జనతాపార్టీ ఎప్పుడూ ముస్లింలలో, వెనుకబడిన సోదరులు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సోదరులకు రిజర్వేషన్ తేవడంలో వ్యతిరేకులం కాము . వారిని ఆ క్యాటగరీ క్రిందకు తెండి . కానీ, ముస్లింలకు బిసి రిజర్వేషన్ కల్పించడం వలన న్యాయం జరగదు . ఇది మతాల మధ్య విద్వేషాలు, వైరుధ్యాలు, విభేదాలు పెంచడానికి ఈ రిజర్వేషన్ ఉపయోగపడుతుంది . బిసి కమీషన్‌కు టైం ఇవ్వకుండా ఈ రకమైన నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు డిక్టేట్ చేసి కమీషన్ నివేదిక పేరుతో రిజర్వేషన్ కల్పించారు . ఇది ముస్లింల మీద ప్రేమతో కాదు . వోటుకోసం ఈ రిజర్వేషన్ కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా కోరేది ఒకటే . రాజ్యాంగ పరంగా సెక్యులర్ కంట్రీలో , లౌకిక దేశంలో మతం పేరుమీద రిజర్వేషన్ అనేది బి . ఆర్ అంబేద్కర్‌గారు ఏ రకమైన అవకాశం ఇవ్వలేదు . ప్రభుత్వాన్ని కోరేది, ముస్లింలను, వెనుకబడిన వర్గాలను ఆదుకోవాలంటే, పేదలను తీసుకుని వచ్చి, ఇబిసి క్యాటగరీ క్రింద రిజర్వేషన్ కల్పించాలి గానీ మతపరమైన రిజర్వేషన్‌ను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది . ఇది రాష్ట్రంలోనే కాదు , అనేక రాష్ట్రాలలో చెడు సంప్రదాయాలు, చెడు విధానాలకు దారితీస్తుంది . ఈ దేశం మతపరంగా చీలిక రావడానికి దోహదం చేస్తుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبر الدین اویسی - ہمارے ساتھی مسٹر کرشنا ریڈی صاحب نے یہ کہے رہے ہیں کہ یہ لوگ مسلمانوں کو ووٹوں کے خاطر ریزرویشن دیئے ہیں- دو، چار مسلمانوں کو وزیروں کا عہدہ دیا گیا- میں یہ کہنا چاہتا ہوں کہ مسلمان چاہے کانگریس میں ہو، تلگودیشم میں ہو یا بی جے پی ہو- وہ اپنا عہدہ اپنے کردار اور قابلیت کی بناء پر عہدہ حاصل کرتے ہیں- اس واسطے نہیں کہ وہ مسلمان ہے انھیں عہدہ دیا گیا- آج مسلمانوں کو جو ریزرویشن دیا گیا ہے ان کے اڈمینسٹریشن کو تسلیم کرتے ہوئے دیا گیا ہے

---

I want to go on record and say that when the reservations are given for Muslims, for instance my son when he grows up, I do not think that he is entitled for reservation in that five percent. There is a layer in that. He should come well prepared. The reservation would be given only to those who are economically backward, financially backward and educationally backward.

پولیس ایکشن کے بعد تخت و تاج لٹنے کے بعد، آصف جاہی حکومت کے خاتمے کہ آندھرا پردیش بننے کے بعد مسلمانوں کی تباہی و بربادی ہوئی اور کسی کی نہیں ہوئی- جاگریں ہماری لٹیں، نوابی ہماری گئیں، تخت و تاج ہمارا گیا، فٹ پاتھ پر ہم آئے، بنڈیاں ڈھکیلنے پر ہم آئے اور رکشے کی پائنڈل مارنے پر ہم مجبور ہوئے- سب کچھ تباہی ہماری ہوئی، بربادی بھی ہماری ہوئی- گورنمنٹ نے بی سی کمیشن کو قائم کرنے میں کوئی جلد بازی نہیں کی-

---

The Backward Class Commission has visited so many districts, so many places and they gathered all the necessary information.

سارے تفصیلات دیکھنے کے بعد مسلمانوں کو بی سی میں شامل کیا گیا- مسلمانوں کو main stream میں لانے کیلئے یہ اقدام کیا گیا جس کی ہم تائید کرتے ہیں-ووٹوں کیلئے کیا گیا ہے یہ لوگ کہتے ہیں-میں پوچھنا چاہتا ہوں کشن ریڈی صاحب سے کہ آپ کی پارٹی کے صدر جناب اڈوانی صاحب جناح صاحب کی مزار پر گئے ان کے سیکولر کردار کی تعریف کی-کیا یہ مسلمانوں کے ووٹوں کیلئے نہیں تھا- خیر یہ نہیں چاہینگے لیکن ان کی جو parent پارٹی آر ایس ایس یہ کہتی ہے کہ اڈوانی کی جو مسلمانوں کو خوش کرنے کی جو پالیسی ہے اس کو ختم کرنا چاہئے- آج مسلمان اپنے وجود کا احساس اتنے طریقوں سے دلا دیئے ہیں کہ کوئی بھی حکمران ملک کے کسی بھی حصہ میں یا ریاست میں مسلمان کو ناراض کر کے حکومت نہیں کر سکتا- اس حقیقت کو اڈوانی اور بی جے پی بھی مسلمانوں کو قبول کرنے پر مجبور ہو گئی-اور اس حقیقت کا نتیجہ ہے کہ ہمارے چندر بابو نائیڈو صاحب بھی بولے کہ زندگی میں کبھی بھی اب بی جے پی کے ساتھ نہیں رہونگا- مسلمانوں کا وجود آج ہندو ہونے دو مسلمان ہونے دو، ہر طبقہ، ہر مذہب کو ماننے والوں کو ساتھ لے کر چلنا ہے-آج اس چیز کو ہر ایک سمجھ رہے ہیں کہ ہندوستان ایک سیکولر ملک ہے سیکولر پر جو رہیگا وہی حکومت کریگا-جب اڈوانی صاحب جناح صاحب کے مزار پر جا کر ان کی تعریف کرتے ہیں کیا یہ مسلم ووٹ بنک کیلئے نہیں تھا- میں اعتراض کرتے ہوئے یہ کہونگا کہ کوئی بھی مسلم وزراء ہونے دو-

సా. 6.20

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను అనేది, మన దేశానికి అనేక మంది ఇతర దేశాలకు చెందిన పెద్దలు వస్తూ వుంటారు. అట్లా వచ్చిన వారిని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారి సమాధి దగ్గరకు తీసుకెళతాము. ఇందిరా గాంధీ గారు ఎమర్జన్సీ పెట్టారు, ఈ దేశంలో పత్రికా స్వేచ్ఛకు భంగకరమైన పనులను చేసారు, అందరినీ అరెస్ట్ చేసారు అని అంటామా, అనము. ఆమె చాలా మంచి వారని, చాలా గొప్పవారని అంటాము. అట్లాగే జిన్నా గారిలో వున్న మంచి తనం గురించి చెప్పడం జరిగింది, వారు చాలా గొప్పవారని చెప్పడం జరిగింది.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీమతి బి.శారారాణి : అధ్యక్షా, 2004 జూలై 12వ తేదీన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి జి.ఒ. ఎంఎస్. 33 ద్వారా రాజ్యములోని విద్యా సంస్థలలో, ఉద్యోగాలలో, రాష్ట్రంలోని ముస్లిమ్‌లకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయించి, జూన్ 20వ తారీఖు, 2005 నాడు గవర్నరు గారిచే ఆర్డినెన్స్ జారి చేయించడం జరిగింది. దానిని ఫస్ట్ సెషన్‌లోనే తెలంగాణా రాష్ట్ర సమితి కూడా స్వాగతించడం జరిగింది. నేడు మన దేశంలో పరిశీలించినట్లయితే, ముస్లిమ్‌లు అధిక శాతం మంది స్లమ్ ఏరియాలలో జీవిస్తున్నారు. వారు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి పోతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ముస్లిమ్‌ల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా మారుతున్న క్రమంలో ప్రభుత్వం వారి కోసం చక్కటి పథకాలను ప్రకటించవలసిన అవసరం ఎంతైనా వుంది.

రాష్ట్ర జనాభాలో 9.2 శాతంగా వున్న ముస్లిమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ రిజర్వేషన్ వల్ల గతంలో అంటే 1992 నవంబరు 16వ తేదీన రిట్ పిటిషన్ నెం.క్రైమ్ నెం.97/1991లో ఇందిరా షెనయ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భారత సుప్రీం కోర్టు రిజర్వేషన్‌లు మొత్తం సీట్లలో కాని, ఉద్యోగాలలో కాని, 50 శాతం మించరాదని తీర్పునిచ్చింది. అయితే అంతకు ముందు వున్న ఎస్.సి./ఎస్.టి./బి.సి. వర్గాల వారికి ఇచ్చిన రిజర్వేషన్ 46 శాతం వుండగా, ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలను బి.సి. ల జాబితాలో చేరుస్తూ, వారికి అన్ని విద్యా సంస్థలలో, ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం వల్ల మొత్తం అన్ని వర్గాలకూ కలిపి ఇచ్చిన రిజర్వేషన్లు 51 శాతం అవుతాయి. ఇది సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధం కనుక రిజర్వేషన్ విషయంలో రాజ్యాంగపరమైన, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారంగా దేశంలోని బలహీన వర్గాల ప్రజలను విద్యా విషయకంగా, మరియు ఆర్థిక విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగుపరచవలసిన అసరం ప్రభుత్వానికి ఎంతైనా వుంది. ఈ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభా మొత్తం 75 శాతం కంటే ఎక్కువగా వుంది. ఈ విధంగా జనాభాలో అధిక శాతంగా వున్న వెనుకబడిన తరగతుల వారికి సామాజిక న్యాయం కల్పించవలసిన అవసరం వుంది. ముస్లిమ్‌లకు ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తున్న తరుణంలో బి.సి. కమీషన్ యొక్క అభిప్రాయాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అంతే కాకుండా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారంగా ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను ముస్లిమ్‌లలో వున్న ధనిక వర్గాల వారు పొందకుండా, వారిని ప్రక్కన పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

ఎందుకంటే రిజర్వేషన్ ప్రక్రియ ద్వారా ప్రయోజనం పొందవలసిన వారు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన ముస్లిమ్‌లే కాబట్టి ధనికులు ఇందులో లేకుండా చూసుకోవాలి. రాష్ట్రంలో వున్న ముస్లిమ్‌లకు ఇంత వరకూ ఏ విధమైన ప్రాధాన్యమూ ఉద్యోగాలలో లేదు. అందుకని ముస్లిమ్‌లకు కల్పించిన ఈ రిజర్వేషన్‌లలో ఏ విధమైన అక్రమాలూ జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ, అన్ని రంగాలలో ఈ విధానాన్ని అమలు చేయడానికి సక్రమమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ముస్లిమ్‌లకు 5 శాతం రిజర్వేషన్ అంటే చాలా తక్కువ కాబట్టి ప్రైవేటు విద్యా సంస్థలలో కూడా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తే బాగుంటుంది. అయితే ఇదివరకే బాక్‌వర్డ్ క్లాసెస్ జాబితాలో చేర్చబడిన దూదేకుల, పింజారి, లద్దాఫ్, నూర్‌బాష్, మహత్తర్ వంటి వర్గాలకు చెందిన ముస్లిమ్ ప్రజలు వున్నారు కాబట్టి అట్టివారు ఈ రిజర్వేషన్‌కు అర్హులు కారు కాబట్టి వారి విషయంలో జాగ్రత్తలు వహించి, మిగిలిన ముస్లిం వర్గాల వారికి ఈ రిజర్వేషన్లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్ సదుపాయం ఈ మధ్యనే పూర్తిచేయబడిన ఎంసెట్, ఇతర పోటీ పరీక్షల విషయంలో కౌన్సిలింగ్‌లో అమలు పరచబడిందా లేదా అనేది సంబంధిత మంత్రిగారు తెలియజేయాలని కోరుతూ ఈ అవకాశాన్నిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, అసెంబ్లీలో వున్న అన్ని పక్షాల వారూ ఈ బిల్లుకు అనుకూలంగా మాట్లాడారు. కిషన్ రెడ్డిగారి గురించి నేను ఏమీ అనదలచుకోలేదు, వారి పార్టీ సిద్ధాంతానికి ఆయన న్యాయం చేసారేమో కాని, ఆ విషయాన్ని పక్కన పెడితే, అందరికీ ధన్యవాదాలమ తెలుపుతున్నాను. బేసిక్‌గా అన్ని పక్షాల వారూ మాట్లాడారు, కొన్ని సూచనలు ఇచ్చారు. డైరక్టుగా ఈ బిల్లులో పొందుపరచిన ప్రతిపాదనలకు ఆటంకపరిచేవి కాని, మార్పులూ, చేర్పులు చేసే సూచనలు కాని, ఇందులో ఏమీ లేవు. దీని

ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ కోసం ఏమేమి చేస్తే బాగుంటుందనే విషయంపై చాలా మంది చాలా సూచనలు చేయడం జరిగింది. క్లారిటీ కోసం ఒక్క విషయం క్లియర్ చేయదలచుకున్నాను.

ముస్లిమ్‌లకు ఇప్పుడు ఇస్తున్న 5 శాతం రిజర్వేషన్‌కు, బిసిలకు ఇస్తున్న 25 శాతం రిజర్వేషన్‌కు సంబంధం లేదు. ఇప్పుడు ఆల్‌రెడీ ఇస్తున్న 46 శాతానికి అదనంగా ఇచ్చే 5 శాతం మాత్రమే. స్కాలర్‌షిప్ విషయాన్ని సి.ఎం. గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. బి.సి.లకు ఇచ్చే రిజర్వేషన్లకు ప్రపోర్షనేట్‌గా అడ్మిషన్స్‌కు వచ్చే ముస్లిమ్ మైనారిటీల వారికి, ఇన్‌కమ్ క్రైటీరియాగా నిర్ణయించాము కాబట్టి దానిని కన్సిడర్ చేసి ఖచ్చితంగా వారికి డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఎందుకంటే ఎంతో చిత్తశుద్ధితో చేస్తున్న వ్యవహారమే కాని, ఏదో ఆషామాషీగా, ఓట్ల కోసం చేసే వ్యవహారం కాదు. ఈ రోజున నేను గర్వంగా చెబుతున్నాను. మా ప్రభుత్వం డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వాన చరిత్రలో నిలబడుతుంది. ఎందుకంటే ఇంత ధైర్యం ఎవరికీ లేదు. అంత ధైర్యంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పెట్టినపుడు మేము చేయగలుగుతామా అనే భయం వున్నప్పటికీ, జి.ఒ. ద్వారా తీసుకు వస్తే ఇమ్మీడియట్‌గా రెండు సార్లు ఫెయిల్ అయ్యాము. కోట్ల విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా మేము జి.ఒ. చేసినపుడు కోర్టు దానిని కొట్టివేయడం జరిగింది, ఆ తరువాత మేము అధికారంలో లేకపోవడం జరిగింది.

ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత కోర్టు ఆదేశాల ప్రకారం మేము ఇమ్మీడియట్‌గా ఒక కమీషన్‌ను ఏర్పాటు చేస్తే, ఆ కమీషన్ జిల్లా జిల్లాకూ తిరిగి, అందరినీ సంప్రతించి, ఒక బ్రహ్మాండమైన రిపోర్టు ఇస్తే, ఆ కమిషన్ రికమండేషన్స్‌ను గవర్నమెంట్ ఆమోదించడం జరిగింది, మరి అప్పుడు సెషన్ లేదు కాబట్టి మేము ఆర్డినెన్స్‌ను ఇచ్చి, ముస్లిమ్‌లకు 5 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తాని మేము ఇచ్చిన హామీని ఫుల్‌ఫిల్ చేసుకుంటూ, ఎంప్లాయ్‌మెంట్ కోసం కూడా అదే రకంగా చర్యలు తీసుకుంటున్నాము.

మీరు ఏదైతే జనరల్ సూచనలు ఇచ్చారో వాటినన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటాము. దీనిని బలపరిచిన అన్ని పక్షాల వారినీ హృదయపూర్వకంగా అభినందిస్తూ, సి.పి.ఎం. వారు అమెండ్‌మెంట్ ఇచ్చినా దానిని ఇన్‌సిస్ట్ చేయనందుకు వారిని కూడా హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is :

" That the AndhraPradesh Commission for Backward Classes (Amendment) Bill, 2005 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం కంటే పెరగకూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా రిజర్వేషన్స్ కల్పించినందుకూ, రాజ్యాంగంలో పొందుపరచిన లౌకిక వ్యవస్థకు భంగం కలిగే విధంగా మతపరమైన రిజర్వేషన్స్ కల్పించినందుకూ, ముస్లిమ్‌లను బి.సి..లలో చేర్చి, బి.సి.లకు అన్యాయం చేసినందుకూ, భారతీయ జనతా పార్టీ తరఫున ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

( భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేసారు )

సా.6.30

SRI D. SRINIVAS: Sir, I would like to set the records straight. సుప్రీం కోర్ట్ చాలా క్లారిటీతో జడ్జిమెంట్ ఇచ్చింది. 50 శాతం దాటే ప్రయత్నం చేయరాదన్నది. But, then again, it varies from State to State depending upon the population. రిలవెంట్ స్టేట్స్‌లో ఇక్కడ వీకర్ సెక్షన్ పర్సంటేజ్ 80 వరకూ ఉంది కాబట్టి 59 పర్సంట్ ఇవ్వడంలో ఏమీ తప్పు లే దు. వారు ప్రొటెస్ట్ చేస్తే ఫరవాలేదు. క్రీమీ లేయర్ అనే కాన్సెప్ట్‌తో పెట్టారు. It is not applicable to everybody. కాబట్టి జాగ్రత్త తీసుకొని చేయడం జరిగింది.

MR. SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3 and Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3 and Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 and 3 and clause 1 - Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ నోముల నర్సింహయ్యః వారు నాకు ధన్యవాదాలు చెప్పారు. వారు సంతోషకరమైన మూడ్‌లో ఉన్నారు. రోశయ్యగారు ఇక్కడ ఉన్నారు. బి.సి. విద్యార్థులకు దాదాపు 80 శాతం మందికి స్కాలర్‌షిప్ రాలేదు. వారు చదువుకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారు. వారికి ఒక వాగ్దానం ఇవ్వమనండి. వారంతా సంతోషపడతారు. దయచేసి ఆ రకమైన ఆలోచన రావాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I shall now request the Minister to move the Motion for passing the bill.

శ్రీ డి. శ్రీనివాస్ః నోముల నర్సింహయ్య గారు ప్రతిపాదన పెట్టారు. నేను క్లియర్ చేయదలచాను. గత ప్రభుత్వంకన్నా కూడా మేము బి.సి స్కాలర్‌షిప్స్‌కి ఎక్కువగా అలొకేట్ చేసాము. వారి కన్నా ఎక్కువగా అలాట్ చేసాము. అందరి విద్యార్థులకు ఇవ్వాలనేది మా ఉద్దేశ్యం. లేదనే భావన కాదు. సాధ్యమైనంతవరకూ మేము కవర్ చేసే ప్రయత్నంలో ఉన్నాము. మొత్తం రాష్ట్ర ప్రభుత్వ డబ్బు వల్ల జరుగుతోంది. We will try to be liberal as far as possible, but due to financial constraints, ఎటువంటి వత్తిడులకు గురైనప్పటికీ సాధ్యమైనంత వరకూ విద్యార్థులందరికీ ఇచ్చే ప్రయత్నం చేస్తాము. ఒక సమీక్ష పెట్టుకొని త్వరలో దీనికి ఎక్కువ డబ్బు కేటాయించే ప్రయత్నం చేస్తాము. రానున్న బడ్జెట్‌లో ఇంకా కొంచెం అమౌంట్ ఎక్కువ చేసే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నా ను.

SRI D. SRINIVAS (MINISTER FOR RURAL DEVELOPMENT AND BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 2005 (LA.Bill No. 20 of 2005) be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 2005 (LA.Bill No. 20 of 2005) be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యాసంస్థలలో సీట్లు, రాష్ట్రపరిధిలోని పబ్లిక్ సర్వీసులలో నియామకాలు లేదా పదవులలో ముస్లిం కమ్యూనిటీకి రిజర్వేషన్లు సమకూర్చు బిల్లు

**(2005, ఎల్.ఎ.నెం.21)(ఆమోదించబడినది)**

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Reservation of seats in the Educational Institutions and of appointments or posts in the Public Services under the State to Muslim Community Bill, 2005 (LA.Bill No.21 of 2005) be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2 to 8, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 8, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 8, Clause 1 - Enacting Formula and long Title were added to the Bill.

MR. SPEAKER: I shall now request the Minister to move the Motion for passing the Bill.

SRI D. SRINIVAS (MINISTER FOR RURAL DEVELOPMENT AND BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Reservation of seats in the educational institutions and of appointments or posts in the Public Services under the State to Muslim Community Bill, 2005 (LA.Bill No.21 of 2005) be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Reservation of seats in the educational institutions and of appointments or posts in the Public Services under the State to Muslim Community Bill, 2005 (LA.Bill No.21 of 2005) be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow ie., Thursday, the 6th October, 2005 in the Evening Sitting:

1) The Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005.

2) The Andhra Pradesh School Education Teachers and other employees (Abolition of existing service cadres and Regulation of Recruitment and conditions of Service) Bill, 2005.

3) The Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2005.

4) The Andhra Pradesh Excise (Fourth Amendment) Bill, 2005.

5) The Andhra Pradesh (Regulation of Wholesale Trade and Distribution and Retail Trade in Indian Liquor, Foreign Liquor, Wine and Beer) (Amendment) Bill, 2005.

6. The Andhra Pradesh Mineral Bearing Lands (Infrastructure) Cess Bill, 2005.

7. The Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2005.

The Amendments to the Bills will be received upto 10.00 AM tomorrow ie., 6th October, 2005.

The Minister for Marketing will move the Motion for taking into consideration the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005.

## ప్రభుత్వ బిల్లులు

### 4. 2005, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు, జీవధన ) మార్కెట్లు (సవరణ) బిల్లు (2005, ఎల్.ఎ.నెం.9 )(ఆమోదించబడినది)

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MARKETING): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005 (LA Bill No. 9 of 2005) be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు ఒకసారి ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యాలను సభకు వివరిస్తే బాగుంటుంది. దాని తర్వాత మాట్లాడవచ్చు.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అమెండ్‌మెంట్ యెక్క ప్రధానమైన ఉద్దేశ్యం ఏమిటంటే, ఇంతకుముందు మార్కెట్ కమిటీలో ఉండే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 14 మంది. అయితే ఇప్పుడు 18 మందికి పెంచడం జరిగింది. ముగ్గురు గ్రోయర్స్, ఒక బైయ్యర్ ఉంటారు. స్పెషల్ మార్కెట్ కమిటీస్ ఏర్పాటు చేయడానికి నిర్ధేశించబడింది. ప్రైవేట్ మార్కెట్స్ కూడా ఏర్పాటు చేయాలని తద్వారా రైతులకు లాభదాయకమైన గిట్టుబాటు ధర వచ్చే ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆలోచన. అలాగే కాంట్రాక్ట్

ఫార్మింగ్ కూడా ఉంది. రైతులు వ్యవసాయం మొదలు పెట్టినప్పుడు గిట్టుబాటు ధర వచ్చేముందు కొనుగోలు ధర ద్వారా ఒక అగ్రిమెంట్ సైన్ చేసి, చట్టబద్ధత అవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ కారణాలతో వీటిని బిల్లు రూపంలో తెచ్చామని తెలియచేస్తున్నాను.

( గౌ. సభ్యులు శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు ఎయిమ్స్ అండ్ అబ్జక్ట్స్ బుక్‌లో ఉన్నవి చెప్పారు. ప్రధానంగా రైతాంగం గురించి ఎక్కువ మాట్లాడుతున్న ప్రభుత్వం ఈబిల్లు తీసుకువచ్చి ఒకసారి బ్యాక్ గ్రౌండ్, ఒక్కసారి ఏమ్స్ అండ్ అబ్జక్ట్స్‌లో కాంట్రాక్ట్ ఫ్రేమింగ్ ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన విషయం ఉందంటే అది కాంట్రాక్ట్ ఫార్మింగ్. ఇక్కడ వారు దానిని వ్యతిరేకించారు, అక్కడ వెళ్లి దాని మీద ప్రేమ ఎక్కువ చూపారు. ప్రేమ అంతటితో ఆగలేదు. తరువాత ప్రైవేట్ మార్కెట్ యార్డ్స్ అన్నారు. ప్రైవేటీకరణ వద్దు అన్న వ్యక్తి, ఈనాడు ప్రైవేట్ మార్కెట్ యార్డ్స్ కొత్తగా ఏర్పాటు చేసే దిశగా పయనిస్తున్నారు. అందుకుగాను ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇవి కాక స్పెషల్ మార్కెట్స్ ఏర్పాటు చేయడం, నేషనల్ ఇంటిగ్రేడ్ ప్రొడ్యూజ్ మార్కెట్స్ ఏర్పాటు చేయడం కూడా ఉంది. దీనిలో మంచి, చెడు ఉంది. భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రధానంగా కొన్ని అంశాలు ప్రభుత్వం ముందు పెట్టదలచుకుంది. కార్పొరేట్ ఫార్మింగ్ గురించి చెబుతున్నారు. ఈ కాంట్రాక్ట్ ఫార్మింగ్ డెఫిసిట్‌గా కార్పొరేట్ ఫార్మింగ్ వైపు వేసే తొలి అడుగు. ఈ రోజు పెద్ద పెద్ద కంపెనీలను ముందుకు తీసుకువచ్చి చిన్న చిన్న రైతులకు కాంట్రాక్ట్ ఇవ్వమనడం .....

( అంతరాయం )

కుప్పంలో వచ్చిన ప్రాజెక్ట్‌అని అటు వైపు నుండి వారంటున్నారు. ఆ ప్రాజెక్ట్ మాడల్‌గా ఇరిగేషన్ సిస్టంని ఇంప్రూవ్ చేయాలని పెట్టింది . మైక్రో ఇరిగేషన్, ముందుకు పోతున్నారు. ఈనాడు వారే చంకలు గుద్దుకుంటూ బాగా ఉంది, మైక్రో ఇరిగేషన్‌ని మరింత అభివృద్ధి చేస్తామని ముందుకు పోతున్నారు. మంత్రులను అడిగితే చెబుతారు. కాంట్రాక్ట్ పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించిన ముఖ్యమంత్రి ఈ పరిస్థితిలో అక్కడికి వెళ్లిన తరువాత దీనిని ఎంకరేజ్ చేస్తున్నారు. భవిష్యత్తులో కార్పొరేట్ ఫార్మింగ్ వైపు పోవడం జరుగుతుంది. ఈనాడు టొబాకో బాగా ఉన్న బైయర్ ఐటిసి తప్ప వేరే బైయర్స్ లేరు. కాంట్రాక్ట్ ఫార్మింగ్ ఈనాడు ఇక్కడ పెడితే ఐటిసి చేతుల్లో రైతులు బక్కచిక్కిపోయే పరిస్థితి ఉంది. ఐటిసి లాంటి పెద్ద కంపెనీ చేతుల్లో చిన్న చిన్న మార్జినల్ రైతులు పడితే, అతను రేపు తన హక్కులను, వీరు ఏమయితే చట్టంలో కల్పిస్తున్నారో ఆ హక్కులను ఎస్టాబ్లిష్ చేసుకునే పరిస్థితి ఉందా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది.

సా.6.40

ఆలోచించాల్సిన అవసరం ఉందని చెపుతున్నాను. కాంట్రాక్ట్ ఫార్మింగ్ పేరుతో రైతుకి సంకెళ్లు వేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం, పోతోంది. రైతుకి సంకెళ్లు వేసే పరిస్థితిని కల్పించ వద్దని చెపుతున్నాను. ఓ నాలుగైదు ప్రభుత్వ మార్కెటు యార్డులు తప్ప మిగిలినవి సక్రమంగా పనిచేయలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ మార్కెటు యార్డులకు సమాంతరంగా ప్రయివేటు మార్కెట్ యార్డుని ఏర్పాటు చేస్తే, ప్రభుత్వ మార్కెటు యార్డులు పూర్తిగా నిర్వీర్యమైపోతాయని తెలియజేస్తున్నాను. ప్రైవేటు మార్కెట్ యార్డులపై, ప్రభుత్వ నియంత్రణ ఏమాత్రం ఉందో ఈ బిల్లులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ బిల్‌లో రెండు మూడు అంశాలను జోడించారు. ప్రస్తుతం ఉన్న మార్కెటు యార్డు సభ్యుల సంఖ్య పెంచడానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం పెంచుకోవచ్చు. చిన్న చిన్న ట్రేడ్స్ ఎవరు పెట్టాలి, ఏమిటన్న విషయాలను చెప్పాలి కదా. ఇంత ముఖ్యమైన బిల్‌ని తీసుకువచ్చేప్పుడు అవేర్‌నెస్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మార్కెట్ యార్డుల పరిస్థితిని చూస్తున్నాము. గుంటూరులో మార్కెట్ యార్డుకి రైతు సరకు తీసుకువచ్చి, వారం రోజులు అక్కడే పడుకొన్నా కనీసం

పలకరించిన పరిస్థితి ఉందా, అని అడుగుతున్నాను. జిల్లా కలక్టర్, సి.ఎస్. మొత్తం యంత్రాంగం ఉన్నా రైతుని పలకరించే పరిస్థితి నేడు లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు మార్కెటు యార్డు వారి దయాదాక్షిణ్యాలపై రైతుని వదిలేస్తారా అని అడుగుతున్నాను. రైతులకు గిట్టుబాటుధర లేనప్పుడు, సీజన్ చివర్లో మినిమం సపోర్టు ప్రైస్ లేక మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం ద్వారా, ఇంట్రడ్యూస్ చేసిన మిర్చి గురించి చెపుతున్నాను. మినిమం సపోర్టు ప్రైస్ అనౌన్స్ చేశారు. తక్కువ ధరకు అమ్ముకొన్న పరిస్థితిని చూశాము. ధరలపై నియంత్రణ ప్రైవేటు మార్కెటు యార్డులో ఎట్లా ఉంటుంది. మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్‌లో అవసరమైనప్పుడు, ప్రైవేటు మార్కెట్ యార్డులవారు ఏవిధంగా చేస్తారని అడుగుతున్నాను. రైతులను ఎట్లా కాపాడతారు. ఎవరి దయా దాక్షిణ్యాలపై రైతులను వదిలివేస్తున్నారో స్పష్టంగా చెప్పాలి. పత్తి, మొక్కజొన్న వంటి వాటి విషయంలో సి.సి.ఐ., మార్క్‌ఫెడ్, నాఫెడ్ లాంటి సంస్థలు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. వీరి నియంత్రణ లేక పోతే, వీరి ఇంటర్వెన్షన్ లేకపోతే, సపోర్టు లేకపోతే, ప్రయివేటు మార్కెట్ యార్డు నడిచే పరిస్థితి వస్తే, సర్వ స్వతంత్ర రాష్ట్రంగా, ఈస్ట్ ఇండియా కంపెనీలాగా తయారుచేసే దిశగా అడుగులు వేస్తున్నామేమో అన్న విషయాన్ని ఆలోచించాలి. వ్యాపారం కోసం మార్కెటు యార్డులు క్రియేట్ చేస్తే, వ్యాపార నియంత్రణ పేరుతో రైతాంగాన్ని వారి గుప్పెట్లో పెట్టుకొనే పరిస్థితి ఉంది. కాంట్రాక్ట్ ఫార్మింగ్ లో కొంత వరకు షుగర్ ఫ్యాక్టరీలను చూడగల్గుతున్నాము. Contract farming including market yard అనే కాన్‌సెప్ట్ లో తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. దీని విషయం ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను. స్పెషల్ మార్కెట్స్ తీసుకు వస్తామని అంటున్నారు. వీటి గురించి బిల్‌లో స్పష్టంగా చెప్పలేదు. గుంటూరు లో మిర్చి, టొబ్యాకో తదితర పంటలు పండితే స్పెషల్ మార్కెట్ అనంతపూర్‌లో వేరుశనగ మార్కెట్ యార్డులో క్రియేట్ చేసుకొనే పరిస్థితి ఉంది. ఇది ఎంత పొరపాటు అంటే, మార్కెట్ ఫోర్సు అన్నింటిని కాదని, ఒక ఇండిపెండెంట్ ఆర్గనైజేషన్‌ని క్రియేట్ చేసి, వారి చేతుల్లో మార్కెట్ ప్రొడక్షన్ డిమాండ్ కంట్రోల్ వారికి పెడితే మార్కెట్ ఎకానమీఅనే ప్రిన్సిపుల్ తో పనిచేయడు. చివరికి నష్టపోయేది రైతే. బిల్‌లోని డిస్‌ప్యూట్ విషయానికి వస్తే, ఎక్కడైనా డిస్‌ప్యూట్ వస్తే, రైతుకి గానీ, కంపెనీకి గానీ డిస్‌ప్యూట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఉంటాడు. within One month లో చేసుకోవాలి. Objectives and concepts బాగానే ఉన్నాయి. ఈ రోజు మార్కెటు యార్డులో సెక్రెటరీలు ఉన్నారు. ఆయన ఐ.టి.సి. లాంటి సంస్థకి, ఒక బక్కచిక్కిన రైతుకి మధ్య డిస్‌ప్యూట్ వస్తే, అతను తీర్పు ఇచ్చే స్థాయిలో ఉన్నట్లు అతనికి క్వాలిఫికేషన్స్ కాంపిటెన్స్ ఉందా అన్నది ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వ వ్యవస్థలో ఇలా ఉండే పరిస్థితులు, ప్యార్లల్ ప్రైవేటు ఆర్గనైజేషన్‌లో క్రియేట్ చేస్తే, అక్కడ ఉన్న అధికారి డిస్‌ప్యూట్ సెటిల్ చేస్తారా అనేది ఒక అంశం. మరోక క్లాజ్ ఉంది. This is not challengeable in any court of law. Any action taken or any order passed in accordance with the terms and conditions of the contract farming Agreement shall not be called in question in any court of law. అంటే ఆ అధికారిగా ఎవర్ని పెడుతున్నామో తెలియదు. ఆయన కాంపిటెన్స్ ఏమిటో తెలియదు. అతను రేపుప్రొద్దున రైతుకి వ్యతిరేకంగా తీర్పు చెపితే, కోర్టుకి వెళ్లడానికి కూడా రైతులకి అవకాశం లేకుండా చేసే ఈ చట్టాన్ని ఆమోదించడం సవ్యమా, భావ్యమా అని అడుగుతున్నాను. అధ్యక్ష స్థానంలో ఉన్న మీరు కూడా రైతు కుటుంబం నుండి వచ్చారు. Small and marginal farmers యొక్క రైట్స్‌ని ప్రొటెక్ట్‌చేయాల్సిన ప్రభుత్వం ఒక ప్రయివేటు ఆర్గనైజేషన్ చేతిలోదత్తత కట్టుపడే పరిస్థితి వస్తే రైతుకి దిక్కెవరు. మల్టీ నేషనల్ కంపెనీలు గ్లోరియస్‌పిక్చర్ క్రియేట్ చేస్తారు. విత్తనాలు, నీరు, ఫెర్టిలైజర్స్ ఇస్తామని అగ్రిమెంట్ చేసుకొని, సీజన్ అనుకూలించకపోతే రోగాలు వచ్చి నష్టపోతే ఆ రైతుకి కాంపెన్సేషన్ ఇచ్చే మార్గం దీంట్లోకనిపించడం లేదు. అతను మాత్రం కాంట్రాక్ట్ సంకెళ్లలో బంధీ అవుతాడు. కంటితుడుపు చర్యగా అతని టైటిల్ డీడ్ మారదని, కాంట్రాక్ట్ ఫార్మింగ్‌లోకి రాదన్న విషయం మాత్రం బిల్‌లో పెట్టారు. టైటిల్ డీడ్ మారకపోయినప్పటికి, చాలా సీరియస్ రిపర్కషన్స్ ఉన్న పరిస్థితి ఈ బిల్లులో కనిపిస్తున్నది. MNC vs Small farmers అనే situation ని ఈ ప్రభుత్వం క్రియేట్ చేస్తున్నది. రైతులకు ఏరకమైన సపోర్టులేని చట్టాన్ని తీసుకువస్తోంది. రైతులకు మేలుచేసే పరిస్థితి కనిపించడం లేదు. NDDB లాంటి ఆర్గనైజేషన్‌ని ఆంధ్ర ప్రదేశ్‌లో తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశారు. NDDB పైన భిన్న స్వరాలు ఉన్నాయి. ఒక ఇండియన్ జెయింట్ NDDB లాంటి వ్యవస్థని పెడితే, ఇక్కడ ఉన్న విజయడెయిరీ, ఇతర డెయిరీలు ఆ పద్ధతిలో ఎంత మాత్రం తట్టుకోగలుగుతాయన్న ఆలోచనలు గతంలో జరిగాయి. ఈ రోజు తాత్కాలికంగా లబ్ది జరగవచ్చని అనుకోవాలి.

(అంతరాయం)

మార్కెట్ ఎకానమికి వ్యతిరేకంగా, కాంపిటెన్స్ క్రియేట్ చేయకుండా, రైతుని ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పద్ధతిలో చేయడం సరైన చర్య కాదు. రైతులకు మంచి జరగాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంటే, ఈ బిల్ ని వెంటనే సెలక్ట్ కమిటికి రెఫర్ చేయండి. అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించమని తెలియజేస్తున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ :- అధ్యక్షా, మార్కెట్ యార్డుకి సంబంధించిన అమెండ్‌మెంట్ తీసుకు వచ్చారు. దాని వల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి చాలా మేలు జరిగే అవకాశం ఉంది. స్పెషల్ మార్కెట్‌లు , సపరేట్ మార్కెట్ కమిటీలకి అమెండ్‌మెంట్ తీసుకు వస్తున్నారు. దానికి, ముఖ్యంగా సెంట్రల్ గవర్నమెంట్ మార్కెట్ కమిటి రిఫామ్స్‌పై ఒక ఎక్స్‌పర్ట్ కమిటి వేశారు. అ కమిటి చేసిన రికమండేషన్స్ ప్రకారం, ఏ రాష్ట్రంలోనైతే, అమెండ్‌మెంట్ చేసిన తరువాత ప్రభుత్వ మార్కెట్ యార్డులను చేసారో ఆ స్టేట్ మార్కెట్‌ని నిర్మించడంలో కానీ, మార్కెట్ యార్డుని నిర్మించడానికి కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కి 25% సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీని ఇస్తోంది. ఆ రకంగా మార్కెట్‌లో లోకల్‌గా ఉన్న రైతులను కో-ఆర్డినేట్ చేయడానికి, రైతులకు సరైన ధర లభించడానికి ఉపయోగపడుతుందని ఎక్స్‌పర్ట్ కమిటి రికమండ్ చేయడం జరిగింది.

సా. 6.50

దాని ప్రకారం ఇవ్వాళ మన దేశంలో చాలా స్టేట్స్ ఆ రకమైన అమెండ్‌మెంట్ చేస్తున్నారు. అదే విధంగా, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో అటువంటి సవరణ చేసినట్లయితే మనకు 25 శాతం సబ్సిడీ వచ్చే విధంగా ఎలిజిబిలిటీ వస్తుంది. ఎందుకంటే మార్కెట్ యార్డులో స్పెషల్ (సెపరేట్ ) కమోడిటీస్ కోసం మనం స్పెషల్ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ రోజు విజయవాడ వద్ద ఉన్న ' నున్న ' మార్కెట్ యార్డును తీసుకున్నట్లయితే స్పెసిఫిక్‌గా అక్కడ ప్రొడక్షన్ మామిడి పళ్లు . అందువల్ల , దానికోసం అక్కడ ఒక ప్రత్యే మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మన రాష్ట్రంలో ఎక్కడైతే స్పెసిఫిక్ కమోడిటీస్ మార్కెట్ చేసే అవకాశం ఉందో అక్కడ , స్పెషల్ మార్కెట్ యార్డులను నిర్మించడానికి అన్ని రకాలా అవకాశం ఉంది. దానికి కావలసిన సబ్సిడీని ఏర్పాటు చేసుకోవడానికిగాను సెంట్రల్ గవర్నమెంట్ నుంచి మనకు అన్ని రకాల సహకారం అందే అవకాశం ఉంది.

ముఖ్యంగా ఈ మార్కెట్ యార్డులలో గతంలో 14 మంది డైరెక్టర్లు ఉండే వారు. ఇప్పుడు దానిలో బిసి, మైనారటీస్, విమెన్‌కు కూడా అవకాశం కల్పించడం జరిగింది. ఇంతకు ముందు రిజర్వేషను కలిగిన ముగ్గురు సభ్యులు ఉండే వారు. ప్రస్తుతం ఆ సంఖ్యను మూడు నుంచి ఐదుకు పెంచడం జరిగింది. అందువల్ల సభ్యుల సంఖ్య 18 మంది సభ్యులుగా ఇప్పుడు మార్చడం జరిగింది. అందువల్ల ఈ రోజు మైనారిటీస్, బిసి మరియు విమెన్‌కు మార్కెట్ యార్డుల ద్వారా మరింత మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి మనకు అవకాశం వచ్చింది. ఈ విధంగా చేయడం వల్ల మిగిలిన వర్గాలకు కూడా ఇందులో అవకాశం కలిగింది. అలాగే స్పెషల్ కమోడిటీస్‌కు సంబంధించిన మార్కెట్ యార్డులు నిర్మించడం కోసం, కావలసిన స్పెషల్ మార్కెట్ కమిటీలను ఒక ఎమెండ్‌మెంట్ తీసుకు రావడం ద్వారా కానిస్టిట్యూట్ చేసుకునేందుకు అవకాశం కలుగుతుంది. దాని వల్ల లోకల్‌గా ఉండే ప్రొడక్షన్స్‌ను ఏ విధంగా మనం మార్కెట్ చేసి రైతులకు స్పెసిఫిక్‌గా న్యాయం చేయగల అవకాశం ఉంది.

అలాగే కాంట్రాక్ట్ ఫార్మింగ్ గురించి గౌరవ శాసన సభ్యులు, మిత్రులు కేశవ్ గారు చెప్పారు. ఆయన షుగర్ ఫ్యాక్టరీల గురించి, ఐ.టి.సి గురించి చెప్పడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన కాంట్రాక్ట్ ఫార్మింగ్ విషయానికి వస్తే అక్కడ స్టాట్యుటరీ మినిమం ప్రైస్ అనేది సెంట్రల్ గవర్నమెంట్ ఫిక్స్ చేస్తున్నది. అందుకోసం స్టేట్ గవర్నమెంట్ ఇంకా ఏమైనా సపోర్ట్ ప్రైస్ పెంచాల్సి ఉంటుందా లేదా అన్నది జరుగుతున్న రికవరీ మీద ఆధారపడి ఉంటుంది. దానిని బట్టి పెంచే అవకాశం

ఉంది.   గత ప్రభుత్వం హయాములో  ఇటువంటి ఎస్.ఎమ్.పి.  సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించిన  తర్వాత కూడా అక్కడ రికవరీ మీద ఇక్కడ ఉన్న కొంతమంది  ప్రైయివేటు  ఫ్యాక్టరీల యాజమాన్యాలు ఆ రికవరీ  ప్రైస్  ఇవ్వకుండా  రైతులకు మొండి చేయి చూపాయి.   గత 9  సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి పార్టీ వారు  అవినీతితో  ఫ్యాక్టరీ యజమానులకు వత్తాసు పలికి ఆ రైతులకు అన్యాయం చేయడంపై  మొగ్గు చూపారు.   కానీ  వారికి డబ్బు  పే చేద్దామని, సెంట్రల్ గవర్నమెంట్ నిర్ణయించిన ధర  మేరకు పే చేద్దామని చేయలేదు.   రైతులు  కోర్టుకు వెళ్లినా ప్రభుత్వం తరఫున  కౌంటర్ ఎఫిడవిట్  కూడా  వారు ఫైల్ చేయకుండా   రైతులకు  అన్యాయం  చెయ్యడం  జరిగింది.   అలాంటిది   ఈ  రోజు  వాళ్లు  కాంట్రాక్టు  ఫార్మింగ్  గురించి మాట్లాడుతున్నారు.  కాంట్రాక్టు ఫార్మింగ్ అంటే ముఖ్యంగా ప్రిన్సిపల్ గూడ్సుకు  సంబంధించినది.   వెజిటబుల్స్ అండ్ ఫ్రూట్స్‌కు సంబంధించిన రైతులు పండించిన పంటకు మనం సరైన గిట్టుబాటు ధర ఇప్పిస్తున్నామా?   దానిని   ప్రభుత్వ అజమాయిషీతో మనం కంట్రోల్ చేయగలుగుతామా అని ఆలోచించినపుడు ఈ కాంట్రాక్టు ఫార్మింగ్ గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా ఈ రోజు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ గురించి అందరూ మాట్లాడుతున్నారు.  అది ఈ రోజు వయబుల్‌గా ఉందా?  సిక్ యూనిట్సు గురించి ఆలోచిస్తే, ఇప్పటికిప్పుడు కొత్త ఇండస్ట్రీస్ వస్తున్నా, ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రీస్ అన్నీ కూడా సగానికి పైగా సిక్ యూనిట్సుగా ఉన్నాయి.  దీనికి కారణం కాంట్రాక్టు ఫార్మింగుకు  అగ్రిమెంటు లేకపోవడం. అలాగే  దానికి స్టాట్యుటరీగా ఎలిజిబిలిటీ లేకపోవడం,  అలాగే ఆ కాంట్రాక్టు ఫార్మింగ్ ఏ విధంగానూ  నిబంధనలకు అనుగుణంగా లేకపోవడం  కారణం .  రైతు పండించిన పంటపై  రైతులకు ఎంత సేపూ   తాము పండించే  పంట  ప్రొడక్షను పై ఆదాయం ఎంత వస్తుందోనని చూస్తున్నారు. అలా  చూసి తర్వాతి సంవత్సరం ఆ ప్రొడక్షను మీద వాళ్లు అన్ కంట్రోలబుల్  ఏరియాలలో ఈ అగ్రికల్చర్ ఫార్మింగ్ చేయడం మూలంగా అక్కడ ఉన్న ప్రొడక్షను ఎక్కువ అయ్యి, దానికి సరైన మార్కెటింగ్ లేక రైతు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది . ముఖ్యంగా  టమోటా,  ఇంకా  వేరే  ఐటెమ్సు  గురించి  తీసుకుంటే  కన్స్యూమర్  కొనుక్కోలేని  విధంగా  కేజీ  10,  15,  20 రూపాయలు అవుతున్నది.  ఇటువంటి పరిస్థితిలో కన్స్యూమర్ అక్కడ ఉన్న కూరగాయల రేటు పండ్ల రేటు  పెరిగాయని గగ్గోలు పెట్టడం మనం చూస్తున్నాం.   అదే విధంగా రైతులందరూ ఏది లాభసాటిగా ఉందో దాని మీద ఎక్కువ ఏరియాలో కల్టివేట్ చేయడం  మూలంగా  మార్కెట్‌లోకి  వచ్చినటువంటి  వ స్తువులకు  సరైన  మార్కెట్  డిమాండు  లేక  రైతుకు  అమ్ముకోడానికి ట్రాన్స్‌పోర్టేషను ఖర్చులు కూడా దొరకక వాటిని పారబోసే పరిస్థితి ఉంటోంది.  దీనిని కంట్రోల్ చేయడం కోసం  గవర్నమెంటు ఏ విధమైనటువంటి  అజమాయిషీ  ప్రభుత్వం చేయబోతున్నది?    అలాగే, ఈ   పరిస్థితిలో కాంట్రాక్టు ఫార్మింగ్ ఉంటే రైతు పెరిషబుల్ ఐటెమ్సు  కమోడిటీస్ ఉత్పత్తి చేయడానికి ముందుకు వస్తున్నప్పటికీ ,  దానికి మినిమం సపోర్టు ప్రైస్ రావాలంటే, అక్కడి  ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ వారు లేక  మిగిలిన వాళ్లు ముందుకు రావాలి.   అప్పుడు  దానికి స్టాట్యుటరీ కమిటీ వేసి, దానిని  లీగలైజ్ చేసి ఒక ఆర్బిట్రేటర్ ఏర్పాటు చేయాలి.  ఈ రోజు  ఏదైతే మార్కెట్ ప్రైస్  ఒకటి  ఫిక్సు చేసిన తర్వాత, మార్కెట్‌లో  వేరియేషను వచ్చి, రైతు నష్టపోయే పరిస్థితి వస్తే ,  బయట మార్కెట్ ఎక్కువగా ఉన్నపుడు దానిని కంట్రోల్ చేయడం కోసం ఆర్బిట్రేటరును జిల్లా కలెక్టరు లేదా మార్కెట్ డైరెక్టర్సు లేదా లోకల్‌గా అక్కడ ఉన్న జాయింట్ డైరెక్టర్‌ను ఆర్బిట్రేటరుగా పెడితే ఈ కాంట్రాక్టు ఫార్మింగ్ రైతులకు నూటికి నూరు శాతం మేలు జరగడానికి అవకాశం ఉంది.

అదే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్  ఇండస్ట్రీస్‌ను మనం ఎంకరేజ్ చేయాలి అనుకుంటున్నాము.   అప్పుడు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ కూడా సర్వైవల్ కావడానికి  కూడా ఈ విధమైన అవకాశాలు కలుగుతాయి.  దీనిని బట్టి కాంట్రాక్టు ఫార్మింగ్ ద్వారా రైతులకు  పూర్తిగా మేలు, న్యాయం జరిగే అవకాశం ఉంది.

అదే విధంగా,  ఎన్‌డిడిపి లాంటి సంస్థలు ఆంధ్ర ప్రదేశ్‌కు తీసుకు వచ్చినట్లైతే  మంచి జరుగుతుందని ఇక్కడ దీనిలో సవరణ తీసుకు రావడం జరుగుతోంది.   ఈ రోజు  ఎన్‌డిడిపి ఒక్క డెయిరీ డెవలప్‌మెంట్‌కే పరిమితం కాకుండా     పండ్లు మరియు  కూరగాయలుగా మార్పు చేయడాన్ని మొదలు  పెట్టారు.    ఈ రోజు  కర్నాటక, ఢిల్లీలలో సఫల్ మార్కెట్ అని   ఒక

కొత్త మార్కెట్‌ను డెవలెప్ చేస్తున్నారు. అందుకోసం, ప్రతి గ్రామంలో అక్కడ ఉన్న ఫార్మర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి క్వాలిటీ ప్రొడక్ట్స్‌ను ఉత్పత్తి చేసే ఏర్పాటు చేసి, క్వాలిటీగల వెజిటబుల్స్‌గానీ , ఫ్రూట్సు గానీ వాటికి ప్రత్యేకంగా మంచి మార్కెట్ వచ్చే విధంగా రైతులకు ఒక అవగాహన కలిగించాలి. దాని ద్వారా నాణ్యతను పెంచే విధంగా వారు ఒక మంచి మార్కెట్ నెట్ వర్కును కూడా వారు డెవలెప్ చేస్తున్నారు. అటువంటి మార్కెటింగ్ నెట్ వర్కు మన ఆంధ్రలో కూడా వచ్చినట్లయితే మనం, మన రైతులు నేషనల్ కాంపిటీషన్‌లో కూడా తట్టుకుని మన రైతాంగానికి సరైన నేషనల్ ప్రైస్ రావడానికి అది ఉపయోగపడుతుంది. కాబట్టి, ఇటువంటి సవరణ ద్వారా ఎన్‌డిడిపిని ఇక్కడకు తీసుకు వచ్చినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను. తమ ద్వారా అటువంటి సవరణ తీసుకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు మార్కెటింగు యార్డుకు సంబంధించి అక్కడ ఉన్న ఛైర్మన్ ద్వారా గానీ, ఇంకొక విధంగా గానీ , లేక పవర్స్ ఏదైనా మిస్ యూజ్ అయినప్పుడు అది ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి , వాళ్ల మీద అజమాయిషీ చేయడానికి సమయం ఎక్కువ అవుతుంది కాబట్టి , దానిని డైరెక్టర్ లెవెల్‌లో వారికి అటువంటి పవర్స్ రెగ్యులేట్ చేయడానికి సవరణ చేయడం కొరకు మనమంతా అభిలషించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా దీని మీద పూర్తి అజమాయిషీతో అక్కడ ఉన్న మార్కెట్ యార్డులు ఎప్పుడైనా దారి తప్పితే , వాటిని అదుపు చేయడానికి, కంట్రోలు చేయడానికి అన్ని రకాలుగా ఉపయోగ పడుతుందని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఇటువంటి యాక్టులో సవరణ తీసుకు వచ్చి రైతులకు మేలు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రా.7.00

శ్రీ కె. వెంకట నర్సయ్య: వ్యవసాయరంగం సంక్షోభంలో ఉన్న పరిస్థితుల్లో 66వ చట్టానికి సవరణలు తీసుకువస్తూ బిల్లు తీసుకురావటం ఆ రంగాన్ని మరింత నష్టాలలోకి నెట్టటానికి దోహదంచేస్తుంది. రైతు సంబంధం ఉన్న శాసనసభ్యులు ఉన్నటువంటి ఈ శాసనసభలోని సభ్యులు ఆలోచించవలసిన సమస్యగా దీనిని నేను భావిస్తున్నాను. ఈ బిల్లు విషయంలో జాగ్రత్త వహించాలని కోరుతున్నాను. దూరదృష్టితో ఆలోచించి ఇది సరైనది కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ బిల్లు తీసుకువచ్చిన ప్రధానమైన ఉద్దేశ్యం మంత్రిగారు చెబుతూ గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. ఈ విషయాన్ని స్పష్టంగా మనం ఆలోచిస్తే కమిటీలను విస్తృతపరచటం, ప్రైవేటు మార్కెట్‌యార్డ్‌లను ఆమోదించటంవంటి ప్రత్యామ్నాయాలు ఉన్న మార్కెట్‌లలో గిట్టుబాటు ధరలు వస్తాయా? గిట్టుబాటు ధరల విషయంలో అనేక సందర్భాలలో ఆందోళనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణా, కర్నూలు, గుంటూరువంటి పరిమితమైన ప్రాంతాలలో మార్కెట్‌యార్డ్‌లు ఒక రకంగా పనిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతాంగం కొన్ని సందర్భాలలో కొంతమేరకు ఆందోళనలు నిర్వహించి సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. ప్రభుత్వం తరపున అనేక పట్టణాలలో, అనేక ప్రాంతాలలో మార్కెట్‌యార్డ్‌లు ఉన్నప్పటికీ అవి గోడౌన్లను అద్దెకు ఇవ్వటానికే పరిమితం అయ్యాయి తప్ప ప్రయోజనకరమైన పద్ధతుల్లో పనిచేయటంలేదు. అనేక ఎకరాల్లో భవనాలు కట్టి నిర్మించబడినట్టి మార్కెట్‌యార్డ్‌లు నిరుపయోగంగా ఉన్న పరిస్థితి ఉన్నది. ఉన్న మార్కెట్‌యార్డ్‌లలోనైనా సరైన ధర కోసం ప్రభుత్వంపై ఆందోళనలు నిర్వహించి సాధించుకునే అవకాశాన్ని కోల్పోయేట్లు చేయటమే ఈ బిల్లుయొక్క ప్రధాన ఉద్దేశ్యమని నేను భావిస్తున్నాను. ప్రభుత్వ మార్కెట్‌యార్డ్‌లలో కమిటీలను పెంచవచ్చును. అయితే దానిద్వారా వచ్చే ప్రయోజనం ఏమిటి? కమిటీలను పెంచటానికే పరిమితం అవుతుందా? ప్రభుత్వ మార్కెట్‌యార్డ్‌లలో ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కూడా ప్రైవేటు వ్యాపారస్తుల పెత్తనం నడుస్తుందే తప్ప, ప్రైవేటు వ్యాపారస్తుల దోపిడీనే కొనసాగుతుంది తప్ప మరొకటి జరగటంలేదు. అందుకనే కొన్ని సందర్భాలలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించే పరిస్థితి వస్తోంది. దోపిడీని నివారించటానికై మార్కెట్‌లలో జరుగుతున్న పోరాటాలను నిర్వీర్యం చేసేందుకై ఈనాడు ప్రైవేటు మార్కెట్‌యార్డ్‌లకు అవకాశం కల్పించాలని చూస్తున్నారు. ప్రైవేటు మార్కెట్‌యార్డ్‌లు ఏర్పడిన తరువాత ఆందోళనలద్వారా వారిపై ఒత్తిడి తీసుకువచ్చి సరైన ధర సాధించే అవకాశం ఉండదు. వారి స్వాధీనంలో ఉండే మార్కెట్‌యార్డ్‌లలోని నిబంధనలు రైతులకు ఆమోదయోగ్యంగా ఉండవు.

అసలు ఈ ఆలోచనే ప్రపంచబ్యాంక్‌ద్వారా వచ్చిన ఆలోచన. గత ప్రభుత్వంగాని, ఈ ప్రభుత్వంగాని ప్రపంచబ్యాంక్‌వారు తయారుచేసినటువంటి Unlocking Growth Opportunities in Andhra Pradeshకు అనుగుణంగా మార్కెట్ శక్తులకు స్వేచ్ఛ కలిగించేందుకే ఈ ప్రైవేట్ మార్కెట్‌యార్డ్‌లను ఏర్పాటుచేసే ఆలోచన మన ముందుకు తెచ్చారు. ఎక్స్‌పర్ట్ కమిటి ఇచ్చే సూచనలు, వారికి అనుగుణమైన మార్గంలో కేంద్రప్రభుత్వంద్వారా వచ్చినటువంటి వాటిని మనం ఆమోదించాలి. ఈ మోడల్ చట్టం రూపొందించటానికి తెలుగుదేశం ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసింది. కేంద్రప్రభుత్వంయొక్క ఆదేశాలమేరకు కొంత ప్రయత్నం చేసింది. చట్టం వస్తే బహుళజాతి సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సొంత మార్కెట్‌లు ఏర్పాటుచేసి, మార్కెట్‌లోకి ఎవరినీ రానీయకుండా, ఇష్టం వచ్చిన సరుకును ఇష్టం వచ్చిన రేటుకు కొనుగోలుచేసే అవకాశం ఉన్నది. ఇప్పటివరకు ఉన్న అరకొర నియంత్రణ, నిబంధనలు కూడా తొలగించే అవకాశం చట్టంద్వారా రావచ్చు.

తెలంగాణా, ఆంధ్రలోని గుంటూరు, రాయలసీమలోని కర్నూలు మొదలైన మార్కెట్‌యార్డ్‌లలో కొన్ని సందర్భాలలో ఆందోళనలు నిర్వహించి సాధించుకునే అవకాశాలను కూడా మనం కోల్పోతామనే విషయాన్ని తెలియచేస్తున్నాను. ప్రభుత్వపు అజమాయిషీలో నడిచే మార్కెట్‌యార్డ్‌లలోనే అనేక అంశాలు జరుగుతున్నాయి. తూనికలు, కొలతల విషయంలో ఇప్పటికే మోసం జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ కాటాలను పెట్టాలంటే ప్రభుత్వం ఇప్పటివరకు సప్లైచేసిన పరిస్థితి లేదు. ఖమ్మం మార్కెట్‌లో గత రెండు సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ కాటాలను తీసుకురావాలని పెద్దయెత్తున ఆందోళనచేసినప్పటికీ ప్రభ్యుత్వం స్పందించి ఆ కాటాలను ఏర్పాటుచేయలేదు. ప్రభుత్వ అజమాయిషీలోనే కానిది ప్రైవేట్ మార్కెట్‌యార్డ్‌లను ఏర్పాటుచేస్తే సౌకర్యాలు ఏవిధంగా ఉంటాయో ఒక్కసారి ఆలోచించండి.

మార్కెట్‌లో కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతుల్లో అనుసరిస్తున్న విధానాల్లో చాలా లోపాలు ఉన్నాయి. వాటివలన నష్టదాయకమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కర్నూలులో పండిన టమోటా కలర్ సరిగా లేదని కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతిలో దానికి రేటు సరిగా ఇవ్వకుండా నెగ్లిజెన్స్ వహిస్తున్న పరిస్థితి ఉంది. అదేవిధంగా అనంతపురంలో పండిస్తున్న బొప్పాయికి కిలో అర్ధపైస, డెబ్భై పైసలకంటే ఎక్కువ ఇవ్వటంలేదు. అయితే అదే బొప్పాయికి కలకత్తాలో ఇర్వై నుండి ఇర్వై అయిదు రూపాయలవరకు చెల్లిస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే రైతును రక్షించటానికి అవకాశం ఉన్నది.

వ్యవసాయరంగం ఈనాడు సంక్షోభంలో ఉన్నది. అన్నపూర్ణగా పిలవబడే ఆంధ్రరాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితి వచ్చింది. ఇప్పుడు కొంతవరకు బెటర్. నీటి వనరులు కల్పించటం, కరెంట్ ఛార్జీలను తగ్గించటం అనేవి అభినందనీయమైన అంశాలు. అదేవిధంగా మార్కెట్‌యార్డ్‌లలో జరిగే దోపిడీని అరికట్టి గ్యారంటీగా గిట్టుబాటుధర ఇచ్చే అవకాశాలను మంత్రిగారు చెప్పాలి. ఆ అవకాశం ఎక్కడా కన్పించటంలేదు. గతంలో ఈ రకమైన దోపిడీకి గురైన కారణంగానే, గిట్టుబాటుధర లేనందువలననే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా ప్రధానంగా కన్పిస్తోంది. ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చిన పరిణామాలనుండి రైతును ఆదుకోవటానికి, గిట్టుబాటుధర కల్పించటానికి, వ్యవసాయరంగాన్ని నిలబెట్టటానికి ప్రైవేట్ మార్కెట్‌లద్వారా అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతున్న విషయం అపహాస్యమైన మాట తప్ప మరొకటి కాదు. ఇది వాస్తవం కాదు. దీనిద్వారా రైతులను మరింత ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఏర్పడుతుంది.

ఆంధ్రదేశంలో సహకరించని విధానాలు ఏమి ఉన్నాయనేది ఆలోచన చేయాలి. వ్యవసాయరంగ సంక్షోభానికి కారణమైన అంతర్జాతీయ వ్యాపారసంస్థలైన డబ్ల్యు.టి.ఓ. పేరుతో సంపన్నదేశాలు 80% రాయితీతో నాణ్యమైన 1429 సరుకులను మన దేశంలో దిగుమతిచేస్తే, మన రాష్ట్రంలో దిగుమతిచేస్తే 10% కూడా సపోర్ట్ ఇవ్వకుండా సహకరించని మన ప్రభుత్వం చేతలతో ఆర్థిక దుస్థితికిలోనై అప్పులపాలైన ఈ వ్యవసాయరంగం పండించిన పంటలు ప్రపంచపోటీకి నిలబడతాయా? మన దేశంలో

దిగుమతిచేసిన సరుకులతో మన సరుకులు పోటీకి నిలబడిగలిగే అవకాశం ఉన్నదా? ప్రైవేటు మార్కెట్‌లద్వారా మనం పండించిన పంటలకు గిట్టుబాటుధర కల్పిస్తామనేది హేతుబద్ధం కాదు. ప్రైవేట్ మార్కెట్‌కు అవకాశం ఇవ్వటం అనేది మరింత దోపిడి కొనసాగించటానికి వీలుకల్పిస్తుంది తప్ప మరొకటి కాదు.

రైతు సమస్యలపై జయతీఘోష్ కమిషన్‌ను వేశారు. అందులో ఏరకమైన ప్రతిపాదనలు వచ్చాయి? మార్కెట్‌యార్డ్‌లను పటిష్టపరచాలని, సరైన అవకాశాలు కల్పించాలని, మద్దతుధర విషయంలో సరైన నిర్ణయాలు తీసుకుని ప్రైవేటు దోపిడీనుండి రైతులను ఆదుకోవాలని చెప్పటం జరిగింది. అవి కాదని ఈనాడు ప్రైవేటు వ్యాపారస్తుల చేతులలోకి పంపించటం సరికాదు. సరైన పద్ధతుల్లో ఆలోచించాలి. ప్రపంచంలో, ముఖ్యంగా మన దేశంలో గత ఎంతో కాలంనుండి ప్రైవేటీకరణవలన అనేక సందర్భాలలో ఏర్పడిన నష్టాలను చూశాము. ప్రైవేటీకరణ విషయంలో పోరాటాలు, ఉద్యమాలు నడుస్తుంటే వ్యవసాయరంగంలో, ముఖ్యంగా మార్కెట్‌లలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ప్రైవేట్ మార్కెట్‌యార్డ్‌లనుపెట్టి రైతాంగాన్ని ఈ రకంగా దోపిడీచేయటానికి అవకాశం కల్పించటం సరైనది కాదు.

రా.7.10

అందుకని ఈ రకమైన సమస్యలనుండి రైతులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవలసి వుంది. అటువంటి చర్యలు తీసుకోకుండా కేంద్రప్రభుత్వం ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ బ్యాంక్ ఆదేశాల మేరకు వ్యవహరించడం జరుగుతున్నది. రైతు ఎదుర్కొంటున్న కనీస సమస్యల పట్ల దృష్టి సారించి రైతులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలను ఆదుకునే విషయంలో శ్రద్ధ చూపించాలి. ముఖ్యంగా కల్తీ విత్తనాల విషయంలో గాని, కల్తీ ఎరువుల విషయంలో గాని అవసరమైన చట్టాలు చేయవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు మా జిల్లాలో ఈ సంవత్సరం నూజివీడు సీడ్స్ వారు అమ్మిన కల్తీ విత్తనాల వలన, బి.టి విత్తనాల వల్ల వందల, వేల ఎకరాల్లో పంటలు మొలవకపోవడం వల్ల పెద్ద ఎత్తున రైతాంగం ఆందోళనలు నిర్వహిస్తే దాదాపు కోటి రూపాయల వరకు రిటన్ తీసుకొచ్చిన పరిస్థితి ఉంది. ఈ రకమైన పద్ధతులలో కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్రప్రభుత్వం కాని విత్తన చట్టాలను సరైన పద్ధతులలో తీసుకురావాలి. కాని ఇలాంటి చట్టం తీసుకొచ్చే అవకాశం లేదని మనకు స్పష్టంగా కనబడుతున్నది. అదే విధంగా రాష్ట్రంలో సంభవించిన తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోడానికి క్రాప్ ఇన్సూరెన్స్ లాంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అయితే క్రాప్ ఇన్సూరెన్స్ పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సర్వే నంబర్లకు కూడా లోన్స్ ఇచ్చి లక్షలు, కోట్ల రూపాయల మేరకు వసూలు చేసిన పరిస్థితి ఉంది. ఈనాడు మండలాలను యూనిట్‌గా పెట్టడం వల్ల ఇటీవల వచ్చిన తుఫాను వల్ల కృష్ణానది పరివాహక ప్రాంతంలో వందల, వేల ఎకరాలు కొట్టుకుపోయి పెద్ద ఎత్తున పంట నష్టం జరిగితే క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చే అవకాశం కూడా లేని పరిస్థితి. అందువల్ల క్రాప్ ఇన్సూరెన్స్ వంటి చట్టం తెచ్చి రైతులను ఆదుకునే అవకాశాలను కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని కల్పించవలసిన అవసరం ఉంది. సర్వే వైజ్ గాని గ్రామం వైజ్ గాని ఇన్సూరెన్స్ చెయ్యడానికి యూనిట్‌గా తీసుకునే విషయం ఆలోచించవద్దని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ చట్టం తేవడం ద్వారా మార్కెట్ యార్డులనుప్రైవేట్ వారికి అప్పగించే చర్యలు తీసుకోవడం వల్ల రైతులు ఎనో ఇబ్బందులను ఎదుర్కొని పెద్దయెత్తున నష్టపోయే పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంది. దీని వల్ల ఎన్నో ఆందోళనలు చేసి వారు సాధించుకున్న హక్కులు కోల్పోయే ప్రమాదకర పద్ధతులలో ఈ చట్టాన్ని తీసుకురావడం న్యాయం కాదని మనవి చేస్తూ దీనిని తప్పనిసరిగా ఉపసంహరించుకోవాలని తెలియజేస్తున్నాను. 66 క్రింద చట్టాన్ని ఈ రకమైన పద్ధతుల్లో తీసుకురావడం సమంజసం కాదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అందుకనే జయతి ఘోష్ కమీషన్ చెప్పినట్లు మార్కెట్ యార్డ్లను స్థిరీకరించి, పటిష్టపరచి రైతాంగాన్ని ఆదుకోడానికి మద్ధతుధరను ప్రకటించడానికి దీనిలో అవకాశం కల్పించి ప్రైవేట్ వ్యాపారస్తుల దోపిడీని కొనసాగించకుండా ప్రభుత్వమే తగిన బాధ్యత వహించి ఈ మార్కెట్ విధానాన్ని కొనసాగించాలని నేను కోరుతూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లా వెంకట్ రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రప్రభుత్వం అనేక ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులను సభ ఆమోదం కోసం శాసనసభ ముందు ఉంచింది. అందులో ప్రత్యేకంగా ప్రైవేట్ మార్కెట్ యార్డుల ఆర్డినెన్స్ ఈ ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ సవరణల బిల్లు ఒకటి. మనందరికీ తెలుసు. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రైతు బాంధవిగా చెప్పుకుంటున్న తరుణంలో ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం, ఉచిత విద్యుత్ సరఫరా, ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న దృడ సంకల్పం ఇవన్నీ కూడా రైతులను ఎంతో ఆనందపరుస్తున్న తరుణంలో ఈ బిల్లును పెట్టే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా ఈ రోజు దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆలోచన చేసినట్లయితే ఈరోజు మంత్రి గారు ఆర్డినెన్సులను ఇంట్రడ్యూస్ చేసినప్పుడు మనకు చెప్పింది ఏమిటంటే ప్రైవేట్ మార్కెట్ యార్డులను ప్రవేశపెట్టడం వల్ల, కాంట్రాక్ట్ ఫార్మింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల నష్టం ఏమి లేదని చెప్పారు. వాస్తవాన్ని ఆలోచిస్తే దీని వెనకాల ఉన్న శక్తులను కూడా మనం గుర్తించవలసిన అవసరం ఉంది.

ఇంతకుముందు మా సి.పి.యం సోదరులు చెప్పినట్లు ఈ రోజు ప్రపంచ బ్యాంకు యొక్క షరతులలో భాగమే కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ సవరణలను చేయిస్తున్నది. సవరణ తీసుకొచ్చిన ప్రభుత్వాలకు మాత్రమే కేంద్రం నుండి నిధులు గ్రాంట్స్ ఇస్తామనే షరతు పెట్టడం జరిగింది. ఈరోజు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థలు కేంద్రప్రభుత్వాన్ని ఏ రకంగా ఒత్తిడి పెట్టాయో అదే రకంగా కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆ రకమైన ఒత్తిడి పెట్టి ఈ సవరణలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ సవరణలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగానికి మరణ శాసనాలుగా మిగులుతాయని నేను ఆందోళను వెలిబుచ్చుతున్నాము. ముఖ్యంగా ఈ రోజు మన గ్రామీణ ప్రాంతాలలోని రైతుల పరిస్థితి ఆలోచిస్తే వినియోగదారులు చెల్లించే ధరలలో రైతుల వాటా ఎంత అనే విషయాన్ని మనం ఒకసారి పరిశీలిస్తే వరి విషయంలో వినియోగదారుడు చెల్లించే ధరలో రైతు వాటా కేవలం 55 నుండి 65 శాతం మాత్రమే. అట్లాగే కందులు నలభై నుండి యాభై రెండు శాతం వరకు, పెసలు 57 నుండి 59 శాతం వరకు, మిరప 73 నుండి 75 శాతం వరకు, వేరుశెనగ 67 నుండి 69 శాతం వరకు, ప్రత్తి 79 నుండి 85 శాతం వరకు రైతుల వాటాగా వస్తుంది. అట్లాగే పండ్లు, కూరగాయలు చూస్తే 20 నుండి 24 శాతం వరకు వస్తుంది. రైతులు ఆరుగాలం శ్రమించి ఎంతో కష్టపడితే ఈ వాటా రావడమే కష్టంగా ఉంటే ఏదో కొద్ది గంటలు లేదా కొద్ది రోజులు కష్టపడే మధ్యదళారుల వాటా మాత్రం 25 నుండి 80 శాతం వరకు పొందుతున్నారని ఈ సంధర్భంగా మనం గమనంలోకి తీసుకోవాలి. అయితే, ఒకటి సాకుగా చెబుతున్నారు. ప్రైవేట్ మార్కెడ్ రావడం ద్వారా పోటీతత్వం పెరిగి అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయనే అభిప్రాయాన్ని కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది వాస్తవం కాదు. ఈరోజు ప్రభుత్వ మార్కెట్ యార్డ్స్ వ్యవస్థ పతనం అయిన తరువాత ప్రైవేట్ మార్కెట్ల వారు తమ ఇష్టానుసారంగా కొనుగోలు చేయరని గ్యారెంటీ లేదు. ఈ విషయాన్ని మనం పరిగణనలోకి తీసుకోబోయే ముందు ఒకసారి ప్రైవేట్ హాస్పిటల్స్ గాని ప్రైవేట్ పాఠశాలలు గాని దృష్టిలో పెట్టుకుంటే ఈ విషయం మనకు తేటతెల్లం అవుతుంది. ఈనాడు ప్రభుత్వ మార్కెటింగ్ విధానంలో రైతుల పంటలను స్టాక్ పెట్టుకొని అడ్వాన్సులు ఇచ్చే పరిస్థితి ఉంది. అలాగే రైతులకు ఎన్నో వసతులు కల్పించే పరిస్థితి ఉంది. ఈనాడు ప్రభుత్వం మద్దతుధర ప్రకటించినప్పటికీ మార్కెట్ యార్డుల ద్వారా ఆ ధరను పొందడానికి ఎన్నో పోరాటాలు చేయవలసి వస్తున్నది. ఈ విషయంలో మా వామపక్ష పార్టీలు చేసిన పోరాటాలు ఈ సభలోని వారందరికీ విదితమే. ఈ సవరణలన్నింటినీ ఒకసారి లోతుగా ఆలోచిస్తే చాలా ప్రమాదకరమైన అంశాలున్నాయి. ఈరోజు రైతుల శ్రేయోభిలాషిగా చెప్పుకుంటున్న ప్రభుత్వం జయతి ఘోష్ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమీషన్ యొక్క నిర్ణయాలు, సూచనలు అమలు చేసే తరుణంలో ఈ రకమైన సవరణలు తీసుకురావడం తీరని నష్టం కలగజేస్తుంది. అందువల్ల ఈ రకమైన సవరణలు తీసుకురావడం సరైనది కాదు.అందువల్ల ప్రైవేట్ మార్కెట్ యార్డుల ఏర్పాటుకు గాని, కాంట్రాక్ట్ ఫార్మింగ్ విధానాన్ని కాని భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాము. వాటిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి మా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లును ఇంట్రొడ్యూస్ చేసినప్పుడు బాగానే ఉందని చెప్పడం జరిగింది. కాని భవిష్యత్తులో దీని వల్ల ఏర్పడబోయే పరిణామాలను మనం

గమనించవలసివుంది. అందువల్ల ఈ ప్రైవేట్ మార్కెట్ యార్డులఏర్పాటుకు బదులు ప్రస్తుతమున్న ప్రభుత్వ మార్కెట్ యార్డులను బలోపేతం చెయ్యవలసిన అవసరం ఉంది. ఈ మార్కెట్ యార్డులు రైతులకు వసుతులు కల్పిస్తున్నాయి. మార్కెట్ యార్డులలో స్టాకు పెట్టుకొని అడ్వాన్సెస్ ఇస్తున్నాయి. కాబట్టి వీటిని ఇంకా బలోపేతం ప్రభుత్వ అజమాయిషీలో ఉంచుకొని సక్రమంగా నిర్వహించాలని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో కాని ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గాని కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించిన విధంగానే ఇలాంటి సవరణలు తీసుకురాలేమని కేంద్రప్రభుత్వాన్ని కన్విన్స్ చేసి దీనినిరాకుండా చేయాలని మనవి చేస్తూ ఈ బిల్లును భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

రా 7.20

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు గ్రామీణ ప్రాంతాలకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొంత నష్టం కలిగించే విధంగా ఉంది. సన్నకారు, చిన్నకారు రైతాంగం దశల వారీగా ఈ చట్టం మూలంగా తమ భూములను కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బలహీన వర్గాలకు చెందిన రైతాంగం గాని, చిన్నకారు సన్నకారు రైతులు పూర్తిగా ఈ కార్పోరేటు కంపెనీల కనుసన్నలలో నడుచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఏ పంటలు వేయాలి, ఎప్పుడు వేయాలి, రేటు ఎంత ఉండాలి, ఎవరికి అమ్మాలి తదితర విషయాలన్నింటినీ కార్పోరేటు కంపెనీలే నిర్ణయించే పరిస్థితి వస్తుంది. చాలా విచారకరం, ఎక్కడైనా రైతులకు అన్యాయం జరిగితే కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేదు ఈ చట్టం వల్ల . మోడల్ యాక్ట్ 105-సి ను నిషేధించడం జరిగింది. ఆర్టికల్-89 ప్రకారం ఈ చట్టం క్రింద ఏ కేసులను కూడా తీసుకోకూడదని, అఫీషియల్ కంప్లెయింట్ ఇస్తేనే తీసుకోవాలని ఇందులో పొందుపరచడం జరిగింది. రైతుల న్యాయమైన హక్కులు హరించివేయబడుతున్నాయి. పౌర హక్కులు పూర్తిగా కాలరాయబడుతున్నాయి. గ్రామీణ వ్యవస్థ బానిస వ్యవస్థకు దారి తీస్తుంది. కాంట్రాక్ట్ ఫార్మింగ్‌ను మనమంద రమూ ఆలోచించి వ్యతిరేకించవలసిన అవసరం వుంది. వచ్చే రోజుల్లో వ్యవసాయం కొన్ని కంపెనీల చేతుల్లో కేంద్రీకృతమవుతుంది. మన రాష్ట్రంలో ఎకరం, రెండు ఎకరాలు, మూడు ఎకరాలు, ఐదు ఎకరాలున్న చిన్నచిన్న రైతులు లక్షలాది మంది వున్నారు. ఈ కార్పోరేటు కంపెనీలు వ్యవసాయం మీదకు వచ్చి, మార్కెట్ యార్డులను కంట్రోల్ చేసి, దాని ద్వారా కొద్దికొద్దిగా ఈ రైతాంగాన్ని, వ్యవసాయదారులను తమ గుప్పిట్లోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ రకంగా జరగడం వల్ల, అగ్రికల్చరంతా కూడా కార్పోరేటు కంపెనీల చేతుల్లో కేంద్రీకృతమై గ్రామీణ ప్రజలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది. తత్ఫలితంగా గ్రామాల నుంచి వలసలు కూడా పెరుగుతాయి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలి. రైతాంగం యొక్క హక్కులకు భంగం కలగకుండా, . రైతులు నష్టపోకుండా చూడవలసిన అవసరం వుంది . గిట్టుబాటు ధర దొరుకుతుందని, మార్కెటులో ఉన్న కంపెనీలన్నీ కూడా కావలసిన రేట్లు ఇస్తాయని చెప్పి పూర్తిగా మార్కెటు యార్డులను ప్రైవేటైజ్ చేయడం సమంజసంకాదు. మార్కెటు యార్డుల్లో మెంబర్స్‌ను నామినేట్ చేసే సిస్టం పెట్టారు. ఈవిధంగా చేస్తే రైతులకు ఏవిధమైన ఆధిపత్యం, అధికారం ఉండదు. మార్కెటు యార్డులను ప్రైవేటుపరం చేస్తున్నారు. అనేక కార్పోరేటు కంపెనీలు, బహుళ జాతి కంపెనీలు మార్కెట్లను డామినేట్ చేస్తే భారతీయ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో పూర్తిగా కార్పోరేటు కంపెనీలే మన ఆర్థిక వ్యవస్థను, మార్కెటు యార్డులను శాసించే ప్రమాదం ఉంది కాబట్టి ఈ బిల్లు విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అవసరమైతే ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించండి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతుల అభిప్రాయాలను సేకరించండి, రైతు సంఘాల అభిప్రాయాలు సేకరించండి. వివిధ రాజకీయ పార్టీలు తమమ పార్టీలలో దీనిపై కూలంకషంగా చర్చించుకోవడానికి అవకాశం కల్పించండి. మేధావుల ఆలోచనలను తీసుకోండి, రాజకీయ విశ్లేషకులు, ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోండి,

అప్పుడు చట్టం చేయండి. అవసరమైతే ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకునే వీళ్లు రైతులకు వ్యతిరేకమైన బిల్లును తీసుకొస్తున్నారు, ఇది చాలా సిగ్గుచేటైన విషయం . మీరు ఇంత దారుణమైనటువంటి కార్యక్రమాలకు ఒడిగడతారని మేము కలలో కూడా ఊహించలేదు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని అన్నారు. ఈ శాసనసభలో 90 శాతం సభ్యులు రైతులు బిడ్డలే. ఎవ్వరూ దీని గురించి ఆలోచించడం లేదు, చాలా దురదృష్టకరం . నిజంగా మీరంతా సీరియస్‌గా ఆలోచిస్తే ఈ బిల్లు రిజెక్ట్ అవుతుంది. కాని ఎవ్వరూ కాడా ఆలోచించడం లేదు. ఈ బిల్లు పాస్ అయిన తర్వాత ప్రజల్లోకి వెళితే, అయ్యో, మనం ఆలోచించలేదు, తప్పు చేశామని బాధ పడడం తప్ప మరొక మార్గం లేదు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఈ కాంట్రాక్ట్ సిస్టంను ప్రవేశపెట్టింది. కాంట్రాక్ట్ ఫార్మింగ్ పేరుతో చివరికి వ్యవసాయాన్ని కూడా టాటా బిర్లాలకు తాకట్టుబెడుతున్నారు. మీరు కూడా కార్పోరేటు వ్యవసాయానికి మొగ్గుచూపడం శోచనీయం . ఇది చాలా తప్పు . ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖామాత్యులు పునరాలోచించి ఈ బిల్లును వాపసు తీసు కుంటే మర్యాదగా ఉంటుంది. రైతులకు కూడా లాభం కలుగుతుంది. ఈ బిల్లు పాస్ అయితే రైతులంతా కూలీలు కావలసిందే. మేము ట్రేడ్ యూనియన్‌లో ఉండి చూశాం, ప్రైవేటీకరణ వల్ల పబ్లిక్ సెక్టారంతా నాశనమైంది. లక్షలాది మంది కూలీలయ్యారు, రోడ్డు మీద పడ్డారు. అందుకే నక్సలైట్లు పుట్టారు, ఈ రైతులను కూడా నక్సలైట్లను చేస్తారా మీరు ? రైతులను అటువంటి మార్గంలో పంపించదలుచుకున్నారా? మీరేమి చేయదలుచుకున్నారు? చాలా ప్రమాదకరం , ఈ బిల్లు ద్వారా కోర్టుకెళ్లే అవ కాశం లేదట, జస్టిస్ లేదట , ఇదేమి అన్యాయం? ఇటువంటి బిల్లును తీసుకరావడం చాలా శోచనీయమైన విషయం . దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం . అసలు ఇప్పుడు మార్కెటు కమిటీలుండి ఏమి చేస్తున్నాయి? మలక్‌పేట మార్కెట్‌కు వెళ్లండి, రైతులు అమ్మడానికి పండ్లను తీసుకొస్తే దొంగల దోపిడీ జరుగుతోంది అక్కడ . రైతులకు న్యాయం జరగదు. మార్కె టుకు వడ్లు, జొన్నలు ఏది తీసుకపోయినా రైతుకు న్యాయం జరగదక్కడ. ఈ బిల్లు ద్వారా చట్టం చేసి ఎవరిని ముంచుతారు, ఎవరిని నాశనం చేస్తారు? ఈ బిల్లు మూలంగా గ్రామీణ వ్యవస్థ నాశనం అవుతుంది. రైతాంగం నాశనం అవుతుంది. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఇంకా ఎక్కువ చేసుకోవడానికి మీరు వారిని పురిగొల్పుతున్నారా? ఇది చాలా ప్రమాదక రమైన బిల్లు . దీన్ని మేము సీరియస్‌గా వ్యతిరేకిస్తున్నాం . 66 వ సవరణ వల్ల ఈ రోజు రైతులకు గిట్టుబాటు ధర లేదు, రేపు ఇంకా ఉండదు. ఇప్పుడున్న మార్కెట్లకు ప్రైవేటు మార్కెట్లను పోటీగా పెడతారట . గవర్నమెంటు కమిటీలకు, ప్రైవేటు కమిటీ లకు పోటీ పెడతారట . అధ్యక్షా, మా వ్యవసాయానికి పోటీ పెడితే మేము ఎలా బతకగలం? కుంగిపోయి నశించిపోయిన వాళ్లం, ఇంకా ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. ఇప్పటికైనా పునరాలోచించి దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపించండి. నిపుణులతో దీన్ని విచా రించండి. రైతులకు లాభం జరిగేలా చూడండి, మీకు పేరుంటుంది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలలో గెలిచామని జబ్బలు చరుచు కోకండి . ఈ బిల్లు వస్తే రేపొచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అడ్రస్ లేకుండా పోతారు. కావున దయచేసి ఈ బిల్లును వాపసు తీసు కోమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.30

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లును నేను పూర్తిగ సమర్థిస్తున్నాను. నా నియోజక వర్గంలో ఉన్న ఆరు మండలాలలో కత్లాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి, కురుట్ల, మెట్‌పల్లిలలో మార్కెట్ యార్డ్స్ ఉన్నాయి. ఫండ్సు రిలీజ్ చేసి వాటిని స్ట్రెంగ్తెన్ చేయండి. కమిటీలను కూడా త్వరాగా వేయమని కోరుతున్నాము. ఇది మంచి బిల్లు. మక్కలు వస్తున్నాయి. వాటి కేంద్రాలు ఏర్పాటు చేయండి. మెట్‌పల్లిలో మార్కెట్ యార్డ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేయండి. మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును పూర్తిగా సమ్మతిస్తూ మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణః గౌరవ సభ్యులు తమ తమ అభిప్రాయాలు తెలిపారు. ప్రయివేటు మార్కెట్ వ్యవస్థకు అవకాశం కల్పిస్తామంటే మార్కెట్ వ్యవస్థను పూర్తిగ తొలగిస్తామనే అభిప్రాయపడ్డారు. రైతులకు సరసమైన గిట్టుబాటు ధరను అందించే ఏర్పాటు చేయాలని ఆ విధంగా మార్కెట్ కమిటీలను పటిష్టం చేయాలని ఈ ప్రభుత్వం యొక్క ధ్యేయము. దీనిలో ఏవిధమైన అనుమానాలకు తావు లేదు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పారు. ఆ మాట నిలబెట్టుకోవడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రయివేటు మార్కెట్టును పెట్టినప్పుడు మార్కెట్ కమిటీని నిర్వీర్యం చేయకుండా ఒక కాంపిటీటివ్ స్పిరిట్ కల్పించడం ద్వారా ఈ రోజు వ్యవస్థలో జరుగుతున్న దానిని అరికట్టడానికి పెట్టాము. ఉదాహరణకు టెలిఫోన్ రంగంలో ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నప్పుడు టెలిఫోన్ కావాలంటే ఒక ఎమ్.పి. దగ్గరకు వెళ్లి లెటర్ తీసుకొని రెక్వెస్ట్ చేసి వారి దగ్గర నుండి పెట్టుకునే పరిస్థితి ఉంది. ప్రయివేటు వ్యవస్థ వచ్చినపుడు కాంపిటీషన్ పెరిగి అన్ని అవకాశాలు వచ్చాయి. దీనితో పూర్తిగా ఏకీభవించాలని అనడం లేదు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలి. నాణ్యమైన ధర రావాలి. వినియోగదారుడు మంచి సరుకును అందించాలి. ఇందులో రూల్సు పెట్టలేదు. ప్రయివేటు మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సుమారు రు.10 కోట్లు ఉంటే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే కాని ప్రయివేటు మార్కెట్‌కు లైసెన్సు ఇవ్వకూడదని ఆలోచన ఉంది. అవి అన్నీ రూల్సులో పెడతాము. మార్కెట్ వ్యవస్థలో లైసెన్సు ఫీజు ఉంటుంది. ప్రయివేటు మార్కెట్‌లో లైసెన్సు ఫీజు ఉండదు. ఫ్రీగా వారికి సదుపాయాలు కల్పించే ఏర్పాటు ఉంటుంది ఇక్కడ. ఇప్పుడు మార్కెట్‌లో ఉన్న సదుపాయాలు, ప్రయివేటు మార్కెట్‌లో కూడా అవే సదుపాయాలు ఉంటాయి. కాంట్రాక్ట్ ఫార్మింగ్ గురించి వచ్చినపుడు కేశవ్ గారు మిగతా సభ్యులు కార్పోరేట్ వ్యవస్థతో కార్పోరేట్ వ్యవసాయం వస్తుందని అన్నారు. రైతు చెరకు వేసుకుంటే దానికి టన్నుకు సుమారు 500 రూపాయలు మద్దతు ధర ఉంది కాబట్టి సరిపోయింది. మద్దతు ధర లేని వాటికి ఈ కాంట్రాక్ట్ ద్వారా ముందుగా వారికి వేసిన పంటకుఇంత ధర వస్తుందని ముందుగా తెలుసుకోవడానికి కాంట్రాక్ట్ వ్యవస్థ పెట్టాము. రూల్సులో కూడా చెప్పినట్లు కోర్టుకు వెళ్లడానికి వీలు లేదని కాదు. రైతు కంప్లైంటు చేస్తే రైతుతో అగ్రిమెంట్ పెట్టిన కొనుగోలుదారుడు అగ్రిమెంట్ రీచ్ అయినప్పుడు వారి మీద చర్య తీసుకోవడానికి మీరిచ్చిన సజేషన్ తీసుకుంటాము. రైతుకు మేలు జరిగే అన్ని ఏర్పాట్లు రూపొందించడానికి దీనిని సవరణ తీసుకువచ్చాము. కొంతమంది డెయిరీ డెవలప్‌మెంట్ గురించి మాట్లాడారు. ఆ కార్పోరేషన్ మనకు తెలుసు. ఇటీవల కర్నాటకలో పండ్లు, కూరగాయలు కొనుగోలు చేసి దేశంలో మెరుగైన ధరలు వచ్చినప్పుడు రైతుకు గిట్టుబాటు ధర రావడనికి ప్రయత్నం చేస్తున్నారు. రైతు పంట వేయడానికి ముందు మెలకువలు బాగా సపోర్టు, ఫైనాన్సు సపోర్టు ఇచ్చి పంటలు కొనుగోలు చేసి ఆ కొనుగోలు ద్వారా లాభదాయకమైన వ్యవసాయం కల్పించే ఏర్పాటును ఆ సంస్థ చేస్తుంది. ఇటువంటి సంస్థలలో అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటాము అని తెలుపుతున్నాను. మీకు ఏమి అపోహలు వద్దు. మీ సజెషన్సు తీసుకొని రూల్సు ఫ్రేమ్ చేసినప్పుడు రైతుకు మేలైన సౌకర్యాలు చేస్తుంది. ఈ బిల్లును సమర్థించమని కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః ప్రయివేటు మార్కెట్ యార్డ్స్ ఏర్పాటు చేసినప్పుడు ఈ రోజు మనం అనుభవంలో చూస్తున్నాము. గవర్నమెంట్ యార్డ్స్ ప్రభుత్వ పర్యవేక్షణ లో ఏవయితే ఉన్నాయో అక్కడ వ్యాపారులు అందరూ కుమ్మక్కై రైతాంగాన్ని ధరల విషయంలో ఎమ్ఎస్‌పి కంటే తక్కువ ఉన్నప్పుడు దోపిడి చేస్తున్నప్పుడు చూశాము. మిర్చి ఏరియాలో తీసుకువెళ్లి రు.800కు అమ్మిన పరిస్థితులున్నాయి. మంత్రిగారు మాటలలో చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడ రైతాంగానికి సరైన గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్నాము. ఇటువంటి పరిస్థితులలో ప్రయివేటు మార్కెట్ యార్డ్సలలో ఏ విధమైన పర్యవేక్షణ చూపుతారు? మంత్రిగారు చెబుతున్నారు. టెలిఫోన్ రంగం గురించి ఉదాహరణగా చెప్పారు. రైతుకు కావలసిన గిట్టుబాటు ధర ఆరు కాలం పండించిన రైతు తన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే తీవ్రమైన సంక్షోభంలో పడతాడని తెలుస్తుంది.

రా.7.40

అధ్యక్షా, మంత్రి గారి మాటల్లోనే స్పష్టమైంది. రాబోయే రోజులలో ప్రభుత్వం తన యొక్కపాత్రను తగ్గించుకొనే ప్రయత్నం చేయబోతుందనేది స్పష్టమైతుంది. అటువంటప్పుడు ఈ యొక్క పోటీని ఎదుర్కొనే విధంగా రైతును సిద్ధం చేయకుండా సెంట్రల్ కమిటీ ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. రికమెండేషన్ చేశాము కాబట్టి మేము కూడా అమలు చేస్తున్నామని చెప్పడం భావ్యం కాదు. దీని మీద రాష్ట్రములో మీరేమైనా ఎక్స్‌పర్ట్ కమిటీ లాంటిది ఏమైనా చేయించారా? చేయించితే దాని రిపోర్టులు ఏ విధంగా వున్నాయి? ఇంకొక సభ్యుడు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్స్ వస్తే సబ్సిడీ వస్తుందని, సబ్సిడీ ద్వారా కొన్ని కోట్ల రూపాయలు వస్తాయని చెబుతున్నారు. ఎవరికి అధ్యక్షా వచ్చేది? రైతుకు కాదు వచ్చేది. ఎవరైతే వ్యాపారస్తులు ప్రైవేటు మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసుకుంటున్నారో, ఎవరైతే కోల్డ్ స్టోరేజీలు, పంట ఉత్పత్తులకు సంబంధించిన ప్లాంట్స్ పెట్టుకున్నారో వారికి మాత్రమే సబ్సిడీ అనేది చెల్లుతుంది. ఇక్కడ రైతుకు రాదు, ప్రభుత్వానికి కూడా రాదు. మనకు పని చేయవలసింది ప్రభుత్వం. రైతాంగము కోసం పని చేయాలి. రైతు సంక్షేమం కోసం పని చేయాలి కాని ఏదో సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ తెచ్చింది కాబట్టి మేము పెడుతున్నామని మంత్రి గారు మాట్లాడడం అనేది సరైంది కాదు. దీని మీద దాని యొక్క ఫలితాలు మన రాష్ట్రములో ఏ విధంగా వుంటాయనే ఆలోచన చేసే ఈ చట్టాన్ని తెచ్చారా? అని అడుగుతున్నాను. నేషనల్ ఇంటిగ్రేటెడ్ ప్రొడ్యూస్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి యన్‌డిడిబి., వారు ముందుకు వచ్చారని చెబుతున్నారు. చేసే ముందు ఈ చట్టాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అటువంటప్పుడు ఏయే ప్రాంతాలలో ఈ మార్కెట్స్‌ను ఏర్పాటు చేస్తే రైతాంగానికి ఎక్కువ ఉపయోగంగా వుంటుందనే విషయాన్ని సర్వే చేయించారా? అటువంటి వివరాలు వుంటే చెప్పవలసిందిగా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దయచేసి మీరు కాస్త ఓపికగా వుండాలి ఈ బిల్లులో. ఎందుకంటే నూటికి 70 మంది ఆధారపడినంటువంటి వ్యవసాయ రంగానికి సంబంధించిన ఉత్పత్తులకు సంబంధించి మనం చేయబోయే ఈ చట్టం వాళ్ల మెడ కోసేస్తుంది. కాదు అని అనడానికి వాళ్లను చెప్పమనండి. అందుకనే మేము చాలా విషయాలను చెప్పాము. మాట్లాడిన సోదరులు చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకోడానికి ప్రధానమైనటువంటి కారణం మార్కెట్ దోపిడీ. తగిన గిట్టుబాటు ధర రాకపోవడం వలన పెట్టుబడులు పెరిగి, మార్కెట్ దోపిడీ పెరిగిపోయిన తరువాత ఇది జరిగిందని చెప్పి జయతీ ఘోష్ కమీషన్ మీకు రికమెండ్ చేసింది. దానిని పార్ట్‌లీగా గవర్నమెంట్ యాక్సెప్ట్ చేసింది. అవునా, కాదా? మార్కెట్ ఇంట్రవెన్షన్‌లో ప్రభుత్వ పాత్ర ఎక్కువగా వుండవలసిన అవసరమున్నది. ఈ మధ్య దళారీ దోపిడీకి సంబంధించి, దీనిని అరికట్టడానికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకుందని ఒక మాట చెప్పారు. అది అవునా, కాదా? అయితే పేజీ నెంబరు 17లో తెలుగులో వున్నది మీరు కూడా ఒకసారి చూడండి. మేము ఇన్ని అడిగినా కూడా ఎక్స్‌ప్లెనేషన్ లేదు. మీరేదో టెలిఫోన్ అని అంటున్నారు. టెలిఫోన్ వినియోగానికి, రైతు పెట్టుబడికి సంబంధము లేదు. బోడిగుండుకు, మోకాలుకు సంబంధము వుండదు. దయచేసి అటువైపు పోకండి. రేపు ప్రొద్దున మీరు చేసేది ఒక్కటే. దీనిలో మీరేమని అంటున్నారని అంటే ప్రైవేటు మార్కెట్ అనగా ఈ చట్టం ప్రయోజనాల నిమిత్తం అది సూచించబడిన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కొరకు లైసెన్సింగ్ కలిగి వున్న ఒక వ్యక్తిచే మౌలిక సదుపాయాలు కల్పించబడి పరిచ్ఛేధం, ఉప పరిచ్ఛేధం – 7 క్రింద అది సూచించబడిన ప్రాంతములో నెలకొల్పబడు మార్కెట్ అని అర్థం. అంటే పది కోట్ల రూపాయలు డిపాజిట్ పెడతారు వీరికి. ఇంకా ఎక్కువ పెట్టవచ్చు. ఎందుకంటే సబ్సిడీ వస్తుంది. అందుచేత వారు పది, ఇరవై కోట్ల రూపాయలు డిపాజిట్ పెట్టి రైతాంగాన్ని బతికించడానికి, ఆత్మహత్యలు అరికట్టడానికి, రైతుల మీద దోపిడీ లేకుండా చేయడానికి వీరికి మార్కెట్‌లో పెట్టడానికి వస్తుంది. ఇది ఒక్కటే సార్. మన అవసరం కోసం మనకు పాలు ఇవ్వాలని చెప్పి గేదె పాపం కట్టడం లేదని అంటే మంత్రి గారు అది మాట్లాడుతున్నారు. మీరు 10,20 కోట్ల రూపాయలు పెట్టి ప్రైవేటు వాళ్లు వస్తున్నారు. ముందు తెలుగుదేశం వాళ్లు ప్రపోజల్ చేసారన్నది నిజం. ఒక ప్రతిపాదన వుందనేది నిజం. ఇప్పుడు ఆలోచిస్తుంది. మీరు ఏమి ఆలోచించారు. రైతు రాజ్యం అన్నారు.

( అంతరాయం )

ఆగు మిత్రమా, ఆగు తొందరపడకు, వుండు. రైతు రాజ్యం అన్నారు. రైతు సేద్యం అన్నారు. నాగలి భుజాన పెట్టినారు. ఇంత దారుణమైన చట్టం. జయతీ ఘోష్ రికమెండేషన్స్‌ను మీరు ఆమోదిస్తే దీనికి, దానికి లింకప్ వుందో, లేదో క్లారిటీ రావాలి.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఏమైనా ఇచ్చిందా అని అడిగారు. మీరు ఎవరితోనైనా చర్చించారా? ఎవరితో చర్చించిన తరువాత ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అడగడం జరిగింది. అందరితో కూడా సంప్రదించాము. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు కూడా వుంది. వారందరి తాలూకా రిపోర్టు కూడా వుంది. రైతులు, కార్మికులందరితో కూడా ఈ విషయాన్ని చర్చించిన తరువాతనే దీని ఎమెండ్‌మెంట్ చట్టంలో తీసుకు రావడం జరిగిందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఈ ప్రయివేటు మార్కెట్ గురించి వారు అడిగారు. దానిలో ఇది తీసుకువస్తే ఇప్పుడు వున్న మార్కెటింగ్ వ్యవస్థను పూర్తిగా మూసి వేసి, ఈ వ్యవస్థను అంతటినీ కూడా ప్రయివేటు వారి చేతులలో పెట్టే రీతిలో వారు మాట్లాడుతున్నారు, కాని ఇది వాస్తవం కాదు. ఇది కాంపిటీషన్ మెయిన్‌గా రావడం వలన రైతుకు మేలు జరుగుతుంది. రైతుకు ఇక్కడ ఏ సందర్భములో మేలు జరుగదని నర్సింహయ్య గారు అనుకుంటున్నారో మాకు అర్థం కావడం లేదు. గిట్టుబాటు ధర రాలేదని అన్నారు. గిట్టుబాటు ధర, మద్దతు ధర ఇవ్వాలి మార్కెట్ కమిటీలో అని మీరు వచ్చి మాకు ఒక్క పక్క చెబుతున్నారు. ప్రయివేట్ మార్కెట్‌లో ప్రభుత్వ అధికారులు కూడా వుంటారు. వారి పర్యవేక్షణలో జరుగుతుంది. మద్దతు ధర ఎప్పుడైనా, ఎక్కడైనా అది ప్రయివేటు మార్కెట్ అయినా, మార్కెట్ కమిటీలో అయినా, లేక ప్రయివేటు వ్యవస్థలో ఒక మిల్లు దగ్గర అయినా, లేక ఇంకొక గ్రామంలో జరిగినా, ఎక్కడ జరిగినా సరే ప్రభుత్వ మద్దతు ధర ఏదైతే వుందో, ఆ మద్దతు ధరను ఎవరైనా అమలు జరపకపోతే, వారి మీద తక్షణ చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఎప్పుడూ కూడా కృతనిశ్చయంతో వుంది. ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి ఈ రోజున ఇంకా క్రిందటి సంవత్సరములో కాదు, అంతకు ముందు సంవత్సరములలో వున్న రైతుల అలజడి ఇప్పుడు లేకపోవడానికి కారణం ప్రభుత్వం తాలుకా మానిటరింగ్ అని చెప్పి ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. కాబట్టి నర్సింహయ్య గారు ఆలోచన చేసి రైతులకు మేలు జరుగుతున్న ఈ చట్టానికి సంబంధించిన సవరణను ఆమోదించాలని కోరుతూ, సెలెక్ట్ కమిటీకి ఇది అవసరం లేదని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Now, I will take-up the bill for consideration of the House.

(ఈ దశలో తెలుగుదేశం, సిపిఐ., సిపిఐ(యం) పార్టీల నాయకులు బిల్లును పాస్ చేయడానికి గాను డివిజన్ ఆఫ్ వోటింగ్ కొరకు అడిగారు.)

CHAIRMAN: O.K. we will go for Division

(Pause)

రా. 7.50

The House divided thus:

| | | |
|---|---|---|
| Ayes | -- | 65 |
| Noes | -- | 39 |
| Neutrals | -- | Nil |

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005 be considered."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2**
**Non-official amendment**

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That add "cultivator" after "commission agent" in (id) of sub-clause (2) of Clause 2."

CHAIRMAN: Motion moved. The question is:

"That add "cultivator" after "commission agent" in (id) of sub-clause (2) of Clause 2."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clause 2 was added to the Bill.

**Clauses 3 to 13**

CHAIRMAN: There are no amendments to clauses 3 to 13. The question is:

"That Clauses 3 to 13 do stand part of the Bill."

(Pause)

రా.8.00

The motion was adopted and Clauses 3 to 13 were added to the Bill.

**Clause 14**
**Official amendment**

CHAIRMAN: There is one official amendment for adding new clause 14.

SRI BOTCHA SATYANARAYANA, MINISTER FOR MARKETING: I beg to move:

"That after clause 13 add the following clause:

14. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2005 and the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Amending Ordinance, 2005 are hereby repealed."

CHAIRMAN: Motion moved. The question is:

"That after clause 13 add the following clause:

14. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2005 and the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Amending Ordinance, 2005 are hereby repealed."

(Pause)

The motion was adopted and amendment was carried.

CHAIRMAN: The question is:

"That new Clause 14 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and new Clause 14 was added to the Bill.

**Clause 1**
**Official amendment**

SRI BOTCHA SATYANARAYANA, MINISTER FOR MARKETING: Sir, I beg to move:

"That for sub-clause (3) of Clause 1 substitute the following:

"(3). It shall be deemed to have come into force with effect on and from the 10th May, 2005."

CHAIRMAN: Motion moved. The question is:

"That for sub-clause (3) of Clause 1 substitute the following:

"(3). It shall be deemed to have come into force with effect on and from the 10th May, 2005."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

**Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Enacting Formula and Long Title. The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

SRI BOTCHA SATYANARAYANA, MINISTER FOR MARKETING: Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 5. 2005, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (2005, ఎల్.ఎ.బిల్ నెం.23 )(ఆమోదించబడినది)

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్న బిల్లు. నేషనల్ డిసాస్టర్ మేనేజ్మెంట్ కోసం కేంద్రప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఎలా నడుచుకోవాలి, ఏమి చెయ్యాలి అనే దానిపై నేషనల్ లెవల్లో ఒక డిసాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ పెట్టబోతున్నారు. వారు, మీ రాష్ట్ర శాసనసభ నుండి ఒక సభ్యుడిని తీసుకోవాలనుకుంటున్నామని వారి ఇంటెన్షన్ మనకు రాసిన తరువాత మనకున్నటువంటి చట్టంలో ఈ అమెండ్మెంట్ తీసుకురావలసిన అవసరం ఉంది. మనకు ఇదివరలో సెక్షన్ 10 క్రింద ది ఆఫీస్ అఫ్ ది చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ ...... అని ఇట్లా క్లాజెస్ వైజ్గా ఉన్నాయి. 2 కి బదులుగా ఎ కూడా యాడ్ చేసి డిసాస్టర్ మేనేజ్మెంట్లో మన శాసనసభ్యుడిని కూడా తీసుకుంటే ఇప్పుడు డిస్క్వాలిఫికేషన్ ఉంటుంది కాబట్టి దానిని తొలగించడానికి ఉద్దేశించిన బిల్లు. కాబట్టి దయచేసి అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

**Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 6th October, 2005.

(The House adjourned at 8.00 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 6th October, 2005)